ఆంధ్రజ్యోతి

హైదరాబాద్‌లో సోమవారం టీఆర్ఎస్ కార్పొరేటర్ల శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

అవినీతి వద్దు

తొలిసారి గెలుపు 'చాన్స్'.. మళ్లీ గెలవడం 'పనితీర

- సమర్థంగా పని చేయకున్నా నేరమే
- పనుల కోసం సర్కారుతో పోరాడండి
- మున్సిపల్ మంత్రిని నిద్రపోనివ్వద్దు
- మనపై నమ్మకంతో డబుల్ దరఖాస్తులు
- బ్రోకర్లకు చెక్ చెప్పి.. గెలిపించేది మీరే
- కృష్ణా పైపులైనుకు ఏమైనా అయితే హైదరాబాద్‌కూ నీళ్ల రైలే దిక్కు
- ఆంధ్రావాళ్లూ ఓట్లేస్తేనే 99 సీట్లొచ్చాయి
- ఇప్పుడున్నది హైదరాబాదీలు మాత్రమే
- కార్పొరేటర్ల శిక్షణ తరగతు

ఏప్రిల్ 12, 2016 ఆంధ్రజ్యోతి మెయిన్ ఎడిషన్ క్లిప్పింగ్

2016 జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు సిటీ ప్రజలు పెద్దగా ఆశలేమీ పెట్టుకోలేదు. పైగా.. వారు ఉనికిలో లేకపోతేనే బాగుంటుంది అనేదే మెజారిటీ ప్రజల అభిప్రాయం.

ఎందుకంటే అంతకు ముందు కార్పొరేటర్ల రౌడీయిజం చవిచూశారు.. కనుక! ముఖ్యంగా వసూళ్ల కోసం దేనికైనా తెగించే కక్కుర్తిని కళ్లారా చూశారు, భరించారు కనుక! ఎన్నికలు జరిగాయి. మెజారిటీ నియోజకవర్గాల్లోని కార్పొరేటర్లు కొంతమంది తాము ఎందుకు ఎన్నికయ్యారో, ఎలా ఎన్నికయ్యారో, పార్టీ నిర్దేశించినదేమిటో పూర్తిగా మరిచిపోయారు. ఆంధ్రజ్యోతి సిటీ నెట్‌వర్క్ కార్పొరేటర్ల వ్యవహార సరళిపై చేసిన అధ్యయనాన్ని 'కార్పొరే'డర్' శీర్షికతో వరుస కథనాలు అందిస్తోంది. ప్రజలు బెంబేలెత్తిపోయారని సిటీ నెట్‌వర్క్ పరిశీలనలో తేలింది. ప్రజలు, పార్టీలు ఈ కార్పొరేటర్ల నుంచి ఏం ఆశించాయో, ఆశిస్తున్నాయో గుర్తు చేయడానికి వివిధ పార్టీల అధినేతలు ఆనాడు ఇచ్చిన డైరెక్షన్స్ యథాతథంగా ప్రచురిస్తున్నాం. ఏప్రిల్ 11, 2016న కార్పొరేటర్లను ఉద్దేశించి సీఎం చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి...

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



హైదరాబాద్

24
ఆదివారం 27 ఆగస్టు 2017

శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 29.5 | కనిష్ఠం 21.1 | వర్షసూచన

అటెన్షన్.. కార్పొరేటర్స్!

వివరాలు 10

నగరం..'వరప్రసాదం'

శాంతా బయోటెక్నిక్స్ ఫౌండర్ చైర్మన్, పద్మభూషన్ అవార్డు గ్రహీత డాక్టర్ కోడూరు ఈశ్వర వరప్రసాద్‌రెడ్డికి నగరంతో ఉన్న జ్ఞాపకాల వయస్సు 50ఏళ్లు. ఈయనకు సాహిత్యం, వివాహం, ఉద్యోగం, పరిశ్రమ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు అన్నీ.. ఈ నగరమే ప్రసాదించింది. ఆంధ్రజ్యోతితో ఆయన పంచుకున్న అనుభవాలు, అనుభూతులు నేటి 'అడుగుజాడ' శీర్షికలో..

సెంటర్‌స్ప్రెడ్‌లో

ప్రమాదం..

- ఆర్టీసీ బస్సు బీభత్సం
- కాంగ్రెస్ నేత బంగారి ప్రకాశ్‌గౌడ్ కుమారుడికి తీవ్ర గాయాలు

వివరాలు 8

మోసాల యాత్ర

- తక్కువ ధరకే విమాన టికెట్లు అంటూ మోసం చేస్తున్న ముఠా

వివరాలు 9

అందాల నడక...

ఇండియా గ్లామర్ ప్యాషన్ లో ఓ మోడల్

సెంటర్‌స్ప్రెడ్

భయం..భయం..

నగరంలోని ఆల్విన్‌కాలనీ ధరణినగర్‌లో పారుతున్న వ్యర్థ రసాయనాలు...

వినాయక చవితిరోజు కురిసిన వాన తాకిడికి దాదాపు అన్ని ప్రాంతాల ప్రజలూ ఇబ్బంది పడ్డారు. ఆ వాన ఎఫెక్ట్ శనివారం కూడా పోలేదు. 2009 ఆగస్టు నెలలో కురిసిన వర్షాల తర్వాత మళ్లీ ఇదే రికార్డు వర్షపాతం. మరో రెండు రోజులు వానలు పడవచ్చని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. శుక్రవారం నాటి వానల ప్రభావంతో కొన్ని ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకు కరువైపోయింది. ముఖ్యంగా ఆల్విన్‌కాలనీ తదితర ప్రాంతాల్లో రసాయన వ్యర్థాల వరద ఊపిరాడనివ్వలేదు. మియాపూర్‌లో 20అపార్ట్‌మెంట్ల సెల్లార్లు నీట మునిగి అంధకారం తాండవిస్తోంది. పరిస్థితిని ప్రతిబింబించే మరికొన్ని అంశాలు.

- సహాయక చర్యల్లో అధికారులు పూర్తిగా విఫలం
- కనిపించని ఎమర్జెన్సీ బృందాలు
- పీడీపీ చౌరస్తాలో గోడకూలి ఓ కార్మికుడి మృతి
- మదీనాగూడలో ప్రహరీ కూలడంతో అపార్ట్‌మెంట్ ఖాళీ చేయాలన్న అధికారులు
- రాత్రి ఖాళీ చేయడం కష్టమన్న సత్యనారాయణ ఎన్‌క్లేవ్ వాసులు

ఫొటో ఫీచర్స్..3
వివరాలు...23

పనుల్లో జాప్యం వద్దు..

● సెప్టెంబర్ 15లోపు పూర్తికావాల్సిందే
● అధికారులను ఆదేశించిన కలెక్టర్ యోగితా రాణా

సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ యోగితారాణా

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనుల్లో జాప్యం చేయొద్దని కలెక్టర్ యోగితారాణా అన్నారు. సర్వశిక్షా అభియాన్ ద్వారా పాఠశాలల్లో చేపట్టిన మరుగుదొడ్ల మరమ్మతులు, తాగునీటి సదుపాయం, ప్రహరీ నిర్మాణ పనులు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం ఆమె జిల్లా విద్యా శాఖ ఇన్‌చార్జి, డిప్యూటీ కలెక్టర్ సరళవందనంతో కలిసి ఇంజనీర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా యోగితారాణా మాట్లాడుతూ.. పాఠశాలల్లో పనులు మొదలవకపోతే స్కూల్ మానిటరింగ్ కమిటీతో సమావేశం ఏర్పాటు చేసి పనులను ప్రారంభించాలని చెప్పారు. పాఠశాలల మరమ్మతులకు సంబంధించి 109 పనుల్లో లక్ష రూపాయల లోపు వ్యయంతో చేపట్టే వాటిని సెప్టెంబర్ 15వరకు, ఎక్కువ వ్య యంతో చేపట్టే పనులు సెప్టెంబర్ 30వరకు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు టెండర్లు పిలవని పనులకు వెంటనే అంచనాలు తీసుకుని టెండర్లు పిలవాల్సిందిగా సూచించారు. ఏ పని ఎప్పుడు పూ ర్తి చేస్తారో జాబితా సిద్ధం చేసి అందించాలని చెప్పారు.

ఎమ్మెల్యే, ఎంపీ నిధులపై ఆరా..

నియోజకవర్గ అభివృద్ధి కింద విడుదలయ్యే ఎమ్మెల్యే, ఎంపీ నిధులపై కలెక్టర్ ఆరా తీశారు. నియోజకవర్గ అభివృద్ధి కింద ఎన్ని పనులు ప్రతిపాదించారు. వాటిలో ఎన్ని మంజూరు చేశారు? ఎన్నింటికి నిధులు కేటాయించారు? తదితర వివరాలతో తనకు పూర్తి నివేదికను సోమవారం అందించాలని కలెక్టర్ జిల్లా ప్రణాళికాధికారి బలరాంకు సూచించారు. ముఖ్యంగా విద్యాలయాల అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులపై ఆమె ఆరా తీసినట్టు సమాచారం. ఆర్థిక సంవత్సరం మొదలై 5నెలలు గడుస్తున్నా జిల్లాకు రావాల్సిన నిధులు ఇంకా రాలేదు.

31లోపు మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి కావాలి

ధూల్‌పేట గుడుంబా తయారీదారులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించేందుకు మంజూరైన యూనిట్లన్నింటికి ఆగస్టు 31లోపు గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ యోగితారాణా అధికారులను ఆదేశించారు. ధూల్‌పేట ప్రత్నామ్యాయ ఉపాధి కల్పన పథకాల పురోగతిపై ఎక్సైజ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఇప్పటి వర కు పలు శాఖల నుంచి మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్‌ను పూర్తి చేయాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ పంపాల్సిన లబ్ధిదారుల జాబితా వెంటనే పంపించాలని చెప్పారు. మొత్తం 1,271లో అనర్హుల వివరాలు తనకు అందించాలని చెప్పారు. ఆటో యూనిట్ల గ్రౌండింగ్ కోసం ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతిపై గతంలో చేసిన ఉత్తర ప్రత్యుత్తరాలను జత చేస్తూ మరోసారి లేఖ రాయాల్సిందిగా ఆదేశించారు. నిర్ణయించిన గడువులోగా ఆయా యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేసి సెప్టెంబర్ 10లోపు ధూల్‌పేట ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన కార్యక్రమాలు పూర్తవుతాయన్న అంశాన్ని సంబంధిత అధికారులు గ్రహించాలని పేర్కొన్నారు. సమావేశంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వివేకానందరెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు శ్రీనివాస్‌రావు, దత్తరాజుగౌడ్, ఎస్సీ, బీసీ, మైనార్టీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజిమెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్

అధీకృత అధికారి వివరాలు :
పేరు : శ్రీ B. సుధాకర్
E-మెయిల్ ID: bethanabhotla.sudhakar@sbi.co.in
మొబైల్ నం : 9704719072
ల్యాండ్‌లైన్ నం (ఆఫీస్): 040-23251992

చిరునామా :
5వ అంతస్తు, వెనుక బ్లాక్,
HMWSSB కాంపౌండ్, D.No.6-2-915,
ఖైరతాబాద్, హైదరాబాద్-500 004.
E-మెయిల్ ID: sbi.04106@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్ చేసిన స్థిరాస్తుల అమ్మకం

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ అస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. దిగువ నియమ నిబంధనలపై "ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు "ఏది ఉంటే అది ప్రాతిపదిక" పై బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన కేసులలోని సదరు అస్తులకు ఇ-వేలం (SARFAESI చట్టం, 2002) నిర్వహించబడునని యావన్మందికీ తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు : M/s విభ అగ్రోటెక్ లిమిటెడ్,
501, సుభాన్ సిరిసంపద, ప్లాట్ నం. 6-3-1092/A/1, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082.
కార్పొరేట్ కార్యాలయం: ఇన్‌స్పైర్, ప్లాట్ నం.21, హుడా టెక్నో ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్-500081.
(A/c. Nos. 31710363445, 33334614702, 33334205427, 31810754741, 33334493275, 31829601852, 31725043394)
హామీదారుల పేరు:
1) శ్రీ పరుచూరి విద్యాసాగర్-మేనేజింగ్ డైరెక్టర్, ఇం.నం.8-2-293/82/J-111/9, ప్లాట్ నం.9-111, రోడ్ నం.77, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500082.
2) శ్రీమతి పరుచూరి చంద్రావతి-డైరెక్టర్, ఇం.నం.8-2-293/82/J-111/9, ప్లాట్ నం.9-111, రోడ్ నం.77, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500082.
3) సీడ్ ఇన్నోవేషన్ (P) లిమిటెడ్ ఇన్‌స్పైర్ కార్పొరేట్ హామీదారు, ప్లాట్ నం.1, సెక్టార్-1, హుడాన్ టెక్నో ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్.
4) సెంట్రోమెర్ బయో సొల్యూషన్స్ లిమిటెడ్ కార్పొరేట్ హామీదారు, #501, సుభాన్ సిరిసంపద, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-82.

అస్తులను విక్రయించి రాబట్టుకోవలసిన బకాయి మొత్తాలు : 15.01.2016 నాటికి రూ.959, 92, 76, 599/- (రూపాయలు తొమ్మిది వందల యాభై తొమ్మిది కోట్ల తొంభై రెండు లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల తొంభై తొమ్మిది మాత్రమే) + 15.01.2016 నుండి దానిపై వడ్డీ.
NPA తేది : 30.04.2013 — డిమాండ్ ప్రకటన తేది : 20.05.2016

అస్తుల షెడ్యూలు

1) హైదరాబాద్, SR నగర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వద్ద నమోదైన DOC నం.1215/2002, తేది: 01.07.2002 ప్రకారం M/s. విభ అగ్రోటెక్ లిమిటెడ్‌కు చెందిన హైదరాబాద్, సోమాజిగూడ వద్ద గల MCH నం. 6-3-1090/A/2, సర్వే నం.28, ప్లాట్ నం.12లో 35 చ.గజాల దామాషా అవిభాజ్య వాటా భూమితోపాటు స్టిల్ట్ ఫ్లోర్ (200 చ.అ.)లో కారు కొరకు పార్కింగ్ ఏరియాతోపాటు 2200 చ.అ. సూపర్ బిల్టప్ ఏరియా విస్తీర్ణం, 'సుభాన్ సిరిసంపద' నాల్గవ అంతస్తులో నం.401 గల ఫ్లాట్ మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పశ్చిమం: ఫ్లాట్ నం.402 & కారిడార్.

రిజర్వు ధర: రూ.82,00,000/-; బయానా: రూ.8,20,000/-; వేలం సమయం: ఉ.11.00 గం.నుండి మ.12.00 గం.వరకు

2) a) హైదరాబాద్, SR నగర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వద్ద నమోదైన DOC నం.327/1998, తేది: 04.03.1998 ప్రకారం శ్రీ P. విద్యాసాగర్, తండ్రి వెంకట నరసయ్యకు చెందిన హైదరాబాద్, సోమాజిగూడ వద్ద గల సర్వే నం.28, నం.6-3-1090/A/2 (ప్లాట్ నం.12) ఆవరణల వద్ద మొత్తం ఆస్తిలో నుండి 30 చ.గజాల దామాషా అవిభాజ్య వాటా భూమితోపాటు ఒక కారు కొరకు స్టిల్ట్ (100 చ.అ.)లో పార్కింగ్ ఏరియాతోపాటు 1316 చ.అ. (సూపర్ బిల్టప్ ఏరియా) విస్తీర్ణం, 'సుభాన్ సిరిసంపద' నాల్గవ అంతస్తులో నం.501 గల ఫ్లాట్ మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.501B, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: ఖాళీ స్థలం, పశ్చిమం: ఫ్లాట్ నం.502 & లిఫ్ట్.
b) హైదరాబాద్, SR నగర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వద్ద నమోదైన DOC నం.328/1998, తేది: 04.03.1998 ప్రకారం శ్రీమతి P. చంద్రవతి భర్త P. విద్యాసాగర్‌కు చెందిన హైదరాబాద్, సోమాజిగూడ వద్ద గల సర్వే నం.28, నం.6-3-1090/A/1 (ప్లాట్ నం.12) ఆవరణల వద్ద మొత్తం ఆస్తిలో నుండి 20 చ.గజాల దామాషా అవిభాజ్య వాటా భూమితోపాటు 870 చ.అ. (సూపర్ బిల్టప్ ఏరియా) విస్తీర్ణం, 'సుభాన్ సిరిసంపద' నాల్గవ అంతస్తులో నం.501 గల ఫ్లాట్ మొత్తం. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: ఫ్లాట్ నం.501A, తూర్పు: ఖాళీ స్థలం, పశ్చిమం: స్టెయిర్ కేస్.

రిజర్వు ధర: రూ.82,00,000/-; బయానా: రూ.8,20,000/-; వేలం సమయం: మ.12.00 గం.నుండి మ.1.00 గం.వరకు

ఇ-వేలం తేది : 10.10.2017 — అస్తుల తనిఖీ : ఏదేని పని రోజున ఉ.11.00 గం. నుండి సా.5.00 గం.వరకు

బయానాతో బిడ్ కొరకు దరఖాస్తు దాఖలుకు ఆఖరి తేదీ : 07.10.2017న సా.5.00 గం. వరకు

బయానా చెల్లింపు	"స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM బ్రాంచ్, సికింద్రాబాద్, బ్రాంచ్ కోడ్ 4106, IFSC కోడ్- SBIN0004106తో A/c నం. 32669084199 జమకు "SBI, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్" పేరున EFT/NEFT/RTGS ఐడిటీ ద్వారా డిపాజిట్
బిడ్ గుణాంకం	రూ.25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) (అమ్మకం పూర్తయ్యే వరకు ప్రతిదానికి ఐదు నిమిషాల ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్‌తో)

ఇ-వేలం యొక్క నియమ, నిబంధనలు దిగువ విధంగా ఉన్నవి:

1) "ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు "ఏది ఉంటే అది ప్రాతిపదిక" పై ఇ-వేలము 'ఆన్‌లైన్' ద్వారా నిర్వహించబడును. బ్యాంకు యొక్క ఆమోదిత సేవా ప్రొవైడరు M/s. e-Procurement Technologies Ltd (ETL) ద్వారా వెబ్ పోర్టల్ "sbi.auctiontiger.net" వద్ద వేలం నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్డు ఫారము, ప్రకటన, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ, నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్లు (a) https://sbi.auctiontiger.net, (b) https://tenders.gov.in, (c) https://www.sbi.co.inలలో లభించును.
2) అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మరియు సమాచారము మేరకు అస్తులపై ఎట్టి తాకట్టు రుణభారములూ లేవు. అయినప్పటికీ తమ బిడ్డు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తిని ప్రభావితంచేయు క్లెయిములు/ హక్కులు/ బకాయిలు మరియు వేలము వేయబడుచున్న అస్తుల టైటిల్, తాకట్టు రుణభారములకు సంబంధించిన తమ వ్యక్తిగత విచారణలను కాగోరు బిడ్డర్లు తామే స్వయముగా చేపట్టవలెను. పన్నులు, సెస్‌లు మరియు ఇతర చట్టబద్ధ బకాయిలు వంటి వాటితో తాకట్టు రుణభారాలతో ఆస్తి విక్రయించబడును. ఏదేని అథారిటీలకు/ ప్రీయర్ చార్జ్ హోల్డర్స్ మొదలగు వారికి చెల్లించాల్సిన బాధ్యత బిడ్డరుదే మరియు బ్యాంక్ ఇందుకు సంబంధించి ఎలాంటి బాధ్యత వహించదు.
3) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నిర్దేశించిన నియమ/ నిబంధనలకు లోబడి అమ్మకము జరుగును.
4) అస్తులు రిజర్వు ధర కంటే తక్కువగా విక్రయించబడవు. అత్యధిక బిడ్డరు అమ్మకం రోజున బయానాతో కలుపుకుని అమ్మకం ధరలో 25%ని వెంటనే డిపాజిట్ చేయాలి మరియు అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి. షెడ్యూల్‌లో నిర్దేశించిన సమయం ప్రకారం సదరు మొత్తాలను చెల్లించుటలో అతను విఫలమైనచో, మరియు / లేదా ఆ తర్వాత వేలంలో పాల్గొన్నప్పుడు ఇప్పటికే బిడ్డరుచే డిపాజిట్ చేసిన మొత్తాలను అధీకృత అధికారి జప్తు చేసుకొంటారు మరియు అస్తి తిరిగి విక్రయించబడును.
5) అవసరమైనచో, ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకపు నియమ నిబంధనలలో దేనినైనా మార్చుటకు మరియు ఏ కారణం తెలుపకనే ఇ-వేలంను స్థగితంచేయు/వాయిదా వేయు/రద్దు చేయు లేదా ఏదేని బిడ్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కును అధీకృత అధికారి కలిగి వున్నారు.
6) అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించిన తదుపరి వివరాలు లేదా ఏదేని స్పష్టీకరణల కొరకు కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 5వ అంతస్తు, వెనుక బ్లాక్, HMWSSB కాంపౌండ్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004. ఫోన్ నం. 040-23251921పై సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ వారి ఆమోదిత రిజొల్యూషన్ ఏజెంట్, M/s. తిరుమల ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ రికవరీ ఏజెన్సీ, హైదరాబాద్ వారిని కూడా టెలిఫోన్ నం.040-24062345, సెల్ నం.లు. 9951243449, 9347544200లపై సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ యొక్క ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s.ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, 079-40230825/826/827/816 నుండి 824, email ID: support@auctiontiger.net, శ్రీ భాస్కర్ (హైదరాబాద్), మొబైల్ నం. 8341410158, email ID: bhaskar@auctiontiger.netని ఇ-వేలం విధానంపై ఏదేని సమాచారం కొరకు సంప్రదించవచ్చును.

గమనిక : ఇ-వేలము తేదీకి ముందుగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనిచో పైన తెలుపబడిన తేదీన అస్తుల ఇ-వేలపు అమ్మకం నిర్వహించబడునని సదరు రుణము యొక్క రుణగ్రహీత/హామీదారులకు కూడా ఇది ప్రకటన.

తేది : 24.08.2017, — అధీకృత అధికారి,
ప్రదేశము : హైదరాబాద్ — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రోడ్లు తవ్వుతున్నారు..

బాగుచేసే బాధ్యత ఎవరిది..?

● కేటీఆర్‌కు ట్విట్టర్‌లో మంచు లక్ష్మి లేఖ ● ప్రాంతానికో మండపం మాత్రమే ఉండాలి
● మట్టి గణపతులకు ఆదరణ ఆనందకరం ● విగ్రహాల ఎత్తుపైనా పరిమితి ఉండాలి

ఫిల్మ్‌నగర్ క్లబ్ ఎదురుగా ఆర్చ్ నిర్మాణ పనులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): 'రహదారులు తవ్వుతున్నారు.. కేబుళ్ల కట్ చేస్తున్నారు.. వీటిని బాగుచేసే బాధ్యత ఎవరిదో నగర పౌరురాలిగా తెలుసుకోవాలనుకుంటున్నా' అంటూ సినీ నిర్మాత, నటి మంచు లక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆమె పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు ట్విట్టర్‌లో లేఖ రాశారు. గ్రేటర్ రహదారులు అధ్వానంగా మారుతున్నాయని, నగరానికి నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లేఖ పూర్తి సారాంశం ఇది.... ఈ రోజు ఉదయం ఫిల్మ్‌నగర్ రోడ్ నెంబర్.1 మీదుగా డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్తున్నాను. ఫిల్మ్‌నగర్ క్లబ్ ఎదురుగా గణేష్ నవరాత్రోత్సవాల కోసం ఆర్చ్, మండపం ఏర్పాటు చేసేందుకు రోడ్డు తవ్వుతున్నారు. ఇక్కడ ఒక్కచోటే కాదు.. ఎత్తైన విగ్రహాలు తరలించేందుకు కేబుళ్లు కట్ చేయడం కొన్ని ప్రాంతాల్లో చూశాను. వీటిని బాగుచేసే బాధ్యత ఎవరు తీసుకుంటారు..? ఇలాంటి సమస్యలు చాలా ప్రాంతాల్లో ఉన్నాయి. వారు కూడా తమ దృష్టికి సమస్యలు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో సామాజిక మాధ్యమం ద్వారా సమస్యను ప్రస్తావిస్తున్నారు. మీరు దీనిపై వెంటనే చర్యలు తీసుకుంటారని నాకు తెలుసు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న నగరంగా హైదరాబాద్‌కు ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉంది. దీనిని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. నగరాన్ని ఇలా చేయడం నా మనసును బాధిస్తోంది. మట్టి గణపతులను ప్రోత్సహించడం, వాటికి ఆదరణ పెరగడం ఆనందంగా ఉంది. విగ్రహాల ఎత్తుపైనా పరిమితులు పెట్టాలి. లేఖతోపాటు ఆర్చ్ కోసం రోడ్డును తవ్విన ఫొటోలూ పోస్ట్ చేస్తున్నా.

ఇట్లు...
లక్ష్మి మంచు
హైదరాబాద్ వాసి

OFFICE OF THE NALGONDA MUNICIPALITY

File No.E1/ 1126 /3rd party QC/2017. Dt.26-08-2017

EXPRESSION OF INTEREST(EOI)

The Nalgonda Municipality invites Expression of Interest from ISO Certified Engineering Consultancies for **conducting Third Party Quality Control Checks on all types of Civil and Electrical Infrastructure Works and materials proposed to be taken up by the Nalgonda Municipality under various Grants and Municipal General Funds**. The interested consultancies and requested to express their interest along with financial offer and submit the required documents to the under signed by 05-09-2017 up to 5.00 PM.

The interested consultancy firms with adequate expertise shall submit their sealed quotation along with a DD for **Rs.30,000.00** (Rupees thirty thousand only) as EMD in favour of the undersigned payable at Nalgonda and credential of the organization details of Key personnel with qualification, experience proposed to be involved in this project and details of Laboratory equipment for conducting tests. The EMD is refundable to the unsuccessful bidder after finalization of bids. Interested firms can obtain the terms of reference (TOR) from the undersigned, duly paying of **Rs.10,000.00** DD in favour of the undersigned payable at Nalgonda, not refundable on or before **04-09-2017 up to 1.00 PM.** The Commissioner reserves the right to accept or reject anyone or all offers without assigning any reasons thereof.

Sd/-
(Sri.G.Rajendra Kumar)
Commissioner
Nalgonda Municipality

దీప్తిశ్రీనగర్‌లో వాహనదారుల ఇక్కట్లు

శ్రీకృష్ణదేవరాయనగర్‌లో సెల్లార్‌లో నీట మునిగిన కారు

వణికించిన వాన

శుక్రవారం రాత్రి కురిసిన భారీ వార్షానికి నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక చోట్ల సెల్లార్లలోకి నీరు ప్రవేశించిది. ప్రయాణికులు, ట్రాఫిక్‌జామ్‌లో అవస్థలు పడ్డారు. వినాయక మండపాలు సైతం తడిసిపోయాయి. ట్యాంక్‌బండ్ వద్ద నీటి మట్టం పెరిగింది. అనేక చోట్ల విద్యుత్ అంతరాయంతో ప్రజలు అల్లాడిపోయారు.

బేగంపేట్‌లో

బేగంపేట్‌లో

దీప్తిశ్రీ నగర్‌లో కెనాల్ వద్ద సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మదీనా గూడలో సహాయచర్యలు చేపడుతున్న ట్రాఫిక్ సిబ్బంది

శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి యాదాద్రిభువనగిరి-రంగారెడ్డి జిల్లా సరిహద్దు అనంతరం వంతెనపై మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రెండు జిల్లాలకు రాకపోకలు నిలిచిపోయాయి

-అబ్దుల్లాపూర్‌మెట్

కార్టూన్ కార్నర్

మాసబ్‌ట్యాంక్ వద్ద

ఎర్రగడ్డలో వర్షానికి చెల్లాచెదురైన గణేష్ విగ్రహాలు

ట్యాంక్‌బండ్ వద్ద

DIET-2016-18 Batch
Qua: ఇంటర్ 35% Any Category
Fee:15000/-Per Year, Kadapa, A.P.
Cont. : 7673998888, 8008458245

RISHI UBR PG COLLEGE FOR WOMEN
(Approved by AICTE & Affiliated to Osmania University)
Near Nizampet X Road, Kukatpally, Hyd-85. Ph: 9676233050, 040-23050898
ADMISSION NOTIFICATION FOR 'B' CATEGORY SEATS 2017-2018
Obtain Application forms from the college office immediately during working hours 9:00 AM to 4:30 PM. Admissions will be made as per TSICET 2017 guidelines. I-Cet Code: RISH

Programme	Intake	Convenor	B-Category Seats
MBA	120	84	36

Secretary

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS క్లాసిఫైడ్స్

ACUPUNCTURE

★ **అరుణ్స్ ఆక్యూపంక్చర్** 25 సం॥ అనుభవం గల ఆక్యూపంక్చరిస్ట్, అరుణ్ కుమార్ అన్ని నొప్పులకు మెడ, మడమ, భుజం, వెన్ను, మోకాళ్ళు & మైగ్రెయిన్, థైరాయిడ్ సయాటికా, సైనస్, PCOD, వంటి వ్యాధులకు 100% చికిత్స. ఎటువంటి మెడిసిన్, ఆపరేషన్ సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. నయం కాకుంటే సొమ్ము వాపసు. ఉచిత కన్సల్టేషన్ సెల్: **9949699469** సికింద్రాబాద్ AJH-385016

AYURVEDIC

★ **సెక్స్ HIV, AIDS, టిబి, అస్తమా, పక్షవాతం,** అంగం మెత్తబడుట, క్యాన్సర్, వెన్ను, మోకాళ్ళు, కీళ్ళు, గ్యాస్, పైల్స్, స్త్రీల నెలసరి, సెక్స్ అసంతృప్తి, బి.పి, కిడ్నీ సమస్యలకు మారుతి ఆయుర్వేదిక్ క్లినిక్, మల్లాపూర్. సెల్: **8019841181** AJH-11562

★ **HIV, పిట్స్, పక్షవాతం,** షుగర్, క్యాన్సర్ ఎలాంటి వ్యాధులు ఉన్నా గ్యారెంటీగా బాగుచేయబడును. హైదరాబాద్. **Ph.7993772290** AJH-2793

BUSINESS OFFER

★ **ధనశ్రీ: మీ** ఇంటి దగ్గరనే ప్యాకింగ్ చేస్తూ నెలకు 30 వేలకు పైగా సంపాదన ఫ్రీ హోమ్ సర్వీసెస్ చేయబడును. వయస్సు చదువుతో సంబంధం లేదు. నాంపల్లి రైల్వే స్టేషన్. ఫోన్:**9704086431/9908598414** AJH-1099

CHITS & DEPOSITS

★ **కపిల్ & శ్రీరామ్** చిట్స్ 1 లక్ష - 50 లక్షల వరకు చిట్స్ కలవు. న్యూ వేకెంట్ చిట్స్ ఇప్పించబడును. 1 లక్ష - 50 లక్షల వరకు వేసిన వారికి 2000/- వర్త్ గిఫ్ట్ కలదు. ☎ : **9948208005, 8523823075** AJH-2793

★ **అక్షర** చిట్‌ఫండ్స్‌లో 5,10,15,25,50 లక్షల న్యూ & వేకెంట్ చిట్స్ కలవు. కావలసినవారు T.S. Rao ABM ను సంప్ర॥ గలరు. **Cell : 8179948281, 7331159546** AJH-2793

హోమియోపతి

★ **మీకు హైపోథైరాయిడ్ / హైపర్ థైరాయిడ్** ఉంది అని గుర్తించబడినదా? అయితే SHINE HOMEOCURE కి విచ్చేయండి. ఒక్క సంవత్సరంలో మీ సమస్యకు పరిష్కారం చూపబడును. **Ph:9121005727 / 9121006727** AJH-2790

KAPIL CHITS

★ **కపిల్ చిట్స్‌లో** 1 నుండి 25 లక్షల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ వెంటనే ఇప్పించబడును. చిట్స్‌లో చేరి మీ ఆర్థిక అవసరాలు తీర్చుకోండి. సంప్ర: ☎ **9951789456 / 9573401627** AJH-1099

LOANS

★ **EMI Card, Credit Card** ఉన్నవారికి 50000 instant లోన్ ఒక్క రోజులో ఇవ్వబడును. బిజినెస్ Pvt, Govt' Employees కి 2 Laks వరికి తక్కువ వడ్డీకి ఇవ్వబడును. Cell: **9550628298** AJW-10966

గోల్డ్ ఫైనాన్స్

★ **మీ బంగారం** బ్యాంకుల్లోగాని, మార్వాడీ షాప్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి: **9100329739** AJH-11519

★ **మీ గోల్డ్ & సిల్వర్ పెరిగిన ధరకు** కొనబడును. బ్యాంక్‌ల నుండి తాకట్టు షాపుల నుండి మా డబ్బుతో విడిపించి కొనబడును. సంప్ర.ఫోన్:8688972609 AJH-11856

★ **మీ బంగారం ముత్తూట్,** మణపురం ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ సంప్ర॥**7731032401** AJH-11505

★ **బ్యాంకుల్లో** మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం, వెండి విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. మిస్డ్ కాల్: **9618741767** AJH-11575

ALCOHOL

★ తాగుడు (ఆల్కహాల్) మానండి. మాన్పించండి. మా ఆయుర్వేద మందుతో తాగే వ్యక్తికి తెలియకుండా 15 రోజులలో మాన్పించవచ్చు. శ్రీ కృష్ణ ఆయుర్వేదిక్ హాస్పిటల్, చిక్కడపల్లి. ☎ **7330854411** AJH-11563

వైద్య ఖర్చులు నివారించండి

★ **మీకు** ఆరోగ్య బీమా ఉందా? లేదా! వెంటనే సంప్రదించండి: **9989427704** AJH-1099

జ్యోతిష్యం

★ **ముఖం చూసి ఫొటో చూసి** భవిష్యత్తును ఇతర విషయములు తెలుపగలరు. సమయం 12.00 P.M. నుండి 4.00 P.M. వరకు. ఇంటి వద్ద చూడగలరు. 1-6-998/A/1, ముషీరాబాద్. సెల్ నం. **9392458207** AJH-376394

ASTROLOGY

★ **కోర్టు కేసులు, అభియోగాలు,** వివాహం, ఉద్యోగం, మరే ఇతర సమస్యలకైనా మీ చేతి రేఖలను బట్టి ప్రకృతి వేరుల ద్వారా వెంటనే పరిష్కారం. Home visit available (VIP's) **8121434288** AJH-11567

★ **"బాబాబషీర్‌ఖాన్":** వ్యాపారంలో నష్టం, ప్రేమ వివాహం, విద్య విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ. సమస్యలకై సంప్ర:9989689194 AJH-11935

సినిమా / T.Vల్లో నటించాలని ఉందా?

★ **మీ కల నిజంచేసే** నటన అనే కళను మీకు నేర్పించి ఛాన్స్ ఇప్పించే పూచీ మాది. మోసపోయే కబుర్లు విని డబ్బు వృధా చేయొద్దు. సంపత్‌రాజు ☎ **8247659956,9542333369** AJH-2417

నూతన నటీనటులకు సువర్ణావకాశం

★ **షూటింగ్ జరుగుతున్న చిత్రానికి** మరి కొంత మంది క్రొత్త వారికి అవకాశం. హీరో ఫ్రెండ్స్, హీరోయిన్ ఫ్రెండ్స్, క్యారెక్టర్ ఆర్టిస్టు, అసిస్టెంట్ డైరెక్టర్స్ కావలెను.సంప్ర.NCC, జూబ్లీహిల్స్ "X" రోడ్స్, హైద్రాబాద్. ఫోన్: **9397812331, 9949512696** AJH-027

సినిమా చాన్స్

★ **ఈ జన్మ నీదేలే మా 3వ** చిత్రంలో ప్రముఖ హీరో, కమెడియన్స్ నటిస్తున్న చిత్రంలో చైల్డ్ విలన్స్ క్యారెక్టర్ ఆర్టిస్టులు, సంగీత దర్శకులు కావలెను. **9030933995** AJH-11875

★ **మా ఇన్‌స్టిట్యూట్‌లో** "ఫిల్మ్ యాక్టింగ్ కోర్స్" నేర్చుకున్న ప్రతి స్టూడెంట్‌కు మా నాలుగో సినిమా "నిజమైన ప్రేమ"లో అవకాశం ఇవ్వబడును. కూనపరెడ్డి మూవీస్ యూసుఫ్‌గూడ పెట్రోల్ బంక్ ప్రక్కన. హైదరాబాద్-**9440440429** AJH-287133

శ్రీకరి ఫుడ్స్

★ **శ్రీకరి ఫుడ్స్** తెలంగాణ పిండి వంటలు పెండ్లీలకు, సారెలకు మరియు విదేశాలకు స్వచ్ఛమైన, రుచికరమైన పిండి వంటలు. సంప్రదించండి. **ఫోన్: 9246193454 / 8885507373** AJH-11568

COCONUT

★ **Coconut** Rate Rs.1400/- per 100 Pcs. Mirchi Powder Rs.110/-, Haldi Rs.134/- per Kg, Buy 5 Kgs and get 1 Kg Free. **Ph: 9246578692, Madhukar-Monda Market.** AJH-2790

OLD AGE HOME

★ **మారుతి ఓల్డ్ ఏజ్ హోమ్.** వృద్ధులను గౌరవించండి. G.R. రెడ్డి నగర్, కాప్రా. ECILలో అనుభవం గల డాక్టర్స్, ఆయా, వంటమనుషులతో మంచి వాతావరణంలో అందుబాటు ధరలో నడుపబడుచున్నది. ☎ **9866473013 / 8179898247** AJH-11573

EDUCATION

★ **LECTURERS TRAINING** for NEET JEE-MAINS & IIT FOUNDATION TEACHERS. BALARAM-9885526890. facultypoint@gmail.com AJH-385208

SPOKEN ENGLISH

★ **30 DAYS FREE SPOKEN ENGLISH** COURSE BY FACULTY FACTORY: BALARAM CONSULTANCY SERVICES mail: facultypoint@gmail.com **Contact: 9885526890** AJH-11517

HOME TUITIONS

★ **SYNAPSE** Home Tuitions, Provides Experience Faculty for B.Tech & B.E., ECE, CSE, IT, EEE, MECH, CIVIL & AERO, X, Inter, AIEEE, IIT. .**Ph: 9959821128** AJH-1098

దివ్య ధ్యానము

★ **1) భగవాన్ పూర్ణ శేఖర్** ప్రసాదితమైన దివ్యధ్యానము చేసి ఆరోగ్యం, అభివృద్ధి, మోక్షము పొందండి. 2) మీ సమస్యలకు, కోరికలకు ఓం భగవాన్ పూర్ణ శేఖరాయనమః అని రోజు 7 సార్లు జపించండి.ఫోన్: **9391282317** AJH-1098

చెదలు బొద్దింకలు నివారణ

★ **OM KSR PEST CONTROL** చెదలు, బొద్దింకలు కబోర్డ్, విండోస్ డోర్ల నుండి పౌడర్ రాలుట, కిచెన్ బొద్ధింకలు స్ప్రేజెల్ క్విక్ రిజల్ట్. పూర్తి గ్యారంటీతో **9550446581 / 9666566081** AJH-11873

కలర్ టీ.వి. రిపేరింగ్

★ **Colour TV** LCD TV, services at your door step. S.Sung, LG, V.CON, Sansui, Fast Home Servicing. **Ph: 9959603577** AJH-2790

స్త్రీ /పురుషులకు శుభవార్త

★ **ఒకే జామకాయతో** అర్షమొలలు, ఫిస్టులా, ఫిషర్స్ మాయం, కిడ్నీలో రాళ్ళు, కీళ్ళ మోకాళ్ళ నొప్పులు, సెక్స్, తెల్ల నల్ల మచ్చలు, ఫిట్స్, బట్టతల, షుగర్ 100% క్యూర్. సంప్రదించండి. డా॥ తీగల ఆగారెడ్డి. ఫోన్: **9652226560** AJH-11569

బరువు, పొట్ట తగ్గుటకు

★ **15 రోజులలో 5-6** కేజీల శరీర బరువు, పొట్ట, అసిడిటీ, గ్యాస్ట్రిక్, మలబద్దకం, థైరాయిడ్ తగ్గును. సంప్రదించండి. ఫోన్: **9866238384** AJD:392706

GEMS

★ **తేజ డైమండ్స్ & జ్యువెలర్స్.** నేచురల్ జాతి రత్నములు టెస్టింగ్ & అమ్మకం. డైమండ్స్ & జ్యువెలర్స్ ఆర్డర్లపై చేయబడును.సంప్ర. వి. శ్రీనివాస్,BE(MECH)D.GIGI (Belgium) GIA (USA), జెమ్మాలజిస్ట్ **Ph:9849188573** AJH-11574

WATER LEAKAGE

★ **అంజని వాటర్ ప్రూఫింగ్** బాత్ రూమ్స్, సైడ్ వాల్స్, వాటర్ ట్యాంక్స్, రూఫ్స్, స్లాబ్స్, సంప్స్, ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం. గ్యారంటీతో చేయబడును. **Ph: 9705252353** AJH-1098

WATER PROOFING

★ **రాజ్‌కమల్ వాటర్ ప్రూఫింగ్ సిస్టమ్.** సైడ్ వాల్స్, సంప్స్, బాత్‌రూమ్స్, టెర్రస్, ట్యాంకర్ లీకేజి+క్రాక్ ఫిల్లింగ్ బ్రాండెడ్ కెమికల్స్‌తో 10 సం.లు గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్: **8121107040** AJH-2790

Interior Decorators

★ **SAANS Interiors:** 3 BHK - 4.5L, 2BHK-3.75L, Includes Modular Kitchen, Wardrobes, T.V. Unit & Crockery Unit. ☎ 8790450707 / 8247841479 AJH-48401

మ్యాట్రిమోని సర్వీసెస్

★ **ఫ్యూచర్ మ్యాట్రిమోని ప్రై.లిమిటెడ్** అన్ని కులాల వారికి ఫ్రీ రిజిస్ట్రేషన్‌లు జరుగుచున్నవి సంప్రదించండి: **9393472365** AJH-11694

MARRIAGE BUREAU

★ Send to patrasaisri@gmail.com Quick Processing: www.sridattamatrimony.com **8096850419** AJH-2740

ఫాం ల్యాండ్స్

★ **లాంచింగ్** ఆఫర్ కేవలం 459/- చ॥గ॥మీ పెట్టుబడికి అధిక రాబడినిచ్చే మలబార్, వేప శ్రీగంధం & పండ్ల మొక్కలు ఫ్రీ ప్లాంటేషన్ క్లి॥టై॥స్పా॥రి. బెంగళూరు హైవే ఫోన్: **9948538488** AJH-11515

మిగతా ప్రక్క పేజీలో

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

పూర్తి వివరాలకు సంప్రదించండి : 9985921380

4 లైన్ల ప్రకటన రూ॥ 690/-
ప్రతి అదనపు లైనుకు రూ॥ 140/-

అమీర్‌పేట్ :- 9703618806, సికింద్రాబాద్ :- 9985921363, చిక్కడపల్లి :- 9985423492,9985921356
దిల్‌సుఖ్‌నగర్:- 9985921352, 9985401470, మెహిదిపట్నం:- 9985921386,
చార్మినార్:- 9985909122, కూకట్‌పల్లి :- 9703618806 తార్నాక:- 9985921363.

*01.07.2017 నుండి ప్రతి ప్రకటనపై GST (Goods and Service Tax) అదనం

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS క్లాసిఫైడ్స్

FOR SALE BeautyCare TO-LET JOBS

LEGAL HELPLINE

★ Phany, Passbook, Survey, NOC, MRO, RDO, Collector Works, Land Disputes, Out of Court Settelments, GHMC, Loans ACB & CBI, Cases, www.indianLegalhelpline.com Ph:7893011777 AJH-376400

PLOT FOR SALE

★ ADBATLA, HMDA పూర్తిగా డెవలప్ చేసిన వెంచర్‌లో ప్లాట్లు TCS, CTS, TATA AERO-SPACE వండర్‌లా వంటి ప్రాజెక్టులకు అతి చేరువలో ప్లాట్లు స్పాట్ రిజి॥ ఫోన్: 9618882020 AJH-2793

★ ADBATLA, HMDA APPROVED FULLY DEVELOPED PLOTS @ ORR NEAR TCS, CAS, ITIR TATA AERO-SPACE SPOT REGISTRATION ఫోన్: 9502939227 AJH-2793

★ ADBATLA, ORR జంక్షన్ TCS, TATA, ఏరోస్పేస్ 1000 BEDDED INT హాస్పిటల్ ITIR జోన్‌లో HMDA అప్రూవ్డ్ డెవలప్డ్ ప్లాట్లు ఫోన్: 9515756121 AJH-2793

★ ADBATLA, HMDA APPROVED డెవలప్డ్ విల్లాస్ & రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ ORR, TCS TAS, TATA, ఏరోస్పేస్ ITIR. ZONE సం॥ ఫోన్: 9866227875 AJH-2793

★ ADBATLA, HMDA & G.P లే అవుట్ ప్లాట్లు TCS, CTS వండర్‌లా ITIR సముహ దగ్గర తక్షణ గృహ నిర్మాణ ప్లాట్లు అన్ని సౌకర్యాలతో ప్లాట్లు అమ్మకం సం॥ ఫోన్: 8885069789 AJH-2793

★ HMDA Plots NR: Airport, Tukkuguda, Srisailam Road @ Thummalur Highway Facing Nr: Pharmacity@Gudur Mucharla ☎ 9885881288 AJH-2417

★ రామోజీ ఫిల్మ్ సిటీ Om City 108 దేవాలయాలకు దగ్గరలో శ్రీగంధం మొక్కలతో 150, 200 గజాల ప్లాట్లు అమ్మబడును. మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. ☎ 9700363377 AJH-2417

★ జనగాం జిల్లా, భచ్చన్నపేట మండలము, గవర్నమెంట్ హాస్పిటల్ మెయిన్ రోడ్డుకు ఎదురుగా 4937 గజాలు అమ్మకానికి కలదు. గజం కేవలము 1000/- రూ.లు మాత్రమే. ఫంక్షన్ హాలు, ఫ్యాక్టరీ, స్కూల్స్, హాస్టల్స్, ఫామ్‌హౌస్‌లకు అనుకూలం. సెల్: 9849001934 AJH-11521

★ ప్రపంచ ప్రసిద్ధి చెందబోతున్న యాదాద్రిలో నగదు మరియు 50 నెలల వాయిదాలలో ప్లాట్లు కలవు. వెంటనే ప్లాట్లు కొనండి. భవిష్యత్తులో కొనలేక పోయామని చింతించకండి. సంప్ర. ☎ 9951789456, 9573401627 AJH-1099

★ నూతన రాజధాని అమరావతిలో తక్షణం ఇండ్లు నిర్మించుకొనుటకు తక్కువ ధరలో తాడికొండ గ్రామంలో CRDA LP 09/2016/GNT అప్రూవ్డ్‌తో ప్లాట్ కలవు. ఫోన్:9652525050 AJH-2417

★ నవ్యాంధ్ర రాజధాని అమరావతికి ఆనుకొని నివాసయోగ్యమైన CRDA అప్రూవల్ పొందిన ప్లాట్లు కలవు. గజము ధర : 10,000/- డెవలప్‌మెంట్ చార్జీలు అదనం. సిరిభూమి డెవలపర్స్ A-49, మధురానగర్, వెంగళరావునగర్, అమీర్‌పేట, హైదరాబాద్. ఫోన్ : 8897544844 AJG-400905

★ 99,000/-లకే 100 చ.గ.ల ఇంటి స్థలం. శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ. సంప్ర: 9949695027 AJH-6854

★ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : 96403 08635 AJB-422

★ గండి మైసమ్మ X రోడ్ వద్ద : ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ప్లాట్స్ LP NO: 46/HMDA/2017, చ.గ.రూ.13,700/-లకే, బ్యాంక్ లోన్స్ & స్పాట్ రి.9951381533. AJH-936

★ ఆదిబట్ల @ బొంగ్లూరు HMDA గేటెడ్ కమ్యూనిటీ (LP.NO)తో "Richmeadows" ప్లాట్లు & ఇండ్లు అన్ని Devpతో విశ్వేశ్వరయ్య కాలేజ్ ఎదురుగా Ph:7306432555 / 8885937555 AJH-2790

★ "ముద్ర రిసార్ట్స్" రామోజీ ఫిల్మ్ సిటీ చౌటుప్పల్ టోల్ ప్లాజా దగ్గర 100 ఎ॥లో శ్రీగంధం ప్లాంటేషన్స్‌తో ఫాంల్యాండ్ ప్లాట్స్ & రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ లైఫ్ టైమ్ ఫ్రీ. సెల్ : 8885675511 AJG-223

★ రామోజీ ఫిల్మ్ సిటీ, Om City, 108 దేవాలయాలకు దగ్గరలో, శ్రీగంధం మొక్కలతో, 150, 200 గజాల ప్లాట్లు అమ్మబడును. మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. Ph: 9700363377 AJH-7829

FOR SALE

★ దిల్‌సుఖ్‌నగర్ మెయిన్ రోడ్ లో మంచి రన్నింగ్‌లో ఉన్న బార్ & రెస్టారెంట్ A/c, Non A/c లాడ్జి విత్ బాంకెట్ హాల్స్ సెంట్రల్ A/c లీజ్డ్ బిల్డింగ్, శివాని కాంప్లెక్స్ ☎ 9390032555 / 9949922259 AJH-11824

FLAT FOR SALE

★ 2BHK Flats For Sale @ Rs.18L to 23L. Ready to Occupy - Bank Loan Available. Opp: Satyanarayana Colony Bus Stop. Nagaram. Near ECIL. Hyd. Ph: 9246538057 AJH-1098

HOUSE FOR SALE

నాగోల్ మెట్రోస్టేషన్ దగ్గర్లో Indp. హౌసెస్ 100 గ. - 24L, 133 గ.-32L, 200 గ. - 48L, గే. కమ్యూనిటీ, 85% బ్యాంక్ లోన్. ప్రధాని ఆవాస్ యోజన వర్తింపు. ఫోన్: 7036220188 / 8106784419 AJH-2793

★ 24L & 32L డబుల్ బెడ్ రూం. Indp హౌస్ ఇందు అరణ్య దగ్గరలో HMDA అప్రూవ్డ్ గే॥ కమ్యూనిటీలో 80% బ్యాంక్ లోన్, ప్రధాని అవాస్ యోజన వర్తింపు ఫోన్: 7032707908, 7794952314 AJH-2793

★ Independent Houses For Sale @Rs 20 L to 30 Lakhs. Bank Loan Available at Nagaram, Bandlaguda & Kundanpally, Near ECIL, Hyd. Ph: 9246538057 / 9705500500 AJH-1098

LAND FOR SALE

★ సదాశివపేట్, బాంబే హైవే ప్రక్కన, 2 ఎకరాల 22 గుంటల భూమి అమ్మకానికి కలదు. (గమనిక: స్పాట్ చూసిన తర్వాతే సంప్రదింపులు. సెల్ నం. 9951619004 AJH-11559

★ WGL హైవే, బీబీ నగర్, Rly స్టేషన్‌కు 1 KM & NIMSకు 2 KM, గ॥2999/- క్లబ్ హౌజ్, స్విమ్మింగ్ పూల్, ఫుడ్ కోర్ట్స్, ఫ్రూట్ & టేక్ ప్లాంటేషన్ గే॥ క॥ వెంచర్. ☎ 8121222210 AJH-11571

పొలం అమ్మకం

★ నూతన రాజధాని ముఖద్వారం అయిన తాడికొండ క్రాస్ రోడ్డు నుండి 6 కి.మీ. సమీపములో గరికిపాడు వద్ద 2 యు॥ 60 సెంట్లు మరియు కోటప్పకొండ - మన్నెకల్లు దగ్గర 5 యు॥లు పొలం అమ్మబడును. ఫోన్ : 8341183101 AJG-76

S/V - WANTED

★ WANTED DRA COLLECTION EXE & NON DRA EXE FOR CREDIT CARD COLLECTION TELECALLERS & TEAM LEADERS FOR DOING BANK COLLECTIONS. TWO WHEELER MUST. FOR EXE & TEAM LEADERS ☎ 7702422444 / 9912989999 AJH-48472

ఉద్యోగావకాశాలు

★ Wanted Sales Representatives in Siribhoomi developers. Attractive salary fixed. Cont : A-49, Maduranagar, Vengalaraonagar, Ameerpet, Hyderabad. Ph : 9885122345, 8897544844 AJG-400906

WANTED

★ డి.టి.పి. పేజ్ మేకర్‌లో నైపుణ్యత టైపింగ్‌లో అనుభవం కలిగి ఉన్నవారు. రామాంతపూర్, తార్నాక, హబ్సీగూడ, ఉప్పల్, నాగోల్, అంబర్‌పేట్, పరిసర ప్రాంతాలలోని వారికి అవకాశం కలదు. ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది మొబైల్ నంబరుకు సంప్రదించగలరు. మరియు మార్కెటింగ్ అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును ఫోన్: 8978544333 AJH-11516

★ మీరు ఏరోబిక్స్ ఇన్‌స్ట్రక్టర్స్ అవ్వాలనుకుంటున్నారా? 4 నెలలు కోర్సు. స్టెప్ ఏరోబిక్స్ & ఫ్లోర్ ఏరోబిక్స్ & బాలివుడ్ ఏరోబిక్స్. సంప్రదించండి. ☎ 9951079015 / 9951650009 AJH-2417

★ Urgently Req. 3 Wheeler Driver Cum Salesman For Distribution of Gen. items, At Market Street Sec'bad 9849103165, 9848090782 AJH-385021

★ యాదాద్రిలో ప్లాట్లు అమ్ముటకు ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ఇన్సెంటివ్ టార్గెట్ మరియు టార్గెట్ లేకుండా. సం. ☎ 9573401627 AJH-1099

★ ప్రభుత్వ కార్యాలయాలలో అడ్మినిస్ట్రేషన్ విభాగంలో లేదా కార్మికశాఖ కార్యాలయాలలో సీనియర్ అసిస్టెంట్‌గా కానీ, ఆఫీస్ సూపరింటెండెంట్‌గా కానీ పనిచేసి మంచి డ్రాఫ్టింగ్ నైపుణ్యత కలిగి రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాలనే ఉత్సాహం కలిగిన వారు హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో పనిచేయుట కొరకు మరియు ఎం.ఎస్ ఆఫీస్, ఎక్సెల్, పేజ్ మేకర్‌లో అనుభవం ఉండి మార్కెటింగ్ స్కిల్స్, సమాచార సేకరణలో అనుభవం కలిగి ఉండి మంచి ఫిజిక్ (దేహదారుఢ్యం) కలిగి ఉన్న పురుష అభ్యర్థులు ఈ క్రింది మొబైల్ నెంబరును సంప్రదించగలరు. సెల్ నం. 8978544333 AJH-11518

SEX POWERFUL

★ ఆదివాసి ఆయుర్వేద వనమూలికలు, నవయవ్వన అద్భుత దివ్య ఔషధం. రతి సంభోగంలో అతిశక్తి కల్గించును. అంగం దృఢంగా ఉండును. వీర్యం గట్టిపడి స్తంభించును. వయస్సు పైబడిన వారు సైతం వాడవచ్చును. సెల్: 989274075 / 9030102200 AJH-11700

అర్జెంట్‌గా కావలెను

★ Bank Jobs స్పాట్ జాయినింగ్. జీ.18000/-, HDFC, ICICI, SBI బ్యాంక్స్, ఏజెన్సీలలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG. All Areas, Age: 18 to 35. ☎ 8897051375 / 8374091793 AJH-11818

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

రాష్ట్రానికి రెండు హోమియోపతి కళాశాలలు

జాతీయ సదస్సులో వేణుగోపాలచారి

ఖైరతాబాద్: రాబోయే రోజుల్లో తెలంగాణలోని కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో హోమియోపతి వైద్య కళాశాలల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వేణుగోపాలచారి తెలిపారు. హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో జాతీయ హోమియోపతి సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ సదస్సును కాళోజీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కరుణాకర్‌రెడ్డి ప్రారంభించగా వేణుగోపాలచారి అతిథి ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయూష్ విభాగంలో ఖాళీల భర్తీకి సీఎం అంగీకరించారని, హోమియోపతిలో పరిశోధనాసంస్థల బలోపేతానికి కృషి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. డాక్టర్ బి.కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ హోమియోపతి వైద్యంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రంగంలో వైద్య విధానాలు అత్యాధునిక చికిత్సల గురించి అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఎంతో ఉపయోగకరంగా ఉండడంతో పాటు హోమియోపతి వైద్యులకు అవగాహన పెరుగుతుందన్నారు. ఇందులో నిర్వాహక సంస్థ చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ రామేశ్వర్‌రావు, సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హోమియోపతి అధ్యక్షులు డాక్టర్ రాంజిసింగ్, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజ్‌కె మంచాందా, తెలంగాణ ఆయూష్ డైరెక్టర్ డాక్టర్ ఎ.రాజేందర్‌రెడ్డి, ప్రముఖులు చింత శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

బర్కత్‌పుర: రాష్ట్రంలో అన్ని రంగాలలో వెనుకబడిన మున్నూరుకాపుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరుకాపు అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. మున్నూరుకాపుల సంక్షేమం కోసం ప్రత్యేక భవనాన్ని, 10ఎకరాల స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు. బర్కత్‌పురలోని తుల్జాభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ అధ్యక్షుడు కొండా దేవయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌లు బి. వేణుగోపాల్, ఈ. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్‌లు మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం జేఏసీని ఏర్పాటు చేసి మున్నూరు కాపులకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన వాటా కోసం ఐక్యంగా పోరాటం చేస్తున్నామని వారు చెప్పారు. మున్నూరుకాపుల సమగ్రాభివృద్ధి కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మున్నూరుకాపుల ఐక్యతను దెబ్బతీ సేందుకు కుట్ర

మున్నూరుకాపులను తప్పుదోవ పట్టించడానికి కొంత మంది స్వార్థ పరులు తమ రాజకీయ లబ్ధి కోసం మున్నూరుకాపు జేఏసీ కులసంఘాలను ఏర్పాటు చేయడం విడ్డూరకరమని తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు కాశెట్టి ఆనంద్ కుమార్, కోశాధికారి బండి శ్రీనివాస్‌లు ఆరోపించారు. శనివారం కాచిగూడలోని మున్నూరుకాపు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

హైదరాబాద్ సిటీ,(ఆంధ్రజ్యోతి): 32వ జాతీయ నేత్రదాన పక్షోత్స వాలను పురస్కరించుకుని శనివారం జేసీ తన కార్యాలయంలో నేత్రదానం ఆవశ్యకతపై జిల్లా అంధత్వ నియంత్రణశాఖ రూపొందించిన పోస్టరును ఆవిష్కరించారు. నేత్రదాన పక్షోత్సవాలను ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

ముగిసిన జైనుల క్షమార్పణ పండుగ

రాంగోపాల్‌పేట్ : ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న జైనుల ప్రపంచ క్షమార్పణ పండుగ శనివారం ముగిసింది. జైన గురు ప్రవీణ్ రిషి ఉపాధ్యాయ ఆధ్యాత్మిక ప్రవచనాలు ఇచ్చారు. వర్ధమాన్ స్థానక్ వాసీ జైన్ శ్రావక్ సంఘ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా పర్యూషణ పర్వంగా వ్యవహ రించబడే ఈ పండుగను జైనులు దీపావళి పర్వదినంలో జరుపుకుంటారు.

ఘనంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం

అంబేద్కర్ స్మారకోపన్యాసాల సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీలు, ప్రొఫెసర్లు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 36వ వ్యవస్థాపక దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరాఖండ్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొ.నాగేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, పోటీ ప్రపంచంలో విద్యార్థి నిలదొక్కుకోవాలని అన్నారు. అందుకోసం నాణ్యమైన విద్యా విధానాన్ని అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. "లెర్నర్ సెంట్రిక్ ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ సిస్టం- ట్రెండ్స్ అండ్ కన్సర్న్స్" అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. దూర విద్య విధానంలో నాణ్యమైన మెటీరియల్ విద్యార్థులకు చాలా ఉపయోగకరమన్నారు. విద్యార్థులకు ఉపాధి కల్పించే కోర్సుల పై ఎక్కువ దృష్టి ఉండాలని సూచించారు. అనంతరం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె. సీతారామరావు మాట్లాడుతూ.. రెగ్యులర్ విద్యా విధానంలో అభ్యసించే విద్యార్థులకు దీటుగా ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు పోటీపడుతున్నారన్నారు. వారికి అన్ని విధాల అండగా ఉండటమే తమ కర్తవ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.సి. వెంకటయ్య, అకడమిక్ ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ కె. సతీష్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రొఫెసర్ ఇ. సుధారాణి రూపొందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్మారకోపన్యాసాల సంపుటి పుస్తకాన్ని ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు.

డెయిలీ డైరీ
dailydairy

ఆప్కో చేనేత వస్త్ర ప్రదర్శన

హుడా కమ్యూనిటీ హాల్ వనస్థలి పురంలో... చేనేత వస్త్ర ప్రదర్శన (ఈ నెల 31 వరకు)

బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

తెలంగాణ బ్రాహ్మణ సేవా సంస్థ 11వ రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక - తెలంగాణ సారస్వత పరిషత్ హాల్, బొగ్గులకుంట (రామ్‌కోఠి) ఉ. 9 నుంచి సా. 5 వరకు వివరాలకు: 8990327009

సినీ గీతాలు

'కళావేంకట దీక్షితులు కళావేదిక' ఆడిటోరియం ప్రారంభోత్సవం సందర్భంగా త్యాగరాయ గానసభ(చిక్కడ పల్లి) సా. 6 'సినీగీతాలు'... (30వ తేదీ వరకు)

పుస్తకాల ఆవిష్కరణ

'మిర్గం' ఆవిష్కరణ - తెలంగాణ కవుల కవితా సంపుటి 'మిర్గం' ఆవిష్కరణ, వనపట్ల సుబ్బయ్యకు తెలంగాణ సాహిత్య కళావేదిక పురస్కార ప్రదానోత్సవ సభ - దొడ్డి కొమరయ్య హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సా.5.30. అధ్యక్షుడు: ఏనుగు నరసింహారెడ్డి, అతిథులు: ఘంటా చక్రపాణి, రాజేందర్ జింబో.

'కైమోడ్పు' ఆవిష్కరణ - డాక్టర్ కుంటముక్కల లక్ష్మీనారాయణశర్మ సంస్మరణ సంచిక 'కైమోడ్పు' ఆవిష్కరణ... కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో - కళాసుబ్బారావు కళావేదిక, త్యాగరాయ గానసభ (చిక్కడపల్లి) సా. 6. ఆవిష్కర్త: ఆవుల మంజులత

పురస్కార ప్రదానం

ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవం సందర్భంగా, మానవతావాది, తెలంగాణ ఉద్యమకారుడు కాచం ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణకు జీవన సాఫల్య పురస్కార ప్రదానం - కళాలలిత కళావేదిక, త్యాగరాయ గానసభ(చిక్కడపల్లి) సా. 5. అతిథులు: డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మహ్మద్ షాబుద్దీన్, తదితరులు
సాంస్కృతిక కార్యక్రమాలు: హాస్యవల్లరి, నృత్య విభావరి, గానలహరి, ఇంద్రజాల ప్రదర్శన, జూట్ పరిశ్రమపై వివరణాత్మక ప్రదర్శన

'రీ ప్రోగ్రామింగ్ యువర్ మైండ్ ఫర్ సక్సెస్ విత్ ఎన్.ఎల్.పి' పై ఉచిత శిక్షణ

హిప్నో కమలాకర్‌చే ఉ. 10కి మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కాన్ఫరెన్స్ హాల్ (అశోక్‌నగర్)

ఆర్ట్ ఫెస్ట్

'టెంపెర' ది ఆర్ట్ ఫెస్ట్.. చారిటీ ఆర్ట్ షో - వివంతా (బేగం పేట్) ఉ.11 నుంచి సా. 7. (ఈ నెల 30 వరకు)

పెయింటింగ్స్

గణేషా పెయింట్స్: స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్, రోడ్ నెం.1 (మాదాపూర్) ఉ. 11 నుంచి సా. 7. (ప్రదర్శన... 30 వరకు)

ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీ: సుందరయ్య విజ్ఞానకేంద్రంలో.. ఉ. 11కు ఆర్టిస్ట్ ఎల్.నరేందర్ చిత్రించిన ఆర్ట్స్ ప్రదర్శన (29 వరకు, మ. 12 నుంచి రా.8). అతిథి: వి.శ్రీనివాస్‌రెడ్డి(కార్పొరేటర్-రాంనగర్), ఎస్.చిరంజీవి(డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్)తో ప్రారంభోత్సవం.

ఎత్నిక్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్స్

అతెంటిక్ ఎత్నిక్ ఫ్యాషన్ - వివంతా, ది గ్రిల్ (బేగంపేట్) ఉ. 11 నుంచి సా. 6.
ఎమ్మెల్యే ఎన్.పద్మా ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ప్రారంభోత్సవం

ట్రెండ్జ్ - శారీస్, జువెలరీ, హోమ్ డెకర్స్, కిడ్స్ వేర్ - ఎన్.కన్వెన్షన్, శిల్పారామం ఎదురుగా ఉ. 9.30 నుంచి రా.9 (29 వరకు)

'ఓనం' సెలబ్రేషన్

నాయర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో.... మహేంద్ర రెడ్డి గార్డెన్స్, బోయిన్‌పల్లి(సికింద్రాబాద్) ఉ. 9.30 నుంచి

కళా పర్వ్

ఇండియన్ ఆర్ట్ & కల్చర్ సెలబ్రేషన్ - రంగ్‌మంజరి ఆధ్వర్యంలో... స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్ (మాదాపూర్) ఉ. 11 నుంచి సా. వరకు

త్యాగోపనిషత్ - సప్తాహ యజ్ఞం

త్యాగరాజస్వామి 250వ జయంతి సందర్భంగా... కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మంగళగిరి ఆదిత్యప్రసాద్‌తో సప్తాహ యజ్ఞం - గుండు హనుమంతరావు కళావేదిక, త్యాగరాయ గానసభ (చిక్కడపల్లి) సా. 6 నుంచి రాత్రి 8. అతిథి: సూరి వెంకటేశ్వర్లు (విజ్ఞాన సమితి అధ్యక్షుడు) (2వ తేదీ వరకు)

మీ సభలు, సమావేశాలకు సంబంధించిన సమాచారం, ఆహ్వాన పత్రికలు పంపవలసిన చిరునామా:
వాట్సప్ నెం. 9985411079, citybureau@andhrajyothy.com

ఇన్ఫర్మేషన్ పాయింట్స్

ఐఎస్‌బీలో 5వ ఎడిషన్ ఆగస్టు ఫెస్ట్ ప్రారంభం

రాయదుర్గం: హైదరాబాద్‌లో జరగనున్న గ్లోబల్ ఎంటర్‌ప్రెనర్‌షిప్ సమ్మిట్ 2017తో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట ఇమడనుందని ఐటీ శాఖ కార్యదర్శి జయేష్‌రంజన్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి)లో శనివారం ది ఆగస్టుఫెస్ట్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నవంబర్ 28 నుంచి 30 వరకు నగరంలో జరిగే అంతర్జాతీయ ఎంటర్‌ప్రెనర్ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంక ట్రంప్ పాల్గొననుండటంతో ఈ ఈవెంట్ ప్రపంచం దృష్టిని ఆకర్శిస్తోందన్నారు. ఈ ఫెస్ట్ ప్రారంభ కార్యక్రమానికి ప్రముఖ సింగర్ రమణ గోగుల, యూరోపియన్ బిజినెస్ జర్నలిస్ట్ రాబిన్ వాటర్ పాల్గొన్నారు.

కళావేదిక ప్రారంభం

చిక్కడపల్లి: కళా వేంకటదీక్షితులు కళావేదిక శనివారం సాయంత్రం ప్రారంభమైంది. గానసభ దివంగత అధ్యక్షుడు డా. కళా దీక్షితులు పేరిట గానసభ ప్రాంగణంలో నెలకొల్పిన ఈ ఆడిటోరియంను తమిళనాడు మాజీ గవర్నర్ డా.కొణిజేటి రోశయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు రమణాచారి, గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నెక్లెస్ రోడ్డులో ఉద్యాన మహోత్సవాలు

నాంపల్లి: రాష్ట్ర ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి 31వరకు నగరంలోని నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజాలో ఉద్యాన మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 8వరకు తెరిచి ఉంటుందని రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారధి వెల్లడించారు. ఈమహోత్సవాలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభిస్తారు.

డాక్టర్ రాజేశ్వర్‌నాయక్‌కు మదర్ థెరిస్సా స్మారక అవార్డు

రాజేంద్రనగర్: సిటిజన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ అనే సామజిక సేవా సంస్థ మదర్ థెరెస్సా 107వ జయంతి సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందించిన పలువురికి శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మదర్ థెరెస్సా మెమోరియల్ అవార్డులను ప్రదానం చేసింది. అవార్డు పొందిన వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాజేశ్వర్‌నాయక్‌ను వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ అభినందించారు.

బర్కత్‌పుర: బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ సిటీజన్స్ కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులకు మదర్ థెరిస్సా అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి మాజీ మంత్రి చంద్రశేఖర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

కార్ల షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు మాగంటి, బాజిరెడ్డి

స్టీరింగ్స్ ప్రీ ఓన్డ్ కార్ల షోరూం ప్రారంభం

బంజారాహిల్స్: అందుబాటుధరలో కార్లను అందించేందుకు జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు 92లో స్టీరింగ్స్ ప్రీ ఓన్డ్ కార్ల షోరూం ఏర్పాటు అయింది. ఈ షోరూంను శనివారం ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, బాజిరెడ్డిగోవర్ధన్‌రెడ్డి, నగర ట్రాఫిక్ పోలీసు జాయింట్ కమిషనర్ విశ్వనాథ్ రావిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో ఖరీదైన కార్ల వాడకం పెరిగుతుందన్నారు. అందుకే విదేశాలకు చెందిన కార్ల పరిశ్రమలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయన్నారు. నిర్వాహకుడు రామకృష్ణ మాట్లాడుతూ సెకెండ్ హ్యాండ్ కార్ల అవుట్‌లెట్‌లు చాలానే ఉన్నప్పటికీ తాము ఖరీదైన కార్ల విక్రయాల కోసం షోరూం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 15 లక్షలు మొదలకొని 75 లక్షల వరకు ఖరీదు చేసే కార్లను అందుబాటులో ఉంచామన్నారు.

పురాతన విగ్రహం విక్రయానికి యత్నం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి పురాతన విగ్రహాన్ని విక్రయానికి యత్నించిన విజయవాడకు చెందిన వ్యాపారవేత్త నీలకంటి వెంకటేశ్వర రావును శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి విగ్రహాన్ని, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ కృష్ణానగర్, శ్రీనివాస్ టవర్స్ నివాసి వెంకటేశ్వరరావు వ్యాపారి. ఏడాది క్రితం విజయనగరం జిల్లాకు చెందిన శ్రీనివాస్ అతడిని కలిశాడు. '15వ శతాబ్దానికి చెందిన శ్రీకృష్ణ దేవరాయల కాలంనాటి ద్వారా పాలకుడి విగ్రహం నా దగ్గర ఉంది. అది ఇంట్లో ఉంటే వ్యాపారం లాభసాటిగా ఉంటుంది. రూ.కోటికి అమ్మొచ్చు. కస్టమర్లను చూపెడితే 40 శాతం కమీషన్ ఇస్తా' అని ఆశచూపాడు.విషయం తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ వెస్ట్‌జోన్ పోలీసులు అక్కడికి చేరుకుని వెంకటేశ్వరరావును అదుపులోకి తీసుకున్నారు. వెంకటేశ్వరరావును, విగ్రహాన్ని కుల్సుంపుర పోలీసులకు అప్పగించామని టాస్క్‌ఫోర్స్ డీసీపీ లింబారెడ్డి తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో క్యాబ్ డ్రైవర్ ఆత్మహత్య

లంగర్‌హౌస్: క్రిమిసంహారక ముందు తాగి క్యాబ్ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన లంగర్‌హౌస్ బాపూఘాట్ మైదానంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. దోమల్‌గూడ ప్రాంతానికి చెందిన జి. మన్మథరావు(37) ఆరు నెలల నుంచి ఉబెర్ క్యాబ్ డ్రైవర్‌గా పనిస్తున్నాడు. గచ్చిబౌలిలోని ఓ సర్వీసింగ్ సెంటర్‌లో కారును శుక్రవారం ఇచ్చాడు. వర్షం కురుస్తుండడంతో బస్సులో లంగర్ హౌస్ చేరుకున్నాడు. ఇతడు కొంతకాలంగా ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నాడు. రెండు రోజుల క్రితం తమ్ముడు విశాల్‌రావును కలిసి రూ. 10 వేలు అడిగాడు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో బాపూఘాట్ మైదానంలో ఉంచిన సీజ్ చేసిన వాహనాల వద్దకు వెళ్లాడు. మద్యంలో క్రిమిసంహారక మందు తాగి ఓ ఆటోలో నిద్రించాడు. శనివారం ఉదయం 6గంటల సమయంలో టోలీచౌకి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన హోంగార్డు కిరణ్ సీజ్ చేసిన వాహనాల వద్ద బందోబస్తుకోసం వెళ్లాడు. ఓ మినీ ఆటోలో మద్యం బాటిల్, క్రిమిసంహారక మందు, మద్యం తాగిన గ్లాసు, సిగరెట్ ప్యాకెట్ చిందరవందరగా పడి ఉన్నాయి. వెళ్లి చూడగా.. మన్మథరావు మృతిచెంది ఉన్నాడు. ఇన్‌స్పెక్టర్ అంజయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ జగన్, క్లూస్ టీం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాల ఆధారంగా సోదరుడు విశాల్‌రావుకు సమాచారం ఇచ్చారు.

ఎన్టీఆర్ మార్గంలో ఎనీటైమ్ వాటర్

వాటర్ ఏటీఎంను ప్రారంభించిన మేయర్, కమిషనర్లు

వాటర్ ఏటీఎంను ప్రారంభిస్తున్న మేయర్, కమిషనర్

ఖైరతాబాద్: హైదరాబాద్‌లో శుక్రవారం నాలుగు చోట్ల 24 గంటల పాటు మంచినీటిని ఒక రూపాయి, 2 రూపాయలతో తీసుకొనే వాటర్ ఏటీఎంలు ప్రారంభమయ్యాయి. జోసబ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, నేచర్స్ స్ప్రింగ్ ఎకో ట్యాప్‌ల సంయుక్త ఆధ్వర్యంలో స్వీడన్ టెక్నాలజీ ద్వారా జీహెచ్ఎంసీ, జలమండలిల సహకారంతో ఈ వాటర్ ఏటీఎంలు పని చేస్తాయి. ప్రతి రోజు వందలాది మంది పర్యటించే ఎన్టీఆర్ మార్గంలో మొట్ట మొదటి వాటర్ ఏటీఎంను గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్, జీహెచ్ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్‌రెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డి ప్రారంభించి కాయిన్ ద్వారా మంచినీటిని పొంది పరిశీలించారు.

వినాయక చవితి వేడుకల్లో అపశ్రుతి

బాలానగర్: వినాయక చవితి వేడుకల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. ధూల్‌పేట నుంచి విగ్రహాన్ని తీసుకొస్తున్న డీసీఎంను వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో పలువురు యువకులు గాయపడిన ఘటన బాలానగర్ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. బాలానగర్‌లో నివసిస్తున్న టీపీసీపీ కార్యదర్శి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండారి ప్రకాష్‌గౌడ్ కుమారుడు నవీన్‌గౌడ్ తన మిత్రులు అసోసియేషన్ సభ్యులతో కలిసి ధూల్‌పేట్‌లో బుక్ చేసిన భారీ గణనాథుడి విగ్రహం తీసుకొచ్చేందుకు గురువారం అర్ధరాత్రి వెళ్లారు. విగ్రహాన్ని తీసుకుని శుక్రవారం తెల్లవారు జామున 4.30 గంటల ప్రాంతంలో తిరిగి వస్తున్నారు. బాలానగర్ ఎన్ఆర్ఎస్ఏ వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ జీడిమెట్ల డిపో బస్సు డీసీఎంను ఢీకొట్టగా 12 మంది యువకులు గాయపడ్డారు. నవీన్‌గౌడ్ ఎడమకాలు తుంటి విరిగింది. గాయపడిన వారందరినీ స్థానికులు 108లో బీబీఆర్ ఆస్పత్రికి తరలించారు. స్వల్పంగా గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స చేసి వారి ఇళ్లకు పంపించేశారు. నవీన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడికి ప్రాణాపాయం లేని ఆర్థో సర్జన్ విపిన్ తెలిపారు. ప్రకాష్‌గౌడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నవీన్‌గౌడ్‌కు పరామర్శ

ఘటన వివరాలు తెలుసుకున్న శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, రాష్ట్ర మాజీ మంత్రి దానం నాగేందర్, బీబీఆర్ ఆస్పత్రికెళ్లి చికిత్స పొందుతున్న నవీన్‌గౌడ్‌ను, ప్రకాష్‌గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రేసింగ్‌తో రెచ్చిపోయిన కుర్రకారు

చాదర్‌ఘాట్: కుర్రకారు రోడ్లపై రెచ్చిపోయారు. రేసింగ్‌లు నిర్వహిస్తూ హల్‌చల్ చేసి ఒకరి గాయాలకు కారణమయ్యారు. చంచల్‌గూడ చవానీకి చెందిన మహ్మద్ అఫ్జల్ (29) ప్రైవేటు ఉద్యోగి. శనివారం పని మీద తన ద్విచక్ర వాహనంపై బయటికొచ్చాడు. మలక్‌పేట-దిల్‌సుఖ్‌నగర్ మధ్య రోడ్డు దాటేందుకు ప్రయత్నిస్తుండగా రేసింగ్‌లు నిర్వహిస్తున్న ఓ ముఠాలోని ద్విచక్ర వాహనం వచ్చి అఫ్జల్‌ను ఢీకొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. నిందితులు పారిపోయారు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు.

తెలుగు తేజానికి ఘన స్వాగతం

ఉపరాష్ట్రపతిగా తొలిసారి విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్యకు నగరంలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పొరసన్మాన వేదిక వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్డు కిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. శనివారం ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి వెంకయ్య చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు, గవర్నర్ ఈఎల్ నరసింహన్ సహా మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలుకగా అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్రబాబు, నరసింహన్‌లు సచివాలయానికి చేరుకున్నారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల పాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో చాలాచోట్ల ట్రాఫిక్ స్తంభించింది.

వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు

భారీ జెండాలతో అట్టహాసంగా...

మోసాల యాత్ర

- తక్కువ ధరకే విమాన టికెట్లు ఇప్పిస్తామంటూ బురిడీ... నకిలీవి విక్రయం
- రూ. 1.28 లక్షలకు కుచ్చుటోపీ
- ముగ్గురు ఢిల్లీ వాసుల అరెస్టు
- పరారీలో ప్రధాన నిందితుడు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): 'మీరు విహారయాత్రకు వెళ్లాలనుకుంటున్నారా? మరెందుకు ఆలస్యం... తక్కువ ధరకే విమాన టికెట్లు ఇప్పిస్తాం. ప్రత్యేక టూరిస్ట్ ప్యాకెజీ కూడా ఉంది' అని మాయమాటలు చెప్పి పది మంది నగరవాసులను మోసం చేసిన ముఠా గుట్టును సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో ఢిల్లీకి చెందిన సూరజ్ నందన్ అగర్వాల్, సౌరభ్ సింగ్, నిరంజన్‌కుమార్‌ను శుక్రవారం అరెస్టు చేశారు. ప్రధాననిందితుడు అమిత్ పరారీలో ఉన్నాడు. యాత్ర డాట్ కామ్ పేరుతో బురిడీ కొట్టించిందీ ముఠా. డీసీపీ (క్రైమ్స్) జానకి షర్మిల తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీకి చెందిన పది మంది కోల్‌కతా, గువహతి, వారణాసి, ఢిల్లీ నగరాలకు విహారయాత్రకు వెళ్లాలని భావించారు. కామేశ్వర్‌రావు అనే వ్యక్తి.. తక్కువ ధరకు విమాన టికెట్ల కోసం ఇంటర్‌నెట్‌లో శోధించాడు. కొన్ని లింక్‌లలో అతడి వ్యక్తిగత వివరాలను నమోదు చేశాడు. కొన్ని గంటల తర్వాత కామేశ్వర్‌రావుకి యాత్ర డాట్ కామ్ ట్రావెల్ ఏజెంట్‌నని రాహుల్ పథక్ ఫోన్‌చేసి పరిచయం చేసుకున్నాడు. 'వాస్తవ ధర కంటే తక్కువకే టికెట్లను ఇప్పిస్తాం. మీరు చేయాల్సిందల్లా ఒక్కటే. మా బ్యాంక్ ఖాతాలో నగదు జమ చేస్తే చాలు. టికెట్లను మీ మెయిల్ ఐడీకి పంపిస్తా' అని నమ్మించాడు. నిజమేనని భావించిన కామేశ్వర్‌రావు మూడు ధఫాలుగా మొత్తం రూ. 1.28 లక్షలను దుండగుల ఖాతాలో జమ చేశాడు. రాహుల్ పథక్ టికెట్లను మెయిల్ చేశాడు. వాటిని తీసుకుని ఎయిర్‌పోర్టుకు వెళితే భంగపాటు ఎదురైంది. పీఎన్ఆర్ నంబర్లు మ్యాచ్ కాలేదు. దుండగుడికి ఫోన్ చేయగా.. స్విచ్ఛాఫ్ అని వచ్చింది. మోసపోయానని గ్రహించిన బాధితుడు జూలై 19న సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.బ్యాంక్ స్టేట్‌మెంట్లు, దుండగుల మొబైల్ నంబర్ కాల్‌డేటా రికార్డ్స్ ఆధారంగా ఢిల్లీ కేంద్రంగా మోసం జరిగినట్లు గుర్తించారు. నిందితుడు ఢిల్లీలోని న్యూ అశోక్‌నగర్ ఠాణా పరిధిలో నివసిస్తున్నాడని గుర్తించి.. ఒక బృందం అక్కడికి వెళ్లింది. సూరజ్ నందన్, సౌరభ్‌సింగ్, నిరంజన్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. నేరం చేసినట్టు అంగీకరించారు. వారి నుంచి మొబైల్ ఫోన్లు, భారీ సంఖ్యలో బ్యాంక్ పాస్‌బుక్‌లు, డెబిట్, క్రెడిడ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

కాల్ సెంటర్‌తో దందా

కేసు దర్యాప్తులో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. పరారీలో ఉన్న ప్రధాననిందితుడు అమిత్ కాల్ సెంటర్ తెరిచి ఈ దందా చేస్తున్నట్లు గుర్తించారు. అతడే సూరజ్ నందన్ అగర్వాల్, సౌరభ్ సింగ్, నిరంజన్‌కుమార్‌తో ముఠాగా ఏర్పడి దందా చేస్తున్నాడు. విహారయాత్రలకు వెళ్లే వారిని ఆకర్షించడానికి వివిధ వెబ్‌సైట్లలో తక్కువ ధరకే టికెట్లని ప్రకటనలు ఇచ్చేవాడు. ప్రముఖ ట్రావెల్ సంస్థల పేర్లతో ప్రకటనలు ఇచ్చినట్లు సమాచారం. డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమ కాగానే.. ఫోన్లను స్విచ్ఛాఫ్ చేయమని ముఠా సభ్యులకు చెప్పేవాడు. అంతేకాదు.. పోలీసులకు చిక్కకుండా ఉండటానికి ఐదు రోజులకొకసారి ఆఫీస్‌నూ మార్చేవాడు.

ఒక్కో ఖాతాకు రూ. 20 వేలు

నకిలీ ధ్రువపత్రాలతో బ్యాంక్ ఖాతాలు తెరిచి ఇస్తే భారీగా డబ్బు ఆఫర్ ప్రకటించాడు అమిత్. ఒక్కో ఖాతాకు సుమారు రూ. 20 వేల వరకు సౌరభ్ సింగ్‌కు ఇచ్చేవాడు. అతడు ఒక్కో ఖాతాకు రూ. 9వేలు ఇస్తానని సూరజ్ నందన్‌కు చెప్పాడు. వీరంతా ఆ డబ్బు తీసుకుని నిరంజన్‌కుమార్ ద్వారా నకిలీ ధ్రువపత్రాలతో బ్యాంక్ ఖాతాలు తీసుకున్నారు. నగదు జమకాగానే నిరంజన్‌కుమార్ విత్‌డ్రా చేసి సూరజ్ నందన్, సౌరభ్ సింగ్‌కు ఇచ్చేవాడు. వారు అమిత్‌కు చేరవేసేవారు. 'అమాయక ప్రయాణికులే లక్ష్యంగా ఈ ముఠా మోసాలకు పాల్పడింది. తక్కువ ధరకే విమాన టికెట్లంటే నమ్మొద్దు. ఖాతాల్లో నగదు జమ చేయొద్దు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి' అని డీసీపీ అన్నారు. కేసును ఛేదించిన సైబర్ క్రైం సిబ్బందిని సీపీ సందీప్ శాండిల్య అభినందించారు.

అవినీతి వద్దు

- ఫిబ్రవరి 2, 2016.. జీహెచ్ఎంసీ ఎన్నికల పోలింగ్ జరిగింది.
- ఫిబ్రవరి 5, 2016న ఫలితాలు వెలువడగా.. అదే నెల 11వ తేదీన పాలకమండలి కొలువుదీరింది. 150 డివిజన్లకుగాను రికార్డు స్థాయిలో 99 డివిజన్లను టీఆర్ఎస్ కైవసం చేసుకుంది.
- ఏప్రిల్ 11, 2016న టీఆర్ఎస్ తరపున గెలిచిన గ్రేటర్ కార్పొరేటర్లతోపాటు, ఇతర మునిసిపాల్టీలు, కార్పొరేషన్లలో కార్పొరేటర్లకు నగర శివార్లలోని ఓ రిసార్ట్‌లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు సూచనల మేరకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని దాదాపు రెండు గంటలకుపైగా ప్రసంగించారు. ఆ రోజు కేసీఆర్ ఏం చెప్పారో ఆయన మాటల్లోనే మరోసారి...

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): కార్పొరేటర్ డివిజన్‌కు తండ్రి. అక్కడి ప్రజలందరినీ కన్నబిడ్డల్లా చూసుకోవాలి. వాళ్లు ఏ మతం అయితే మీకెందుకు? ఏ కులం అయితే మీకెందుకు? ఎలాంటి వివక్ష లేకుండా సేవ చేయాలి. మొదటిసారి గెలవడం అవకాశం వల్ల కావచ్చు. రెండోసారి గెలవాలంటే ప్రజల మన్ననలు పొందాలి. ప్రజలకు నచ్చితేనే తిరిగి గెలిపిస్తరు. నచ్చకపోతే నిర్దాక్షిణ్యంగా ఓడగొడతరు. అవినీతిని పారదోలి అభివృద్ధి వెంట నడిస్తేనే ప్రజలు మళ్లీ ఆదరిస్తారు. అందుకు సంఘటితంగా పనులు చేయాలి. సంఘటిత శక్తిలోని మహాత్యాన్ని ప్రజలు గుర్తించేలా చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత. ఒక మనిషి వందేళ్లు బతకాలంటే అతని క్వాలిటీ లైఫ్ 30 ఏళ్లు మాత్రమే. బతికినన్నాళ్లు ఒక లక్ష్యంతో శక్తి సామర్థ్యాలను వినియోగించి బతకాలి. ఎంత కాలం బతికినం అనేది కాదు. ఎంత గుణాత్మకంగా జీవించామన్నదే కీలకం. అధికారంలో ఉండి కూడా చేయాల్సిన పనులను సమర్థవంతంగా చేయలేకపోవడమూ నేరం కిందనే లెక్క. సమస్యలను చూసి పారిపోవద్దు. వాటిలోకి చొచ్చుకుపోయి పరిష్కార మార్గాలు వెతకాలి. ఎమ్మెల్యేగా తన అనుభవాలను వివరించారు. అధికారులు మీ వద్దకు వచ్చి లేనిపోనివి చెప్పి చెడగొట్టే ఉపాయం చేస్తరు. మీరు నీతి, నిజాయితీతో పని చేస్తూ వారి రుణం తీర్చుకోవాలి. 'ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకోవాలి. జీవితంలో గొప్పగా ఎదగాలనుకునే వారు నిత్య విద్యార్థులుగా ఉండాలి. పదవులు బాధ్యతను పెంచుతాయి. వాటిని బాధ్యతతో నిర్వహించాలే తప్ప.. అహంభావంతో అనుభవించడం సరికాదు. పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయి. ఎంత ఎత్తుకు ఎదిగినా ప్రజలకు దూరం కావద్దు. సహజత్వం కోల్పోతే ప్రజలకు దూరమవుతారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఇచ్చే సలహాలు, సూచనలను అధికారుల సహకారంతో విశ్లేషించుకోవాలి.

పుట్టకతోనే అన్నీ నేర్చుకోం

పుట్టడంతోనే ఎవరూ అన్నీ నేర్చుకోరు. పుట్టిన తరువాతే నేర్చుకుంటారు. 1985లో నేను తొలి సారి ఎమ్మెల్యే అయ్యా. అప్పుడు నాకేమీ తెలియదు. సమితి రివ్యూ మీటింగ్‌కు వెళ్తే ఒక్క ముక్క అర్థం కాలేదు. దాంతో పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి తెల్సుకోవాలనుకున్నా. ఓ బీడీఓ దగ్గర అన్ని విషయాలు తెల్సుకున్నా. వారు ఇచ్చిన నోట్స్ నాకు భగవద్గీతలా ఉపయోగపడ్డాయి. పదివేల కిలోమీటర్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుంది. మీరంతా కొత్తగా ఎన్నికైన వారు. అందుకే అన్నీ నేర్చుకోవాలి. అవగాహన పెంచుకోవాలి.

కొత్త పార్టీ కనుకే అవకాశం

రికార్డులన్నీ బద్దలుకొట్టి జీహెచ్ఎంసీని చేజిక్కించుకున్నాం. రాజకీయ అంగట్లో టీఎర్ఎస్ కొత్త సరుకు. అందువల్ల గత పాలనకంటే వీరు ఎలాంటి భిన్నమైన పాలన అందిస్తారో చూద్దామని ప్రజలు మనకు ఓ అవకాశమిచ్చారు. దీంతో టీఆర్ఎస్ హవా వచ్చింది. మీరందరూ కార్పొరేటర్లయ్యారు. ఇలాంటి ఏకపక్ష ఎన్నిక ఎక్కడా ఉండదు. అందుకే గతంలో వారికంటే మీ మీద ఎక్కువ బాధ్యత ఉంది.

డివిజన్‌ను సొంత ఇల్లులా భావించాలి...

మన ఇంట్లో ఏదైనా మోరీ సమస్య వచ్చినా, నల్లా ఇబ్బంది వచ్చినా ప్లంబర్‌ను పిలిపించి బాగు చేయిస్తాం. కార్పొరేటర్ కూడా తన డివిజన్‌ను ఇదే విధంగా సొంత ఇల్లులా శుభ్రంగా ఉంచాలి. మనం ఇష్టపడి రాజకీయాల్లోకి వచ్చాం. ఎవరూ మనమీద బలవంతంగా రుద్దలేదు. అందువల్ల కష్టపడి పనిచేయాల్సిందే. కోటి మంది జనాభాలో 150 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఇది గొప్ప అవకాశం. ఈ కార్పొరేటర్ ఎమ్మెల్యేగా పోటీచేస్తే బాగుంటుంది అనే రీతిలో పేరు తెచ్చుకోవాలి.

కార్పొరేడర్'-19

మంత్రిని తిననీయొద్దు.. నిద్రపోనీయొద్దు...

ముంబైలో ఓ సెకండ్ కూడా కరెంట్ పోదు. ఆ విషయాన్ని వాళ్లు గర్వంగా చెప్పుకుంటారు. మనకు కూడా అలానే ఉండాలి. దీనికోసం ఐలాండ్ పవర్ సప్లయ్ ఉండాలి. ప్రభుత్వం ఈ పనిచేస్తుంది. మీరు దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. దానిపై పోరాడాలి. ఒకే ప్రభుత్వం ఉన్నా ఫైట్ చేయాలి. మనిసిపల్ శాఖ మంత్రిని తిన నీయొద్దు.. నిద్రపోనియొద్దు. పట్టు పడితే అలా ఉండాలి.

ప్రగతి రిసార్ట్స్‌లా మారుద్దాం

కెనడాలో మనిషికి 8953, రష్యాలో 4460, అమెరికాలో 716, చైనాలో 102 చెట్లు ఉన్నాయి. ఇండియాలో మాత్రం ఒక్కో మనిషికి 28 చెట్లు మాత్రమే ఉన్నాయి. ఇక్కడి ప్రగతి రిసార్ట్స్‌లో ప్రతి మనిషికి 5వేల చెట్లున్నాయి. మన హైదరాబాద్‌లోనే ప్రగతి రిసార్ట్స్‌లో ఉన్న పరిస్థితి ఇది. మనం నగరంలో చేయలేమా..? ప్రత్యేక శ్రద్ధ చూపితే ప్రగతి రిసార్ట్‌లా మంచి ఫలితముంటుంది. హైదరాబాద్‌ను ప్రగతి రిసార్ట్‌లా మారుద్దామా.. లేకుంటే పెంటకుప్పలా మారుద్దామా..? హైదరాబాద్‌కు మంచి చేయాలనుకుంటే.. ఆ అవకాశం మీ చేతుల్లో ఉంది. ఏం చేయాలనే దానిపై ఒకేతాటిపైకి రావాలి. అన్ని విషయాలూ ప్రతి కార్పొరేటర్‌కూ తెలియాలి.

ప్రజల భాగస్వామ్యంతోనే విశ్వనగరం

ప్రజలను భాగస్వాములను చేయకుండా హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చడం సాధ్యం కాదు. విశ్వనగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి కార్పొరేటర్ చిత్తశుద్ధితో కర్తవ్యాన్ని నిర్వహించాలి. నగరం ఇంతకాలం దానంతట అదే విశిష్ట లక్షణంతో మనగలిగిందే తప్ప గత పాలకులు చేసింది శూన్యం. మీరు తలుచుకుంటే హైదరాబాద్‌ను అద్దంలా తయారుచేసుకోవచ్చు. మీరు బస్తీ కథానాయకుల్లా మారిన రోజు నగరాభివృద్ధిని ఆపడం ఎవరి తరం కాదు. 'కార్పొరేటర్లు తలుచుకుంటే ఏదైనా చేయొచ్చు. జీహెచ్ఎంసీలో మూడింట రెండొంతుల మెజార్టీ ఉంది. ఏదైనా మీరు నిర్ణయించవచ్చు. అవసరమైతే మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు. చేస్తారా..? లేదా..? అన్నదే ఇక్కడ పాయింట్. హైదరాబాద్ డ్రై సిటీ కావద్దు. లవబుల్, లివబుల్ సిటీగా ఉండాలి.

దందా పోవాలి

జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు చాలామంది నాతో మాట్లాడారు. ఎన్నికలు ఇప్పుడప్పుడే వద్దని చెప్పారు. నేను చేయించిన సర్వేల్లో ప్రజలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కారణం ఏమిటని విశ్లేషిస్తే గతంలోని కార్పొరేటర్ల అవినీతి అని తేలింది. ఎవరైనా ఇల్లు కట్టుకోవడానికి ఓ ట్రక్ ఇసుక వేయించుకుంటే వెంటనే అక్కడ కార్పొరేటర్‌కు సంబంధించిన మనుషులు ప్రత్యక్షమయ్యేవారు. అందువల్లే కార్పొరేషన్ ఎన్నికలు వద్దని చాలామంది చెప్పారు. ఈ దందాలకు స్వస్తి పలకాలి. ఇలాంటి బతుకు మనకు కావాలా..? జీవితానికి సార్థకత ఉండాలా.. వద్దా..?

ప్రజలు కోరుకునేది కనీస సౌకర్యాలు

కూరగాయల మార్కెట్లు లేవు. రోడ్లు బాగాలేవు. బస్ బేలు లేవు. ఇప్పుడు వస్తుంటే చూశా. మెహిదీపట్నం దగ్గర పబ్లిక్ మీటింగ్‌కు వచ్చినట్టు జనం ఉన్నరు. టాయిలెట్లు లేవు. మహిళలకు ప్రత్యేక టాయిలెట్లు లేవు. ప్రజలు కోరుకునేది కనీస సౌకర్యాలు. వాటిని తీర్చాల్సిన అవసరం ఉంది. గతంలో హైదరాబాద్ ఎలా ఉంది..? ఇప్పుడు హైదరాబాద్ ఎలా ఉంది..? భవిష్యత్ హైదరాబాద్ ఎలా ఉండాలి..? ఈ ప్రశ్నలకు జవాబులు రాస్తే మొత్తం ప్లాన్ వస్తుంది.

అదే జరిగితే... ఇక్కడా రైళ్లలో నీళ్లు తేవాలి

నాగార్జునసాగర్ నుంచి తెలంగాణకు, ఏపీకి నీరివ్వాలి. లెవల్ తగ్గిపోతే హైదరాబాద్‌కు తాగునీరు ఉండదని ఓ పంచాయితీ. నీరు వదలకపోతే మాకు ఇబ్బందని వాళ్ల పంచాయితీ. ఈ పంచాయితీ పోవాలంటే హైదరాబాద్ తాగునీటికి ఓ ప్రత్యేక రిజర్వాయర్ ఉండాలి. మహారాష్ట్రలోని లాతూర్‌కు రైళ్లలో నీరు సరఫరా చేస్తున్నారని పేపర్లలో చూశా. మనకు వచ్చే పైపులైన్లు కొంచెం ఎక్కువ దెబ్బతింటే..? మనకు ఉన్నారుగా.. పిచ్చోళ్లవంటి తీవ్రవాదులు. వీరు ఆ పైపులను పేల్చివేస్తే మన పరిస్థితి కూడా అంతే. హైదరాబాద్‌కు కూడా రైళ్లలో నీటిని సరఫరా చేయాల్సిందే. అదీ మన దుస్థితి.

కొసమెరుపు- అవినీతికి పాల్పడొద్దు.. ఆదర్శంగా ఉండాలి. అభివృద్ధే పరమావధిగా పనిచేయాలి. దందాల్ బంద్ చేయాలి అని సీఎం హితోపదేశం చేశారు. ప్రస్తుతం మన కార్పొరేటర్లు ఏం చేస్తున్నారు.. ఎలా వ్యవహరిస్తున్నారు?

బ్రోకర్లను నియంత్రించాలి

రెండు పడకల ఇళ్ల నిర్మాణం మీ బాధ్యత. కట్టి తీరాలి. 1.14 లక్షల దరఖాస్తులు వచ్చాయి. చాలా మంది భయపడ్డారు. నేను సంతోషపడ్డా. మా కార్పొరేటర్లు సీఎంతో కొట్లాడుతరు. ఇళ్లు కట్టిస్తరు అనే నమ్మకం ప్రజల్లో ఉంది. అందుకే అన్ని దరఖాస్తులు వచ్చాయి. బ్రోకర్లు తయారై ప్రజలను దోచేస్తున్నరు. వారికి అడ్డుకట్ట వేయాలంటే మీరే కష్టపడాలి. కార్పొరేటర్లకు శిక్షణ శిబిరం ఎప్పుడో పెట్టాలనుకున్నా. ఎందుకంటే ఆలస్యం అయిన కొద్దీ అధికారులే కొత్తగా ఎన్నికైన మిమ్మల్ని చెడగొట్టే అవకాశముందని నా భయం. అందుకే మునిసిపల్ మంత్రి (కేటీఆర్)పై ఒత్తిడి చేసి ఇక్కడ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయించా.

రేపు : మిగతా పార్టీల నేతలు ఇచ్చిన హామీలు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఖో-ఖో విజేత హైదరాబాద్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఖేలో భారత్ అభియాన్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా బండ్లగూడలోని మహావీర్ కళాశాలలో ఈ నెల 24న జరిగిన ఖో-ఖో చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ జిల్లా విజేతగా నిలిచింది. టైటిల్ గెలిచిన హైదరాబాద్ జట్టు వచ్చే నెల 4, 5వ తేదీల్లో బెంగళూరులో జరగనున్న జాతీయ స్థాయి చాంపియనషిప్‌కు అర్హత సాధించింది

ఉత్తమాశ్వం 'లైక్ వైజ్'

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి టర్ఫ్‌ప్రతినిధి): స్టీవర్ట్స్ కప్ 1400 మీటర్ల ఈవెంట్‌లో భాగంగా మలక్‌పేట్ రేస్ కోర్స్ క్లబ్‌లో ఆదివారం జరగనున్న రేసులకు ఆంధ్రజ్యోతి సెలక్షన్స్ ఈ విధంగా ఉన్నాయి.

సెలెక్షన్స్: తొలి రేసు: 1.మెరీనా డెల్ రే, 2.ఫ్రీ ఈగిల్, 3.హెవెన్ కెన్ వెయిట్, **రెండో రేసు:** 1.షార్ప్ ఐ, 2.ఫ్యాబ్లస్ ఆర్ట్, 3.లార్డ్ గిఫ్ట్, **మూడో రేసు:** 1.గార్డియన్ లేడీ, 2.షేక్స్పియర్, 3.కంపోజర్, **నాలుగో రేసు:** 1.అలీ షాన్, 2.న్యూకమర్, 3.పమేలా, **ఐదో రేసు:** 1.లైక్ వైజ్, 2.రాయల్ డైనమైట్, 3.అరగొండ ప్రిన్సెస్, **ఆరో రేసు:** 1.హంటర్ ప్రైడ్, 2.ప్రిన్సెస్ బాలెరినా, 3.రొమాంటిక్ ఫైర్, **ఏడో రేసు:** 1.సెఫరినా, 2.నెల్లీ, 3.ప్రిన్సెస్, **ఎనిమిదో రేసు:** 1.దట్స్ మై డార్లింగ్, 2.విజయ్ విరాజ్, 3.కలర్స్, **తొమ్మిదో రేసు:** 1.రేసింగ్ ఐకాన్, 2.నోవిటియస్, 3.ఆసమ్ షో, **ఉత్తమాశ్వం:** లైక్ వైజ్, **తొలి జాక్‌పాట్:** 1, 2, 3, 4, 5, **రెండో జాక్‌పాట్:** 5, 6, 7, 8, 9, **ఫస్ట్ ట్రెబుల్:** 1, 2, 3, **సెకండ్ ట్రెబుల్:** 4, 5, 6, **థర్డ్ ట్రెబుల్:** 7, 8, 9.

సుజాత స్కూల్ శుభారంభం

ఏపీ, తెలంగాణ ప్రాంతీయ పాఠశాలల క్రీడలు

పోటీలో దృశ్యం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఏపీ, తెలంగాణ రీజినల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా జరుగుతున్న వాలీబాల్ పోటీల్లో సీనియర్ బాలుర విభాగంలో సుజాత పబ్లిక్ స్కూల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ జట్లు శుభారంభం చేశాయి. శనివారం జరిగిన ఆరంభ మ్యాచ్‌లో సుజాత స్కూల్ 2-0తో జాన్సన్ గ్రామర్ స్కూల్-బిపై విజయం సాధించింది. హెచ్‌పీఎస్ (బేగంపేట్) 2-0తో షేర్‌వుడ్ పబ్లిక్ స్కూల్-ఎపై గెలిచింది. ఎస్‌డీపీ హయ్యర్ సెకండరీ (ఎన్‌జీవీ) స్కూల్ 2-0తో ఫ్యూచర్ కిడ్స్ (ఆర్‌జేఎంఏ)పై నెగ్గింది. హెరిటేజ్ వ్యాలీ 2-0తో సెయింట్ జోసెఫ్ (కింగ్‌కోఠి)ని ఓడించింది. ఫ్యూచర్ కిడ్స్ (హైదరాబాద్) 2-1తో అభ్యాస పబ్లిక్ స్కూల్‌పై గెలిచింది. లయోలా పబ్లిక్ స్కూల్ (గుంటూరు) 2-0తో ఇంటర్నేషనల్ స్కూల్ (హైదరాబాద్)పై నెగ్గగా.. సెయింట్ జోసెఫ్ (మలక్‌పేట్) 2-0తో సత్యసాయి (గుంటూరు)పై, సెయింట్ జోసెఫ్ (హబ్సిగూడ) 2-0తో సెయింట్ మేరీస్ (కావలి)పై గెలిచాయి.

ఆసియా త్రోబాల్‌కు హైదరాబాద్ జట్టిదే

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): మలేసియాలో ఈ నెల 28 నుంచి 30 వరకు జరగనున్న ఆసియా త్రోబాల్ క్లబ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొననున్న హైదరాబాద్ త్రోబాల్ క్లబ్ జట్టును శనివారం ప్రకటించారు. సోమాజిగూడలోని విల్లా మేరీ ఇన్‌స్టిట్యూట్ నుంచి ఆరుగురు క్రీడాకారిణిలను ఈ జట్టుకు ఎంపిక చేశారు. శ్వేత, ప్రత్యూష, మనస్వినా, శిఖర, ఇషా, నిఖిత జట్టులో చోటు దక్కించుకున్నారు. ఈ టోర్నీలో మలేసియా, భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్ నుంచి 14 జట్లు పోటీపడుతున్నాయి.

స్పోర్టివ్ టీమ్ విజయం

హెచ్‌సీఏ ఎ-డివిజన్ లీగ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హెచ్‌సీఏ ఎ-డివిజన్ రెండ్రోజుల లీగ్‌లో స్పోర్టింగ్ టీమ్ 6 వికెట్లతో ఎంసీసీపై విజయం సాధించింది. శనివారం జరిగిన ఈ పూల్-ఎ మ్యాచ్‌లో తొలుత ఎంసీసీ జట్టు 37.2 ఓవర్లలో 96 పరుగులకే ఆలౌటైంది. సూర్యతేజ 4, విఘ్నేశ్వర్ 3 వికెట్లు తీశారు. అనంతరం స్పోర్టింగ్ 22.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విఘ్నేశ్వర్ (54) అర్ధ సెంచరీ చేశారు. ఇక హెచ్‌పీఎస్ (బేగంపేట్)పై రాజు సీసీ 34.1 ఓవర్లలో 85 పరుగులకే కుప్పకూలింది. నిర్భయ్ రెడ్డి (52) ఒక్కడే రాణించాడు.

మొయినుద్దౌలాకు వర్షం దెబ్బ

మొయినుద్దౌలా గోల్డ్ కప్ టోర్నీలో నాలుగో రౌండ్ మ్యాచ్‌లకు వర్షం దెబ్బ తగిలింది. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా శనివారం జరగాల్సిన మ్యాచ్‌లకు 28వ తేదీకి వాయిదా వేశారు.

గౌతమ్‌కు రెండో స్థానం

గౌతమ్‌కు జీఎన్ఐ వైస్ చైర్మన్ కోహ్లీ అభినందన

ఇబ్రహీంపట్నం: మాస్టర్ ఒరేటర్ చాంపియన్ షిప్‌లో గురునానక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఇబ్రహీంపట్నం) సీఎస్ఈ ఫైనలియర్ విద్యార్థి ఎస్.గౌతమ్ రెడ్డి రెండో స్థానంలో నిలిచాడు. గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో జూలై 15 నుండి ఈ నెల 13 వరకు నిర్వహించిన ఈ పోటీల్లో తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 2200 మంది విద్యార్థులు పాల్గొనగా సీబీఐటీకి చెందిన దేవయానిరెడ్డి విజేతగా నిలిచింది.

జంటనగరాల బాలబాలికలకు
గ్రీన్ గణేశా పోటీలు

● కోటి రూపాయల వరకు

బహుమతులు అందజేయనున్న ఐటీ సంస్థ

బర్కత్‌పుర: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జంటనగరాల్లోని బాలబాలికలకు గ్రీన్ గణేష్ ఆవశ్యకతపట్ల పూర్తి అవగాహన పెంపొదించేందుకు గ్రీన్ గణేశా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇన్నొవేర్ ఐటీ సొల్యూషన్ సంస్థ వెల్లడించింది. అగ్మెంటెడ్ రియాల్టీ టెక్నాలజీని ఉపయోగించి బాలబాలికల కోసం స్కైఫీ కిడ్స్ యాప్‌ను అభివృద్ధి చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈ పోటీలలో పాల్గొనదలిచిన బాలబాలికలు ఈ యాప్ ద్వారా గణేష్ కలర్ కాంటెస్ట్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పాల్గొనవచ్చని వారు చెప్పారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్నొవేర్ ఐటీ సంస్థ సీఈఓ ఎర్ర శివాజీ ఈస్ట్ ఎఫ్ఎక్స్‌ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కపిల్ సురవరం మాట్లాడారు. స్కైఫీ గణేష్ సెల్ఫీ కాంటెస్ట్ పేరుతో రెండు సంవత్సరాల నుంచి 7సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని వారు చెపారు. ఈ పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు కోటి రూపాయల వరకు బహుమతులు అందజేస్తున్నట్లు వారు చెప్పారు. పోటీల్లో పాల్గొనే బాలబాలికలు ముందుగా కలర్ షీట్లను స్పాన్సర్ల నుంచి ఉచితంగా పొందవచ్చని లేదా స్కైఫీ కిడ్స్ యాప్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వారు చెప్పారు. టచ్ త్రిడెమో కెమెరా ద్వారా స్కైఫీ గణేశాతో సెల్ఫీ దిగి ఆ తరువాత కలర్‌వేసిన గణేష్ షీట్‌ను స్కైఫీ గణేశాలో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని వారు వివరించారు. ఈ పోటీలకు సహాయసహకారాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రజ్యోతి, ఏబీఎన్, కళామందిర్, జీవోటీ, క్రింస్టోన్, ఉలవచారు, స్క్యూప్స్, డెంటేషన్, చాక్లెట్‌హబ్, ఈస్ట్‌ఫిక్స్, ఫాజ్ బ్యాక్‌స్టేజ్‌పాస్‌ల సంస్థల్లో గణేష్ షీట్లు ఉచితంగా పొందవచ్చని వారు చెప్పారు. ఇప్పటికే మెదక్‌జిల్లా పాలనా యంత్రాంగం, జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్ అధికారులు ఈ పోటీపై పిల్లల్లో కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణకై అవగాహన పెంపొందిస్తూ పోటీల్లో పాల్గొనాలని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారని వారు చెప్పారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. స్కైఫి కిడ్స్. ఇన్ లేదా స్కైఫీగణేశాలో గానీ 9848537779/ 040-42015488 ఫోన్ నెంబర్‌లలో సంప్రదించవచ్చు.

రైల్వేస్టేషన్‌లో యాచకురాలి మృతి

అనాథగా మిగిలిన చిన్నారి ● పలువురిని కలిచివేసిన సంఘటన

తల్లి చనిపోవడంతో ఏడుస్తున్న చిన్నారి

అడ్డగుట్ట : కళ్ల ముందే తల్లి శవం.. ప్రాణం లేని తల్లిని లేపుతూ తల్లడించిన చిన్నారి.. ఏం జరిగిందో పాపాం చిన్నారికి తెలియదాయే.. తల్లి కోసం ఏడుస్తు కనిపించిన దృశ్యం పలువురిని కంటతడిపెట్టించింది.. గత కొద్ది నెలల నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాంలపై యాచిస్తున్న ఓ చిన్నారి తల్లి అకస్మాత్తుగా చనిపోయింది. ఏడాది చిన్నారి ఆనాథగా మారడంతో సికింద్రాబాద్ రైల్వే పోలీసులు చిన్నారిని శిశువిహార్‌కు తరలించారు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్ ఫాం 8 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై గుర్తుతెలియని 40 ఏళ్ల మహిళ బ్రిడ్జిపై అడుక్కుంటుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. పక్కన ఏడాది కుమార్తె ఏడుస్తూ ప్రయాణికుల కంట్లో పడింది. వెంటనే ప్రయాణికులు సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై చనిపోయి ఉన్న మహిళను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. రైల్వేస్టేషన్‌లో అనాథ మిగిలిన చిన్నారికి రైల్వే పోలీసులు చిన్నారికి స్నానం సపర్యలు చేయించి అమీర్‌పేట్ శిశువిహార్‌లోచేర్పించారు. మృతురాలి ఆచూకి అడ్రస్ కోసం పోలీసులు ప్రయత్నం చేస్తున్నారు. గత జూన్ 10న ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌లో ఇదే తరహాలో తల్లి ఫిట్స్‌తో చనిపోవడంతో ఆరేళ్ల బాలుడు అనాథ కావడంతో శిశువిహార్‌కు తరలించగా తల్లి ఆచూకి ఇంత వరకు తెలియరాలేదు.

డివైడర్‌ను ఢీ కొట్టిన బీఎండబ్ల్యూ కారు

ప్రమాదానికి కారణమైన బీఎండబ్ల్యూ కారు

బంజారాహిల్స్: డ్రంకెన్ డ్రైవ్‌లపేరుతో ట్రాఫిక్ పోలీసులు ఎన్ని తనిఖీలు నిర్వహించిన వాహన చోదకుల్లో మాత్రం మార్పు రావ డం లేదు. శుక్రవారం రాత్రి బంజారాహిల్స్‌రోడ్డు నెంబరు 12 నుంచి ఫిలింనగర్‌కు వెళ్లే దా రిలో వేగంగా వెళుతున్న ఓ బీఎండబ్ల్యూ (ఏపి 12కె 4444) కారు డివైడర్‌ను ఢీకొట్టిం ది. పెద్ద శబ్దం రావడంతో స్థానికులు గుమ్మికూడటంతో డ్రైవర్ సీటులో ఉన్న యువకుడు కారును అక్కడే వదిలేసి పారిపోయాడు. అం తకు ముందు ఓ మహిళ కూడా మద్యం సీ సాతో కారులో నుంచి దిగినట్టు స్థానికులు చె బుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కారును స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. కారు మహేష్ అనే వ్యక్తి పేరు మీద ఉన్నట్టు గుర్తించారు. కారులో ఎవరు ప్రయాణించారనేది తెలుసుకునేందుకు పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించారు.

దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడి అరెస్ట్

వివరాలను వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ ఏసీపీ కె.గంగారెడ్డి

రాజేంద్రనగర్ : ముంబైలో వేశ్యా గృహాలలో జల్సాలు చేయడం కోసం అలవాటు పడిన ఓ యువకుడు గడిచిన 8 నెలల్లో 10 దొంగతనాలకు పాల్పడి వచ్చిన డబ్బుతో తరచూ ముం బైకు వెళ్తూ జల్సాలు చేస్తు న్నాడు. 15 రోజులకొకసారి ముంబైకు వెళ్లి వస్తూ జల్సాగా గడుపుతున్న ఆ యువకున్ని రాజేంద్రనగర్ పోలీ సులు అనుమానంతో అరెస్ట్ చేసి విచారించగా తానే దొంగ తనా లకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నాడు. నౌ నంబర్‌లో ఓ స్విఫ్ట్ కారును పెట్రోల్ పోసి తగులబెట్టినట్లు ఒప్పుకున్నాడు. అతని తోపాటు ఓ కేసులో నేరంలో పాల్గొన్న మరో యువకుడిని కూడా అరెస్ట్ చేశారు. వారి నుంచి ఐదు తులాల బంగారం, 40 తులాల వెండి, మూడు టీవీలు, రెండు బైక్‌లు, పలు భూడాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాజేంద్రనగర్ ఏసీపీ కా ర్యాలయంలో ఏసీపీ కె.గంగారెడ్డి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వి.నాగయ్య, డీఎస్సై శేఖర్‌రెడ్డిలతో కలిసి వివరాలను వెల్లడించారు.

చిన్నతనం నుంచే నేరాలు

చింతల్‌మెట్ వాదియె మహమూద్ ప్రాంతానికి చెందిన మహ్మద్ గౌస్‌పాషా అలియాస్ షేక్ గౌస్‌పాషా అలియాస్ ఖూని గౌస్ (22) పాత నేరస్తుడు. ఏడో తరగతి వరకు ఉర్దూ మీడియం చదువుకున్న గౌస్‌పాషా 2011 నుంచి దొంగతనాలకు పాల్పడుతున్నాడు.2 కేసుల్లో నిందితునిగా ఉన్న అతన్ని మైనర్‌గా ఉన్నందున గతంలో సైదాబాద్‌లోని జువైనల్ హోంలో ఉంచారు. బయటికి వచ్చిన గౌస్‌పాషా 2013లో లంగర్‌హౌజ్‌లో రూ.4.5 లక్షల నగదును దొంగిలించాడు. కాలాపత్తర్, బహదూ ర్‌పురా పరిధిలో 2 దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్ళాడు.

మార్పు కోసం ముంబైలోని జమాత్‌కు పంపిస్తే

జైలు నుంచి వచ్చిన గౌస్‌పాషాను 2017లో వాదియె మహమూద్ బస్తీకి చెందిన పెద్దలందరూ కలిసి గౌస్‌పాషాలో మార్పు తేవడానికి ధార్మిక విద్య నేర్పించడానికి ముంబై పంపించారు. ముంబైకు వెళ్ళిన గౌస్‌పాషాలో ఎలాంటి మార్పు రాలేదు. ముంబైలోని గ్రాండ్ రోడ్‌లో గల వేశ్యా గృహాలకు వెళ్తూ మరింత చెడిపోయాడు. అనంతరం హైదరాబాద్‌కు వచ్చిన అతను వాదియె మహమూద్, అత్తాపూర్, నందిముస్లైగూడ, హైదర్‌గూడ తదితర ప్రాంతాల్లో పలు దొంగతనాలు చేశాడు.

అంతర్జాతీయ బయోఫార్మా రంగంలో భాగ్యనగర ఖ్యాతిని ద్విగుణీకృతం చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త...దేశంలోనే తొలి బయోటెక్నాలజీ పరిశ్రమ వ్యవస్థాపకుడు...అప్పటివరకు అమెరికా, ఫ్రాన్స్ దేశాలకే పరిమితమైన ప్రాణాంతక "హెపటైటిస్-బి" వ్యాక్సిన్ ను భారత్‌లో ఉత్పత్తి చేయడంతోపాటు, తక్కువ ధరకే ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చిన శాస్త్రవేత్త.. 'శాంతా బయోటెక్నిక్స్' ఫౌండర్ చైర్మన్, 'పద్మభూషణ్' అవార్డు గ్రహీత కోడూరు ఈశ్వర వరప్రసాద్‌రెడ్డి. తను సాధారణ ఉద్యోగి స్థాయి నుంచి ఉన్నత శిఖరాన నిలవడానికి ప్రేరణ హైదరాబాద్ అని ఆయన చెబుతున్నారు. ఇంకా! 50ఏళ్ల నగర వాసంలోని కొన్ని మధురజ్ఞాపకాలను వరప్రసాద్‌రెడ్డి మనతో పంచుకుంటున్నారు. ఆ విశేషాలు..ఇవి!

గతమొక స్వర్ణయుగం

● కె.ఎల్.వరప్రసాద్ రెడ్డి, శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకుడు

[అడుగు జాడ]

ఫేవరెట్ ఫుడ్ స్పాట్స్..

మాంసాహారం తినేరోజుల్లో లిబర్టీ దగ్గర "మ్యాండరిన్" హోటల్‌కి రెగ్యూలర్‌గా వెళుతుండేవాడ్ని. బ్యాచిలర్ జీవితం గడిపేప్పుడు ఆబిడ్స్‌లోని "తాజ్‌మహల్" హోటల్, ఆ పైన ఉన్న "ప్యాలెస్ హైట్స్"లోని భోజనం ఇష్టం. ఇప్పుడు బయట ఆహారం తీసుకోడం తగ్గించాను. ఎప్పుడైనా తినాలనిపిస్తే, గ్రాండ్ కాకతీయలోని దక్షిణ్ రెస్టారెంట్‌కి వెళుతుంటాను.

సహచరి వసంతతో వరప్రసాద్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

తొలిసారిగా 1967లో హైదరాబాద్ వచ్చాను. అప్పుడు నేను కాకినాడలో ఇంజనీరింగ్ చదువుతున్నాను. కళాశాల సాంస్కృతిక విభాగ కార్యదర్శిని కావడంతో, మేం నిర్వహిస్తున్న ఓ సభకు ఆచార్య సి.నారాయణరెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించేందుకు ఇక్కడకు రావాల్సివచ్చింది. అప్పటికే 'ట్యాంక్‌బండ్', 'హోటల్ రిట్జ్', "లక్డీకపూల్, 'చిక్కడపల్లి' వంటి పలు ప్రదేశాలు యద్దనపూడి నవలల ద్వారా నాకు పరిచయమే. అయితే వాటన్నింటినీ కళ్లారా చూడాలన్న ఆశ మనసులో ఉన్నా, సమయాభావం వల్ల కుదర్లేదు. దాంతో సికింద్రాబాద్‌లో రైలుదిగి, నేరుగా అశోక్‌నగర్‌లోని సినారె ఇంటికెళ్లి, ఆయన్ని ఒప్పించి కాకినాడ తీసుకెళ్లాను. ఆ తర్వాత 1972లో డిఫెన్స్ రీసెర్చ్ ల్యాబ్ సైంటిస్ట్‌గా ఉద్యోగం వచ్చింది. అశోక్‌నగర్‌లోని ఓ చిన్న గదిలో బ్యాచిలర్‌గా నా నగర జీవితం మొదలైంది. అశోక్‌నగర్ నుంచి కోఠి, అక్కడ నుంచి చంద్రాయణగుట్టలోని ఆఫీసుకు చేరుకోవడం.. ఆ బస్సు ప్రయాణం ఎంత హాయిగా ఉండేదో. నగర రోడ్లన్నీ విశాలంగా ఉండేవి. ఆనాడు ఉదయం 7గంటలకు రోడ్డు మీద కనిపించే దృశ్యం.. 'అక్కడక్కడ రిక్షాలు, ఒకటో రెండో స్కూటర్లు, చాలా అరుదుగా కారు కనిపించేది.' రణగొణ ధ్వనులతో కిక్కిరిసినట్లుండే అప్పటికింకా పట్టణంకూడా కాని నా సొంతూరు నెల్లూరుకన్నా, హైదరాబాద్ ప్రశాంతంగా అనిపించింది. శని, ఆదివారం సెలవుకావడంతో నగర సందర్శనతో సరిపోయేది. ట్యాంక్‌బండ్ ఓ ప్రత్యేక ఆకర్షణ. అప్పుడే బిర్లా మందిర్ నిర్మాణం జరుగుతోంది. ఇక నౌబత్ పహడ్ పైకి ఎక్కి, అక్కడనుంచి శ్వేతసౌధంలా మెరిసిపోయే అసెంబ్లీ.. ఓ సుందర దృశ్యం.

నాకిష్టమైన ప్రదేశాలు..

వినాయక చవితి తొమ్మిది రోజులు నగరమంతా కొత్త శోభను సంతరించుకునేది. ఇక్కడకొచ్చే వరకు నాకు హోళీ తెలీదు. దసరా, రంజాన్, క్రిస్మస్ ఇలా ప్రతి పర్వదినం నాడు నగరం పండుగవాతావరణంతో నిండుగా కనిపించేది. ఈ సిటీ నాకెన్నో కొత్త విషయాల్ని నేర్పించింది. కొత్త సంస్కృతుల్ని పరిచయం చేసింది. నేను అమితంగా ఇష్టపడే ప్రదేశం రవీంద్రభారతి. ఆంధ్రసారస్వత పరిషత్‌లో నిత్యం సాహిత్య సమావేశాలు జరుగుతుండేవి. అప్పుడే సినారె, దేవులపల్లి రామానుజరావు, వంగపల్లి విశ్వనాథం, ఇరివింటి కృష్ణమూర్తి వంటి సాహితీవేత్తల ఉపన్యాసాలు వినే అవకాశం దక్కింది. త్యాగరాయగాన సభలో జరిగే 'సంగీత విభావరులు' వీనులవిందు కలిగించేవి. ఈ నగరం అక్కినేని నాగేశ్వరావు, కె. రాఘవేంద్రరావు, కీరవాణి వంటి గొప్ప సినిమా, సాహిత్య ప్రముఖులెందరినో స్నేహితులుగా నాకు అందించింది. నన్ను సభలో సాధారణ ప్రేక్షకుడి స్థాయి నుంచి, వేదికపై ముఖ్య అతిథి స్థానంలో నిలిపింది భాగ్యనగరం. ఇక్కడే ఎంతో మంది సాహితీవేత్తలు, సంగీత విద్వాంసుల సహచర్యం లభించింది. లలితకళాతోరణంలో జరిగిన అవధాన ప్రక్రియ నన్ను అలరించింది. ఆ తర్వాత అదృష్టం కొద్దీ రెండు అవధానాలకు ఆర్థిక సహకారం అందించే అవకాశం దక్కింది. సాయిచంద్ సంగీత అవధానం నన్ను ఆకట్టుకుంది.

స్కూటర్‌పై షికారు..

1973లో వసంతతో వివాహం జరిగింది. మలక్‌పేట్‌లోని బ్రహ్మానంద నగర్‌లోని ఓ అపార్టుమెంట్‌లో ఉండేవాళ్లం. నగరంలో అప్పుడప్పుడే అపార్టుమెంట్ కల్చర్ మొదలవుతున్న రోజులవి. ఇంటి అద్దె నెలకు రూ.150. మేం ఐదో అంతస్తులో ఉండేవాళ్లం. అక్కడుండగానే రచయిత ఎమ్బీఎస్ ప్రసాద్, రోహిణి పరిచయమయ్యారు. ముగ్గురం కలిసి "సందీప్త" అని చేతిరాత మాస పత్రికను నడిపాం. కొద్ది రోజుల తర్వాత స్కూటర్ కొనుకున్నాను. అప్పుడు లీటరు పెట్రోలు ధర రూ1.50. స్కూటర్‌పై నేను, వసంత కలిసి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో సినిమాకెళ్లేవాళ్లం. తిరుగు ప్రయాణంలో ఆబిడ్స్‌లోని "తాజ్‌మహల్" హోటల్‌లో టిఫిన్ తిని, ఆ పక్కనే ఉన్న మిఠాయి దుకాణంలో "బొంబాయి హల్వా" కొని ఇంటికి తెచ్చుకునేవాళ్లం. ఆ సమయంలోనే వీణ నేర్చుకోవాలన్న ఆశ కలిగింది. మలక్‌పేట్‌లోని "అన్నపూర్ణమ్మ"అనే గురువు వద్ద వీణ శిక్షణలో చేరాను. ఉద్యోగరీత్యా కుదరకపోవడంతో, శిక్షణ మధ్యలోనే ఆగిపోయింది.

తార్నాక నుంచి జూబ్లీహిల్స్..

1977లో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో చేరాను. అప్పుడే, ఓయూలో సాయంకాలం కోర్సు ద్వారా ఎంబీఏ పూర్తిచేశాను. ఆ సమయంలోనే ఇల్లు కట్టుకోవాలన్న తలంపుతో, తార్నాకలో స్థిర నివాసం ఏర్పరుచుకున్నాను. అప్పటికింకా తార్నాక జనసమ్మర్దం కాలేదు. దోమల బెడద విపరీతంగా ఉండేది. ఇక సాయంత్రమైతే చాలు ఆ పరిసర ప్రాంతంలో ఉన్న "లక్ష్మీ స్టార్చ్" అనే పరిశ్రమ నుంచి రసాయనాల కంపు ఉక్కిరిబిక్కిరి చేసేది. నాటికి పీసీబీ లేదు. ఇక ఆ ప్రాంతంలో ఉండటం కష్టమనిపించి, 1984లో జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్36లోని కొత్తఇంటికి మారాను. నాకు బాగా గుర్తు, అప్పట్లో జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి మా ఇంటి వరకు మధ్యలో మూడు, నాలుగు ఇళ్లు మాత్రమే ఉండేవి. రాత్రిపూట పోలీసులు కాలింగ్‌బెల్ కొట్టి, "ఆర్ యూ సేఫ్" అని అడిగేవారు. అంత నిర్మానుష్యంగా కూడా ఉండేది. సాయంత్రం 6 దాటితే అటువైపు ఒక్క వాహనం కనిపించేది కాదు. అదే రోడ్డులో ఇప్పుడు రాత్రిపూట 4వేల వాహనాలు తిరుగుతున్నాయి అని పోలీసులే చెబుతున్నారు. 1985లో ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలేసి, "హైదరాబాద్ బ్యాటరీస్" కంపెనీలో భాగస్వామిగా చేరాను. ఏడేళ్ల తర్వాత అక్కడ కూడా పరిస్థితులు అనుకూలించకపోడంతో, సొంతూరెళ్లి వ్యవసాయం చేద్దామన్న ఆలోచన కలిగింది.

- "లీడ్ ఇండియా" కార్యక్రమానికి నన్ను సారథ్యం వహించాల్సిందిగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆదేశించడం నాకు దక్కిన అవకాశం. 2005లో వారి చేతులమీదుగా "పద్మభూషణ్" అవార్డు అందుకోడం మరో మధురానుభూతి.
- అలనాటి నగర జ్ఞాపకాల సంగతికొస్తే...గతం ఒక స్వర్ణయుగం... కలిసినవారంతా మహామహులు. వారందరి సాంగత్యంలో నన్ను నేను శిల్పంలా చెక్కుకునే అవకాశం దక్కింది. ఇప్పుడు నగరం రూపురేఖలు మారిపోయాయి. ట్రాఫిక్ సమస్య పెరిగిపోయింది. అందుకు కారణం మారుతున్న నగరీకరణకు తగ్గట్టుగా టౌన్ ప్లానింగ్ సరిగ్గా లేకపోవడమే అని నా అభిప్రాయం. ప్రధాన కూడళ్ల వద్ద షాపింగ్ కాంప్లెక్సులు, సినిమా థియేటర్లకు ఎలా అనుమతిస్తారు. కాలుష్యం, రణగొణ ధ్వనులకు దూరంగా నగర శివార్లలోని ప్రశాంతమైన వాతావరణంలో ఇల్లు కట్టుకొని, 2012లో అక్కడికి మారాను.
- ఒత్తిడిని జయించేందుకు నా వద్ద ఉన్న దివ్యౌషధం శాస్త్రీయ సంగీతం.
- విద్యావేత్తగా సినీనటుడు మోహన్‌బాబుతో నా స్నేహబంధం ప్రత్యేకం. చెన్నైలో ఓ పాఠశాలలో అల్లు అరవింద్, నేను నాలుగేళ్లు కలిసి చదువుకున్నాం. చాలా ఏళ్ల తర్వాత, మళ్లీ నగరానికి వచ్చినప్పుడు ఆయనతో స్నేహం కొనసాగడం ఓ అనుభూతి.

కేసీఆర్‌కి కృతజ్ఞతలు..

ఇరువై ఏళ్లుగా మా కంపెనీకి నీటి సౌకర్యం లేదు. రోజుకు ఆరువందల నీటి ట్యాంకర్లు అవసరం అయ్యేవి. మా సమస్యను అర్థంచేసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు 15 రోజుల వ్యవధిలో మాకు నీటి వసతి కల్పించారు. కొంతమంది మిత్రుల సహకారంతో స్వచ్ఛందంగా కేన్సర్ రోగులకు 'హాస్‌పైస్' కట్టాలని నిర్ణయించాం. మేం తలపెట్టిన కార్యానికి తోడ్పాటుగా రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని ఉచితంగా అందించింది.

ఉస్మానియాతో అనుబంధం..

శాంతా బయోటెక్నిక్‌కు బీజం పడింది ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనే. పరిశోధనకు చాలా ఖర్చు అవుతోంది. అన్ని వనరులు నా వద్దలేవు. దాంతో ఉస్మానియా ఆచార్యుల్ని ఆశ్రయించాను. నాటి ఓయూ వీసీ ఆచార్య మల్లారెడ్డి ని కలిసి మైక్రో బయోలజీ విభాగం సహకారం కావాలని కోరాను. ఆ విభాగంలోనే ప్రొఫెసర్ గీతాశర్మ మా ఉద్యోగులకు మార్గనిర్దేశం చేసేవారు. అలా 1993, ఓయూలోని మైక్రోబయోలజీ ల్యాబ్‌లో శాంతాబయోటెక్నిక్ పురుడుపోసుకుంది. ఆరుగురు సైంటిస్ట్‌లతో పరిశోధన ప్రారంభమైంది. విదేశాల్లో బయోఫార్మారంగంలో కృషిచేసిన డా. గుంటక రాంరెడ్డి సహకారం తోడైంది. సవ్యంగా సాగుతోందనుకుంటున్న సమయంలో 13 నెలల తర్వాత ఓయూ నుంచి వెళ్లిపోవాల్సివచ్చింది. ఆ సమయంలో సీసీఎంబీ అక్కున చేర్చుకుంది.సీసీఎంబీ వ్యవస్థాపక డైరెక్టర్ పుష్ప మిత్ర భార్గవ సహకారం మర్చిపోలేనిది. కె.ఎస్.ఎన్ ప్రసాద్, రేవతి, బాలసుబ్రహ్మణ్యం వంటి శాస్త్రవేత్తలు అందించిన ప్రోత్సాహం, డా. సోమరాజు, డా. బి.ఎన్ ప్రసాద్, డా.సేతుబాబు వంటి వైద్యప్రముఖులు అందించిన తోడ్పాటుతోనే వ్యాక్సిన్‌ను అందించగలిగాం. నేను హైదరాబాద్‌లో ఉండటంవల్లే వీరందరి సహకారం నాకు తోడైంది.

ఖాళీ దొరికితే సినిమా...!

కోఠిలోని రాయల్ టాకీస్‌లో "శంకరాభరణం" ఎన్ని సార్లు చూశానో లెక్కలేదు. దీపక్ మహల్‌లో 'మాయాబజార్' చిత్రాన్ని 20కన్నా ఎక్కువ సార్లు చూసినట్లు గుర్తు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, సుదర్శన్ థియేటర్‌లో "ముత్యాలముగ్గు" సినిమా చాలా సార్లు చూశాను. బాపు, రమణ సినిమాలంటే చాలా ఇష్టం. అది ఎంత అంటే...ఆ సినిమాలకు వెళ్లి, వెళ్లి ఆ థియేటర్లతోనూ ఓ ప్రత్యేక అనుబంధం ఏర్పడేంత!. అప్పట్లో వంద స్కూటర్లు, రెండొందల సైకిళ్లు, 5లేక6 కార్లు మాత్రమే సినిమా థియేటర్ పార్కింగ్‌లో కనిపించేవి.

శాంతా బయోటెక్నిక్ ఇన్సులిన్ తయారీ విభాగ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన వరప్రసాద్ రెడ్డి

బయోఫార్మా భాగ్యనగరం..

ఓ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నప్పుడు భారత్‌కి రోగనిరోధక వ్యాక్సిన్లు అవసరం ఎంతో ఉందన్న సంగతి తెలిసింది. అదే సదస్సులో "అమెరికా, ఫ్రాన్స్ దేశాల వాకిట ముందు వ్యాక్సిన్ల కోసం భారత్ భిక్షాటన చేయాల్సిందే" అని వినిపించిన మాట నాలో ఉక్రోషం రగిల్చింది. వెంటనే అహ్మదాబాద్‌లోని ఇంటాస్ సంస్థ జోగేంద్రసింగ్‌ని కలిసి పరిస్థితి చెప్పాను. డా. రెడ్డీ ల్యాబ్స్ అధినేత డా. అంజిరెడ్డి ని కలిసి సదస్సులో భారత్‌కి జరిగిన అవమానం గురించి వివరించాను. వారేమో, మన దేశంలో బయోటెక్నాలజీ ఎక్కడుంది అనే ప్రశ్నలో ఉన్నారు. అప్పటికే హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీ బయోటెక్నాలజీలో ప్రఖ్యాతిగాంచింది. లైఫ్‌సైన్స్‌లో సీసీఎంబీకి మించిన నాలెడ్జ్ సెంటర్ ఏముంటుంది అని నా ఉద్దేశం. అప్పటికి హెపటైటీస్-బీ వ్యాక్సిన్ మన దేశంలో ఏడాదికి 1.80 లక్షల మంది పిల్లలకు మాత్రమే అందుతోంది. ఏడాదికి 2.50 కోట్లమంది పిల్లలు పుడుతున్నారు. అప్పుడు వ్యాక్సిన్ ధర రూ.750. అలా మూడు డోసులు ఇవ్వాలి. పిల్లలందరికీ ఆ వ్యాక్సిన్ అందాలి అన్న లక్ష్యంతో అడుగుముందుకేశాను. కానీ ఎలా అందించాలో అవగాహన లేదు. "మంచి చేయాలి" అన్న స్థిర నిశ్చయంతో ముందుకు సాగాను. ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చదివిన నేను, జెనటిక్ ఇంజనీరింగ్ నేపథ్యంగా 1993లో "శాంతా బయోటెక్నిక్స్" స్థాపించాను. భారతదేశంలో అప్పటివరకూ ఒక్క బయోటెక్నాలజీ పరిశ్రమ లేదు. అసలు బయోఫార్మా పరిశ్రమ ఎలా కట్టాలోకూడా నమూనా లేదు. అలాంటిది, దేశంలోనే తొలిసారి బయోఫార్మాఇండస్ట్రీని నెలకొల్పి, అప్పటివరకు అమెరికా, ఫ్రాన్సు దేశాలకే పరిమితమైన హెపటైటీస్-బీ వ్యాక్సిన్‌ను స్వీయపరిజ్ఞానంతో హైదరాబాద్ నుంచి ఉత్పత్తిచేసి దేశానికి అందించిన ఘనత శాంతబయోటెక్నిక్ కే దక్కుతుందని గర్వంగా చెబుతాను. అదే నేను నెల్లూరులో ఉంటే ఈ విజయం సాధ్యం కాదు. 1997, ఆగస్టు18 నాడు దేశంలోనే తొలిసారిగా తయారైన "రీకాంబినెంట్ హెల్త్ కేర్ ఉత్పాదన" ఆవిష్కరించారు. ఆ సమయంలో యావత్ ప్రపంచమంతా ఒక్కసారి భాగ్యనగరంవైపు తొంగి చూసిందంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం భాగ్యనగరంలో నాలుగు ప్రముఖ బయోఫార్మా ఇండస్ట్రీలు ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో 47శాతం వ్యాక్సిన్లు హైదరాబాద్‌లోనే తయారవుతున్నాయి అంటే, ప్రపంచ పటంలో భాగ్యనగర స్థానం ఏంటో ఇంతకు మించిన ఉదాహరణ మరేం ఉంటుంది.

చేనేతను ఆదుకుంటాం

● ఇండియా గ్లామర్ ఫ్యాషన్ వీక్ పోస్టర్‌ను ఆవిష్కరించిన నవీన్ మిట్టల్

సోమాజిగూడ: చేనేత రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్ అన్నారు. వరంగల్ జిల్లాలో అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేయనుందన్నారు. దీంతో చేనేత రంగంపై ఆధారపడిన ఎన్నోకుటుంబాలకు ఉపాధి లభిస్తుందన్నారు. సోమాజిగూడలోని హోటల్ పార్క్‌లో శనివారం "ఇండియా గ్లామర్ ఫ్యాషన్ వీక్ పోస్టర్"ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాషన్ షోలు, ఎగ్జిబిషన్లు, వస్త్ర రంగం అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందిస్తాయని అన్నారు. అనంతరం షో నిర్వాకురాలు అరుణాగౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్9, 10న ప్రారంభమయ్యే ఫ్యాషన్ వీక్‌లో పలువురు డిజైనర్లు, ఔత్సాహిక డిజైనర్లు పాల్గొంటారన్నారు.

ఆకట్టుకున్న మోడల్స్ షో

ఇండియా గ్లామర్ ఫ్యాషన్ వీక్ పోస్టర్ కార్యక్రమంలో మోడల్స్ తళుక్కుమన్నారు. పలు రకాల ఫ్యాషన్ దుస్తులను ధరించి క్యాట్ వాక్ చేసి ఆకట్టుకున్నారు. రౌనక్‌యార్‌ఖాన్, డిజైనర్ విజయ్‌రాణా, ఖాలీ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

రంగులు వేయండి

టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wrist-watch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్

జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▶ ....
2. BSTE ▶ ....
3. TYCI ▶ ....
4. KTEI ▶ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▶ ....
2. నంపీడ ▶ ....
3. విర్ణంస్తీ ▶ ....
4. ర్లనిక్ష్యం ▶ ....

బొమ్మ గీయండి



పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in

నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!

- జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
- ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood
hungry, lunch, nightgown, wolf, woods, woodsman

మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
చెప్పగలరా? : పాలన

లక్ష్మణ్ ఎ/సి - వరంగల్ | జయశ్రీ - నర్సంపేట్ | వెంకటేశ్వర - జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం | సుజన ఎ/సి - చిట్యాల | సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు | శ్రీనివాస - పెద్దపల్లి | శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్ | అంజిరెడ్డి - చౌటుప్పల్ | వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్ | లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి | శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ | లక్ష్మి ఎ/సి - కోరుట్ల | కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం | అచ్చిరెడ్డి - హాలియా | బాలాజీ ఎ/సి - చేర్యాల

సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15 | TIVOLI 11.00,10.00PM | ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25 | Cine Planet - కొంపల్లి 1.50,7.40PM | ASIAN - కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM | మిరాజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM | ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM | ASIAN - ఉప్పల్ 1.45,7.45 | MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30 | ఇసిఐఎల్ - 2.15,9.15 | Cinetown - మియాపూర్ 2.30PM
Cinemas ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM | INOX - బంజారాహిల్స్ 2.25,7.25 | ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM | INOX ఎంపి - కాచిగూడ 4.20PM | GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజిగిరి 4.40PM | ASIAN - కూకట్‌పల్లి 7.30PM | ఎస్2 సినిమాస్ - 2.05,7.35
Cinépolis - అత్తాపూర్ 7.35PM

లక్ష్మీకళా సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.30,6.15 | జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | శ్రీసాయిరాం - మల్కాజిగిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00 | మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గ ఎ/సి - కొత్తగూడెం
ఉదయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
వ్యాంకతిలక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణపేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వర - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి

రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి - సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన - జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15
INDIRA రామకృష్ణ ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

PRASADS 10.00,3.15,5.45,11.00 | TIVOLI సికింద్రాబాద్ - 11.00,7.40,10.30
PVR ఎ/సి - 10.40,1.35,7.15,10.10 | Cine Planet కొంపల్లి - 1.40,10.30
PVR ఎ/సి - 10.25,4.25,11.05 | దిల్‌సుఖ్‌నగర్ - 1.30,7.45,10.20
PVR ఎ/సి - 10.10,1.05,7.25,10.20 | ASIAN ఉప్పల్ - 1.50,7.40PM
PVR - 10.45,1.00,5.00,7.55,10.50 | ASIAN CINEPRIDE మూసాపేట్ - 5.45PM
INOX 10.00,12.50,7.35,10.30 | ASIAN అత్తాపూర్ - 10.30,7.45PM
INOX 10.00,3.207.45,10.30 | ASIAN RADHIKA ఎ/సి -కాప్రా - 10.45PM
Cinemas AMEERPET ఎ/సి - 2.00,7.30,10.20 | Cinetown మియాపూర్ - 11.15,9.30PM
Cinemas SHAMEERPET ఎ/సి - 11.00,5.10,7.50 | MULTIPLEX ఎల్.బి.నగర్ - 4.30PM
Cinépolis KUKATPALLY ఎ/సి - 10.45,2.10,7.45,10.45 | ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis ఎ/సి - 11.00,1.45,7.35,10.20 | GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinépolis ATTAPUR ఎ/సి - 11.00,1.45,7.35,10.20 | INDIRA స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా 70 ఎంఎం ఎ/సి - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
శ్రీసాయిరాజా ఎ/సి - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
సెన్సేషన్ ఇన్సోమ్నియా ఎ/సి - ఖైరతాబాద్ 12.00,7.00,10.00
యాకుత్ మహల్ ఎ/సి - యాకుత్‌పుర 12.00,3.00,6.30,9.30

ఎస్2 సినిమాస్ - వరంగల్ | మిరాజ్ సినిమాస్ - గుల్బర్గ | అమర్ ఎ/సి - భాల్కి
శ్రీగణేష్ - ఆదిలాబాద్ | ముక్తా ఎ2 - గుల్బర్గ | అమర్ ఎ/సి - గంగావతి
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | మిని దీపక్ సినిమా - బీదర్ | వెంకటేశ్వర - భసవకళ్యాణి
శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ | ఎస్ఎస్ఎటి - రాయచూర్ | సప్న ఎ/సి - యాదగిరి

పద్మావతి ఎ/సి కాంప్లెక్స్ కాచిగూడ 11.30,2.30,6.00,9.15

PRASADS ప్రసాడ్స్ ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45PM
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.45PM
Cinépolis సినీపోలీస్ CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 8.10PM
Cinépolis సినీపోలీస్ మంత్రామాల్ - అత్తాపూర్ 7.55PM
INOX జి.వి.కె. మాల్ ఎ/సి - బంజారాహిల్స్ 4.35PM
INOX ఐనాక్స్ ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ 7.35PM
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 4.30PM
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట 2.00PM
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 2.30PM
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ 1.40PM
Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ 1.40PM
మీరాజ్ సినిమాస్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
ASIAN ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 4.50PM
TIVOLI టివోలి సినిమాస్ ఎ/సి - సికింద్రాబాద్ 5.00PM

ఇంద్ర స్వప్న మాల్ ఎ/సి - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గ
శెట్టి మల్టీప్లెక్స్ 70 ఎ/సి - గుల్బర్గ | మినీ ఫిరోజ్
మీరజ్ సినిమాస్ ఎ/సి - గుల్బర్గ | 70 ఎంఎం ఎ/సి - బీదర్

RAGHUVARAN IS BACK
నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇన్సోమియ - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

ASIAN CINEPRIDE మూసాపేట్ 11.00,2.30,9.30 | Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30 | Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM | Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40 | Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 7.35PM | TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM | Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN SHAH ఎ/సి - చింతల్ 2.30 PM | ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15 | Swapna కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45 | ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00 | Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM | MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40 | ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM | GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM | SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 11.00,7.30 | ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్ | సాగర్ డీలక్స్ - మెదక్ | సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్ | సంతోష్ - రామాయంపేట | వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల | అశోక ఎ/సి - కల్వకుర్తి | వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని | అలంకార్ - సూర్యాపేట్ | వెంకటేశ్వర - మరిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం | వెంకట్రామ - వరంగల్
పరమేశ్వరి - కొత్తగూడెం | సాంబశివ - ఖాజీపేట్
వేణుగోపాల్ - పాల్వంచ | సంతోష్ - రామయంపేట్ | GLOBAL CINEMAS

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు

ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

కరెంట్ అఫైర్స్

రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..

దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ఖైరతాబాద్ గణపతి వద్ద శుక్రవారం రాత్రి, శనివారం సాయంత్రం కురిసిన వర్షాలకు రోడ్లు జలమయమయ్యాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు కురిసిన భారీ వర్షంతో గణపతి ప్రాంగణం ఎదురుగా ఉన్న రోడ్డు, మింట్ కాంపౌండ్ రోడ్డు, ఐమాక్స్ ఎదురుగా, ఖైరతాబాద్ రైల్వే గేటు చౌరస్తా, గజ్జెలమ్మ దేవాలయం వీధుల్లో వర్షపునీరు రోడ్లపై నిండిపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. మహిళా భక్తులు, చిన్న పిల్లలు భారీ వర్షంతో పడరాని పాట్లు పడ్డారు. గణపతి ఎదురుగా ఉన్న సెన్సేషన్ సినిమా థియేటర్ రహదారి, పాఠ్య పుస్తక ముద్రణాలయం సమీపంలో ఇటీవలే జీహెచ్ఎంసీ వర్షపు నీరు వెళ్లేందుకు భారీ పైప్ లైన్ల నిర్మాణం చేసింది. అయినా వాటిని చివరి వరకు అనుసంధానం చేయకపోవడం వల్లే ఈ సమస్య నెల కొన్నదని స్థానికులు వాపోతున్నారు. శాశ్వత ప్రాతిపదికన ఆలోచించక పోవడం, ఇంజనీరింగ్ విభాగం అధికారుల ప్లాన్ లోపంతోనే ఈ పరిస్థితి దాపురించిందని పలువురు పేర్కొంటున్నారు.

ఫిలింనగర్ దైవసన్నిధానంకు 500 కిలోల లడ్డూ

బంజారాహిల్స్: ఫిలింనగర్ దైవసన్నిధానం వినాయకుడికి తాపేశ్వరం సురుచి ఫుడ్స్ అదినేత పోలిశెట్టి మల్లిబాబు 500 కిలోల లడ్డూను శుక్రవారం అందచేశారు. వినాయక చవితి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం లడ్డూను వినాయకుడికి సమర్పించారు. విగ్రహంకు ఎదురుగా ఈ లడ్డూను భక్తుల దర్శనార్థం ఉంచారు. ఈ కార్యక్రమంలో మల్లిబాబుతో పాటు ఎంపి మురళీమోహన్, కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భారీ గణపతి వద్ద మోకాలి లోతు నీటిలో భక్తులు

తాపేశ్వరం లడ్డూతో ఎంపీ మురళీమోహన్, తాపేశ్వరం మల్లిబాబు, కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ

శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ఖైరతాబాద్ గణనాథుడి దారి ఏరును తలపిస్తూ పారింది. పారుతున్న నడుములోతు వరదనీటిలో ఓ బాలుడు ఇలా ఈదుతూ కనిపించాడు.

నిమజ్జనంలో ఇబ్బందులు లేకుండా సలహాలివ్వండి

ట్యాంక్‌బండ్, పరిసరాలను సందర్శించిన టాస్క్‌ఫోర్స్ డీసీపీ లింబారెడ్డి

లోయర్‌ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కళాకారులతో మాట్లాడుతున్న డీసీపీ లింబారెడ్డి

కవాడిగూడ: హుస్సేన్‌సాగర్‌లో వినాయకుల నిమజ్జనం సందర్భంగా ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించేందుకు వినాయక విగ్రహాలు తయారు చేసిన కళాకారుల, శిల్పుల సహకారం తీసుకుంటున్నామని టాస్క్‌ఫోర్స్ డీసీపీ లింబారెడ్డి తెలిపారు. శనివారం మధ్యాహ్నం ధూల్‌పేటకు చెందిన యాభైమందికి పైగా కళాకారులతో కలిసి వినాయక నిమజ్జనం జరిగే హుస్సేన్ సాగర్, నెక్లెస్ రోడ్, నగరంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించారు. మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఎ. సంజీవరావు, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు వెంకట్‌రెడ్డి, మోహన్, మల్లికార్జున్, శ్రీ నివాస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది లిబర్టి, లోయర్ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం, నెక్లెస్‌రోడ్ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిమజ్జనం జరిగే సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయా, ఉంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలను పరి శీలించినట్లు వివరించారు, విగ్రహాలను తయారు చేసిన కళాకారులు వెంటరావడం వల్ల నిమజ్జనం సందర్భంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే వివరాలను కూడా వారి నుంచి సేకరించినట్లు తెలిపారు. వినాయక నిమజ్జనం మూడో రోజు నుంచే ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున ఇప్పటినుంచే ముందు జాగ్రత్తలు చేపడితే బాగుంటుందన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. విగ్రహాలను నిమజ్జనంకు తరలించే సమయంలో మండప నిర్వాహకులు అన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, నగరంలో మెట్రో రైల్ వ్యవస్థ ఏర్పడినందున రూట్‌మ్యాప్ ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా విగ్రహాలను ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలని ఆయన నిర్వాహకులకు సూచించారు.

● పోస్టర్ల ఆవిష్కరణ

గణేష్ ఉత్సవాలు ముగిసేవరకు పాటించాల్సిన నిబంధనలు, సూచనలు వివరిస్తూ రూపొందించిన పోస్టర్లను శనివారం ఆవిష్కరిస్తున్న నారాయణగూడ సీఐ బండారి రవీందర్ యాదవ్, ఎస్సై నాగార్జున్ రెడ్డి -హిమాయత్‌నగర్

మార్మోగిన గణపతి నామస్మరణ

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం ● భక్తులతో కిటకిటలాడిన మండపాలు ● ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకుల ఏర్పాట్లు

వినాయకుని సన్నిధిలో ఉత్తమ్‌కుమార్ దంపతులు, తదితరులు- బీజేపీ కార్యాలయంలో కేంద్రమంత్రి దత్తాత్రేయ, లక్ష్మణ్, కిషన్ రెడ్డి

నాంపల్లి: ఇష్టదైవమైన వినాయకున్ని వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజాధికాలు నిర్వహించారు. శనివారం వినాయక ఉత్సవాలు వాడవాడలా ఘనంగా ప్రారంభమయ్యాయి. నాంపల్లి పరిసరాల్లోని మండపాల్లో వివిధ ఆకారాలతో కొలువుదీరిన గణేశ్ ప్రతిమలకు భక్తులు పూజలు నిర్వహించారు. బస్తీ సంఘాలు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, సేవా సంస్థలు, అపార్ట్‌మెంట్లు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల ఆవరణల్లో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. సినీ సెట్‌లకు తలపించేలా.. ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన మండపాల వద్ద భక్తులు బారుల తీరారు. దారుసలాం, ఓంనగర్, స్వామిదయానందనగర్ బస్తీ, పటేల్‌నగర్, సేవక్‌నగర్, శాంతినగర్, హిందీనగర్, బారదారి, సీతారాంబాగ్, భాగ్యనగర్ కాలనీ, కట్టేల మండి, నాంపల్లి, దేవిబాగ్, రెడ్‌హిల్స్, జంగంబస్తీ, వీర్‌నగర్, దేవిబాగ్, నాంపల్లి మార్కెట్ బస్తీ, హబీబ్‌నగర్, అఫ్జల్‌సాగర్, గోకుల్‌నగర్, ఎసీగార్డ్స్, పలు అపార్ట్‌మెంట్లు, కార్యాలయాల్లో లంబోదారుడి విగ్రహాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. నాయకులు మండపాల వద్దకు విచ్చేసి స్వామివారికి భక్తి ప్రవత్తులతో పూజలు చేశారు.

గాంధీభవన్‌లో ఉత్తమ్ దంపతులు

నాంపల్లిలో గాంధీభవన్‌లోని టీపీసీసీ కార్యాలయంలో వినాయక ఉత్సవాలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఆయన సతీమణి, శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి సంప్రదాయబద్ధంగా పూజాధికాలు నిర్వహించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక హారతి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. టీపీసీసీ ప్రతినిధులు కుమార్ రావు, ప్రేంలాల్, తె కార్యదర్శి నరేందర్‌యాదవ్, నాయకులు గూడూర్ నారాయణ రెడ్డి, ఎంఆర్‌జీ వినోద్ రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కిషన్, అల్లం భాస్కర్, క్రాంతి, గోపీ, సురేశ్ యాదవ్ పాల్గొన్నారు.

అఫ్జల్‌గంజ్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జైభగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంగళ్‌రావు నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రధాన అర్చకుడు నవీన్ ఆచార్య ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించు. ఈ కార్యక్రమంలో బాబూ, చింటూ, వెంకటేష్, హరికృష్ణ, సాయికృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. వినాయకుడి సన్నిధిలో లింగ్విస్టిక్ మైనార్టీ సెల్ చైర్మన్ మురళీమనోహర్ సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జాంబాగ్ డివిజన్‌లో అభ్యుదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో టీఆర్ఎస్ జాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు దుర్గం రాధాకృష్ణ పూజలు చేశారు.

లింగ్విస్టిక్ మైనార్టీ సెల్ చైర్మన్ మురళీమనోహర్ సింగ్ ఆధ్వర్యంలో...

జాంబాగ్ డివిజన్‌లో అభ్యుదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన పూజలో టీఆర్ఎస్ నేత రాధాకృష్ణ

గోకుల్‌నగర్ బస్తీలో యూత్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..జైభగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంగళ్‌రావు నగర్‌లో..

మార్కెట్లకు నవరాత్రుల కళ

మార్కెట్‌లో వినాయక ప్రతిమలు కొనుగోలు చేస్తున్న మహిళలు

అఫ్జల్‌గంజ్: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కొనుగోలుదారులతో మార్కెట్లు కిటకిటలాడాయి. ఒకవైపు గణనాథుల విగ్రహాల కొనుగోలు, మరోవైపు పూజలకు కావాల్సిన సామగ్రిని కొనుగోలు చేసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున మార్కెట్లకు తరలిరావడంతో పలు ప్రాంతాలలో దుకాణాలు కళకళలాడాయి. గోషామహల్ నియోజకవర్గంలోని ఎంజె మార్కెట్, కోఠి, సుల్తాన్‌బజార్, ధూల్‌పేట్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, సీబీఎస్, నాంపల్లి, జియాగూడ తదితర ప్రాంతాల్లో పలు మార్కెట్లు కొనుగోలు దారులతో నిండిపోయాయి. చాలా వరకు పెద్ద సైజు గణనాథుడి విగ్రహాల కొనుగోళ్లు పూర్తయినా ఇళ్లల్లో పెట్టుకునేందుకు మహిళలు చిన్న ప్రతిమలు, అలంకరణ సామగ్రి కొనుగోళ్లు పెద్ద ఎత్తున జరిపారు. శుక్రవారం జరిపే వినాయక చతుర్థి పూజల సందర్భంగా కావాల్సిన లడ్డూ, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, గునుగు, మారేడు తదితర పూజా సామగ్రిని పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. పలు ప్రాంతాలలో రహదారుల వెంట తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసి అమ్మకాలు సాగించారు.

● వినాయక చతుర్థిని పురస్కరించుకుని ఇళ్లలో ప్రతిష్ఠించుకునేందుకు చిన్న సైజులో ఉన్న వినాయక విగ్రహాల కొనుగోళ్లు జోరుగా సాగాయి. గత యేడాది కంటే ఈ యేడాది విగ్రహాల ధరలు పెరిగినా అమ్మకాలు సాధారణంగానే సాగడం విశేషం. గణనాథులతో పాటు అలంకరణ సామగ్రిని సైతం కొనుగోలు చేశారు. ప్రజల్లో పర్యావరణం పట్ల అవగాహన పెరగడంతో ఈ యేడాది చాలా చోట్ల ప్రజలు మట్టి విగ్రహాల కొనుగోళ్లపై ఆసక్తి కనబరిచారు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు సైతం మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేపట్టడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే వాడండంటూ అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

● విఘ్నేశ్వరుడికి అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూలను మార్కెట్‌లో పెద్ద ఎత్తున విక్రయించారు. స్వీట్‌షాపులు, స్వగృహ షాపులలో లడ్డూలను అరకిలో నుంచి మొదలుకొని 20కిలోల వరకు లడ్డూలను తయారుచేసి విక్రయించారు. వీటి ధరలు రూ.50ల నుంచి మొదలుకొని వెయ్యి రూపాయల వరకు విక్రయిస్తున్నారు. కొంత మంది ఆర్డర్ ఇచ్చి లడ్డూలను తమకు కావాల్సిన సైజులను సైతం తయారు చేయించుకుంటున్నారని పలువురు వ్యాపారులు తెలిపారు. తమ వద్ద కిలో నుంచి 20కిలోల లడ్డూ సైతం ఆర్డర్ ఇస్తే తయారు చేసి ఇస్తామని తెలిపారు.

● వినాయక చవితి అంటేనే పండ్లు, పూలతో స్వామివారికి పూజలు నిర్వహిస్తారు. దీన్ని పురస్కరించుకుని మార్కెట్లలో పండ్లు, పూల ధరలు అధిక ధరలకు విక్రయించారు. జాంబాగ్ పూల మార్కెట్‌లో సాధారణ సమయంలో 20రూపాయలకు మూర లభించే పూలు పండుగ సందర్భంగా 40రూపాయలకు విక్రయించారు. ఎంజె మార్కెట్ పండ్ల మార్కెట్‌లో పండ్ల ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. సాధారణ సమయాల్లో 40 రూపాయలకు డజను విక్రయించే అరటిపండ్లు గురువారం 70రూపాయలకు విక్రయించారు. దీంతో ప్రజలు వాటిని కొనేందుకు ఇబ్బందులు పడ్డారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేశామని పలువురు మహిళలు చెప్పారు.

● సన్మానం

తెలంగాణ మూసీరివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రేమ్‌సింగ్ రాథోడ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం జాంబాగ్ డివిజన్ టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు బి. నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సన్మానించారు. శంకర్, కార్పొరేటర్ మమతాగుప్తా, గోషామహల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఆర్వీ మహేందర్ కుమార్, యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఎస్. ధన్‌రాజ్ సత్కరించారు. -అఫ్జల్‌గంజ్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 9703618721
అనీల్ : 9985403628

నేడు పద్మశాలీ సంఘం ప్రతిభా పురస్కారాల ప్రదానం

నల్లకుంట : అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్‌రావు, ప్రధానకార్యదర్శి వర్కాల కృష్ణ తెలిపారు. గోల్నాకలోని అశోక ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనందభాస్కర్, తెలంగాణ మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గుండు సుధారాణి, బీసీ కమిషన్ చైర్మన్ బి.ఎస్.రాములు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ, హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోశిక యాదగిరి, కార్పొరేటర్లు ఏలే లలిత, శాంతి, సత్యనారాయణ హాజరవుతారని వారు తెలిపారు.

కాచిగూడ నుంచి రాయలసీమకెళ్లే ఆర్టీసీ బస్సుల వేళలు

కాచిగూడ, బర్కత్‌పుర ఆర్టీసీ డిపోల నుంచి రాయలసీమకు సూపర్‌లగ్జరీ బస్సులను నడుపుతున్నారు. ప్రతి రోజూ ఈ రెండు డిపోల నుంచి బస్సులు బయలుదేరి మొదట కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌కు వస్తాయి. అక్కడి నుంచి నేరుగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ గుండా సీమాంధ్రకు వెళుతున్నాయి. ప్రయాణికులు ఈ ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవచ్చు. ముందుగా అడ్వాన్స్ రిజర్వేషన్ చేయించుకోవచ్చు.

1. **హైదరాబాద్ - నంద్యాల:** (సర్వీసనెం.1227) వయా జడ్చర్ల, కొత్తకోట, పెబ్బేర్,కర్నూల్.
   బయలుదేరు సమయం: 16:45గంటలకు
2. **హైదరాబాద్ - కుప్పం:** సర్వీస్‌నెం.1753, వయా జడ్చర్ల, కర్నూల్, అనంతపురం, మదనపల్లి, పలమనేరు, వి.కోట) బయలుదేరు సమయం : 18:45 గంటలకు
3. **హైదరాబాద్-కడప:**(సర్వీస్‌నెం.1742, వయా జడ్చర్ల, కర్నూల్, నంద్యాల, ఆళ్లగడ్డ, మైదుకూరు) బయలుదేరు సమయం : 11:40 గంటలకు
4. **హైదరాబాద్ - మైదుకూరు:** (సర్వీస్ నెం 1748, వయా జడ్చర్ల, కర్నూల్, కోవెలకుంట్ల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు) బయలుదేరు సమయం : 07:40 గంటలకు
5. **హైదరాబాద్ - ధర్మవరం:** (సర్వీస్ నెం1746, వయా జడ్చర్ల, కర్నూల్, డోన్, గుత్తి) బయలుదేరు సమయం: 06:15 గంటలకు
6. **హైదరాబాద్ - తాడిపత్రి:** వయా జడ్చర్ల, కర్నూల్.
   బయలుదేరు సమయం : 07:00గంటలకు

సంతలు

అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో ప్రజలకు తాజా కూరగాయలు అందించేందుకు వారంతపు సంతలు నిర్వహిస్తున్నారు. ఒక్కోరోజు ఒక్కోప్రాంతంలో సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు జరుగుతున్నాయి.
ఆదివారం: బాగ్‌అంబర్‌పేట, పాములబస్తీ, తిలక్‌నగర్, **సోమవారం:** రహత్‌నగర్, చప్పల్‌బజార్, మోతిమార్కెట్, మేదరబస్తీ, న్యూనల్లకుంట, **మంగళవారం :** సోమసుందర్‌నగర్, ఓవైసీనగర్, బర్కత్‌పుర ఫీఫ్ కార్యాలయం ప్రధానగేట్ పక్కన, వ్యవసాయ శాఖ డీసీఎం మొబైల్ వ్యాన్, **బుధవారం:** బర్కత్‌పుర అర్చక భవన్, **గురువారం:**పటేల్‌నగర్‌చౌరస్తా, శ్రీనివాసనగర్, బర్కత్‌పుర లింగంపల్లి చౌరస్తా, బతుకమ్మకుంట. **శనివారం:** అంబర్‌పేట ప్రేమ్‌నగర్ రిషి విద్యానికేతన్ స్కూల్ సమీపంలో.. సంతలు జరుగుతాయి.

రూ.5 భోజన కేంద్రాల సమాచారం

అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో జీహెచ్‌ఎంసీ అన్నపూర్ణ పథకం ద్వారా రూ.5 భోజన కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ భోజన కేంద్రాలు ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు తెరచుకుని ఉంటాయి. గోల్నాక డివిజన్‌లో డీమార్ట్ ఎదురుగా, అంబర్‌పేట డివిజన్‌లో ఆలీకేఫ్ చౌరస్తా వద్ద సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ప్రధాన గేట్ పక్కన, కాచిగూడ డివిజన్ చప్పల్‌బజార్ పాత మంజీర హోటల్ పక్కన, బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని సిండికేట్ బ్యాంకు సమీపంలోని బతుకమ్మకుంట వద్ద, నల్లకుంట డివిజన్ ఫీవర్ ఆస్పత్రి సమీపంలోని శివానందనగర్‌లో రూ.5 భోజన కేంద్రాలు ఏర్పాటు చేశారు. సామాన్య ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవచ్చు.

నేడు నాగార్జున వర్సిటీ దూరవిద్యలో స్పాట్ అడ్మిషన్లు

బర్కత్‌పుర: ఆచార్యనాగార్జున యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న న్యూ సిల్వర్ జూబ్లీ డిగ్రీ, పీజీ కాలేజీలో దూరవిద్య డిగ్రీ, పీజీ అన్ని కోర్సుల్లో తక్షణ ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నట్లు స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఎల్.చెన్నకేశవరెడ్డి తెలిపారు. శనివారం కాచిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారులు అభ్యర్థుల సర్టిఫికెట్‌ను పరిశీలించి వారికి వెంటనే స్పాట్ అడ్మిషన్లు ఇవ్వనున్నారని తెలిపారు. ఇంటర్ పాసయినవారు బీఏ,బీకాం, బీస్సీ, బీబీఎం, బీహెచ్‌ఎంలో, డిగ్రీపాసైన వారికి ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇది చివరి అవకాశమని, ఇతర వివరాలకు సెల్ 9705829333/444లో సంప్రదించాలని ఆయన కోరారు.

జైశ్వాల్‌గార్డెన్‌లో పూజలు చేస్తున్న చింతల శ్రీనివాస్, తదితరులు

గోల్నాక తులసీనగర్‌లో మట్టిగణపతులను పంపిణీ చేస్తున్న మహిళలు

కొలువైన ఏకదంతుడు

- **వైభవంగా పూజలుప్రారంభం**
- **గల్లీగల్లీలో ప్రతిష్ఠించిన విగ్రహాలు**

బర్కత్‌పుర/నల్లకుంట: వినాయక నవరాత్రి ఉత్సవాలు అంబర్‌పేట నియోజకవర్గంలో ఐదు మున్సిపల్ డివిజన్లలో శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిదిరోజుల పాటు గణనాథుడు ఘనంగా పూజలు అందుకోనున్నాడు. నియోజకవర్గంలోని వివిధ ఆకృతుల్లో ఉన్న గణనాథుళ్లు బస్తీల్లో కొలువుదీరారు. వినాయక మండపాల నిర్వాహకులు తొలిరోజు ఘనంగా పూజలు నిర్వహించారు. ఒకవైపు భారీ వర్షం కురుస్తు న్నా పూజలు జరిగాయి. వివిధ ప్రాంతా ల్లో ప్రతిష్ఠించిన విగ్రహాల వద్ద పలువురు ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నేతలు పూజలు నిర్వహించారు. నియోజకవర్గం లోని అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, బాగ్‌అంబర్‌పేట డివిజన్లలో కాలనీ అసోసియేషన్లు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొన్ని సంస్థలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా కొందరు మండపాల నిర్వాహకులు విద్యార్థులకు రకాలపోటీలు నిర్వహించి బహుమతులను అందజేయనున్నారు. కాచిగూడ వైశ్యహాస్టల్‌లోని వినాయక విగ్రహంవద్ద కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా పూజలునిర్వహించారు.

వైశ్య హాస్టల్ ట్రస్టుబోర్డు కార్యదర్శి వేలూరు రవీంద్రనాథ్ గుప్తా, టీఆర్ఎస్‌కాచిగూడ డివిజన్ ఇన్‌ఛార్జి ఎక్కాల కన్నా పాల్గొన్నారు. చప్పల్‌బజార్‌లోని మండపం వద్ద మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, మాజీ కార్పొరేటర్ ఉమాదేవీ పూజలు నిర్వహించారు. బీజేపీ నగర ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. హౌసింగ్‌బోర్డు పార్కులోని గణనాథుడి మండపం వద్ద జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డిరాంబాబు దంపతులు, నల్లకుంటడివిజన్‌లో కార్పొరేటర్ శ్రీదేవీరమేష్, నాయకులు రమేష్, గోల్నాకలో కార్పొరేటర్ పద్మావెంకటేష్, మాజీకార్పొరేటర్ వెంకటేష్, టీఆర్ఎస్ వార్డు కమిటీసభ్యులు భరత్ రాజ్, నరేష్, నాయకులు దడిగ జగన్‌యాదవ్, వెంకీ పాల్గొన్నారు. అంబర్‌పేటలో కార్పొరేటర్ పులిజగన్ పూజలు నిర్వహించారు.

కాచిగూడ చప్పల్‌బజార్‌లోని వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, మాజీ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి

బర్కత్‌పుర హౌసింగ్‌బోర్డు కాలనీలో జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ రాంబాబు తదితరులు

బాగ్‌అంబర్‌పేటలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నేత మోర్‌శ్రీరాములు ముదిరాజ్

బర్కత్‌పురలోని జీవీఆర్ కరాటే అకాడమీలో పూజలు నిర్వహిస్తున్న కరాటే విద్యార్థినులు

హైదరాబాద్ జిందాబాద్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ


వైశ్య హాస్టల్‌లో వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ చైతన్యకన్నా, ట్రస్టు బోర్డు కార్యదర్శి వేలూరు రంగనాథ్ గుప్తా

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి సమావేశం నేడు

కొత్తపేట: రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి విస్తృత స్థాయి సమావేశం కొత్తపేట డివిజన్ న్యూనాగోల్‌లో గల ఎస్‌ఏ డాంగే భవన్‌లో ఆదివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ బొడ్డుపల్లి కృష్ణ తెలిపారు. రాష్ట్రంలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై చర్చిస్తారన్నారు. వృత్తిదారుల సంఘాల సమాఖ్య రాష్ట్రఅధ్యక్షుడు ప్రభాకర్, ప్రధానకార్యదర్శి వెంకట్రాములు, పాండురంగాచారి హాజరవుతారని తెలిపారు.

నారాయణగూడలో జోరువర్షం

బర్కత్‌పుర చౌరస్తా వద్ద వరదనీటిలో మునిగిన వాహనాలు

భారీ వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- రోడ్లపై మోకాలి లోతు నిలిచిన వరదనీరు

బర్కత్‌పుర: నగరంలో కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయమయ్యాయి. అంబర్‌పేట నియోజకవర్గంలో 11.8 సెం.మీల వర్షం కురిసింది. వినాయక చవితి వేడుకలు ఒక వైపు ప్రారంభం అవుతుండగా మరోవైపు భారీ వర్షం కురియడంతో జనజీవనం అతలాకులతమైంది. సాయంత్రం 7గంటల నుంచి అర్ధ రాత్రి వరకు భారీ వర్షం కురియడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నియోజక వర్గం పరిధిలోని అంబర్‌పేట, కాచిగూడ, గోల్నాక, బాగ్‌అంబర్‌పేట, నల్లకుంట డివిజన్లలోని లోతట్టు ప్రాంతాల్లో భారీ వర్షంతో మోకాలిలోతు నీరు నిలిచిపోయింది. మరోవైపు రోడ్లపై కూడా వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు పర్యటించి, పరిశీలించారు.

ప్రేమ్‌నగర్‌లో నిలిచిన వర్షపు నీరు

బర్కత్‌పుర తెలంగాణ యువతి మండలి చౌరస్తా సమీపంలో ఉన్న బూర్గుల రామకృష్ణారావు పాఠశాల వద్ద మోకాళ్లలోతు నిలిచిన వర్షం నీరు

బాగ్‌అంబర్‌పేటలో పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మావతి రెడ్డి, మున్సిపల్ ఈఈ

నల్లకుంటలో కురుస్తున్న వర్షం... వాహనాల రాకపోకలు

ఫీవర్ ఆసుపత్రి బస్టాప్ వద్ద నిలిచిన వర్షపునీరు

నారాయణగూడ ఫ్లైఓవర్ చౌరస్తా సమీపంలో వాహనదారుల అవస్థలు

చాదర్‌ఘాట్ వద్ద మూసీనది ఉధృతి

చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

రాంనగర్: పేద, మధ్యతరగతి ప్రజలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకుని మెరుగైన వైద్యం పొందేందుకు కృషిచేయాలని ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి సూచించారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్‌కు చెందిన టి.కృష్ణకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.60 వేలు, పోచమ్మబస్తీకి చెందని కె.వీణాసకు రూ.25,500, అంబర్‌పేట మహంకాళీ దేవాలయవీధిలోని టి.సురేందర్‌గౌడ్‌కు రూ.60 వేల చెక్కులను కిషన్‌రెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చుక్కా జగన్, గోవర్ధన్‌రెడ్డి, రంగంపల్లిరాజు, దత్తు ముదిరాజ్, ఎడెల్లి అజయ్‌కుమార్, అచ్చిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపై కూలిన భారీ వృక్షం

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని వాల్మీకినగర్‌లోని ఓ ఇంటిపై భారీ వృక్షం కుప్పకూలింది. శుక్రవారం కురిసిన వర్షానికి అర్ధరాత్రి పన్నెండు గంటల సమయంలో 1-1-765/2ఇంటిపై చెట్టుకూలి అమాంతంగా పడిపోయింది. దీంతో విద్యుత్ వైర్లు తెగిపోయాయి. సమాచారం తెలుసుకున్న గాంధీనగర్ కార్పొరేటర్ ముఠా పద్మనరేశ్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ నాగిరెడ్డి, మేనేజర్ మొసుద్దీన్, జవాన్లు చాణక్య, వెంకటేశ్ దారికడ్డంగా పడిన చెట్టును కొట్టేసి తరలించారు. శనివారం మధ్యాహ్నం కల్లా కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు.

నేడు 'రీప్రోగ్రామింగ్ యువర్ మైండ్ ఫర్ సక్సెస్ విత్ ఎన్‌ఎల్‌పీ' పై ఉచిత శిక్షణ

చిక్కడపల్లి: రీ ప్రోగ్రామింగ్ యువర్ మైండ్ ఫర్ సక్సెస్ విత్ ఎన్‌ఎల్‌పీపై సంచలన స్టేజ్ హిప్నాటిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ డా.హిప్నో కమలాకర్‌చే ఉచిత శిక్షణ ఏర్పాటుచేస్తున్నట్లు భారత ప్రభుత్వ స్త్రీ శక్తి పురస్కార్ అవార్డుగ్రహీత డా.హిప్నో పద్మాకమలాకర్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు అశోక్‌నగర్‌లోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కాన్ఫరెన్స్ హాల్‌లో కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్సు అసోసియేషన్- ఇండియా- మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ సౌజన్యంతో కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రవేశ రుసుము చెల్లించనవసరం లేదన్నారు. నేర్చుకునే నైపుణ్యాలతోపాటు వాటిని పరీక్షల్లో రాయడం, ఇంటర్వ్యూలో చెప్పడం వంటి నైపుణ్యాలలో శిక్షణ ఇస్తారన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం.9390044031, 040-27623310ను సంప్రదించాలన్నారు.

నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో స్వామివారి నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అగ్నిప్రతిష్ట, స్వామివారికి అభిషేకములు, సర్వాభరణములతో అలంకరించారు. సాయంత్రం శమంతకోపాఖ్యానము పురాణ ప్రవచనం జరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఉత్సవాల్లో భక్తులు పెద్దఎత్తునపాల్గొన్నారు. ఆలయ ఛైర్మన్ బీఎన్ శ్రీనివాస్‌రావుయాదవ్, ఈవో దేవనాథం, ఆలయ ప్రధాన అర్చకులు కాశీనాథశర్మ, ధర్మకర్తలు ఎం.శ్రీనివాసరావు, జి.మురళీధర్, ఎ.కిషోర్‌కుమార్, పి.అరుణశ్రీ, కె.ప్రభాకర్, వై.చంద్రశేఖర్, భక్తబృందం పూజలు చేశారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
చంద్రమోహన్ : 9985400064

గానసభ అభివృద్ధికి ఆర్థిక సాయం

చిక్కడపల్లి: త్యాగరాయగానసభ ప్రాంగణంలోని కళాలలిత కళావేదిక ఆధునీకరణ కోసం రూ.50వేలు అందజేసినట్లు అవ్వ కేర్ ఫౌండేషన్, ఆత్మీయ సాంస్కృతిక సమితి తార్నాక నిర్వాహకురాలు లక్కరాజు నిర్మల తెలిపారు. గతంలో 50వేలు అందజేశామని, లక్ష హామీమేరకు మిగతా సొమ్ము అందజేసినట్లు శనివారం ఆమె వివరించారు. కమలమ్మ స్మారక పురస్కారాల ప్రదానసభను సెప్టెంబర్ 1న కళాదీక్షితులు కళావేదికలో నిర్వహిస్తున్నామని తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మన్ నందిని సిధారెడ్డి, కవయిత్రి కొండపల్లి నీహారిణి, నటుడు నాగేశ్వరరావు పాల్గొంటారని అన్నారు.

ఫుట్‌పాత్‌లు, డివైడర్లను ఆధునీకరించాలి: ఎమ్మెల్యే

డీడీ కాలనీలో ఫుట్‌పాత్, డివైడర్ల నిర్మాణ పనులను ప్రారంభించిన జి.కిషన్‌రెడ్డి, కె.పద్మావతిరెడ్డి

రాంనగర్: అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం ఫుట్‌పాత్‌ల ఆధునీకరణ, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అధికారులు అన్ని ప్రధాన రోడ్లు, కాలనీల్లోని అంతర్గత రోడ్లలో డివైడర్ల ఏర్పాటుచేయడానికి కృషిచేయాలని ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి అన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని డీడీ కాలనీలో రూ.3.8లక్షల వ్యయంతో నిర్మించనున్న డివైడర్ల పనులను కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. కాలనీలో అధికారులు, బస్తీవాసులు, బీజేపీ, టీఆర్ఎస్ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ డీడీ కాలనీలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. డీడీ కాలనీ అభివృద్ధి కోసం తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. పారిశుధ్య, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. రోడ్లపై గుంతలు పూడ్చాలని సూచించారు. కార్పొరేటర్ కె.పద్మావతిరెడ్డి మాట్లాడుతూ బాగ్‌అంబర్‌పేట సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు చుక్కా జగన్, నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, రంగంపల్లి రాజు, కృష్ణాగౌడ్, ఎడెల్లి అజయ్‌కుమార్, దత్తుముదిరాజ్, సర్కిల్-16 డీఎంసీ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ నిత్యానందం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాష్టార్జీ

7న రవీంద్రభారతిలో సాంస్కృతిక ఉత్సవాలు

విశ్వజన కళామండలి జాతీయ అధ్యక్షుడు మాష్టార్జీ

నల్లకుంట: వివక్షతలేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా విశ్వజన కళామండలి 40వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో సెప్టెంబర్ 7న రవీంద్రభారతిలో సాంస్కృతిక ఉత్సవాల సభ నిర్వహిస్తున్నట్లు విశ్వజన కళామండలి జాతీయ అధ్యక్షుడు మాష్టార్జీ, ఉపాధ్యక్షుడు ఎం.వెంకటస్వామి వెల్లడించారు. శనివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను రూపుమాపడంతోపాటు అట్టడుగు వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందు తమ సంస్థ ఏకైక లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అథాలే, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఏపీ ఉప ముఖ్యమంత్రి కె.ఈ.కృష్ణమూర్తి, బేవరేజస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య, ఏపీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ హాజరవుతారని అన్నారు. సమావేశంలో బోధినాథ్, పేర్వం శివనాగేశ్వరావు, సువర్ణలత, రత్న, సుధాకర్‌గౌడ్, ఉపేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జయవింధ్యాల

'రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు ఏర్పాటుచేయాలి'

నల్లకుంట: రాష్ట్ర విభజన జరిగిన మూడు సంవత్సరాలు పూర్తయినప్పటికీ హైకోర్టు విభజన జరగకపోవడంతో అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణమే హైకోర్టు విభజనకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు సాధన కమిటీ ఛైర్మన్ నజీర్‌ఖాన్, కో-ఛైర్మనర్ జ్యోతికిరణ్, కన్వీనర్ జయవింధ్యాలు డిమాండ్ చేశారు. శనివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు వల్ల తెలంగాణలోని పౌర సమాజం అనేక సమస్యలు ఎదుర్కొంటుందన్నారు. సత్వరమే జనాభా దామాషా ప్రకారం న్యాయమూర్తులను నియమించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి హైకోర్టు విభజన కోసం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

'బక్రీద్, వినాయక చవితి ఐక్యంగా జరుపుకోవాలి'

ముషీరాబాద్: బక్రీద్, వినాయక చవితి ఉత్సవాలను ఐక్యంగా జరుపుకుని మతసామరస్యాన్ని చాటాలని భోలక్‌పూర్ కార్పొరేటర్ అఖిల్ అహ్మద్ అన్నారు. పండగలను పురస్కరించుకుని శనివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని గుల్షన్‌నగర్, ఇందిరానగర్, మండీ గల్లీ, అంజుమన్ వీధి, మహమూద్‌నగర్, బడీమసీదు, రంగానగర్ ప్రాంతాల్లో డీఎంసీ కృష్ణశేఖర్, ఈడీ షణ్ముఖ్‌రెడ్డి, ఏఈ తిరుపతి, జలమండలి డీజీఎం చంద్రశేఖర్, సెక్షన్ మేనేజర్ ప్రసాద్‌బాబు, ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాంచంద్రరెడ్డి, సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐలు రామారావు, భాస్కర్‌రెడ్డి, విద్యుత్ శాఖ, సానిటరీ సిబ్బంది కార్పొరేటర్ అఖిల్ అహ్మద్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఇరువర్గాలతో వారు మాట్లాడారు. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారం చేసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో జంతు వధ, వాటి వ్యర్థాలను వేయవద్దని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు గట్టి భద్రత ఏర్పాటుచేయాలన్నారు.

గోల్నాకలో సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేష్, జీహెచ్ఎంసీ సెంట్రల్ జోనల్ కమిషనర్ రఘుప్రసాద్

గోల్నాకలో పెండింగ్ పనుల పూర్తి: జోనల్ కమిషనర్

నల్లకుంట: గోల్నాక డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానిక సమస్యల పరిష్కారంతోపాటు పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి, ఇతరత్ర వాటిని త్వరితగతిన పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ సెంట్రల్ జోనల్ కమిషనర్ రఘుప్రసాద్ అన్నారు. శనివారం గోల్నాక డివిజన్‌లోని గంగానగర్, సుందర్‌నగర్, మారుతినగర్, శంకర్‌నగర్ ప్రాంతాలలో కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేష్, మాజీ కార్పొరేటర్ కాలేరు వెంకటేష్‌తో కలిసి జోనల్ కమిషనర్ రఘుప్రసాద్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలెదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. నాలాలో పేరుకుపోయిన చెత్తాచెదారం తరలించడానికి చర్యలు తీసుకోవాలని, ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయడానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమరంలో జీహెచ్ఎంసీ సర్కిల్-16 డీఎంసీ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ నిత్యానందం, డీఈ వేణుగోపాల్, వీధి దీపాల ఏఈ హరిబాబు, ఏఈ లాల్‌కిషన్, ఎంహెచ్‌వో డాక్టర్ భార్గవ్‌నారాయణ, హేమలత, ఎస్ఎస్‌ప్రతాప్‌సేన్, ఎస్ఎఫ్ఎలు తాకర రాజు, శ్రీధర్, రాంబాబు, శ్రీనివాష్, రవి, నసీముల్లాఖాన్, రాంకుమార్, టీఆర్ఎస్ నాయకులు ఆర్.కె.బాబు, దడిగె జగన్‌బాబు, బి.లింగంగౌడ్, బుచ్చిరెడగ్గి, డి.భరత్‌రాజ్, సాయిప్రసాద్, బి.శ్రీకాంత్, పి.సంతోష్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే జీవుల మనుగడ

నిజామాబాద్ ఎంపీ కవిత

కవాడిగూడ: పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్‌తరాలకు మనుగడ ఉంటుందని నిజామాబాద్ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వినాయకతి చవితి సందర్భంగా శుక్రవారం ఇందిరాపార్కు మెయిన్‌రోడ్‌లో తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకునికి కవిత, ఆమె భర్త అనిల్‌కుమార్, టీఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠాగోపాల్, కార్పొరేటర్లు వి.శ్రీనివాస్‌రెడ్డి, జి.లాస్యనందిత, ముఠాపద్మనరేష్ హాజరై పూజలు నిర్వహించారు. ఎంపీ కవిత మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషిచేయాలన్నారు. రసాయనాలతో కూడిన వినాయకులకు బదులుగా మట్టితో తయారుచేసిన వినాయకులను పూజించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఈ ఏడాది రెండు లక్షలకుపైగా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీచేశారని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శ్యామ్ యాదవ్, బండజుగేందర్, కల్వగోపి, దినేష్, బి.రమేష్, జి.రాజశేఖర్‌గౌడ్, తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ సంకల్ప్ సిద్ధి కార్యక్రమానికి తరలివెళ్తున్న నేతలు

'అధికారమే లక్ష్యంగా పనిచేయాలి'

బర్కత్‌పుర: రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవీ పిలుపునిచ్చారు. శనివారం సికింద్రాబాద్‌లోని సిక్ విలేజ్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంకల్ప్ సిద్ధి కార్యక్రమానికి కాచిగూడ నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లారు. నింబోలి అడ్డాలోని డివిజన్ కార్యాలయం నుంచి కార్యకర్తలు ర్యాలీకి తరలివెళ్లారు. ర్యాలీని ప్రారంభించిన కన్నె ఉమాదేవీ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి వారి మద్దతు కూడగట్టాలని ఆమె కోరారు. కార్యక్రమంలో బీజేపీ నగర ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు బండారు సంతోష్‌కుమార్, నాయకులు నర్సింగ్‌యాదవ్, సుభాష్‌పటేల్, భీంరాజ్, మల్లిఖార్జున్, రవి యాదవ్, కృష్ణకుమార్, క్షీరసాగర్ పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్ బహూకరించిన కార్పొరేటర్

రాంనగర్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకురావాలని అడిక్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ బి.హేమలతజయరాంరెడ్డి కోరారు. డివిజన్‌లోని అడిక్‌మెట్‌లో గల నల్లకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తరగతి గదిలో పెడెస్టల్ ఫ్యాన్‌ను ఆమె శనివారం బహూకరించారు. విద్యార్థులు, అధ్యాపకులు కోరిన మేరకు తన సొంత ఖర్చులతో విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు.

సికింద్రాబాద్‌లో జరిగిన బీజేపీ నవభారత్ మంతాస్ సంకల్ప సిద్ధి కార్యకర్తల సమావేశానికి తరలివెళ్తున్న బీజేపీ నాయకులు ఎక్కాల నందు, చింతల శ్రీనివాస్‌ముదిరాజ్, ఎస్.నర్సింగ్‌రావు, నాగభూషణం, కృష్ణ **(అంబర్‌పేట)**

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
చార్మినార్ జోన్ పరిధిలోని సమస్యలను పై నెంబర్లకు ఫోన్ చేసి తెలపవచ్చు

రాజేంద్రనగర్	9985411065
చార్మినార్/పహాడిషరీఫ్	98484 15181
చాంద్రాయణగుట్ట	80084 95517
మదీన	99486 61189
హసన్‌నగర్	9393363212

వర్షానికి ప్రహరీ కూలి కార్మికుడి మృతి

ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి

రాజేంద్రనగర్ /హసన్‌నగర్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి నానిన ప్రహరీ కూలి పిల్లర్ కోసం గుంతలు తవ్వుతున్న ఓ కార్మికునిపై పడడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. రాజేంద్రనగర్ సర్కిల్ పీడీపీ చౌరస్తానుంచి శివరాంపల్లి వెళ్లే మార్గంలో 245 పిల్లర్ వద్ద ఎలాంటి అనుమతుల్లేకుండా ఓ బిల్డర్ నిర్మాణ పనులు చేస్తున్నాడు. ముందుగానే నిర్మించిన ప్రహరీని ఆనుకొని లోపలి భాగంలో పిల్లర్ గుంతలు తీస్తున్నారు. అందుకోసం నలుగురు కార్మికులు పనులు చేస్తున్నారు. పిల్లర్ గుంతలో నిలబడి మట్టి తీస్తుండగా రెండు రోజులుగా కురుస్తున్నవర్షాలకు బాగా నానిన సిమెంట్ ఇటుకలతో నిర్మించిన గోడ కూలి వెంకటయ్య (35) అనే కార్మికునిపై పడింది. దీంతో అతను అక్కడికక్కడే మరణించాడు. మిగతా ముగ్గురు కార్మికులు అక్కడినుంచి పారిపోయారు. మరణించిన వెంకటయ్యది మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం లింగంపల్లి గ్రామం అని, 15 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి ఉప్పర్‌పల్లిలో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు. అతనికి భార్య అలివేలు, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

గోడ కూలి మరణించిన వెంకటయ్య కుటుంబానికి బిల్డర్‌తోపాటు కాంట్రాక్టర్ రూ.20లక్షలు నష్టపరిహారంగా ఇవ్వాలని రాజేంద్రనగర్ సర్కిల్ సీఐటీయూ నాయకులు జి.కుర్మయ్య, ఎస్.రామ్మోహన్‌రావు, వి.జైపాల్‌రెడ్డి, జీఎం గట్టయ్యలు పట్టుబట్టారు. అప్పటివరకు మృతదేహాన్ని తీసేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. దీంతో కాంట్రాక్టర్ సిద్దిఖీ రూ.5లక్షలు ఇస్తానని చెప్పినా వారు ఒప్పుకోలేదు. స్థానిక కార్పొరేటర్ ఆబెదా బేగం భర్త నవాజుద్దీన్ సంఘటనా స్థలానికి చేరుకుని రూ.50వేలు చావు ఖర్చుల కోసం, రూ.6 లక్షలు నష్టపరిహారంగా ఇప్పిస్తానని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

సంఘటనా స్థలానికి వచ్చిన రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మిని సీఐటీయూ నాయకులు ఘెరావ్ చేశారు. ఎనిమిది రోజుల క్రితమే నిర్మాణాలు ఆపాలని నోటీసులు ఇచ్చామని ఆమె సమాధానమిచ్చారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తామని తెలిపారు.

బీరువా పగులగొట్టి రెండున్నర తులాల నెక్లెస్ చోరీ

పహాడిషరీఫ్: ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లివచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని బంగారు నెక్లెస్ దొంగిలించారు. పహాడిషరీఫ్ శ్రీరాం కాలనీకి చెందిన మహేందర్ (35) పురానపూల్‌లోని ఓ ఆయిల్‌మిల్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం 9 గంటలకు ఆయన ఉద్యోగానికి వెళ్లగా పిల్లలు స్కూల్‌కు వెళ్లారు. భార్య మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి దుర్గానగర్‌లోని బంధువుల ఇంటికి వెళ్లి 2-30 గంటల సమయంలో తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగిలి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉండాల్సిన రెండున్నర తులాల నెక్లెస్ కనబడలేదు. వెంటనే భర్తకు సమాచారమందించింది. పహాడిషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనులు చేపట్టాలి

పహాడిషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ బస్తీలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడంలేదని టీఆర్ఎస్ నాయకుడు మక్దూం పటేల్ ఆరోపించారు. మున్సిపాలిటీ ఏర్పడి 18 నెలలు అవుతున్నా నేటివరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలేదన్నారు. మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తే ట్యాక్సులు చెల్లించటంలేదంటున్నారని, రాజీవ్‌గాంధీనగర్ బస్తీలోని అన్ని ఇళ్ల యజమానులు ప్రభుత్వ పట్టాలు కలిగివున్నారని, గ్రామ పంచాయతీ నుంచి అనుమతి, అసెస్‌మెంట్ చేయించుకున్నారని, అన్ని ఇళ్లకు నంబర్లు, కరెంటు కనెక్షన్లు, నల్లాల కనెక్షన్లు ఉన్నాయని, వాటికి బిల్లులు కూడా చెల్లిస్తున్నారన్నారు. అయినా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడంలేదన్నారు. ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో ఆర్టీసీ బస్సు కూడా రావడంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బక్రీదు పండుగ రోజు పనులు చేపట్టాలని లేకపోతే ఆందోళన చేపడతామన్నారు.

కనులపండువగా గణపతికి పూజలు

గణేష్‌నగర్‌లో మట్టి వినాయకునికి పూజలు చేస్తున్నఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్‌క్లబ్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో కొలువుదీరిన వినాయకుడిని దర్శించుకున్న శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, హరిహరక్షేత్రంలో గణపతిని దర్శించుకున్న ఇన్‌స్పెక్టర్ ఉమేందర్, డాక్టర్ అమరేందర్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. వాడవాడలా ఏర్పాటు చేసిన మండపాలలో గణనాథులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. ఏ వీధిలో చూసినా గణపతిబొప్పా మోరియా అంటూ పాటలు వినిపిస్తున్నాయి. రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్‌క్లబ్ ఆవరణలో శుక్రవారం ఉదయం 9-30 గంటలకు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వీర్లపల్లి మహేశ్, ప్రధాన కార్యదర్శి వి.ప్రీతమ్‌కుమార్, కోశాధికారి ఎ.సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన పూజాలో శాసనమండలి చైర్మన్ కె.స్వామిగౌడ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్లు కోరని శ్రీలత, తోకల శ్రీనివాస్ రెడ్డిలు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు వి.యాదగిరి, కె.ప్రవీణ్‌కుమార్, వి.నవీన్, నవజ్యోతి యూత్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.గోపాల్, ఎం.శ్రీనివాస్, ఎం.రాంబాబు యాదవ్, ఎస్.గంగాధర్, శ్రీకాంత్ తదితరులు పూజలు నిర్వహించారు.

హైదర్‌గూడలో...

హైదర్‌గూడలో ఏర్పాటు చేసిన వినాయకునికి వివిధ పార్టీల నాయకులు పూజలు నిర్వహించారు. పూజలో అత్తాపూర్ కార్పొరేటర్ రావుల విజయా జంగయ్య, నాయకులు ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమరయ్య, కొలన్ సుభాష్‌రెడ్డి, మోండ్ర నర్సింహ, పుస్తకాల అశోక్, కొండమీది హరినాథ్, కె.కిరణ్‌చారి, ఎస్.వెంకటేశ్, కాడెం సుధాకర్, బి.రమేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో...

సర్కిల్ కార్యాలయంలో ప్రతిష్టించిన మట్టి వినాయకున్ని డిప్యూటీ కమిషనర్ ఎ.విజయలక్ష్మితోపాటు సిబ్బంది సురేశ్, హరి తదితరులు పూజలు చేశారు.

వివిధ బస్తీలలో....

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో జరిగిన పూజా కార్యక్రమాల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని పూజలునిర్వహించారు. గణేష్ నగర్‌లోని బంగారు మైసమ్మ దేవాలయం ఆవరణలో ప్రతిష్టించిన మట్టి వినాయకునికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. డివిజన్ పరిధిలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్‌దాస్‌గౌడ్, నాయకులు ఎస్.వెంకటేశ్, సోమ శ్రీనివాస్‌గుప్త, సిరంగి బుచ్చయ్యగుప్త, యు.విజయ్ కుమార్, అడికె రాజు, ఎన్ను నర్సింహారెడ్డి, రావుల భాస్కర్, నోముల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్‌నగర్, ప్రేమావతిపేట, శివరాంపల్లి, బుద్వేల్, శివసాయికాలనీ, సాయికృష్ణ కాలనీ, భాగవత్‌గూడ, చింతల్‌బస్తీ, ఉప్పర్‌పల్లి, ఎర్రబోడ, హైదర్‌గూడ, కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి, పద్మశాలిపురం తదితర బస్తీలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీలో ప్రతిష్టించిన గణపయ్యకు ఘనంగా పూజలు నిర్వహించారు. పూజలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి సి.ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో వినాయకున్ని దర్శించుకున్న టీఆర్ఎస్ మైనారిటీ విభాగం నాయకుడు మహ్మద్ ముర్తుజా అలీ, హైదర్‌గూడలో బొజ్జ గణపయ్యకు పూజలు చేస్తున్న కార్పొరేటర్ విజయ, భక్తులు

బాలాపూర్ గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

బాలాపూర్ గణేష్‌కు పూజలు చేస్తున్న మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

పహాడిషరీఫ్: బాలాపూర్ గణేశ్ వద్ద శుక్రవారం రాత్రి మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో గణేశ్ ఉత్సవాలు అంటే ముందుగా గుర్తుకు వచ్చేది బాలాపూర్ గణేశ్ అన్నారు. నిమజ్జనం రోజు బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంను ప్రపంచంలో ఉన్న ప్రతి హిందువు తిలకిస్తారన్నారు. బాలాపూర్ గణేషుని లడ్డూను వేలంలో దక్కించుకున్నవారందరూ మంచిగా ఉన్నారని, తాను కూడా తీసుకొని బాలాపూర్ గణనాథుని దీవెనలతో ఎమ్మెల్యే అయ్యానన్నారు. త్వరలో బక్రీదు పండుగ కూడా వస్తుందని, కావున ఇరువర్గాల ప్రజలు రెండు పండుగలను కలిసిమెలిసి జరుపుకోవాలన్నారు.

కార్యక్రమంలో బడంగ్‌పేట నగర పంచాయతీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి, సింగిల్‌విండో బ్యాంచ్ చైర్మన్ పెంటారెడ్డి, కౌన్సిలర్లు మల్లేశ్వరి జైహింద్, ప్రభాకర్‌రెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు కొలన్ శంకర్‌రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో జోనల్ కమిషనర్ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

చార్మినార్: బక్రీదు పండుగ సందర్భంగా ఖుర్బానీ ఇచ్చే జంతువుల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని దక్షిణ మండలం జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం సర్దార్ మహల్‌లోని తన కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బక్రీదు వ్యర్థాలు పడవేయకుండా లక్ష పెద్ద ప్లాస్టిక్ కవర్లను పంపిణీ చేస్తున్నామన్నారు. వ్యర్థాలను తొలగించడానికి 300 వాహనాలను పెద్దసంఖ్యలో పారిశుధ్య కార్మికులను సమకూర్చామన్నారు. సమావేశంలో ఏఎంహెచ్ఓలు విజయ్‌కుమార్, ఎస్ఎఎం ఖాద్రి, వెంకటేశ్వర్ రెడ్డి, డీఎంసీ మోహన్‌రెడ్డి, ట్రాన్స్‌ఫోర్ట్ ఆఫీసర్ ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫొటో మీది... ప్రచురణ మాది..

మీ ప్రాంతంలోని ఎలాంటి సమస్యలనైనా ఆంధ్రజ్యోతి ద్వారా అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలంటే 9010953101 వాట్సప్ నెంబర్‌కు ఫొటోలతో పాటు మీ పేరు రాసి పంపండి. వాటి పరిష్కారానికి మేము కూడా అధికారులతో మాట్లాడుతాం.

- చార్మినార్ జోన్

పాతనగరంలో భారీ వర్షం

లోతట్టు ప్రాంతాలు జలమయం

చాంద్రాయణగుట్ట/చార్మినార్: శుక్రవారం రాత్రి కురిసన భారీ వర్షం వల్ల ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం రాత్రి 8 గంటల నుంచి శనివారం ఉదయం 3 గంటల వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో పాతబస్తీ రోడ్లు చెరువుల్లా కనిపించాయి. ఛత్రినాక చౌరస్తా, లలితాబాగ్ రైల్వేబ్రిడ్జి, గౌలిపురా హనుమాన్‌నగర్, చాంద్రాయణగుట్ట, లలితాబాగ్ కాళికానగర్, ఉప్పుగూడ శివాజీనగర్, తలాబ్‌కట్ట, డబీర్‌పురా దర్వాజ, గంగానగర్ నాలా, ఇమాంబాడ, యాకుత్‌పురా రైల్వేబ్రిడ్జి, మదీన చౌరస్తా, చార్మినార్ బస్టాండ్, ఉప్పుగూడ కృష్ణారెడ్డినగర్, బహదూర్‌పురా చౌరస్తాలలో భారీగా వర్షపునీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలుపడ్డారు.

ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు

శుక్రవారం రాత్రి 8 గంటల నుంచి శనివారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలైన ఉప్పుగూడ శివాజీనగర్, లలితాబాగ్ కళికానగర్, కృష్ణారెడ్డినగర్, పార్వతినగర్ బస్తీలలో ఇండ్లలోకి వర్షపు నీరు చేరింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని తెలియక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చి గడిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా లోతట్టు ప్రాంతాల ప్రజల సమస్య పరిష్కారం కావడంలేదు.

వినాయకులను మండపాలకు తీసుకొచ్చే సమయంలో భారీ వర్షం కురవడంతో నిర్వాహకులు వినాయకులను మండపాలకు తీసుకురాలేక ఇబ్బందులు పడ్డారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లో చిన్నగా ప్రారంభమైన వర్షం సాయంత్రానికి భారీ వర్షంగా మారింది. రాత్రి చాలాసేపు వర్షం పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలైన తేజస్విని కాలనీ, ఎన్టీఆర్ నగర్ ప్రాంతాల్లో వర్షపు నీటి వల్ల స్థానికులు ఇబ్బందులకు గురయ్యారు. వినాయక మండపాల వద్ద వర్షంతో పూజలు చేయడానికి భక్తులు నానా అవస్థలుపడ్డారు.

శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి చెరువులా మారిన చాంద్రాయణగుట్ట రోడ్డు
గౌలిపురాలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

ప్రమాదమని తెలిసినా పాతనగరంలో ఓ వికలాంగుడు తన ద్విచక్ర వాహనంపై తలుపు చౌకట్‌లను ఇలా తీసుకెళ్తున్న దృశ్యం
- చాంద్రాయణగుట్ట

మైలార్‌దేవ్‌పల్లి పార్కు పరిశీలన

మైలార్‌దేవుపల్లి పార్కును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ శనివారం మైలార్‌దేవుపల్లి పార్కును సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి పరిశీలించారు. పార్కువద్ద గేటు సమస్య ఉందని తెలుసుకున్న ఆయన ఇంజనీరింగ్ విభాగం డీఈ శివశంకర్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులతో కలసి పార్కును పరిశీలించారు. త్వరలోనే అధికారులు, పార్కు స్థలంలో గేటు పెట్టి ఇబ్బందులు చేస్తున్న వారితో సమావేశం నిర్వహించి సమస్యకు పరిష్కారం కనుగొంటామన్నారు.

పల్లెచెరువులో గుర్రపుడెక్క తొలగింపు

గుర్రపు డెక్కను తొలగించే పనులు ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాజేంద్రనగర్: వినాయక నిమజ్జనాలు చేసే మైలార్‌దేవ్‌పల్లి పల్లె చెరువులో ఏపుగా పెరిగిన గుర్రపుడెక్క పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. వినాయక నిమజ్జనాలు 3, 5,7,9 రోజుల్లో జరిగే అవకాశాలున్నందున సాధ్యమైనంత త్వరగా గుర్రపుడెక్కను తొలగించాలన్నారు. కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి దేవాలయ కమిటీ నాయకులు నర్సింహారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

పాతబస్తీలో కొలువుదీరిన గణనాథులు

చాంద్రాయణగుట్ట: గణేష్ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. చిన్నాపెద్ద తేడా లేకుండా ప్రజలందరూ ఏకమై వాడవాడలా గణేష్ మండపాలను ఏర్పాటు సుందరంగా అలంకరించారు. సుధా టాకీస్ వద్ద మండప నిర్వాహకులు పొటేల్ సదానంద్ ముదిరాజ్, నర్సింగ్ జైస్వాల్, శ్యామ్ టపాడియా, కన్న, పొటేల్ సదానంద్ యాదవ్‌ల ఆధ్వర్యంలో గణేష్ మండపాన్ని సుందరంగా తీర్చిదిద్ది గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గౌలిపురా మార్కెట్‌లో ఏర్పాటు చేసిన గణనాథునికి శుక్రవారం రాత్రి గౌలిపురా కార్పొరేటర్ ఆలే లలితా నరేంద్ర కుటుంబ సభ్యులు ప్రధాన పూజ నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలే భాస్కర్‌రాజ్, ఆలే జితేంద్ర, మాజీ కార్పొరేటర్ కె.శంకర్, నాయకులు ఎ.మధు, కె.మల్లేష్, ఇ.సుమన్‌కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా పండుగ వాతావరణం

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వాడవాడలా గణేష్ మండపాలు ఏర్పాటు చేసి వివిధ రకాల గణనాథులను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద రంగురంగుల విద్యుద్దీపాలు ఏర్పాటు చేసి భక్తిగీతాలు మారుమోగించడంతో వాడవాడలా పండుగ వాతావరణం నెలకొంది.

సుధా టాకీస్ వద్ద ఏర్పాటు చేసిన భారీ గణపతి

వర్షంతో ఇబ్బందులు

పాతనగరంలో శుక్రవారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమైన వినాయక చవితి వేడుకలకు వర్షం అడ్డంకిగా మారింది. దీంతో మండపాల నిర్వాహకులు, భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. వినాయక చవితి వేడుకలను పెద్దఎత్తున నిర్వహించడానికి భారీ గణపతులను ప్రతిష్టించిన మండపాల వద్ద వర్షపు నీరు చేరడంతో పూజలు చేయడానికి కష్టమైంది. అయినా భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించారు.

పాతనగరంలో కరెంటు సమస్య లేకుండా ఉండేలా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కౌడి మహేందర్, సీహెచ్ రూప్‌రాజ్‌లు ఎప్పటికప్పుడు విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి కరెంటు పోకుండా చూశారు.

ఉప్పర్‌పల్లిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద యువమోర్చా రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్కా బాల్‌రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

గౌలిపురా గణనాథునికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ ఆలే లలిత, కుటుంబ సభ్యులు

ఉప్పర్‌పల్లిలో విఘ్నేశ్వరున్ని దర్శించుకుంటున్న బొక్కా బాల్‌రెడ్డి, తదితరులు

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 9703618721
రాజ్‌కుమార్ : 99859 21389

బీసీల క్రిమీలేయర్ పరిమితి పెంపుపై హర్షం

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు నర్సింహయాదవ్

కార్వాన్: ఇటీవల కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల కోసం బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు బీసీల క్రిమీలేయర్ పరిమితిని ఆరులక్షల నుంచి ఎనిమిది లక్షలకు పెంచింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీజేపీ ఓబీసీ మోర్చ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తాళ్లగడ్డ శ్రీకృష్ణ భవన్‌లో ఓబీసీ మోర్చ నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహయాదవ్, ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బోడి అశోక్‌కుమార్ యాదవ్, ఓబీసీ మోర్చ బీజేపీ గ్రేటర్ అధ్యక్షుడు వినోద్‌యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింహయాదవ్ మాట్లాడుతూ అప్పట్లో ఏర్పడిన ఖేల్కర్ కమిషన్ బీసీల సమస్యలపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ నివేదికను పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో చట్టబద్ధతతో కూడిన బీసీ కమిషన్ ఏర్పడినప్పటికీ రాజ్యసభలో కాంగ్రెస్ చట్టబద్ధతకు మోకాళ్ళ ఒడ్డిందని, కేంద్రప్రభుత్వం రూపొందించిన బీసీ కమిషన్ నివేదికలో ఐదు సవరణలు చేయడం వల్ల బీసీలకు పూర్తిస్థాయి న్యాయం జరగదన్నారు. తెలంగాణలో 113 కులాలు ఉంటే అదికంగా 93 కులాలు మాత్రమే ప్రభుత్వ జాబితాలో ఉండడం వల్ల మిగతా 20 కులాల వారు ప్రభుత్వ ఫలాలు పొందలేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. మొత్తం 113 కులాలను తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీఈ పేరుతో ముసింలకు కల్పిస్తున్న రిజర్వేషన్లను రద్దుచేసి బీసీలకు కేటాయించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ఎన్.చారి, రాష్ట్ర కార్యదర్శి మల్లేశ్ యాదవ్, బీజేపీ అధికార ప్రతినిధి డిజ్వర్‌సింగ్, బీజేపీ నాయకుడు నామయాదిగిరినేత, గంగాధర్, మురళీకృష్ణగౌడ్, ముఖేశ్‌సాగర్, దేవీశంకర్, సందేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు అవకాశాలను వినియోగించుకోవాలి'

కార్యక్రమంలో మాట్లాడుతున్న జయప్రద బాయి

రాజేంద్రనగర్: నేటి విద్యార్థులే భావి భారత పౌరులని, వచ్చిన అవకాశాలను వినియోగించుకొని ముందుకు వెళ్లాలని రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాశాఖ అధికారి జయప్రద బాయి అన్నారు. బ్లూమింగ్ బర్డ్స్ పేరుతో అత్తాపూర్ విజ్ఞాన్ జూనియర్, డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు శనివారం హైదర్‌గూడ చౌరస్తాలోని ఎస్.ఎం గార్డెన్స్‌లో స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగం ప్రొఫెసర్ డి.చెన్నప్ప మాట్లాడుతూ కాలక్రమేణా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు ఆధునికతను వినియోగించుకోవడంలో ముందుండాలన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆటలపోటీల్లో విజేతలైన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గౌరిగారి సతీష్, స్థానిక నాయకులు బండారు నారాయణ, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.మానస, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, ఇన్‌చార్జి రాజేశ్ పాల్గొన్నారు.

అత్తాపూర్ విజ్ఞాన్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

అత్తాపూర్ విజ్ఞాన్ కళాశాలల ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

వ్యక్తి అదృశ్యం

ఐడీఏబొల్లారం: హోటల్‌కు వెళ్తున్నాని చెప్పి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన గడ్డపోతారంలోని కిష్టాయపల్లిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా జిన్నా రం మండలం గడ్డపోతారం పం చాయతీ పరిధిలోని కిష్టాయపల్లికి చెందిన వేణుగోపాల్ రూపేరావు(42) శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో ఇంటి నుంచి హోటల్‌కు వెళ్లాడు. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో తెలిసిన వారిని అడిగిన ప్రయోజనం లేకపోవడంతో శనివారం ఐడీఏ బొల్లారం పోలీసులకు ఫి ర్యాదు చేశారు. ఆచూకి తెలిసిన వారు ఫోన్ 9848859076, 9010643993 తెలియజేయాల్సిం ది గా కుటుంబసభ్యులు కోరారు.

గణేశ్ ఉత్సవాలకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావాలి

కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ

అఫ్జల్‌గంజ్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉత్సవాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా ఉత్సవాలను ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించుకోవాలని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ కోరారు. సిద్ధి అంబర్‌బజార్‌లోని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కేంద్ర మంత్రి దత్తాత్రేయ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రేమ్‌సింగ్‌రాథోడ్, కేంద్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు, మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవరెడ్డి, కార్పొరేటర్లు జి.శంకర్‌యాదవ్, ముఖేష్‌సింగ్, పరమేశ్వరీసింగ్, మాజీ కార్పొరేటర్లు వై. కృష్ణ, మెట్టు వైకుంఠం, భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్. భగవంత్‌రావు, మహిళా నాయకురాలు అరుణజ్యోతి, శాంతిదేవీ హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ భాగ్యనగర్ గణేష్ ఉత్సవాలు అంతర్జాతీయ స్థాయికి చేరేలా మండప నిర్వాహకులు, భక్తులు ఉత్సవాలను 9రోజుల పాటు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. అనంతరం భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్. భగవంత్‌రావు మాట్లాడుతూ ఉత్సవాలను అన్ని మండపాల నిర్వాహకులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల పర్మిషన్ అవసరం లేదు. వారికి సమాచారం అందించాలి, 9రోజుల పాటు మండపాలకు విద్యుత్‌ఖర్చు ప్రభుత్వమే భరించాలి, 350వ గురుగోవింద్ సింగ్ జయంతి సందర్భంగా ప్రతి మండపం వద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. అంబేద్కర్ జయంతిని కూడా నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విగ్రహాల ఏర్పాటు, ఇతర సమస్యలు తలెత్తినా సమితి కార్యాలయం 24గంటలు భక్తులకు అందుబాటులో ఉంటుందన్నారు. వివరాలకు 040-24740044 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘునందన్ యాదవ్, గణేష్ యాదవ్, రాధిక, శశి, కాజల్ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి దత్తాత్రేయ

'ఉద్యాన రంగానికి ప్రాధాన్యం'

నాంపల్లి: ఉద్యాన రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పద్ధతుల్లో రైతులకు శిక్షణతోపాటు సాగు ఉత్పత్తి, వారి ఆదాయం పెంచేందుకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారథి పేర్కొన్నారు. వ్యవసాయానికి అనుబంధ రంగాల్లో ఉద్యానం. తక్కువ విస్తీర్ణం, ఎక్కువ దిగుబడి ద్వారా అధిక ఆదాయం, పంటకోత, మౌలిక వసతుల కల్పనలో పెట్టుబడులు, ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపన వంటి వాటివల్ల అనేకమంది ఔత్సాహిక రైతులు ఉద్యాన పంటలపై ఆసక్తి చూపుతున్నారని వివరించారు. శనివారం రెడ్‌హిల్స్‌లోని ఉద్యాన శాఖ శిక్షణ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 6.73 లక్షల హెక్టార్ల విస్తీర్ణం ఉన్న.. 81.65 టన్నుల లక్షల ఉత్పత్తి అంచనాలతో రాష్ట్ర జీడీపీకి 16 శాతం అందిస్తుందని, మిరప, పసుపు సాగులో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని ఆయన వెల్లడించారు. ఉద్యాన రైతుల అభివృద్ధికి, పలు రకాల నూతన పంటలు, కొత్త వంగడాలు, సాంకేతిక పద్ధతుల్లో సూక్ష్మ, నీటి పథకం, పాలీ హౌస్‌ల సాగు, యంత్ర పరికరాలను ప్రోత్సాహించడంతోపాటు నాణ్యమైన మొక్కల ఉత్పత్తి చేసేందుకు, ఉద్యాన నర్సరీలను ఆధునీకరిస్తున్నామని వివరించారు. గత రెండేళ్లలో 1150 ఎకరాలలో పాలిహౌస్‌ల నిర్మాణాలు చేశామని, ఈ పథకం కింద జనరల్ కేటగిరీల రైతులకు 75 శాతం ఎస్సీ, ఎస్టీ రైతులకు 95 శాతం రాయితీలు అందిస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో కూడిన షెడ్ నెట్ హౌస్‌లలో కూరగాయల సాగును ఈ ఏటా ప్రాధాన్యం ప్రభుత్వం ఇస్తోందన్నారు. పండ్ల మొక్కల కోసం ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని 50ఎకరాలలో సిద్దిపేటలోని ములుగులో స్థాపిస్తున్నామని, త్వరలో రైతులకు ఇది అందుబాటులో రానుందని పార్థసారధి వెల్లడించారు. రైతులకు కల్తీలేని పసుపు, కారం పొడులు, అల్లం, వెల్లుల్లి మిశ్రమం మొదలైనవి తయారుచేసి నేరుగా వినియోగదారులకు అందించేందుకు. వారికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ఉద్యాన అభివృద్ధి సంస్థ ఏర్పాటుచేశామని తెలిపారు. నగర వాసులకు త్వరలో అర్బన్ హార్టికల్చర్‌ను త్వరలో ప్రారంభిస్తున్నామని, ఈ దిశగా ఎస్‌బీఐ ముందుకొచ్చి భవనాల రూఫ్‌పై రూఫ్ గార్డెన్స్ పెంపకాల కోసం బ్యాంక్ రూ.50 వేల రుణాలు అందించేందుకు ముందుకొచ్చిందన్నారు.

ఎస్ఐపై దాడికి యత్నించిన ఇద్దరి అరెస్టు

హిమాయత్‌నగర్: రోడ్డుకు అడ్డంగా వెళ్ళడానికి ప్రయత్నించారు. అదేమని అడిగిన ఓ కారు యజమానిపై పిడిగుద్దులు కురిపించారు. ఇంతలో అక్కడికి చేరుకున్న ఓ సబ్ ఇన్స్‌పెక్టర్‌ను కూడా దుర్భాషలాడారు. అంతటితో ఊరుకోకుండా అతడిపై కూడా దాడికి దిగారు. హిమాయత్‌నగర్ మెయిన్‌రోడ్డులో శనివారం జరిగిన ఈ ఘటన స్థానికులందరినీ విస్మయపరిచింది. నగరానికి చెందిన బలరామ్, హరితా అగర్వాల్ స్నేహితులు. ఇద్దరు కలిసి శనివారం సాయంత్రం బైక్‌పై వెళ్తూ హిమాయత్‌నగర్ వైజంక్షన్ వద్ద యూటర్న్ తీసుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో బైక్ ముందు వెళ్తున్న బీఎండబ్ల్యూ కారును ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించి కారు వెళ్లకుండా అడ్డుపడ్డారు. దీంతో కారు యజమాని ఎందుకలా ఓవర్‌టేక్ చేస్తున్నారని అడగడంతో ఆగ్రహానికి గురైన బలరామ్ బైక్‌ను పక్కన పార్కు చేసి, కారు డోరు తెరిచి అతడ్ని బయటకు లాగి పిడిగుద్దులు గుద్దాడు. దీంతో సమీపంలో ఉన్న నారాయణగూడ ఎస్సై సైదులు అక్కడికి చేరుకుని బలరామ్ దాడిచేస్తున్న వైనాన్ని తన సెల్‌ఫోన్‌లో వీడియో తీసే ప్రయత్నం చేశాడు. దీంతో రెచ్చిపోయిన బలరామ్, అతని స్నేహితురాలు హరితా అగర్వాల్ ఎస్సైని తీవ్రంగా దుర్భాషలాడారు. నువ్వెవడివి వీడియో తీయడానికి అంటూ ఎస్సై చేతిలో ఉన్న మొబైల్‌ను లాక్కునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో హరితా అగర్వాల్ ఎస్సైని బలంగా వెనక్కి నెట్టివేసింది. దీంతో ఎస్సై సైదులు వెంటనే పీఎస్‌కు చెందిన మహిళా సిబ్బందిని రప్పించి హరితా అగర్వాల్‌ను, బలరామ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరిపై కేసులు నమోదుచేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నిందితులు హరితా అగర్వాల్, బలరామ్

29న జాబ్‌మేళా

నాంపల్లి: హబీబ్‌నగర్ పోలీసులు తమ విధులతోపాటు చదువుకున్న యువతకు, సాంకేతిక నైపుణ్యత కలిగిన ఔత్సాహికులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు సిద్ధమవుతున్నారు. అటెండర్ నుంచి పీజీ స్థాయి వరకు చదువుకున్న యువతకు, సాంకేతిక అంశాలు, కంప్యూటర్ విద్యలో ప్రావీణ్యం సాధించిన వారికి వివిధ ప్రైవేట్ కంపెనీలు, ఐటీ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈనెల 29న జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ మేళా మల్లేపల్లిలోని అన్వరూల్ ఉలూం కళాశాల ఆవరణలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం వరకు ఉంటుందని హబీబ్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.మధుకర్ స్వామి శనివారం తెలిపారు. మేళాను నగర పోలీస్ కమిషనర్ మహేందర్ రెడ్డి ప్రారంభిస్తారని, నగర పశ్చిమమండలం డీసీపీ వెంకటేశ్వర్ రావు, వివిధ ఐటీ కంపెనీల ప్రతినిధులు, ప్రైవేట్ సంస్థల నిర్వాహకులు మేళాలో పాల్గొని అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేస్తారని ఆయన వివరించారు. వివరాల కోసం వెంటనే హబీబ్‌నగర్ పోలీసులను సంప్రదించాలన్నారు.

సమావేశానికి వెళ్లిన బీజేపీ నాయకులు

భారతీయ జనతాపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌మాధవ్ సమావేశానికి కార్వాన్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు తరలివెళ్లారు. సికింద్రాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో కార్వాన్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ ఆకుల గోరవర్ధన్‌రావు, లంగర్‌హౌజ్ డివిజన్ అధ్యక్షుడు పూర్ణచందరావు, మాజీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు. - లంగర్‌హౌజ్

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

చాంద్రాయణగుట్ట: గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. జంగమ్మెట్‌లో సుమారు 45 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తి మరణించి ఉన్నాడని సమాచారమందుకున్న పోలీసులు అక్కడి వెళ్లి పరిశీలించారు. గుర్తుతెలియని వ్యక్తిగా గుర్తించి మృతదేహన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసును ఛత్రినాక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ అదృశ్యం

చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజ హమామ్ బౌలికి చెందిన ఎన్.రాధ (55) ఈనెల 22వ తేదీన ఇంట్లో నుంచి బయటికి తిరిగిరాలేదు. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు ఆమెకోసం ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో ఛత్రినాక పోలీసులకుఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్సై శేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

రాధ (ఫైల్)

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

సరూర్‌నగర్, ఆర్‌కేపురం, లింగోజిగూడ	99854 11064	చంపాపేట, కర్మన్ ఘాట్	9666809700
గడ్డిఅన్నారం, చైతన్యపురి	99854 11565	సంతోష్‌నగర్, రక్షాపురం	8712127489
సైదాబాద్, అక్బర్‌బాగ్, మాదన్నపేట, ఐఎస్‌సదన్	99854 04043	కొత్తపేట	9848632021
బడంగ్‌పేట, మీర్‌పేట, జిల్లెల్లగూడ	94407 83545	మన్సూరాబాద్, నాగోల్	9490747807
ఆజంపుర, చాదర్‌ఘాట్, మలక్‌పేట, ముసారాంబాగ్	99850 04556	వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	9985410133/9391912999

కొలువుదీరిన గణనాథులు

- ఘనంగా ప్రారంభమైన నవరాత్రోత్సవాలు
- లంబోధరుడికి వాడవాడలా పూజలు

తొలిపూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తీగల,లడ్డూ ప్రసాదం అందజేస్తున్న ఉత్సవ సమితి ప్రతినిధులు

దిల్‌సుఖ్‌నగర్: ప్రథమ పూజిత..పార్వతీ తనయ...జై బోలో గణేష్ మహారాజ్ కి జై...గణపతి బొప్పా మోరియా...అంటూ భక్తుల కోలాహలం నడుమ శుక్రవారం గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండపాల్లో కొలువుదీరిన ఏకదంతుని విగ్రహాలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల్లోని విగ్రహాలకు ఉదయం, సాయంత్రంనిర్వాహకులు పూజలు నిర్వహించగా, ఇళ్లలో ప్రతిష్ఠించిన వినాయకులకు ఉదయమే పూజలు చేశారు. విఘ్నాలు తొలగించే ఓ బొజ్జగణపయ్య...మమ్ముల్ని చల్లంగా చూడంటూ కుటుంబ సమేతంగా పార్వతీ తనయుడిని పూజించారు. ఉదయం వేళల్లో వినాయకచవితి పండుగ పూజలకు అవసరమైన పత్రి,ఫలాలు సామగ్రి కోసం వచ్చిన భక్తులతో మలక్‌పేట, ఎల్‌బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, కొత్తపేట, వనస్థలిపురంలోని మార్కెట్‌లు కళకళలాడాయి.

మట్టి విగ్రహాలకే ప్రాధాన్యం

పర్యావరణ కాలుష్యంపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం, పలు స్వచ్ఛంధ సంస్థలు చేసిన ప్రచారం బాగా పనిచేసింది. చాలా మంది మట్టితో తయారు చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహాలనే కొనుగోలు చేశారు. అపార్ట్‌మెంట్‌లు, కాలనీ సంక్షేమ సంఘాల భవనాలలో ఎక్కువగా మట్టివిగ్రహాలనేప్రతిష్ఠించారు.



కమలానగర్‌లో కొలువుదీరిన 35 అడుగుల శ్రీ పద్మాసన త్రిలోక శక్తి గణపతి

పటిష్ఠ బందోబస్తు..

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పోలీసులు భారీ బందోబస్తుఏర్పాటు చేశారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ వెంకటేశ్వరరావు, ఎల్‌బీనగర్ ఏసీపీ వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో సరూర్‌నగర్, చైతన్యపురి, ఎల్‌బీనగర్, పోలీసులు పటిష్ఠబందోబస్తు ఏర్పాటు చేశారు. సున్నిత, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పోలీసులు ప్రత్యేక పికెటింగ్‌లు, పెట్రోలింగ్‌లు, గస్తీలుని ర్వహిస్తున్నారు.

బాలాపూర్ గణపయ్యకు తొలిపూజలు

సరూర్‌నగర్ : గణేశ్ నిమజ్జనోత్సవాలకు కేంద్ర బిందువైన బాలాపూర్‌లో బాలాజీ ఆలయం నమూనాలో నిర్మించిన మండపంలో కొలువుదీరిన బొజ్జ గణపయ్యకు శుక్రవారం భక్తి శ్రద్ధలతో తొలి పూజలు నిర్వహించారు. బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహేశ్వరం ఎమ్మెల్యే తీగలకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తొలిపూజలు నిర్వహించి మట్లాడుతూ.. బాలాపూర్ గణనాథుడు ఎంతో మహిమ గల దేవుడన్నారు. అనంతరం నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించి, వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నర్సింహాగౌడ్, వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, డీసీసీబీచైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు వి.ప్రభాకర్‌రెడ్డి, ఎ.శంకర్‌రెడ్డి, వి.లక్ష్మారెడ్డి, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, కె.ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

చాదర్‌ఘాట్ : ఉత్సవ సమితి నిర్వాహకులు వివిధ ఆకృతుల్లో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన మండపాల్లో శ్రీవిఘ్ననాథుడి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉదయం నుంచి గణేశుని భక్తి పాటలతో మండపాల వద్ద, దేవాలయ వద్ద ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

వెంకటేశ్వరకాలనీలో పూజలు చేస్తున్న మాజీ కౌన్సిలర్ అశోక్, ధనంరెడ్డి, ఉదయ్

జై భజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన లంబోదరుడు

బాలాపూర్‌లోని పురాతన దేవతలగుట్టపై ఉన్న ఆలయంలో బొజ్జ గణపయ్యకు పూజలు

దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీకృష్ణ నగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

మీర్‌పేట చౌరస్తాలో క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలు

ఈస్ట్ మారుతినగర్‌లో పూజలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నల్లా రఘుమారెడ్డి

రోడ్డు ప్యాచ్ వర్క్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వప్నారెడ్డి

నిమజ్జనానికి జీహెచ్‌ఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు :స్వప్నారెడ్డి

సైదాబాద్: గణేష్ నిమజ్జన కార్యక్రమం ఇబ్బందులు లేకుండా సాగేందుకు జీహెచ్‌ఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఐఎస్‌సదన్ కార్పొరేటర్ సామ స్వప్నాసుందర్‌రెడ్డి తెలిపారు. శనివారం చంపాపేట ప్రధాన రహదారిపై నిమజ్జనం ఏర్పాట్లలో భాగంగా చేపట్టిన రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మెట్టు భాస్కర్‌రెడ్డి, నాగరాజు, రాఘవరెడ్డి శివకుమార్. కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

జైలు ఆదాలత్‌లో ఖైదీని విచారిస్తున్న మేజిస్ట్రేట్

జైలు ఆదాలత్‌లో 50కేసుల పరిష్కారం

సైదాబాద్: చంచల్‌గూడ జైలులో శనివారం 3వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ డి.వెంకటేష్ జైల్ ఆదాలత్‌లు నిర్వహించారు. 50 కేసులు విచారించి 41 మంది ఖైదీలకు విముక్తి కలిగించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ సైదయ్య, డిప్యూటీ జైలు సూపరింటెండెంట్ రంగారావు, జైలర్లు వెంకటేశం, విజయకుమార్, శ్రీనివాస్‌రావు, డిప్యూటీ జైలర్ దేవీసింగ్, లీగల్ ఎయిడ్ ఆడ్వకేట్‌లు వినోద్‌కుమార్, ఫసీయుద్దీన్ హెడ్ వార్డర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

- గొర్రెలు, మేకల విక్రయ కేంద్రాల పరిశీలన

బక్రీద్ పండుగసందర్భంగా చంచల్‌గూడ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేయనున్న గొర్రెల, మేకల విక్రయ కేంద్రాల ఏర్పాట్లను మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల జీహెచ్‌ఎంసీ, పోలీసులతో కలిసి శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏసీపీ సుధాకర్, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ సత్తయ్య, జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు. - సైదాబాద్

- ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరం

చాదర్‌ఘాట్: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ హఖ్ ఖమర్, కేసీఆర్ సేవాదళం గ్రేటర్ ఉపాధ్యక్షుడు హయాత్ హుస్సేన్ హబీబ్ అన్నారు. ముసారాంబాగ్ టీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకుడు మహ్మద్ అబ్దుల్ సమద్ ఆధ్వర్యంలో శనివారం ముసారాంబాగ్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు.

రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి సమావేశం నేడు

కొత్త పేట: రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సమితి విస్తృత స్థాయి సమావేశం కొత్తపేట డివిజన్ న్యూనాగోల్‌లో గల ఎస్‌ఏ డాంగే భవన్‌లో ఆదివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ బొడ్డుపల్లి కృష్ణ తెలిపారు. రాష్ట్రంలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడానికి చర్చిస్తారన్నారు. వృత్తిదారుల సంఘాల సమాఖ్య రాష్ట్రఅధ్యక్షుడు ప్రభాకర్, ప్రధానకార్యదర్శి టి.వెంకట్రాములు, బీసీ సబ్‌ప్లాన్ సాధన సమాఖ్య ప్రధాన కార్యదర్శి పాండురంగాచారి హాజరవుతారని తెలిపారు.

సాయినగర్‌లో రోడ్డు నీటమునగడంతో కారు డ్రైవరు తంటాలు

ఠాకూర్ హరిప్రసాద్ విద్యాసంస్థల్లో నుంచి బయటకు వస్తున్న వర్షపునీరు

వర్షం.. బీభత్సం..!

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ఇళ్లలోకి చేరిన వర్షపునీరు
- కాలనీవాసుల అవస్థలు

ఇళ్లలోకి వచ్చిన వర్షపునీరు

వివేకానందనగర్‌లో రోడ్డుపై నీటి ప్రవాహం

పీఆండ్‌టీకాలనీలో మోకాలిలోతు చేరిన వర్షపునీరు

దిల్‌సుఖ్‌నగర్: చిరుజల్లులతో శుక్రవారం సాయంత్రం మొదలైన వర్షం..అర్ధరాత్రి వరకు ఏకబిగిన భారీగా కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలైన కోదండ రాంనగర్, సీసలబస్తీ, వీవీనగర్, కమలానగర్ కాలనీ, సాయినగర్ కాలనీలు జలమయమయ్యాయి. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరద నీరు రోడ్లనుముంచెత్తడంతోపాటు మొకాలులోతుగా ఇళ్లలోకి వచ్చిచేరింది. వర్షం కురిసిన ప్రతీసారీ ఇక్కడి ప్రజలకు ఇక్కట్లు తప్పవని మరోసారి నిరూపితమైంది. ముఖ్యంగా కోదండరాంనగర్, సీసలబస్తీల్లో ఇళ్లలోకి వరదనీరు చేరడంతో అక్కడివారు రాత్రంతా జాగారం చేశారు. ఇళ్లలోని నిత్యావసర వస్తువులు, ఇతర సామగ్రి మొత్తం తడిసిపోయాయి. లోపలికి నీరు రాకుండా నివాసితులు ఇసుక బస్తాలు వేసుకున్నా వరద తాకిడి ముందు ఆగలేకపోయాయి. శనివారం మధ్యహ్నం వరకు ఇళ్లలో నుంచి అడుగు తీసి బయటకు వెయలేని దుస్థితి నెలకొంది. పీఅండ్‌టీ కాలనీలోని ఓ ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న కారుపై చెట్టు విరిగిపడింది. దీంతో కారు ధ్వంసమైంది. దీంతో పాటు కోదండరాంనగర్, పీ అండ్ టీ కాలనీల్లో పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు నేలకొరిగాయి. ఉదయం జీహెచ్ఎంసీ అధికారులు వరద నీటి ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు. గుంతలు, మ్యాన్‌హోల్స్ మూతలు తెరచిఉన్న ప్రాంతాల్లో ప్రమాద శూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.

ఇళ్లలోకి చేరిన వరదనీటిని తోడుతున్న దృశ్యం

వరద నీటి నివారణకు టన్నెల్ నిర్మాణం

చాదర్‌ఘాట్ : మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని ఫర్నిచర్ వరల్డ్ ముందు వర్షం కురిసినప్పుడల్లా భారీగా నిలిచిపోతున్న వరద నీటి సమస్యను శాశ్వతంగా నివారించేందుకు రోడ్డుకు మరోవైపు ముస్తాబా జువెలర్స్ ముందు టన్నెల్ నిర్మాణపనులను చేపట్టారు. వారం రోజులుగా ఈ పనులు జరుగుతున్నాయి. శనివారం ఉదయం జీహెచ్‌ఎంసీ సౌత్‌జోన్ జోనల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించారు. సర్కిల్-6 ఈఈ గౌస్‌మోహియుద్దీన్ టన్నెల్ నిర్మాణ తీరును జెడ్సీకి వివరించారు. మరో నెలరోజుల పాటు ఈ టన్నెల్ నిర్మాణ పనులు జరగనున్నాయని ఆయన తెలిపారు.

కాలిపోయిన నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు

భారీ వర్షం కారణంగా మలక్‌పేట సలీంనగర్ సెక్షన్ పరిధిలో నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. విద్యుత్ తీగలపై పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడడం వంటి సంఘటనల వల్లనే కాలిపోయాయని సలీంనగర్ విద్యుత్ సెక్షన్ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శాలివాహననగర్ కాలనీ పార్కు ముందు, సలీంనగర్ పార్కు, శాలివాహననగర్ కాలనీలోని మారుతి క్లాసిక్ అపార్ట్‌మెంట్ ముందు, అఫ్జల్‌నగర్‌లోని జమ్‌జమ్ కేఫ్ ముందున్న ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడంతో వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.

గాలికి చెట్టు కూలడంతో ధ్వంసమైన కారు

సీసల బస్తీలో వరదనీటి ప్రవాహం

పీఆండ్‌టీకాలనీలో ఇళ్లలోకి చేరిన వర్షపునీరు

కోదండరాంనగర్‌లో వర్షపునీరు ఇళ్లలోకి చేరడంతో నీటిలో తేలుతున్న పరుపులు

కోదండరాంనగర్‌లో ఉప్పొంగుతున్న డ్రైనేజీ

లోకల్ గైడ్

localguide

సరూర్‌నగర్ రైతు బజార్‌లో ధరలు

టమాట(లోకల్) 39-00, టమాట(618) 39-00, వంకాయ 28-00, బెండకాయ 15-00, పచ్చిమిర్చి 23-00, కాకరకాయ 18-00, బీరకాయ18-00, క్యాలీఫ్లవర్ 18-00, క్యాబేజీ 13-00, క్యారెట్ 39-00, దొండకాయ 26-00, ఆలుగడ్డ 14-00, ఉల్లిగడ్డ 28-00, గోకరకాయ 23-00, దోసకాయ 13-00, సొరకాయ(1)13-00, పొట్లకాయ(1)13-00, అరటికాయ(1) 9-00, చిక్కుడుకాయ 41-00, చామగడ్డ 25-00, ములగకాడ 33(కేజీ), కందగడ్డ 19-00, బీట్‌రూట్ 25-00, కీర 15-00, ఫ్రెంచ్‌బీన్స్ 38-00, క్యాప్సికమ్ 25-00.

గమనిక: ఈ రోజు ఉదయం 9 గంటల వరకే ఈ ధరలు అమలులో ఉంటాయి. **- ఎల్‌బీనగర్**

మధుమేహంపై అవగాహన

సంతోష్‌నగర్: కర్మన్‌ఘాట్‌లోని గాయత్రినగర్‌లో శనివారం పబ్లిక్ హెల్త్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డయాబెటిక్ కేర్ అండ్ కంట్రోల్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ అవగాహన సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎ ఆరీఫ్‌ఖాన్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచ మానవాళిని వణికిస్తున్న పెద్ద సమస్య మధుమేహమన్నారు. వ్యాధిని నియంత్రించే అనేక ఔషధ మొక్కల విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో భారతీయ ఔషద సుగంధ వనముల మాక్స్ బోర్డు చైర్మన్ డాక్టర్ ఎంఎ షోయేబ్, పబ్లిక్ హెల్త్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కె.చంద్రన్న, చీఫ్ కోఆర్డినేటర్ కె.శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రజియుద్దీన్, సుమన్ పాల్గొన్నారు.

రేపు డయల్ యువర్ డీఎం

చాదర్ ఘాట్ : ఆర్టీసీ దిల్‌సుఖ్‌నగర్ డిపో నుంచి నగర వ్యాప్తంగా వివిద ప్రాంతాలకు నడిచే సిటీ బస్సుల రాకపోకలపై ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలందించేందులకు అవసరమైన ఫిర్యాదులు, సలహాలు పొందేందుకు 28 సోమవారం సాయంత్రం 5 నుంచి 6గంటల వరకు డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జె.రవీందర్‌రెడ్డి తెలిపారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Secunderabad Branch, Secunderabad is dealing with financing business in the course of business Sri Annamdevula Rajavara Prasada Rao. S/o Mr. Veera Raghavulu approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,**All that the Flat No.104,in First Floor, in premises bearing Municipal No. 16-11-781/6 &16-11-781/6/A," VIJETHA SHYAMALA TOWERS ", with a built up area of 850 Sq. feet, including common area and car Parking, with undivided share in land admeasuring 25 S.q yards or 20.09 Sq.mtrs, Out of 533 Sq.yards, Situated at Moosaram Bagh, Hyderabad,and Bounded as follows:-**
NORTH: Open to Sky, **SOUTH:**Corridor & Staircase, **EAST:** Open to Sky, **WEST :** Flat No.103
towards security for the loan availed by him.If any person or persons having any claim, right,title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA Advocates
H.No. 2-19-79/A/10/A Balaji Enclave Extn,East Kalyanpur,Uppal,HYD -500 039 Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Dilsukhnagar Branch, is dealing with financing business in the course of business Smt. K. Anusha, W/o. K.Srisailam, approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e., all that the house No.8-12-97/SG/281/MP, on Plot No.281 Middle Part, admeasuring 133.33 Sq.yards, or 111.47 Sq.mtrsm, having Plinth area 720 Sq.Feet, with A.C.C. Sheets, in Survey No.60 part, Situated at Ward No.8 Block No.3, Shiva Ganga Colony, Karmanghat Saroornagar and Bounded as follows:NORTH: Plot No.210, SOUTH: 30'Wide Road, EAST: Plot No.281 East Part, WEST: Plot No.281 West Part towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction

Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA, Advocates
Uppal Hyderabad

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

రాజు :9985402786

తెలంగాణ జాగృతి హైదరాబాద్ జిల్లా కోకన్వీనర్‌గా కిశోర్‌కుమార్

చాదర్‌ఘాట్ : తెలంగాణ జాగృతి హైదరాబాద్ జిల్లా కోకన్వీనర్‌గా కిశోర్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ కవిత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ జాగృతి ఆశయాలైన తెలంగాణ సమాజ వికాసం, ప్రజల అభివృద్ధి, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం నిబద్ధతతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయ భూములను సర్వే చేయండి

రెవెన్యూ అధికారులకు యాదాద్రి ఈవో గీతారెడ్డి సూచన

దేవస్థాన భూములను పరిశీలిస్తున్న ఈవో, కార్పొరేటర్

దిల్‌సుఖ్‌నగర్ : లక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన భూములను వెంటనే సర్వే చేసి, గుర్తించాలని యాదాద్రి దేవస్థాన ఈవో గీతారెడ్డి రెవెన్యూ అధికారులకు సూచించారు. చైతన్యపురి డివిజన్ పరిధిలోని ఫణిగిరికాలనీలో గల కొసగండ్ల లక్ష్మీనర్సింహా స్వామి దేవాలయ భూములను శనివారం ఆమె పరిశీలించి ప్రహరీ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన స్థలంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో భాగంగా చైతన్యపురి కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డితో కలిసి ఆమె మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1దేవాలయ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. భూముల సర్వే పూర్తయిన వెంటనే స్థలం చుట్టు ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన చైర్మన్ దామోదర్‌రెడ్డి, ఉప్పల్ తహశీల్దార్ రమేష్, దేవాదాయ శాఖ ఈఈ దయాకర్‌రెడ్డి, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ శివకుమార్, రెవెన్యూ అధికారులు రాధిక, గురుమూర్తి, విశ్వనాథ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ ఎల్‌బీనగర్ నియోజవకర్గ ప్రధాన కార్యదర్శి ఎమ్మిరెడ్డి భూపేష్‌రెడ్డి, శ్రీకాంత్, జగన్, కోటి, పోచిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రమణ, ప్రమోద్, అంజి, నిరంజన్, నాగరాజు, సంగీత, సరిత పాల్గొన్నారు.

వృద్ధులు ధైర్యంగా బతకాలి

రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ సూచన

వృద్ధులకు కేక్ అందజేస్తున్న చంద్రకుమార్

సరూర్‌నగర్ : జీవిత చరమాంకంలో ఉన్న వృద్ధులు చావు భయాన్ని విడిచిపెట్టి, శేష జీవితాన్ని ధైర్యంగా గడపాలని హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ సూచించారు. మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని మీర్‌పేటలోని ఆర్ఎన్‌రెడ్డినగర్‌లో గల సురక్షణ అనాథ వృద్ధాశ్రమంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆశ్రమంలోని వృద్ధులకు కేక్, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధులు గతాన్ని తలచుకుని కుమిలిపోకుండా, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఆనందంగా గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం చైర్మన్ జ్యోతి, అనిత, లక్ష్మమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఇరిగేషన్ డీఈ

అబ్దుల్లాపూర్‌మెట్: నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడ గ్రామ పరిధిలోని బైరాన్‌ఖాన్ చెరువు వద్ద కొనసాగుతున్న నిమజ్జన ఏర్పాట్లను ఇరిగేషన్ డీఈ పరమేశ్వర్ సర్పంచ్ సిద్దగోని సంధ్యారాణిసదానంద్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున నిమజ్జన ఘాట్ వద్ద కంకరను పోయిస్తున్నారు. కార్యక్రమంలో ఏఈ సూర్యప్రకాష్, కారోబార్ రాములు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల తరలింపునకు శానిటేషన్ డ్రైవ్

- **సమీక్షా సమావేశంలో సౌత్‌జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి**

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్సీ శ్రీనివాస్‌రెడ్డి

చాదర్‌ఘాట్ : బక్రీద్ పర్వదినం సందర్భంగా పాతబస్తీలోని పశువుల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టినట్లు జీహెచ్ఎంసీ సౌత్‌జోన్ జోనల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ప్రదీప్‌రెడ్డి, డీసీటీవో శ్రీనివాస్, మరో మంది ఏఈలు, ఏఎంహెచ్‌వోలు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ ఖాద్రీలతో బక్రీద్ పర్వదినాన ఏర్పాటు చేయనున్న ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

బక్రీద్ పర్వదినాన ముస్లింలు పారవేసే పశువుల వ్యర్థాలను తొలగింపు కోసం అవసరమైన ఏర్పాట్లకుగాను రూ.1.62కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు జెడ్సీ శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. వీటి ద్వారా సెప్టెంబరు 1వ తేదీన అర్థరాత్రి నుంచే సానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కోసం 128 మంది పారిశుద్య కార్మికులను ప్రత్యేకంగా రంగంలోకి దింపనున్నట్లు ఆయన తెలిపారు. పశువుల వ్యర్థాలు పారవేసే పాయింట్లను గుర్తించి 35 ఎస్కవేటర్లను సిద్ధం చేస్తున్నామన్నారు. వీటితోపాటు వ్యర్థాల తొలగింపు కోసం 3వందల లారీలను సిద్ధం చేశామన్నారు. 54 మినీ టిప్పర్లు, 10టన్నర్స్ లారీలు 114, 25 టన్నర్స్ లారీలు 49 ఉన్నాయి. వీటితోపాటు పోలీస్‌స్టేషన్ల వారిగా సానిటేషన్ డ్రైవ్ కోసం వాహనాలను సిద్ధం చేసినట్లు జెడ్సీ తెలిపారు. 16 జేసీబీలు, 22 మినీ టిప్పర్లను సిద్ధం చేశామన్నారు. వీటితోపాటు పీఎస్‌ల వద్ద, మజీద్‌ల వద్ద, కొన్ని ప్రాంతాల్లో పశువుల వ్యర్థాల కోసం 25కేజీల బరువు మోసే 1.20లక్షల ప్లాస్టిక్ కవర్లను కూడా అందజేయనున్నారు. ప్రత్యేక సానిటేషన్ విధులను నిర్వహించే 128 పారిశుద్య కార్మికుల కోసం రూ.5.41లక్షల నిధులను కూడా మంజూరు చేశారు. వీరంతా బక్రీద్ పర్వదినానికి ఒకరోజు ముందు అర్ధరాత్రి నుంచి విధుల్లో ఉంటారు. సెప్టెంబరు 3వ తేదీ ఉదయం వరకు వ్యర్థాల తొలగింపు పనులను నిరంతరం చేస్తూనే ఉంటారని జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

పారిశుధ్యానికి సహకరించాలి...

బక్రీద్ సందర్భంగా పశువుల వ్యర్థాలను ఎక్కడపడితే పారవేయకుండా ప్రతి ఒక్కరూ పారిశుధ్య నివారణకు వంతు సహకారం అందించాలని జీహెచ్ఎంసీ సౌత్‌జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గణేశ నవరాత్రులు జరుగుతున్నందుకు ఇరువర్గాల ప్రజలు సంయమనం పాటించాలని కోరారు.

మీర్‌పేట, జిల్లెలగూడల్లో సబితారెడ్డి పాదయాత్ర

- **పాలకులు సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపణ**

స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సబితారెడ్డి

సరూర్‌నగర్: ప్రస్తుత ప్రజా ప్రతినిధులెవరూ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అధికారులు సైతం సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని మీర్‌పేట, జిల్లెలగూడ మునిసిపాలిటీల్లోని పలు కాలనీలకు చెందిన ప్రజలు ఆరోపించారు. గత ఎమ్మెల్యే హయాంలో కొన్ని సమస్యలు దూరమయ్యాయని, ఇప్పుడు ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని గురువారం రాత్రి కాలనీల్లో పాదయాత్ర నిర్వహించిన మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్థానిక సమస్యలను తెలుసుకునే నిమిత్తం జిల్లెలగూడలోని రాఘవేంద్రనగర్, ఆర్టీసీ కాలనీ, మీర్‌పేట మునిసిపాలిటీలోని విజ్ఞాన్‌పురి కాలనీల్లో కాంగ్రెస్ జిల్లెలగూడ మునిసిపల్ కమిటీ అధ్యక్షుడు బండి నాగేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆమె రాత్రి పొద్దుపోయేదాకా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్‌పురి కాలనీవాసులు మాట్లాడుతూ.. 'మీరు మళ్లీ ఇక్కడి నుంచే పోటీ చేయండి.. మిమ్మల్ని గెలిపించుకునే బాధ్యత మాది' అంటూ సబితారెడ్డికి భరోసా ఇచ్చారు. ఇప్పుడున్న నేతలెవ్వరూ తమ సమస్యలు పట్టించుకోవడంలేదని వాపోయారు. అనంతరం సబితారెడ్డి మాట్లాడుతూ తాను మళ్లీ మహేశ్వరం నుంచే పోటీ చేస్తానని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని స్పష్టం చేశారు. స్థానిక ప్రజల అభిమానాన్ని తాను ఎన్నడూ మరువలేనని, మున్ముందు కూడ ఆ అభిమానాన్ని అలాగే నిలుపుకుని తనను ఆశీర్వదించాలని ఆమె కోరారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏం చేశానో, ఇప్పుడు ఇక్కడ ఏం జరుగుతుందో ప్రజలకు తెలుసునని ఆమె వ్యాఖ్యానించారు. కాలనీలో సాగర్ రోడ్డును కలిపే ప్రధాన రహదారి నడవడానికి కూడా వీలులేని విధంగా తయారైందని, అయినా దానిని అభివృద్ధి చేయడం లేదని స్థానికులు వాపోయారు. తమ కాలనీ సాహెబ్‌నగర్ రిజర్వాయర్‌కు పక్కనే ఉన్నా సమృద్ధిగా కృష్ణా నీరు మాత్రం రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రాఘవేంద్రనగర్‌లో డ్రైనేజీ సమస్య..

జిల్లెలగూడలోని రాఘవేంద్రనగర్‌లో నందనవనం తదితర బస్తీల వల్ల డ్రైనేజీ సమస్య తలెత్తుతున్నదని స్థానికులు సబితారెడ్డికి వివరించారు. అదే విధంగా స్థానిక ఆర్టీసీ కాలనీలో ఇళ్ల ఎదురుగానే శ్మశానవాటిక ఉన్నదని, దానికి ప్రహరీ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు వాపోయారు. చిన్న పిల్లలు అక్కడ జరుగుతున్న దహన సంస్కారాలు చూసి భయాందోళనకు గురవుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. దానికి సబితారెడ్డి స్పందిస్తూ వెంటనే జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య బీరప్ప, కాంగ్రెస్ జిల్లెలగూడ మునిసిపల్ కమిటీ అధ్యక్షుడు బండి నాగేశ్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ అర్కల భూపాల్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బి.బాలమణి, కాంగ్రెస్ బిబ్లాక్ అధ్యక్షుడు సామ ప్రభాకర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్వతమ్మారాంచందర్, నాయకులు సిద్దాల అంజయ్య, జంగయ్య, పి.మాధవి, గుర్రం వెంకట్‌రెడ్డి, ఆగమయ్య, మహేందర్, కృష్ణ, యాదయ్య, పాషా పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా బాబూరావు

సరూర్‌నగర్ : బడంగ్‌పేట బస్టాండ్‌లో శ్రీవీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నవరాత్రి ఉత్సవ కమిటీకి నూతన అధ్యక్షుడిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడ ప్రతి ఏడాది ఓ కొత్త భక్తుడిని అధ్యక్షుడిగా ఎన్నుకుని, ఆయన ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఈ ఏడాది అధ్యక్షుడిగా బాబూరావును ఎన్నుకున్నారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, శాంతియుతంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా బాబూరావు పేర్కొన్నారు.

కెమెరా లెన్స్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్

సైదాబాద్: ఫంక్షన్‌హాల్స్‌లలో కెమెరా లెన్స్. ప్లాష్ లైట్లు దొంగతనాలు చేస్తున్న ఇద్దరు యువకులను సైదాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.3 లక్షల విలువగల సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. యాఖత్‌పురాకు చెందిన మహ్మద్ ఇమ్రాన్, షేక్ రహీంలు గత కొంతకాలంగా చంపాపేటలోని పలు పంక్షన్‌హాల్స్‌లలో జరిగే శుభకార్యాలల్లో కెమెరా లెన్స్. ప్లాష్ లైట్లు దొంగిలిస్తూ తప్పించుకుని తిరుగుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరా పుటేజీ ద్వారా వారిని గుర్తించి శనివారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 3లక్షల విలువ గల కెమెరా లెన్స్. ప్లాష్ లైట్లు స్వాధీనం చేసుకున్నట్లు సైదాబాద్ డీఐ కోరుట్ల నాగేశ్వర్‌రావు తెలిపారు. గతంలో వీరిపై సైదాబాద్‌లో, సరూర్‌నగర్ పీఎస్‌లో కేసులు నమోదై ఉన్నాయని డీఐ పేర్కొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి: మనోహర్‌రెడ్డి

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మనోహర్‌రెడ్డి తదితరులు

సరూర్‌నగర్: సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని టీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కొత్త మనోహర్‌రెడ్డి అన్నారు. రానున్న బతుకమ్మ, దసరా సందర్భంగా రాష్ట్రంలోని 1.44కోట్ల మంది మహిళలకు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించడం చారిత్రాత్మకమని ఆయన అన్నారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తూ శనివారం జిల్లెలగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల రెడ్డిహాస్టల్‌కు పదెకరాల స్థలంతో పాటు రూ.పది కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు అర్కల కామేశ్‌రెడ్డి, నాయకులు శివప్రసాద్, కొత్త జనార్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జంగారెడ్డి, రమేశ్‌యాదవ్, సుభాష్‌గౌడ్, చంద్రమ్మ, యాదమ్మ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

ఎర్రగడ్డ: టమాట 39, నల్లవంకాయ 28, పొడుగు వంకాయ 25, బెండకాయ 15, పచ్చిమిర్చి 23, బజ్జిమిర్చి 28, క్యాప్సికం 25, పచ్చకాకరకాయ 18, తెల్లకాకర 13, పందిరిబీర 18, బీర 15, క్యాబేజి 13, క్యారెట్ 39, దొండకాయ 17...26, బీన్స్ 38.. 33, గింజ చిక్కుడు 41, చిక్కుడు 28, గోకరకాయ 23, కీర 13..15, దోసకాయ 13, బీట్‌రూట్ 25, ఉల్లిగడ్డ 24, ఆలుగడ్డ 14, చామగడ్డ 25, కందగడ్డ 19, కాలీఫ్లవర్ 18, సొరకాయ 13, పొట్లకాయ 13, అల్లం కోహీర్ (పావు కిలో) 15, తెల్లఅల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
శ్రీనగర్‌కాలనీ 9848320091, వెంగళరావునగర్ 9490618222
ఎర్రగడ్డ 9395523749, యూసుఫ్‌గూడ 9885419998,
బోరబండ 9393010164, షేక్‌పేట 9985411067
రహ్మత్‌నగర్ 7396241100

'క్రీడాకారులు దేశ ప్రతిష్ఠను నిలబెట్టేలా రాణించాలి'

క్రీడాకారులను అభినందిస్తున్న ఖాజీ నజీముద్దీన్

బంజారాహిల్స్: క్రీడాకారులు దేశ ప్రతిష్ఠను నిలబెట్టేలా రాణించాలని తెలంగాణ త్రో బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాజీ నజీముద్దీన్ అన్నారు. మలేషియా కౌలాలంపూర్‌లో ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే ఏషియన్ త్రో బాల్ క్లబ్ చాంపియన్ షిప్ పోటీలలో తెలంగాణ తరపున ఎంపికైన క్రీడాకారులను తెలంగాణ త్రో బాల్ అసోసియేషన్, హైదరాబాద్ త్రో బాల్ అసోయేషన్ నాయకులు బంజారాహిల్స్ గతి ఫౌండేషన్ పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా ఖాజీ నజీముద్దీన్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి 24 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. పోటీలకు వెళ్తున్న క్రీడాకారులకు క్రీడా పరికరాలను అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగన్, కోశాధికారి వెంకట్, ఉపాధ్యక్షుడు మూర్తి, రవికుమార్ పాల్గొన్నారు.

నడుస్తున్న కారులో చెలరేగిన మంటలు

మంటల్లో దగ్ధమవుతున్న కారు

ఖైరతాబాద్: రోడ్డుపై ప్రయాణిస్తున్న కారు నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. కారులో ప్రయాణిస్తున్న వారు అప్రమత్తమై కిందకు దిగడంతో ముప్పు తప్పింది. శనివారం సాయంత్రం మహమ్మద్ వసీం అనే వ్యక్తి తన కారు రెనాల్ట్ డస్టర్ కారు (ఏపీ09 సీడబ్ల్యూ-7746) ఏసీ గార్డ్స్ నుంచి బేగంపేట వైపు వెళుతున్నారు. లక్డీకాపూల్ లోటస్ ఆస్పత్రి వద్దకు రాగానే కారు వెనుక వైపు నుంచి మంటలు వచ్చాయి.. వసీం కారును ఆపి తనతో పాటు ఉన్న మరొకరిని అప్రమత్తం చేశాడు. మంటలు ముందు భాగం కూడా వ్యాపించి చాలా భాగం కాలిపోయింది. అగ్నిమాపక శాఖకు, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపులోకి తెచ్చింది. అప్పటికే కారు చాలా భాగం కాలిపోయింది. కారు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వ్యక్తి అదృశ్యం

ఐడీఏబొల్లారం: హోటల్‌కు వెళ్తున్నాని చెప్పి వెళ్లిన ఓవ్యక్తి అదృశ్యమైన సంఘటన గడ్డపోతారంలోని కిష్టాయపల్లిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పంచాయతీ పరిధిలోని కిష్టాయపల్లికి చెందిన వేణుగోపాల్ రూపేరావు(42) శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో ఇంటి నుంచి హోటల్‌కు వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో తెలిసిన వారిని అడిగినా ప్రయోజనం లేకపోవడంతో శనివారం ఐడీఏ బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకి తెలిసిన వారు ఫోన్ 9848859076, 9010643993 తెలియ జేయాల్సిందిగా కుటుంబ సభ్యులు కోరారు.

జనజీవనం అతలాకుతలం

- కూలిన ప్రహరీ గోడ, భారీ వృక్షం.. తప్పిన పెను ప్రమాదం
- చెరువులను తలపించిన రహదారులు
- సెల్లార్లలోకి చేరిన నీరు.. నీట మునిగిన వాహనాలు

వెంగళరావునగర్/బోరబండ: జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో భారీ వర్షం జనజీవనాన్ని అతలా కుతలం చేసింది... పలు ప్రాంతాల్లో మోకాలు లోతు నీరు నిలిచిపోయింది. రహదారులు చెరువులను తలపించాయి.. కొన్ని అపార్ట్‌మెంట్ల సెల్లార్లలోకి నీరు చేరింది.. నీటిలో ద్విచక్ర వాహనాలు, కార్లు సగం వరకు మునిగిపోయాయి. శ్రీనగర్ కాలనీ హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ సమీపంలో వర్షానికి ప్రహరీ గోడ కూలింది. ఈ సంఘటనలో పక్కనే ఉన్న రెండు ఇళ్ల అద్దాలు పగిలిపోవడమే కాకుండా ఏసీ, ఓ ద్విచక్ర వాహనం ధ్వంసమయ్యాయి. మధురానగర్ హెచ్ బ్లాక్‌లో భారీ వృక్షం నేలకూలింది. ఇనుప విద్యుత్ స్తంభం ఒరిగిపోయింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి శనివారం తెల్లవారు జాము వరకు, తిరిగి శనివారం సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు భారీ వర్షం కురువడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మధురానగర్‌లో ఓ కారు వర్షపునీటిలో కొద్ది దూరం కొట్టుకు పోయింది. అమీర్‌పేట ప్రధాన రహదారి, వెస్ట్ శ్రీనివాసనగర్, ఎల్లారెడ్డిగూడ, నాగార్జున నగర్, శ్రీనగర్ కాలనీ పార్కు, నాలా రహదారి, మధురానగర్, కల్యాణ్‌నగర్, బోరబండ, రహ్మత్ నగర్, కృష్ణానగర్, ఎర్రగడ్డ, తదితర ప్రాంతాల్లో రహదారులు అన్ని పూర్తిగా చెరువులను తలపించాయి. శుక్రవారం రాత్రంతా స్థానికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ గడిపారు.

ఇళ్లు, సెల్లార్లలోకి చేరిన నీరు

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి బోరబండలోని సాయిబాబానగర్, బ్రాహ్మణ్‌వాడీ, సైట్-3 గోశాలతో పాటు పలు బస్తీలోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. శుక్రవారం పగలు, రాత్రి, శనివారం రాత్రి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. రహ్మత్‌నగర్ ప్రధాన రహదారి పోలీస్ అవుట్ పోస్టు సమీపంలో ఓఇంటి సెల్లార్‌లో భారీగా వర్షపు నీరు చేరింది. దీంతో పక్కనే ఉన్న వర్క్ షాపులోని వాహనాలు నీట మునిగాయి.. సెల్లార్‌లోని నీటిని తోడటానికి యాజమాని నానా తిప్పలు పడ్డారు. ఆరు గంటలు శ్రమించి నీటిని పూర్తిగా తోడేశారు. సిద్ధార్థనగర్‌లోని సిద్ధార్థ స్రవంతితో పాటు మరో రెండు అపార్ట్‌మెంట్లు, కల్యాణ్‌నగర్‌లోని బాలాజీ విహార్ సెల్లార్‌లోకి నీరు చేరింది. పలు వాహనాలు నీటిలో మునిగాయి. జలమండలి అధికారులు, సిబ్బంది, స్థానికుల సహాయంతో మోటార్ల ద్వారా సెల్లార్లలో నిలిచిన నీటిని అతి కష్టం మీద బయటకు పంపించివేశారు.

రహ్మత్‌నగర్‌లో ఓ ఇంటి సెల్లార్‌లో నిలిచిన వర్షపు నీరు

వర్షపు నీటితో పాటు డ్రైనేజీ వాటర్ కూడా కలవడంతో సెల్లార్లలో మూడించుల మేర బురద పేరుకుపోయింది. బురదను ఎత్తివేయడానికి అపార్ట్‌మెంట్ల వాచ్‌మెన్‌లు, స్థానికులు నానా ఇబ్బందులు పడ్డారు.

కూలిన గోడ, భారీ వృక్షం

శ్రీనగర్ కాలనీ హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ పక్కనే భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. భవనం నిర్మించడానికి కొత్తగా పిల్లర్ల కోసం గుంతలను తవ్వుతున్నారు. గోతిలోని మట్టిని కాంపౌండ్ వాల్‌కు ఆనుకొని పోయడంతో వర్షానికి మట్టి నాని 50 అడుగుల మేర ప్రహరీగోడ కూలిపోయింది. ప్రేమ్‌సాయి అపార్ట్‌మెంట్ , బ్యాంక్ ఆఫ్ ఇండియా అపార్ట్‌మెంట్ వైపు గోడ కూలిపో వడంతో ఏసీ, కిటికీ అద్దాలు ధ్వంసం కాగా, ఓ ద్విచక్ర వాహనం ధ్వంసమైంది. పెద్ద శబ్దం రావడంతో స్థానికులు భయంతో ఇళ్లల్లో నుంచి బయటికి పరుగులు పెట్టారు. హెచ్ బ్లాక్‌లో భారీ వృక్షం రహదారికి అడ్డంగా కూలిపోయింది. విద్యుత్ తీగలపై ఒరిగి పోవడంతో ఇనుప స్తంభం వంగిపోయింది. జీహెచ్‌ఎంసీ అత్యవసర విభాగం సిబ్బంది అతి కష్టంపైన రహదారికి అడ్డంగా పడ్డ భారీ వృక్షాన్ని తొలగించారు.

సందర్శించిన అధికారులు, కార్పొరేటర్లు

వర్షానికి దెబ్బతిన్న ప్రాంతాలను డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్, స్థానిక కార్పొరేటర్లు కిలారి మనోహర్, షఫీ, సంజయ్‌గౌడ్, జీహెచ్‌ఎంసీ డీఎంసీ రమేష్, జలమండలి డీజీఎం చిట్టిబాబు, తదితరులు సందర్శించారు. స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆయా విభాగాల సిబ్బందికి సూచనలు, సలహాలను అందజేస్తూ ఎప్పటికప్పుడు సహాయక చర్యలపై డిప్యూటీ మేయర్ ఆరా తీశారు.

బ్రహ్మణ్ వాడిలో వర్షపు నీటిని తోడుతున్న కార్మికులు

సెల్లార్‌లోకి వచ్చిన వర్షపు నీటిలో మునిగిన ద్విచక్ర వాహనం

గోశాల ముందు ఇంటి అవరణంలో నిలచిన నీటిని పంపే ప్రయత్నంలో కార్మికులు

నాలాను పరిశీలిస్తున్న డీఎంసీ రమేశ్, కార్పొరేటర్

వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి చెట్టు కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

చెట్టు కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

సెల్లార్‌లో నుంచి నీటి పంపింగ్

కల్యాణ్‌నగర్ బాలాజీ విహార్ అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో నిలిచిన వర్షపు నీరు

నేడు స్త్రీ సంబంధ సమస్యలపై ఉచిత వైద్య శిబిరం

ఎర్రగడ్డ: ఏషియన్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో నేడు స్త్రీ సంబంధ సమస్యలపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు అమెరికన్ బోర్డు సర్టిఫైడ్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ లోకేష్‌బి ఉయ్యూరు తెలిపారు. సాయంత్రం 4 గంటల వరకు వైద్య శిబిరం ఉంటుందని తెలిపారు. గైనకాలజీ డాక్టర్ దమయంతి, డాక్టర్ శారద శిబిరంలో స్త్రీలకు సంబంధించిన సమస్యలపై సూచనలు, సలహాలతో పాటు మందులను అందజేస్తారని తెలిపారు.

గణపయ్యకు ఘనంగా పూజలు

● వాడవాడలా కొలువుదీరిన వినాయకులు.. ● ఆకట్టుకున్న వివిధ మండపాలు.. ● అన్నదానాలు.. ప్రత్యేక పూజలు

ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలోని వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న టీఆర్ఎస్ నాయకుడు గూడూరు చెన్నారెడ్డి, తదితరులు

రాజీవ్‌నగర్‌లోని గణేశ్ మండపంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ కిలారి మనోహర్, తదితరులు

ఎర్రగడ్డ: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. డివిజన్లలోని వాడవాడలా ఏర్పాటు చేసిన వివిధ ఆకృతుల్లో ఉన్న బొజ్జ గణపయ్యకు ఘనంగా పూజలు చేశారు. మొదటి రోజు పలువురు ప్రముఖులు పూజలు నిర్వహించారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వండపంలో టీఆర్ఎస్ నియోజకవర్గం అధికార ప్రతినిధి గూడూరు చెన్నారెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో హేమావతినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.రాజ్‌కుమార్‌గౌడ్, నాయకులు, సంక్షేమ సంఘం సభ్యులు జి.శ్రీనివాస్, డి.రవిగౌడ్, ఎం.శివకుమార్, నర్సింగ్‌రావు, మహేందర్‌రెడ్డి, జి.విజయలక్ష్మి, జి.రేణుక, భిక్షపతి యాదగిరియాదవ్, శంకర్ పాల్గొన్నారు. రాజీవ్‌నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కార్పొరేటర్ కిలారి మనోహర్ ప్ర త్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణశర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు సత్యనారాయణ, ఎంఎస్.రెడ్డి, సుబ్బరాఘవయ్య, సత్యనారాయణ, జగన్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో బీజేపీ నాయకుల ప్రత్యేక పూజలు

గణపతి మాల ధరించిన వాసవి సంఘం సభ్యులు

పెద్దమ్మనగర్‌లో పూజలు చేస్తున్న వేముల లక్ష్మణ్, భక్తులు

వాడవాడలా ఘనంగా వేడుకలు

బోరబండ: గణేశ్ నవరాత్రి వేడుకలు వాడవాడలా ఘనంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. చిన్నా పెద్ద అంతా కలిసి ఆయా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాలను రంగు రంగుల విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. వివిధ ఆకృతుల్లో గణేశులు కొలువుదీరాడు. వేదపండితులు ప్రత్యేక పూజలతో చేసి మండపాల్లో ప్రతిష్ఠించారు. పెద్దమ్మనగర్‌లో జరిగిన పూజల్లో అఖిల భారతవడ్డేర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్ పాల్గొని పూజలు చేశారు. సైట్-3 సాయిరాం నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన గణనాథుడికి సంక్షేమ సంఘం నాయకుడు సతీష్ రెడ్డి, పులిరాం పూజలు చేశారు.

వెంగళరావునగర్‌లో..

వెంగళరావునగర్ డివిజన్‌లోని పలు మండపాల్లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ కిలారి మనోహర్ ఆయా మండపాల్లో పూజల్లో పాల్గొన్నారు. వెంగళరావునగర్‌లో ఇ.నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్యామ్ ముదిరాజ్, వేణుగోపాల్, విజయ్, నర్సింహ, అప్సర్, రాములు, వీరనారాయణ, యోగేశ్వర్‌రెడ్డి, ఆవుల శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలో..

యూసుఫ్‌గూడ పోలీస్‌లైన్ 1వ బెటాలియన్‌లోని సుబ్రమణ్యస్వామి ఆలయంలో వినాయకచవితి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ వై.శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బెటాలియన్ ఏసీలు జయరాజ్, గంగారామ్, నరసింహరాజు, ఆర్ఐలు రాంబాబు, ఏడుకొండలు, రాంరెడ్డి, జవహర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు. వెంకటగిరిలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో బీపీపీ డివిజన్ అధ్యక్షుడు పులిరాం, నాయకులు జ్ఞానేశ్వర్, లక్ష్మణ్‌రెడ్డి, ఎస్.సతీష్, మహానంది, సందీప్, ప్రతాప్, రవిగౌడ్ తదితరులు పూజలు నిర్వహించారు.

గణపతి మాలధారణ

యూసుఫ్‌గూడ: వినాయక నవరాత్రులు ఎంతో నిష్టగా నిర్వహించేందుకు వాసవి యువజన సంఘం సభ్యులు గణపతి మాల ధరించారు. స్ఫూర్తి సేవా సంఘం వ్యవస్థాపక కార్యదర్శి పుట్టా రామకృష్ణ ఆధ్వర్యంలో కృష్ణానగర్ సీ బ్లాక్‌లో భారీ మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ మండపం వద్ద అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. మండపం వద్ద భక్తులకు ప్రశాంత వాతావరణం ఉండేలా నిర్వాహకులు ఉదయం, సాయంత్రం నిష్టతో పూజలు నిర్వహిస్తారు. గత సంవత్సరం నుంచి మొదలు పెట్టిన గణపతి మాల ధారణ పద్ధతి ప్రత్యేకతను సంతరించుకుంది.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక పూజల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్.
- బంజారాహిల్స్

'సంక్షే సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలి'

రోగులకు మందులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఎర్రగడ్డ: పేదలను ఆదుకొనేందుకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడానికి సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్‌నగర్ అధ్యక్షురాలు రమాదేవిరెడ్డి, క్యాంపు చైర్మన్ కళ్లం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. లయన్స్‌క్లబ్, ఉదయ్ ఓమ్నీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఎర్రగడ్డ లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మద్ మొహసిన్ ఖురేషి, లయన్స్‌క్లబ్ సభ్యులు, నాయకులు నర్సింగ్‌రావు, ముబీన్‌అహ్మద్, కృష్ణకుమార్, ఆకాశ్, బంధులాల్ పాల్గొన్నారు.

ఎర్రగడ్డలో ఎల్ఈడీ కాంతులు

ఎల్ఈడీ లైట్లను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ మహ్మద్ షరీఫ్

ఎర్రగడ్డ: ఎర్రగడ్డలోని పలు బస్తీలు ఎల్ఈడీ వెలుతురుతో కాంతులీననున్నాయి. డివిజన్‌లోని పలు బస్తీలలో ఏర్పాటు చేయనున్న ఎల్ఈడీ లైట్లను నేతాజీనగర్‌లోని కమ్యూనిటీహాలులో భద్రపరిచారు. వాటిని మాజీ కార్పొరేటర్ మహమ్మద్ షరీఫ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని బస్తీలలో ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు, వార్డు కమిటీ సభ్యులు మహ్మద్ తకీ, మహ్మద్ నజీర్, ముజీబ్, ఇక్బాల్, అఫ్సర్, ఆగాఖాన్ దుర్రాణి, సయ్యద్ నయీం, షేక్ ఇమ్రాన్, సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఆర్‌బీఐ క్వార్టర్స్ వద్ద రోడ్డు నిర్మాణం

ఆర్‌బీఐ క్వార్టర్స్ వద్ద నిర్మించిన రోడ్డు

శ్రీనగర్‌కాలనీ: ఎల్లారెడ్డిగూడ ఆర్‌బీఐ క్వార్టర్స్ వద్ద రోడ్డు కెబుల్‌పనుల పేరుతో యేడాది క్రితం తవ్వేసి వదిలేశారు. యూసుఫ్‌గూడ నుంచి శ్రీనగర్‌కాలనీకి వెళ్లే దారిలో కేబుల్ పనుల నిమిత్తం రెండు మార్లు మెట్రో అధికారులు తవ్వారు. గోతులను పూర్తిగా పూడ్చకపోవడంతో కంకర తేలి రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడ్డాయి. అసలే చిన్న రోడ్డు.. ఆపై రోడ్డు తవ్వి ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. స్థానికుల ద్వారా సమస్య తెలుసుకున్న ఎమ్మెల్యే గోపీనాథ్ రెండు రోజుల క్రితం రోడ్డు ను పరిశీలించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకునారు. మరుసటి రోజు జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణం చేయించారు. ప్రమాదాలు జరగకుండా రేడియం గుర్తులు వేయనున్నట్టు వివరించారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
రాజా : 9985408944

భ్రమరాంబ మల్లికార్జున థియేటర్‌లో రక్తదాన శిబిరం నేడు

హైదర్‌నగర్: నందమూరి బాలకృష్ణ నటించిన పైసా వసూల్ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో హైదర్‌నగర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున థియేటర్ ఆవరణలో బాలయ్య యువసేన ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి నందమూరి తారకరత్న, దర్శకులు పూరి జగన్నాథ్, నిర్మాత ఆనంద్‌ప్రసాద్, కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, రంగారెడ్డిజిల్లా బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు రాజు హాజరవుతున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9618184881, 9603032550లలో సంప్రదించాలన్నారు.

అసెంబ్లీ మీడియా సెల్ బీజేపీ కన్వీనర్‌గా మల్లికార్జునరావు

మల్లికార్జునరావు

శ్రీనగర్‌కాలనీ: బీజేపీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అసెంబ్లీ మీడియా కన్వీనర్‌గా ఎల్లారెడ్డిగూడ ముల్లంగి మల్లికార్జునరావు నియమితులయ్యారు. ఈ మేరకు అసెంబ్లీ ఇన్‌చార్జి బాలప్రకాశ్ నియామకపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీ శ్రేణులను ఒక తాటి మీదకు తీసుకువచ్చి వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో బీజేపీ గెలుపునకు కృషి చేస్తానన్నారు. కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ. నగర అధ్యక్షుడు రామచంద్రారావు, అసెంబ్లీ కన్వీనర్ బాలప్రకాష్‌లు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనని చెప్పారు.

సంపర్క్ శక్తి సభకు బయలుదేరిన బీజేపీ నేతలు

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

సనత్‌నగర్: బలమైన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని బీజేపీ సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ అన్నారు సనత్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ నాయకులతో కలిసి మౌనం పాటించారు. అనంతరం సికిందారాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్‌లో జరిగిన సంపర్క్ శక్తి సభకు ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో అవినీతి నిర్మూళన కోసం, చెత్త రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని స్వచ్ఛభారత్ లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు మూల రవీందర్, శాంతికుమార్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, ఆకుల మహేశ్‌కుమార్, నర్సింగరావు, దయానంద్ పాల్గొన్నారు.

'పర్యావరణ రక్షణకు యువత ముందుండాలి'

కళాశాలలో జరిగిన ఇకో ఫెస్ట్‌లో పాల్గొన్న ప్రిన్సిపాల్ రజనీ

బేగంపేట: పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలని బేగంపేట ప్రభుత్వమహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిఆల్ డాక్టర్ పి. రజనీ అన్నారు. హరితహారంలో భాగంగా శనివారం కళాశాలలో జరిగిన ఇకో ఫెస్ట్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్లకార్డులను విద్యార్దినీలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ఇందు కోసం ప్రజల్లో అవగాహన కోసం ప్రభుత్వం హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వృక్షశాస్త్రం, మైక్రోబయోలజీ విభాగాల ఆధ్వర్యంలో ఈ ఫెస్ట్ ఏర్పాటు చేశారు.

'మహిళలకు ప్రత్యేక హక్కులు అవసరం'

మహిళా సమానత్వ హక్కులో పాల్గొన్న ప్రిన్సిపల్ డాక్టర్ రజనీ

బేగంపేట: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సమానత్వ దినోత్సవం పురస్కరించుకుని మహిళా సాధికారత, మహిళా హక్కులపై వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు ప్రత్యేక హక్కులు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ రైతుబజార్‌లో ఆక్రమణలు

- కూరగాయల స్టాల్స్‌లో వాహనాల పార్కింగ్
- స్టాల్స్ బయట విక్రయాలు
- పట్టించుకోని అధికారులు

షెడ్డుకింద వాహనాల పార్కింగ్ (వృత్తంలో..)

ఎర్రగడ్డ: ఎర్రగడ్డ మోడల్ రైతుబజార్‌లో ఆక్రమణలు వెల్లువెత్తుతున్నాయి. లక్షలు వెచ్చించి రైతుల ఆకుకూరలు, కూరగాయల విక్రయాల కోసం మార్కెటింగ్ శాఖ నిర్మించిన షెడ్డు వాహనాల పార్కింగ్‌గా మారిపోయింది. కూరగాయలు విక్రయించే షెడ్డులో పార్కింగ్ నిర్వహిస్తుండడం వల్ల రైతులు షెడ్డు బయట ఆకుకూరలు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. పార్కింగ్ కాంట్రాక్టర్ దౌర్జన్యంగా ఆకుకూరల షెడ్డును ఆక్రమించి అక్కడ వాహనాల పార్కింగ్ నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. పార్కింగ్ స్థలంలో పండ్లు, నిమ్మకాయల వ్యాపారులు వ్యాపారాలను నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. కొంత కాలంగా ఈ ఆక్రమణలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో తాము నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.

ఆకుకూరల కోసం నిర్మించిన షెడ్డు

రైతుబజార్‌లో ప్రస్తుతం ఉన్న స్టాళ్లు రైతులకు సరిపోకపోతుండడంతో మూడేళ్ల క్రితం ఆకుకూరల విక్రయాల కోసం రైతుబజార్‌లోని లోపలి ద్వారం ఎడమ వైపు మార్కెటింగ్ శాఖ లక్ష రూపాయల వ్యయంతో షెడ్డును నిర్మించింది. ఈ షెడ్డులో ఆకుకూరలు విక్రయించాలని నిర్ణయించారు. ఆరు నెలల పాటు షెడ్డు కిందనే ఆకుకూరల విక్రయాలు కొనసాగినప్పటికీ అనంతరం షెడ్డును పార్కింగ్ కాంట్రాక్టర్ ఆక్రమించుకొని వాహనాలను నిలుపుతున్నాడు. రైతులు షెడ్డు బయటనే ఆకుకూరలను అమ్ముకొంటున్నారు. రెండున్నర సంవత్సరాలుగా ఇదేతంతు కొనసాగుతోంది. రైతుబజార్ లోపలి ద్వారం ప్రాంతంలో అక్రమంగా నాలుగు దుకాణాలను ఏర్పాటు చేసుకొని యధేచ్ఛగా విక్రయాలు కొనసాగిస్తున్నారు. అయినా అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. ఆకుకూరల వ్యాపారులు బయట విక్రయాలు చేస్తూ ఇబ్బందులు పడుతున్నారు.

వ్యాపారుల వద్ద మామూళ్ల వసూలు?

ఆకుకూరల వ్యాపారుల వద్ద నుంచి, రైతుబజార్‌లోని లోపలి ద్వారం ప్రాం తంలో ఉన్న పూల వ్యాపారుల వద్ద నుంచి మామూళ్లను వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆకుకూరల వ్యాపారుల వద్ద ఒక్కొక్కరి వద్ద నెలకు మామూళ్లను వసూలు చేస్తున్నట్లు ఆకుకూరల వ్యాపారులు ఆరోపిస్తున్నారు.

పార్కింగ్ సమస్య తలెత్తుతోంది

వాహనాల పార్కింగ్ స్థలంలో నిమ్మకాయలు, పండ్ల విక్రయాలు కొనసాగుతుండడం వల్ల వాహనాలను పార్కింగ్ చేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రైతుబజార్‌లోని లోపలి భాగంలో వాహనాల పార్కింగ్ సజావుగానే ఉన్నా ప్రధాన ద్వారం లోపల వాహనాలను పార్కింగ్ చేయాలంటే వ్యాపారుల వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. పండ్లు, నిమ్మకాయల వ్యాపారులు లోపల స్టాళ్లలో విక్రయించాల్సి ఉండగా పార్కింగ్ స్థలంలో విక్రయిస్తుండడం వల్ల ఎక్కడ వాహనాలను పార్కింగ్ చేయాలో అర్థం కావడం లేదు.

- నాగరాజు, బోరబండ

షెడ్డు కింద వాహనాల పార్కింగ్ తొలగించాలి

ఆకుకూరలను విక్రయించాల్సిన షెడ్డులో వాహనాల పార్కింగ్ వల్ల రైతుబజార్‌లోకి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. షెడ్డు కింద పూర్తిగా వాహనాలను పార్కింగ్ చేస్తుండడం వల్ల ఆకుకూరల వ్యాపారులు షెడ్డు బయటకు వచ్చి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీని వల్ల రైతుబజార్‌లోకి వెళ్లే స్థలంలో ఆకుకూరల వ్యాపారులు ఉంటుండడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ విషయంలో అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఉన్నతాధికారులైనా పట్టించుకొని చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

- రాజశేఖర్, ఎర్రగడ్డ

కళలను బతికించుకుందాం

విజేతలతో స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ శ్యాంసుందర్‌గౌడ్

సనత్‌నగర్: జానపద కళలను ప్రోత్సహిద్దామని, కళలను బతికించుకుందనామని వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్ అన్నారు. సనత్‌నగర్‌లోని హిందూపబ్లిక్ స్కూల్‌లో స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ ఫౌండర్ ట్రస్టీ మల్లేశ్‌గుప్తా స్మారక అంతర్ పాఠశాలల, జానపద, నృత్య పోటీల కళాఉత్సవ్ 2017 పోటీలు వైభవంగా శనివారం జరిగాయి. ఈ పోటీల్లో నగరంలో 14 సీబీఎస్‌ఈ పాఠశాలలకు చెందిన 28 జట్ల నుంచి 340 మంది విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. ఈ ప్రదర్శనలలో చరిత్ర సాంప్రదాయం ఉట్టిపడేలా జానపద నృత్య ప్రదర్శనలతో ఆయా రాష్ట్రాల సంస్కృతిని చాటి చెప్పారు. హుశారెత్తించే జానపద కళారూపాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చి ఆకట్టుకున్న డీఏవీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సీనియర్ విభాగంలో గెలుపొందారు. జూనియర్స్ విభాగంలో కూడా డీఏవీ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. సీనియర్స్ విభాగంలో ద్వితీయ బహుమతి ఎంఎన్ఆర్ పబ్లిక్ స్కూల్, జూనియర్స్ విభాగంలో జూబ్లీహిల్స్ పబ్లిక్‌స్కూల్ స్థానం సంపాదించింది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

చందానగర్: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై వేణుకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చందానగర్ భారత్ పెట్రోల్ బంక్ వద్ద సుమారుగా 45 నుంచి 50 సంవత్సరాల వయస్సు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడి ఒంటిపై బ్లూ వైట్ లైనింగ్ షర్ట్, నలుపు బూడిద రంగ్ ప్యాంట్ ఉన్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు కళాభిమానులను ఆకట్టుకున్నాయి. శనివారం సాయంత్రం నిర్వహించిన కూచిపూడి, భరత నాట్యం నృత్యరూపకాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. సరహా సంగీత కళాకారిణి చేసిన భరత నాట్య నృత్యరూపకంలో భాగంగా అలరింపు గణపతి కౌతం, ఆనందనటన, శివోహం, తిలాన అంశాలపై కళాకారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శన ఎంతో అలరించాయి. అనంతరం దివ్య ప్రశాద్, తన ప్రదర్శనలో భాగంగా శబ్ధం, శివస్తుతి అంశాలపై కళాకారులు తమదైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాయి. రేణుకా ప్రభాకర్ శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య శైలిలో చేసిన గణపతి కౌతం పుష్పాంజలి ధరువు, ముదిగర యశోద, థిలాన అంశాలపై కళాకారులు చేసిన కూచిపూడి నృత్యరూపకం ఆకట్టుకున్నాయి.

విద్యార్థి దశ నుంచే న్యాయవ్యవస్థపై అవగాహన ఉండాలి: దుర్గాప్రసాద్

మియాపూర్: విద్యార్థులు విద్యార్థి దశనుంచే చట్టాలపై, న్యాయవ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని కూకట్‌పల్లి 9వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ అన్నారు. మదీనగూడలోని చైతన్యకళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శనివారం ప్రసంగించారు. చిన్ననాటి నుండే చట్టాలు, న్యాయవ్యస్థపట్ల అవగాహన కలిగి ఉండటం వల్ల భవిష్యత్‌లో రాబోయే సమస్యలను అదిగమించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహర్ష, మంజరీ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

టమాట 47, నల్లవంకాయ 28, పొడుగు వంకాయ 23, బెండకాయ 23, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 31, క్యాప్సికం 28, పచ్చ కాకరకాయ 21, తెల్ల కాకర 13, పందిరి బీర 18, బీర 13, క్యాబేజి 15, క్యారెట్ 38, దొండకాయ 11...25, బీన్స్ 38.. 33, గింజ చిక్కుడు 43, చిక్కుడు 28, గోకరకాయ 23, కీర 18..13, దోసకాయ 13, బీట్‌రూట్ 21, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 15, చామ గడ్డ 26, కందగడ్డ 21, కాలీఫ్లవర్ 13, సొరకాయ 15, పొట్లకాయ 13, అల్లం కోహీర్ (పావు కిలో)15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

నడుస్తున్న కారులో మంటలు

దగ్ధమౌతున్న కారు

ఖైరతాబాద్: రోడ్డుపై ప్రయాణిస్తున్న కారు నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. కారులో ప్రయాణిస్తున్న వారు అప్రమత్తమై కిందకు దిగడంతో ముప్పు తప్పింది. శనివారం సాయంత్రం మహమ్మద్ వసీం అనే వ్యక్తి తన కారు రెనాల్ట్ డస్టర్ కారు (ఏపీ09 సీడబ్ల్యూ-7746) ఏసీ గార్డ్స్ నుంచి బేగంపేట వైపు వెళుతున్నారు. లక్డీకాపూల్ లోటస్ ఆస్పత్రి వద్దకు రాగానే కారు వెనుక వైపు నుంచి మంటలు వచ్చాయి.. వసీం కారును ఆపి తనతో పాటు ఉన్న మరొకరిని అప్రమత్తం చేశాడు. మంటలు ముందు భాగం కూడా వ్యాపించి చాలా భాగం కాలిపోయింది. అగ్నిమాపక శాఖకు, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అగ్నిమాపక వాహనం వచ్చి మంటలను అదుపులోకి తెచ్చింది. అప్పటికే కారు చాలా భాగం కాలిపోయింది. కారు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

లోకల్ గైడ్
localguide

పంజాగుట్ట పీఎస్ పరిధిలో సెక్టార్లు, ప్రాంతాల వివరాలు

పంజాగుట్ట: పంజాగుట్ట పీఎస్ పరిధిలో దొంగతనాలు, కొట్లాటలు, ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, మోసాలు తదితర వాటిపై వెంటనే పోలీసులకు సమాచారం అందించవచ్చు. పీఎస్ లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఏసీపీ, సీఐ, ఎస్సైల ఫోన్ నెంబర్లు.

ఎ. వెంకటేశ్వరరావు - డీసీపీ, పశ్చిమ మండలం	9490616552
ఎం. వెంకటేశ్వర్లు - ఏసీపీ, పంజాగుట్ట	9490616609
ఎస్. రవీందర్ - ఇన్‌స్పెక్టర్, పంజాగుట్ట	9490616610
లక్ష్మీనారాయణరెడ్డి - డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, పంజాగుట్ట	9490616613
శ్రీనివాసులు -డిఎస్ఐ, పంజాగుట్ట	9490616730
వెంకట్‌రెడ్డి- డిఎస్ఐ, పంజాగుట్ట	8333900174
కె.బ్రహ్మం మురారి, ఎస్ఐ, పరిపాలనవిభాగంఎస్ఐ	73822 96629
పోలీస్ స్టేషన్ నెంబర్	040-27852494

సెక్టార్-1,నాగరాజ్‌గౌడ్, ఎస్ఐ(9490616615) ప్రాంతాలు: శ్రీనగర్ కాలనీ, ప్రతాప్ నగర్, ఎల్లారెడ్డి గూడ, శాలి వాహన నగర్, అమీర్‌పేటచౌరస్తా, శాలివాహన నగర్, నాగార్జునా హిల్స్, ముఫకంజా కళాశాల.

సెక్టార్-2, శ్రీనివాసులు , ఎస్ఐ(9492063429) ప్రాంతాలు: దుర్గానగర్, బొంగుల బస్తీ, ఆర్‌బిఐ క్వార్టర్స్, లాల్ బంగ్లా, అపరాజితా కాలనీ, పోచమ్మ బస్తీ, ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, ఐఎఎస్ క్వార్టర్స్, పంజాగుట్ట కాలనీ, అమీర్‌పేట

సెక్టార్-3, శివకుమార్, ఎస్ఐ(9490616103) ప్రాంతాలు: కుందన్ బాగ్, మెథడిస్ట్ కాలనీ, ఉమానగర్, బిఎస్ మక్తా, అయ్యప్ప టెంపుల్, పార్క్ హోటల్, కత్రియ హోటల్.

సెక్టార్-4, గురునాథ్, ఎస్ఐ(8333900180) ప్రాంతాలు: సోమాజిగూడ, జాఫర్ అలీబాగ్, దుర్గానగర్, కపాడియా లేన్, రాజ్‌భవన్, యశోద ఆసుపత్రి, సెంట్రల్, తదితర ప్రాంతాలు.

సెక్టార్-5,శ్రీకాంత్‌గౌడ్, ఎస్ఐ(9030075321) ప్రాంతాలు: పంజాగుట్ట పిఎస్, ద్వారకా పురి కాలనీ, హింది నగర్, ఎర్రమంజిల్ కాలనీ, బాలపుర బస్తీ, నిమ్స్ ఆసుపత్రి, తాజ్ దక్కన్, బంజారాహిల్స్ రోడ్ నెంబర్-1.

సెక్టార్-6,వై.లింగారెడ్డి, ఎస్ఐ (9490616052) ప్రాంతాలు: ఆనందనగర్ కాలనీ, ఖైరతాబాద్ చౌరస్తా, ప్రేమ్‌నగర్, వెంకట రమణ కాలనీ, తారా పుర రోడ్, తాజ్ క్రిష్ణ, కేర్ ఆసుపత్రి, అశోక మెట్రో పాలిటన్.

సెక్టార్-7, షఫీ, ఎస్ఐ(9000832732) ప్రాంతాలు: ఎంఎస్ మక్తా, రాజ్‌నగర్, రాజ్‌భవన్‌రోడ్, ఖైరతాబాద్ చౌరస్తా.

పంజాగుట్ట ట్రాఫిక్ పీఎస్ అధికారుల ఫోన్ నెంబర్లు.......

పంజాగుట్ట: ట్రాఫిక్ పోలీసు స్టేషన్ అధికారుల ఫోన్ నెంబర్లు.

సంతోష్ కిరణ్ (ఇన్‌స్పెక్టర్)	:	94906 16023
జె.నాగేశ్వర్‌రావు (ఎస్ఐ)	:	73822 96646
రవికిరణ్ (ఎస్ఐ)	:	73822 96601
రాంప్రసాద్ (ఎస్ఐ)	:	94906 16026
మొగులయ్య (ఎస్ఐ)	:	95501 24995
ఆర్.కృష్ణమూర్తి నాయుడు (ఎస్ఐ)	:	73822 96511

వరుణుడి దెబ్బకు బస్తీలు అతలాకుతలం

సోమాజిగూడ అయ్యప్ప దేవాలయం ముందు

బీ.ఎస్ మక్తాలో పొంగుతున్న మ్యాన్‌హోల్

ఖైరతాబాద్ గణేశ్ వద్ద వరద నీటిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు

రిజర్వు బ్యాంకు సమీపంలో కూలిన ప్రహరీ

అకస్మాత్తుగా కురిసిన వర్షానికి నగరం అతలాకుతలమైంది. మూడు గంటల పాటు ఏకధాటిగా కురిసిన వానకు రోడ్లన్నీ నదులను తలపించాయి. పలు ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్లు, రేకుల షెడ్డులు, ఇళ్లల్లోకి నీళ్లు చేరాయి. వరుణుడి ప్రతాపానికి బస్తీల వాసులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన జీహెచ్‌ఎంసీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఎలాంటి విపత్తు ఎదురైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని పలు సందర్భాల్లో ప్రగల్భాలు పలికిన జీహెచ్‌ఎంసీ.. వాన నీటిలో ఉక్కిరిబిక్కిరైన జనాలను ఆదుకోవడంలో ఫెయిలైంది. ప్రజాప్రతినిధులు కూడా ఎక్కడా కానరాలేదు. వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఎక్కడ మ్యాన్‌హోల్స్ తెరిచుందోనని పాదాచారులు బిక్కుబిక్కుమంటూ రోడ్డు దాటారు.

-సోమాజిగూడ

- **మూడు గంటల పాటు ఏకధాటిగా కురిసిన వర్షం**
- **నదులను తలపించిన రోడ్లు**
- **అపార్ట్‌మెంట్లలోకి చేరిన వరద నీరు**
- **కంటి మీద కునుకు లేక ప్రజల ఇక్కట్లు**
- **సహాయక చర్యల్లో విఫలమైన జీహెచ్‌ఎంసీ**

ఇళ్లముందు జాగారం చేయాల్సిందే..

నగరంలో భారీ వర్షం వస్తే ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు బస్తీలు నీట మునగాల్సిందే. ఖైరతాబాద్‌లోని మారుతీనగర్, ఎంఎస్‌మక్తా, రాజ్‌నగర్, చింతలబస్తీ, తదితర ప్రాంతాల్లో రహదారులన్నీ జలమయమయ్యాయి. మారుతీనగర్, ఎంఎస్ మక్తాలలో నాలా నిండిపోయి కొన్ని ఇళ్లలోకి నీరు చేరింది. ఖైరతాబాద్ గణపతి ప్రాంగణంలో మోకాలి లోతు వరకు వర్షపు నీరు నిలిచిపోవడంతో భక్తులు అర్ధరాత్రి వరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం భారీగా కురిసినా పలు ప్రాంతాల్లో ఎమర్జెన్సీ బృందాలు వెంటనే నీరు నిలిచే ప్రాంతాలకు చేరకపోవడంతో సమస్య మరింత జఠిలంగా మారింది. దీంతో పాటు ఖైరతాబాద్ రైల్వే గేటు ఎదురుగా ఉన్న రాజీవ్ కూడలి ప్రధాన రహదారి, లక్డీకాపూల్ ద్వారకా హోటల్, వెంకటేశ్వర హోటల్, హోంసైన్స్ కళాశాల ఎదురుగా, సైఫాబాద్‌లోని అన్ మోల్ హోటల్ వద్ద పెద్ద ఎత్తున వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ పరిధుల్లోని ఫిలింనగర్, సింగాడికుంట, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, రోడ్‌నెంబర్-12, పాంతాల్లో వర్షపు నీరు పెద్ద ఎత్తున నిలించింది. సోమాజిగూడ డివిజన్ పరిధిలోని బీ.ఎస్ మక్తా, సుభానిమజీద్, హరిగేట్, అయ్యప్పటెంపుల్, పోచమ్మబస్తీ, మెథడిస్టు కాలనీ ప్రాంతాల్లో వరద నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి హరిగేట్, సుభానిమజీద్ పాంతాల ప్రజలు ఇళ్ల ముందు జాగారం చేయాల్సి వచ్చింది.

అధికారులు విఫలం...

వర్షం వస్తే మ్యాన్‌హోల్స్ పొంగిపోయి మురుగు ఏరులై ప్రవహిస్తోంది. సమస్యాత్మక ప్రాంతాలు, ఏయే ప్రాంతాల్లో వరద నీరు నిలుస్తుందో అధికారులకు క్లుప్తంగా తెలుసు. అయినా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అవుతున్నారనే చెప్పవచ్చు. ప్రభుత్వం ఓ వైపు నరగంలో కుండపోత వర్షం కురిసినా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాం... అధికారులకు సీజన్‌కు ముందే అప్రమత్తం చేస్తున్నాం... అని స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చెప్పారు. అయినా సమస్యలను పట్టించుకోవడంలో అధికారులు ఏ మత్రం చిత్తశుద్ధి లేదనే చెప్పవచ్చు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తే సమస్యలను కొంత మేరకైనా పరిష్కరించ వచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

సమస్యాత్మక ప్రాంతాలు..

● బీఎస్ మక్తా ● రాజ్‌భవన్‌రోడ్ ● మెథడిస్టు కాలనీ ● పోచమ్మబస్తీ ● మోడల్‌హౌస్ ● పంజాగుట్ట నిమ్స్‌గేటు ● దోబిఘాట్ ● చింతల్‌బస్తీ ● ఎంఎస్‌మక్తా.

అనుమానాస్పదంగా వివాహిత అదృశ్యం

పంజాగుట్ట: అనుమానాస్పదంగా వివాహిత అదృశ్యమైంది. పంజాగుట్టకు చెందిన ఎస్.మీనాక్షి(25) ఈ నెల 24న బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులను, స్నేహితులను వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేత్రపర్వంగా వినాయక మండపాలు

సోమాజిగూడ రాజ్‌భవన్ క్వార్టర్స్‌లో రాజ్‌భవన్ ఉద్యోగులు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న గవర్నర్ నరసింహన్ దంపతులు, పాల్గొన్న ఉద్యోగులు.. (సోమాజిగూడ)

భారీ గణపతి వద్ద పూజలు నిర్వహించిన ఆదాయపు పన్ను శాఖ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల చీఫ్ కమిషనర్ శ్యామ్‌ప్రసాద్ చౌదరి, ఐటీ ఇన్‌స్పెక్టర్ బి.వి.వినోద్, తదితరులు (ఖైరతాబాద్)

భారీ గణపతికి భక్తుల లడ్డూల సమర్పణ

గణపతికి లడ్డూను సమర్పిస్తున్న ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు మహేశ్‌యాదవ్ దంపతులు

ఖైరతాబాద్: మహాగణపతికి ఈసారి భారీ లడ్డూ లేకున్నా కొందరు భక్తులు భక్తీభావంతో లడ్డూలను సమర్పించారు. తొలుత ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు మహేశ్ యాదవ్ ఆధ్వర్యంలో 51 కిలోల లడ్డూను నైవేద్యంగా సమర్పించగా లంగర్‌హౌస్‌కు చెందిన అశోక్ అనే భక్తుడు 151 కిలోల లడ్డూను సమర్పించారు. ఖైరతాబాద్‌కు చెందిన మరో ఉత్సవ కమిటీ సభ్యుడు వినోద్ యాదవ్ గణపతికి 51 కిలోల లడ్డూను అందజేశారు. వీరితో పాటు మరికొంత మంది భక్తులు లడ్డూలను సమర్పించారు. వీటన్నింటిని గణపతి పాదాల వద్ద పెట్టి పూజలు నిర్వహించారు.

ఖైరతాబాద్ వెల్‌నెస్ సెంటర్‌లో ఎకో ఫ్రెండ్లీ వినాయకుడు

ఖైరతాబాద్ వెల్‌నెస్ సెంటర్‌లో పూజలు నిర్వహించిన సీఈవో పద్మ, తదితరులు

ఖైరతాబాద్: పర్యావరణ పరిరక్షణ కోసం ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాలను పూజించాలని ఈహెచ్‌ఎస్, జీహెచ్‌ఎస్ విభాగం సీఈవో డాక్టర్ పద్మ సూచించారు. వినాయక చవితి సందర్భంగా ఖైరతాబాద్‌లోని వెల్‌నెస్ సెంటర్‌లో ఎకో ఫ్రెండ్లీ గణపతిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద పంపిణీ జరిగింది.

ఖైరతాబాద్ గణపతి వద్ద నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులతో సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్ పూర్ణ చందర్, డీఐ నరహరి

ఖైరతాబాద్ గణపతి భక్తులకు మీడియా మిత్రుల వెయ్యి కిలోల ప్రసాదం

భారీ గణపతి వద్ద పూజలు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు కె.వి.రమణాచారి

ప్రసాద పంపిణీకి వచ్చిన నవీన్ మిట్టల్ దంపతులు

ఖైరతాబాద్: లక్షలాది మంది భక్తులు వచ్చే ఖైరతాబాద్ గణపతికి మీడియా మిత్రుల బృందం శనివారం వెయ్యి కిలోల ప్రసాదాన్ని సమర్పించి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.వి.రమణాచారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి నవీన్ మిట్టల్‌లు అతిథులుగా హాజరై ప్రసాద పంపిణీ ప్రారంభించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ ప్రసాద వితరణ జరిగింది. రవ్వ కేసరి, పులిహోర, శనగలు, తదితర ప్రసాదాన్ని తయారు చేయించారు. ఇందులో మీడియా మిత్రులు కె.శ్రీనివాస్, జి.ఉదయ్‌భాస్కర్, నరేశ్, శ్రీధర్, విజయ్, వినోద్ యాదవ్, రామ్మూర్తి, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో...

బంజారాహిల్స్: వాడవాడలా యువకులు, సంక్షేమ సంఘాలు వినాయక మండపాలను ఏర్పాటు చేసి విగ్రహాలను నెలకొల్పారు. ఆయా విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాపేశ్వరం నుంచి ఫిలింనగర్ దైవసన్నిధానంలో ఏర్పాటు చేసిన గణనాధుడికి 500 కిలోల లడ్డూ వచ్చింది. నిర్వాహకులు ఆలయ సంప్రదాయాలతో లడ్డూను వినాయక విగ్రహం వద్ద ఉంచారు. బంజారాహిల్స్ పూరీ జగన్నాథస్వామి దేవాలయంలో నెలకొల్పిన వినాయక విగ్రహానికి 100 కిలోల లడ్డూను అందచేశారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన పూజాధికాల్లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కార్పొరేటర్‌లు గద్వాల్ విజయలక్ష్మి, మన్నె కవితారెడ్డి, కాజా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫిలింనగర్‌లో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరులు

ఎన్‌బీటీనగర్‌లో బంజారాహిల్స్ కార్పొరేటర్ గద్వాల్ విజయలక్ష్మి

ఖైరతాబాద్ మహాగణపతివద్ద టీఆర్‌ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జ్ మన్నె గోవర్ధన్‌రెడ్డి

తాపేశ్వరం లడ్డూను అలంకరిస్తున్న కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
డి.వి.అశోక్ : 99859 21365

గణేష్ ఉత్సవాలు ముగిసేవరకు పాటించవలసిన సూచనలు వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నారాయణగూడ సీఐ బండారి రవీందర్‌యాదవ్, ఎస్సై నాగార్జునరెడ్డి (హిమాయత్‌నగర్)

నిమజ్జనాలు

ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తీసుకొచ్చి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

'విగ్రహాల తయారీలో నిబంధనలు పాటించాలి'

విగ్రహాల తయారీదారులతో మాట్లాడుతున్న లింబారెడ్డి

హిమాయత్‌నగర్: ఈ ఏడాది వినాయక విగ్రహాలు ఎత్తుగా రూపొందించడం వల్ల మెట్రో మార్గం ఉన్న రోడ్లలో విగ్రహాల తరలింపు ఇబ్బందిగా మారిందని టాస్క్‌ఫోర్స్ డీసీపీ లింబారెడ్డి చెప్పారు. శనివారం ఆయన నారాయణగూడ ఫ్లైఓవర్ చౌరస్తాలో మంగళ్‌హాట్, దూల్‌పేట్‌కు చెందిన గణేష్ విగ్రహాల తయారీదారులతో ఆయన మాట్లాడారు. వచ్చే ఏడాది వినాయక విగ్రహాల ఎత్తు తయారీ విషయంలో ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని, నగరంలో ఉన్న ఫ్లైఓవర్లు, మెట్రో స్టేషన్ల ఎత్తును దృష్టిలో ఉంచుకుని ఎత్తు విషయంలో నియంత్రణ పాటించాలని సూచించారు.

'క్రీడాకారులు దేశ ప్రతిష్ఠను నిలబెట్టేలా రాణించాలి'

బంజారాహిల్స్: క్రీడాకారులు దేశ ప్రతిష్ఠను నిలబెట్టేలా రాణించాలని తెలంగాణ త్రో బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాజీ నజముద్దీన్ అన్నారు. మలేషియా కౌలాలంపూర్‌లో ఈ నెల 28 నుంచి 30 వరకు జరిగే ఏషియన్ త్రో బాల్ క్లబ్ చాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ తరపున ఎంపికైన క్రీడాకారులను తెలంగాణ త్రో బాల్ అసోసియేషన్, హైదరాబాద్ త్రో బాల్ అసోయేన్ నాయకులు బంజారాహిల్స్ గతి ఫౌండేషన్ పాఠశాలలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా ఖాజీ నజముద్దీన్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి 24 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. పోటీలకు వెళుతున్న కీడ్రాకారు లను కిట్స్ అందచేసినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగన్, కోశాధికారి వెంకట్, ఉపాధ్యక్షుడు మూర్తి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న ఖాజీ నజముద్దీన్

వర్షానికి కూలిన ట్రాన్స్‌ఫార్మర్

కూలిన ట్రాన్స్‌ఫార్మర్

బంజారాహిల్స్: కురిసిన భారీ వర్షానికి బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 2లో ట్రాన్స్‌ఫార్మర్ నేలకొరిగింది. శుక్రవారం రాత్రి ఒక్కసారిగా ఒరగడంతో స్థానికులు భయపడిపోయారు. అయితే ఈ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచార మందిన ట్రాన్స్‌కో అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల పనులు మొదలు పెట్టారు.

యజమానురాలిపై కత్తితో దాడి... దోపిడీ

రిమాండ్‌కు తరలించిన పోలీసులు

నిందితుడిని విలేకరులకు చూపిస్తున్న జూబ్లీహిల్స్ పోలీసులు

బంజారాహిల్స్: పనిచ్చిన యజమానురాలిని కత్తితో దాడి చేసి దోపిడీ చేశాడు ఓ యువకుడు. అతన్ని అరెస్టు చేసిన పోలీసులు 1,80 లక్షల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. జూబ్లీహిల్స్ సీఐ శ్యామలా వెంకట్‌రెడ్డి, డీఐ ముత్తు వివరాలను వెల్లడించారు. నగ రానికి చెందిన ఐ.వెంకటేశ్వరరావు, సునీల భార్యాభర్తలు. యూసుఫ్ గూడ తాహెర్‌విల్లా కాలనీలో ఉండే వెంకటేశ్వరరావు కూకట్‌పల్లిలో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం నిర్వహిస్తున్నాడు. మూడు సంవత్సరాల క్రితం గుంటూరు జిల్లా వినుకొండకు చెందిన నాగుళ్లపాటి బ్రహ్మయ్య వీరి వద్ద రెండు సంవత్సరాల పాటు ఉద్యోగం చేసి మానేశాడు. ఆ తరు వాత పాల వ్యాపారం చేసి నష్టపోయాడు. దీన్ని భర్తీ చేసేందుకు పని చేసిన యజమాని ఇంట్లో చోరీ చేయాలని నిర్ణయించాడు. ఈ నెల 22న పీకల దాకా మద్యం తాగి తాహెర్ విల్లాకు వెళ్లాడు. ఇంట్లో సునీల ఒంటరిగా ఉండటం గమనించి లోపలికి వెళ్లి ఆమెను కత్తితో బెదిరించి మెడలో ఉన్న గొలుసు, చెవి దుద్దులు, బంగారు గాజులు చోరీ చేసి పారిపోయాడు. గాయాల బారిన పడిన సునీల కేకలకు చుట్టు పక్కల వారు గుమికూడారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీ సులు కేసు నమోదు చేసుకొని నిందితుడు బ్రహ్మయ్యను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

జేపీహెచ్‌ఎస్‌లో... పేరెంట్స్ డే



ప్రకృతి వైపరీత్యాల గురించి తెలిసేలా ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఐదో తర గతి విద్యార్థుల పేరెంట్స్ డే జరిగింది. విద్యార్థులు తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ నృత్య రూపకం ప్రదర్శించారు. అనంతరం ప్రకృతి వైపరీత్యాలను తెలియచేస్తూ నిర్వహించిన సాంస్కృతిక ప్రద ర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం.వరలక్ష్మి, అకాడమిక్ డైరెక్టర్ జి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

localguide

జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో సెక్టార్లు, ప్రాంతాలు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో దొంగతనాలు, కొట్లా టలు, ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, మోసాల గురించి పోలీ సులకు సమాచారం అందించవచ్చు.

ఎ.వెంకటేశ్వరరావు	డీసీపీ, పశ్చిమ మండలం	9490616552
నోముల మురళి	ఏసీపీ, బంజారాహిల్స్	9490616575
ఎస్.వెంకట్‌రెడ్డి	ఇన్‌స్పెక్టర్, జూబ్లీహిల్స్	9490616585
ముత్తు	డిటెక్టివ్‌ఇన్‌స్పెక్టర్, జూబ్లీహిల్స్	9490616191
డి.శ్రీను	డీఎస్సై, జూబ్లీహిల్స్	7382296582
ఎస్.విజయ్‌కుమార్	ఎస్సై, పరిపాలన విభాగం	9490616145

సెక్టార్ 1: ఎస్.గురుస్వామి, ఎస్సై (73822 96509)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం.69 నుంచి 82 వరకు, నందగిరి హి ల్స్, జర్నలిస్టుకాలనీ, ప్రశాసన్‌నగర్, పద్మాలయ అంబేద్కర్‌నగర్, నవ నిర్మాణ్‌నగర్, సీవీఆర్‌న్యూస్, ఫిలింనగర్‌రోడ్, అంబేద్కర్‌నగర్ వరకు.

సెక్టార్1ఏ: మహ్మద్‌మక్సూద్‌అలీ, ఎస్సై 94906 16497

ప్రాంతాలు: రోడ్ నెం.36 నుండి 68 వరకు.

సెక్టార్ 2: బి.జగదీశ్వర్, ఎస్సై (94906 16589)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం.12 నుంచి 20 వరకు, 10/36 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు, బంజారాహిల్స్ రోడ్ నెం.2, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 5, 7, 8, 9, జూబ్లీహిల్స్ ఉమెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, జూబ్లీ హిల్స్ రోడ్ నెం.2, శ్రీకృష్ణనగర్ బీ, సీ బ్లాకులు, శ్రీకృష్ణనగర్ మెయిన్ రోడ్, పోలీస్ లైన్స్, తాహెర్ విల్లా వరకు.

సెక్టార్ 3: ఆర్.రామకృష్ణ, ఎస్సై (75690 08467)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 10సి, ఎంసీహెచ్‌ఆర్‌డీ, ఎంపీ, ఎమ్మెల్యేకాలనీ, గుడ్డోల్లబస్తీ, బోరబండ సైట్-3, ఆరోగ్యనగర్, పెద్దమ్మనగర్, శివగంగ నగర్, గాయత్రీహిల్స్, హైలంకాలనీ, వెంకటగిరి, ప్రధాన రహదారి.

సెక్టార్ 4: ఈ.శంకర్, ఎస్సై (90002 22455)

ప్రాంతాలు: యాదగిరినగర్, కృష్ణకాంత్‌పార్కు, జవహర్‌నగర్, కాలనీ, యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు.

సెక్టార్ 4ఏ: ఎన్.ఆనంద్, ఎస్సై (94906 16119)

ప్రాంతాలు: కృష్ణకాంత్‌పార్కు ప్రధాన రహదారి, యూసుఫ్‌గూడ చెక్ పోస్టు నుంచి రహ్మత్‌నగర్ చౌరస్తా తదితర ప్రాంతాలు.

సెక్టార్ 5: కురుమూర్తి, ఏఎస్సై (94943 08496)

ప్రాంతాలు: రహ్మత్‌నగర్ ఎక్స్‌రోడ్ నుంచి జీటీఎస్ కాలనీ వరకు, రహ్మత్‌నగర్, సంతోష్‌గిరి, కార్మికనగర్, బ్రహ్మశంకర్‌నగర్.

సెక్టార్ 5ఏ: కె.సత్తయ్య, ఎస్సై (99596 26280)

ప్రాంతాలు: ఓంనగర్, ఎన్‌ఎస్‌బినగర్, వెంకటేశ్వర్‌కాలనీ, ప్రతిభాన గర్, సంజయ్‌నగర్, హబీబ్‌ఫాతిమానగర్, వినాయక్‌నగర్, నవీన్‌నగర్, ఎస్‌పీఆర్ హిల్స్, కమలానగర్, తదితర ప్రాంతాలు.

పెట్రోలింగ్ కార్-1 (83339 92181)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్‌నెం. 69 నుంచి 82 వరకు, నందగిరి హిల్స్, జర్నలిస్టుకాలనీ, ప్రశాసన్‌నగర్, పద్మాలయ అంబేద్కర్‌నగర్, నవనిర్మాణ్‌నగర్, సీవీఆర్‌న్యూస్ నుంచి ఫిలింనగర్‌రోడ్ వరకు, అంబే ద్కర్‌నగర్, జూబ్లీహిల్స్ రోడ్ నెం.36 నుంచి 68 వరకు.

పెట్రోలింగ్ కార్-2 (83339 92182)

ప్రాంతాలు: యాదగిరినగర్, కృష్ణకాంత్‌పార్కు, జవహర్‌నగర్, జీటీ ఎస్ కాలనీ, యూసుఫ్‌గూడ చెక్ పోస్టు, రహ్మత్‌నగర్ ఎక్స్‌రోడ్ నుంచి జీటీఎస్ కాలనీ వరకు, రహ్మత్‌నగర్, సంతోష్‌గిరి, కార్మికనగర్, బ్రహ్మ శంకర్‌నగర్, ఓంనగర్, ఎన్‌ఎస్‌బీనగర్, వెంకటేశ్వర్‌కాలనీ, ప్రతిభానగర్, సంజయ్‌నగర్, హబీబ్‌ఫాతిమానగర్, వినాయక్‌నగర్, నవీన్‌నగర్, ఎస్ పీఆర్ హిల్స్, కమలానగర్ ప్రాంతాలు.

పెట్రోలింగ్ కార్-3 (83339 92122)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 12 నుంచి 20 వరకు, 10/36 నుండి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు, బంజారాహిల్స్ రోడ్ నెం.2, జూబ్లీ హిల్స్ రోడ్ నెం. 5, 7, 8, 9, జూబ్లీహిల్స్ ఉమెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, జూబ్లీహిల్స్ రోడ్ నెం.2, శ్రీకృష్ణనగర్ బి,సి బ్లాకులు, శ్రీకృష్ణనగర్ మెయి న్‌రోడ్, పోలీస్‌లైన్స్, తాహెర్ విల్లా వరకు, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 10సి, ఎంసీహెచ్‌ఆ ర్‌డీ, ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ, గుడ్డోల్ల బస్తీ, బోరబండ సైట్-3, ఆరోగ్య నగర్, పెద్దమ్మనగర్, శివగంగ నగర్, గాయత్రీహిల్స్, హైలంకాలనీ, వెంకటగిరి, ప్రధాన రహదారి వరకు.

కూకట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నాగేందర్‌గుప్తా

మూసాపేట్: ఆర్యవైశ్య కూకట్‌పల్లి మండల యూత్ అధ్యక్షుడిగా బొజ్జల నగేష్‌గుప్తా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్య సోదరులను, యూత్ సభ్యులను ఏకతా టిపైకి తీసుకువచ్చి యూత్‌ను మరింత బలోపేతం చేస్తానన్నారు. ఆర్యవైశ్య సంఘం ముఖ్య సలహాదారులు కుమారస్వామి, పూర్ణచం దర్‌గుప్తా, శేఖర్‌గుప్తా ఎన్నికయ్యారు.

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కార్పొరేటర్

కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రావణ్ కుమార్

మూసాపేట్: మూసాపేట్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. రాత్రి కురిసిన వర్షానికి డివిజన్‌లోని స్నేహపూరికాలనీలో జలమయం అయిన లోతట్టు ప్రాంతాలను పారిశుధ్య సిబ్బందితో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి వర్షపు నీరు నిలువకుండా చూడాలన్నారు. అపరిశుభ్రత ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, జేవీప్రసాద్, కృష్ణారెడ్డి, శేఖర్ స్థానికులు పాల్గొన్నారు.

'బస్తీల సంక్షేమానికి కృషి చేయాలి'

శ్రీనివాస్‌రెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మోతీనగర్: నూతనంగా ఎన్నికవుతున్న కాలనీ, బస్తీల సంక్షేమ సంఘ సభ్యులు బస్తీల సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవ రం కృష్ణారావు అన్నారు. జనప్రియనగర్ సంక్షేమ సంఘానికి ఈ మధ్య జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యేను మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు టి.వీరా రెడ్డి, పులిగోళ్ల శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌నాయక్, పప్పు రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేపు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం, డీవీఎం

బాలానగర్: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల సమస్య లు, సలహాలు తెలుసుకునేందుకు సోమవారం డయల్ యువర్ ఆర్టీసీ డీఎం, డీవీఎం కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు కూకట్‌పల్లి డిపో డీఎం కోటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5నుంచి 6గంటల వరకు తనతో పాటు కూకట్‌పల్లి డీవీఎం దేవదానం అందుబాటులో ఉంటారన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి, మియా పూర్-1, మియాపూర్-2, బీహెచ్ఈఎల్ డిపోల పరిధికి చెందిన ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. సమస్య లు, సలహాలు ఇవ్వాలనుకునే వారు 9959226151(డీఎం), 9959226148 నంబర్లకు ఫోన్ చేయొచ్చని ఆయన పేర్కొన్నారు.

● హరితహారం

అల్విన్‌కాలనీ రోడ్డులోని ప్రేమ్ సరోవర్ అపార్ట్‌మెంట్స్ ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగాసిటీ ఆధ్వర్యంలో శనివారం హరి తహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో చెట్లను నాటి వాటిని పరిరక్షించుకొనే బాధ్యతను కాలనీవాసులకు అప్పగించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ సత్యనారాయణరావు, ఉపాధ్యక్షులు లయన్ సత్యం శ్రీరంగం, విద్యావేత్త లలిత్‌కుమార్, స్థాని కులు నర్సింహరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు. - కూకట్‌పల్లి

నత్తనడకన పనులు

- నల్లా కనెక్షన్ కోసం గుంతలు తీసి వారంరోజులు అయినా పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న హరిజనబస్తీ వాసులు

బాలానగర్ ఫిరోజ్‌గూడలో నల్లా పైప్‌లైన్ కనెక్షన్ల కోసం తవ్విన దృశ్యం

బాలానగర్: ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇస్తామని బాలానగర్ డివిజన్ ఫిరోజ్‌గూడ హరిజనబస్తీలోని ఇళ్ల ముందర తీసిన గుంతల కారణంగా ఇబ్బందులు పడతున్నామని ఫిరోజ్‌గూడ వాసులు వాపోతున్నా రు. గుంతలు తీసి పది రోజులు కావస్తున్నా కనెక్షన్లు లేకపోవడంతో రాక పోక లకు ఇబ్బంది కలుగు తోందంటున్నారు. గుంతల కారణంగా ఇళ్లలోకి వెళ్లా లంటే అవస్థలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. కనెక్షన్ కోసం తవ్విన గుంతల వల్ల ఇళ్ల లోకి వాహనాలు తీసుకొచ్చే పరిస్థితి లేదని, వాహనాలు ఎక్కడో పార్కు చేసి వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఎక్కడో పార్కుచేసిన వాహనా లలో రాత్రి సమయంలో కొందరు పెట్రో ల్ దొంగిలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గుంతలు తవ్వినందున రాత్రి పూట పనులు ముగించుకుని ఇళ్లకు వస్తున్న ఎంతో మంది ఉద్యోగులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు చీకట్లో గుంతలు దాటబోయి కింద పడి గాయాలకు గుర వుతున్నారు. ఈ పనుల విషయంపై కార్పొరేటర్‌కు ఫోన్ ద్వారా సమాచారం కోరగా దురు సుగా సమాధానం ఇస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే నల్లా కనెక్షన్లు ఇచ్చి తవ్విన గుంతలను వెంటనే పూడ్చాలని స్థానికుల కోరుతు న్నారు.

నల్లా కనెక్షన్ కోసం సీసీ రోడ్డును తవ్విన జలమండలి అధికారులు

గుంతలను సరిగ్గా పూడ్చాలి

నల్లా కనెక్షన్ల కోసం కొన్ని చోట్ల మంచిగా సీసీ రోడ్లను తవ్వారు. కనెక్షన్ ఇచ్చిన తర్వాత గుంతలను సరిగా పూడ్చక పోవడం వలన గుంతల్లో నీరు నిలి చిపోయి రాకలకు ఇబ్బందిగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి గుంతలను కాంక్రీట్, సిమెంటుతో పూడ్చాలని బస్తీ వాసులు కోరుతునారు.

ఎమ్మెల్యే కృష్ణారావుకు ఫిర్యాదు చేశాం

హరిజనబస్తీలో నల్లా కనెక్షన్ కోసం గుంతలను తీసి సుమారు వారం రోజులు అవుతోంది. గుంతలు తీసిన వెంటనే కనెక్షన్ ఇస్తామని చెప్పిన జలమండలి అధికారులు ఇప్పటి వరకు రాలేదు. ఈ విషయంపై కార్పొరే టర్‌కు ఫోన్ చేసి అడిగితే దురుసుగా సమాధానం ఇస్తున్నాడు. దీంతో సమస్యను ఎమ్మెల్యే కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లాం. సమస్యలు ఉన్నప్పుడు సరిగా స్పందించే వారే ప్రజా ప్రతినిధులని గ్రహించాలి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే నల్లా కనెక్షన్లు ఇచ్చి గుంతలు పూడ్చాలి.

- వై. నాగేశ్వర్‌రావు, మాజీ కౌన్సిలర్, ఫిరోజ్‌గూడ

'నాలా నిర్మాణానికి కృషి

అల్లాపూర్‌లో పర్యటిస్తున్న జోనల్ కమిషనర్ హరిచందన, కార్పొరేటర్ సబిహాబేగం

మోతీనగర్: అల్లాపూర్ డివిజ న్‌లో పక్కా నాలా నిర్మాణానికి కృషి చేస్తామని కూకట్‌పల్లి నియో జకవర్గం జోనల్ కమిషనర్ హరి చందన తెలిపారు. శుక్రవారం కురి సిన భారీ వర్షానికి అల్లాపూర్ డివి జన్‌లో నీట మునిగిన ప్రాంతాలలో ఆమె అధికారులతో కలిసి పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ జ్యోతినగర్, చంద్రగా ర్డెన్స్ తదితర ప్రాంతాలలో పక్కా నాలా నిర్మాణాలు లేక పోవడం వల్ల నీరు పొంగి ఇళ్లలోకి వస్తోందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి పక్కా నాలా నిర్మాణాన్ని చేపట్టనున్నట్టు ఆమె తెలిపారు. నాలా నిర్మాణానికి సోమవారం అధికారులు డివిజ న్‌లో పర్యటించి ఎక్కడి నుంచి ఎక్కడి వరకు నాలా నిర్మాణం చేపట్టాలి, ఎంత వరకు నిధు లు కేటాయించాలన్న విషయాలను పరిశీలి స్తారని ఆమె పేర్కొన్నారు. ప్రణాళిక సిద్ధమైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. దీంతో స్థానికంగా వర్షపునీరు ఇళ్లలోకి వచ్చే సమస్య తీరుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిష నర్ నరేందర్ గౌడ్, డీఈ గోవర్ధన్‌గౌడ్, కార్పొ రేటర్ సబిహాబేగం, టీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ గౌసుద్దీన్, టి.వీరారెడ్డి, కె.సంపత్ రెడ్డి, మహ మ్మద్ జావెద్, షేక్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

● పరిశీలన

భారీ వర్షం కారణంగా బాలానగ ర్ డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ నాలా బ్రిడ్జిని పరిశీలించి అక్కడ పేరుకు పోయిన చెత్తను పారిశు ధ్య సిబ్బం దితో తొలగించారు. ఈయన వెంట వార్డు కమిటీ సభ్యులు గౌస్, డివిజన్ టీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు సోఫీ, బస్తీ అధ్యక్షులు మోయిజ్, నాయకులు మందడి సుధాకర్‌రెడ్డి, సయ్యద్ అహ్మద్, నాగరాజు ఉన్నారు. - బాలానగర్

లోకల్ గైడ్
localguide

ఎంటమాలజీ విభాగం అధికారుల సమాచారం

కూకట్‌పల్లి: వర్షాకాలం నేపథ్యంలో మూసాపేట, కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలోని కాలనీల్లో దోమల సమస్య తీవ్రంగా వేధిస్తోందా? కాల నీల్లో ఫాగింగ్ సక్రమంగా జరగడంలేదా? ఇటువంటి సమస్యలను పరి ష్కరించుకునేందుకు జీహెచ్ఎంసీలోని ఎంటమాలజీ విభాగం అధికా రులకు ఫోన్‌చేసి సమస్యను తెలియజేయొచ్చు.

లచ్చిరెడ్డి, పశ్చిమజోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్:	8008579950
ఉదయ్, మూసాపేట సర్కిల్ సహాయ ఎంటమాలజిస్ట్:	8008060477
శ్రీనివాస్, కూకట్‌పల్లి సర్కిల్ సహాయ ఎంటమాలజిస్ట్:	8008060371
రామచందర్, జంట సర్కిళ్ల ఫాగింగ్ సూపర్‌వైజర్:	9949014336
మహేందర్‌రెడ్డి, 114, 115 డివిజన్ల సూపర్‌వైజర్:	9848967075
ఉదయ్, 116, 117 డివిజన్ల సూపర్‌వైజర్:	9700842826
యాదిలాల్, 118 డివిజన్ల సూపర్‌వైజర్:	7416325436
స్వామి, 119, 120 డివిజన్ల సూపర్‌వైజర్:	9573094529
నరేష్, 121, 122 డివిజన్ల సూపర్‌వైజర్:	9160661432
నర్సింహ, 123, 124 డివిజన్ల సూపర్‌వైజర్:	9502090170

మహిళ అదృశ్యం

రాధ (ఫైల్)

చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజ హమామ్ బౌలికి చెందిన ఎన్.రాధ (55) ఈనెల 22వ తేదీన ఇంట్లో నుంచి బయటికి తిరిగిరాలేదు. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు ఆమెకోసం ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో ఛత్రినాక పోలీసులకుఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్సై శేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhra Jyothi
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సమస్యలను ఈ వాట్సప్ నెంబర్లకు ఫోన్ చేసి తెలపవచ్చు
బాలానగర్ : 9391361712, ఫతేనగర్ : 9391361712

జేఎన్‌టీయూ	:	9700637537
కూకట్‌పల్లి	:	9390881116
కేపీహెచ్‌బీకాలనీ	:	9700637537
హైదర్‌నగర్	:	90309 14499
వివేకానందనగర్	:	8074804695
ఆల్విన్ కాలనీ	:	8074804695
మూసాపేట్	:	9642840016
మోతీనగర్	:	9959472949

మండపాల్లో కొలువు దీరిన గణపయ్యలు

గణనాథుడికి పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ కృష్ణగౌడ్

బాలానగర్: శివారు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో బొజ్జ గణపయ్యలు కొలువు దీరారు. బాలానగర్, ఫతేనగర్, ఓల్డు బోయిన్‌పల్లి తదితర ప్రాంతాలలో కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాలు, సూక్ష్మతరహా పరిశ్రమల సంక్షేమ సంఘాలు, ఆలయ కమిటీలు మండపాలను ఏర్పాటు చేసి వివిధ ఆకారాల్లో ఉన్న గణనాథులను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తున్నరు. ఈ సందర్భంగా వాడవాడలా ఎక్కడ చూసినా గణేశ్ మండపాలు, భక్తి గీతాలతో సందడిగా కనిపిస్తోంది. తొలి రోజు భారీ వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు అధిక సంఖ్యలో మంటపాలకు తరలి వచ్చి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులు అందజేసిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మంట పాల వద్ద సామూహిక, సాంస్కృతిక, ఆట పాటలతో భక్తులకు ఆకట్టుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే కృష్ణారావు

బాలాజీనగర్ డివిజన్ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ దంపతులు పన్నాల కావ్యరెడ్డి, హరీష్‌రెడ్డి

కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు

కేపీహెచ్‌బీకాలనీలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేస్తున్న సంఘం సభ్యులు

చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లు

- రూ. 42 లక్షలు మంజూరు
- జంట సర్కిళ్లలో నాలుగు చెరువుల ఎంపిక
- ఏర్పాట్లలో అధికారుల బృందం

కూకట్‌పల్లి: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ప్రభుత్వంలోని వివిధ శాఖల అధికారుల బృందం ఏర్పాట్లలో నిమగ్నమైంది. మూసాపేట, కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో నాలుగు చెరువులను ఎంపిక చేశారు. ఆయా చెరువుల్లో వినాయక విగ్రహాల నిమజ్జనం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే నిమజ్జనం చేయాల్సిన చెరువుల వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, విద్యుత్‌శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆయా చెరువుల వద్ద సౌకర్యాలు కల్పిస్తున్నారు. ముఖ్యంగా క్రేన్ల ఏర్పాటు, విద్యుత్ దీపాలతో వెలుతురు ఉండేలా చర్యలు తీసుకొంటున్నారు. అదేవిధంగా విగ్రహాలను తరలించే వాహనాలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండలా చెరువులకు సమీపంలోని రోడ్లకు మరమ్మత్తులు చేపడుతున్నారు. ఇక చెరువుల్లో పేరుకు పోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించేందుకు ప్రత్యేక వాహనాలను అందుబాటులో ఉంచారు. విగ్రహాలను నిమజ్జనం చేసేటప్పుడు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. వైద్య శిబిరాల ఏర్పాటు, జలమండలి ఆధ్వర్యంలో మంచినీటి సదుపాయం కల్పించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకొంటున్నారు.

నాలుగు చెరువుల్లోనే..

కూకట్‌పల్లి ప్రాంతంలో నాలుగు చెరువులను ఎంపిక చేశారు. మూసాపేట సర్కిల్‌లోని రంగధాముని చెరువు, సున్నం చెరువు, కూకట్‌పల్లి సర్కిల్‌లోని అంభీర్‌చెరువు, హస్మత్‌పేట చెరువుల్లో నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఆయా చెరువుల వద్ద ఏర్పాట్లు చేసేందుకు జీహెచ్ఎంసీ ప్రత్యేక నిధులను కేటాయించింది. మూసాపేట సర్కిల్‌లోని రెండు చెరువులకు రూ.25లక్షలు, కూకట్‌పల్లి సర్కిల్‌లోని రెండు చెరువులకు రూ.17లక్షలు విడుదల చేశారు. వీటికితోడు చెరువు వద్ద ప్రత్యేక లైటింగ్ వ్యవస్థ, క్రేన్ల ఏర్పాటు, జలమండలి ఆధ్వర్యంలో మంచినీటి సదుపాయం వంటి ఏర్పాట్లు చేస్తున్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తల్తెకుండా పోలీసు విభాగం అధికారులు అన్నీ చర్యలు చేపడుతోంది. ఏర్పాట్లను మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డి, తసహసీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ అధికారి శేఖర్ తదితరులు శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా జీహెచ్ఎంసీ ఉపకమీషనర్లు నరేందర్‌గౌడ్, ధశరధ్ ఆధ్వర్యంలో చెరువు వద్ద అవసరమైన అన్నీ సదుపాయాలు కల్పిస్తున్నారు. కూకట్‌పల్లి పోలీసులు ప్రత్యేక సిబ్బందిని నియమించి భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

రంగధాముని చెరువు వద్ద ఏర్పాటు చేసిన లైటింగ్

అసౌకర్యం కలుగకుండా చర్యలు

సర్కిల్ పరిధిలోని రంగధాము ని చెరువు, సున్నం చెరువు వద్ద ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశాం. జీహెచ్ఎంసీ ప్రత్యేక నిధులతో సౌకర్యాలు కల్పించాం. ముఖ్యంగా రోడ్లు, పారిశుధ్యం, లైట్లపై దృష్టి సారించాం.

- నరేందర్‌గౌడ్, డీసీ, కూకట్‌పల్లి సర్కిల్

రోడ్లకు మరమ్మతులు చేపట్టాం

సర్కిల్ పరిధిలోని అంభీర్ చెరువు, హస్మత్‌పేట చెరవుల సమీపంలోని రోడ్లకు మరమ్మతులు చేపట్టాం. వినాయక విగ్రహాలతో నిమజ్జనానికి వచ్చే వాహనాలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నాం. చెరువుల వద్ద ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.

- దశరథ్, కూకట్‌పల్లి సర్కిల్, డీసీ

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎంవీ రెడ్డి

కూకట్‌పల్లి: వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లలో లోపాలు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీ. రెడ్డి అన్నారు. కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువు వద్ద కొనసాగుతున్న నిమజ్జన ఏర్పాట్లను ఆయన శనివారం వివిధ విభాగాల అధికారులతో కలిసి పర్యవేక్షించారు. నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లు చేయాల్సిన క్రేన్లు, విద్యుత్ లైట్లు, పారిశుధ్యం, మంచినీటి సదుపాయం, శాంతిభద్రతలు వంటి అంశాలపై స్థానిక అధికారులు తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఈయన వెంట కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి, కూకట్‌పల్లి ఏసీపీ భుజంగరావు, తహసీల్దార్ నాగరాజు, విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్‌రెడ్డి, సర్కిల్ ఉపకమిషనర్ నరేందర్‌గౌడ్, డీఈఈ గోవర్ధన్ గౌడ్, ఇరిగేషన్ శాఖ డీఈ కిషోర్, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐడీఎల్ చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

మట్టి గణనాథుల పంపిణీ

మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్లు

ఫతేనగర్: మట్టి గణపతిని పూజించడంవల్ల పర్యావరణను పరిరక్షించిన వాళ్లమవుతామని కార్పొరేటర్లు కాండూరి నరేంద్రాచార్య, పండాల సతీష్‌గౌడ్, తూము శ్రావణ్‌కుమార్ సూచించారు. బాలానగర్ మున్నూరు కాపుసంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణనాథుల విగ్రహాలను వారు భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం సంఘం సభ్యులు కార్పొరేటర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపుసంఘం అధ్యక్షుడు పొన్నాల వేణు, ఉపాధ్యక్షుడు రామకృష్ణపటేల్, శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీలు విజయ్‌కుమార్, పురుషోత్తం, కోశాధికారి శ్రీనివాసరావు, సలహాదారుడు రామ్‌చంద్రయ, రాజు తదితరులు పాల్గొన్నారు.

‘వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి’

కేపీహెచ్‌బీకాలనీ: వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సూచించారు. భారీ వర్షం కారణంలో కేపీహెచ్‌బీ ఆరోఫేజ్, ఫోరం మాల్, వసంతనగర్ పరిసర ప్రాంతాల్లో నీరు నిల్చున్న ప్రాంతాలు, చెట్టు కూలిన ఏరియా, ప్రహరీ కూలిన ప్రాంతాలను అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఫోరం మాల్ వద్ద ర్యాంపులను కట్ చేసి నీరు నిల్వ ఉండకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆరోఫేజ్ అంబేద్కర్ పార్కు, జేఎన్‌టీయూ మధ్య ఉన్న ప్రహరీని వెంటనే నిర్మించేలా ఇరువురు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశీలించినవారిలో జేఎన్‌టీయూ ఈఈ చంద్రశేఖర్, ఏఈ రూపాదేవి, వర్క్ఇన్‌స్పెక్టర్ రవికుమార్, స్థానికులు కోటేశ్వర్‌రావు, రామారావు, సీతారామయ్య, శంకర్ పాల్గొన్నారు.

ఫోరం మాల్ వద్ద నీరు నిలవడంతో ర్యాంపలను పరిశీలిస్తున్న ఏఈ రూపాదేవి, కార్పొరేటర్ శ్రీనివాసరావు

కూకట్‌పల్లి కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బచ్చు రాజా, సత్యనారాయణ, రామ్మోహన్ వినాయక చవితిని పురస్కరించుకోని ఎంపీ కే. కేశవరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ

ముంచెత్తిన వాన

- జలమయమైన రోడ్లు, లోతట్టు ప్రాంతాలు
- ఇళ్లలోకి చేరిన వరదనీరు
- ఇబ్బంది పడిన ప్రజలు

జోన్ బృందం: కూకట్‌పల్లి ప్రాంతంలో శుక్ర, శని వారాల్లో కురిసిన భారీ వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతంల్లోని ఇళ్లల్లోకి వరద నీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా కూకట్‌పల్లి, ధరణీనగర్, ఖైతలాపూర్ ప్రాంతాల్లో ముంపు సమస్య తీవ్రంగా ఉంది. ఖైతలాపూర్, శక్తినగర్‌లో వరద నీరు ఇళ్లలోకి చేరింది. వరదముంపునకు గురైన ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఆయా ముపు ప్రాంతాల్లో శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కార్పొరేటర్ పన్నాల కావ్య రెడ్డి, జోనల్ కమిషనర్ హరిచందన, సర్కిల్ డీసీ నరేందర్‌గౌడ్, ఈఈ బాలనర్స్య, డీఈఈ నాగేశ్వర రావు, గోవర్ధన్‌గౌడ్ తదితరులు కాలనీల్లో పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. వర్షపునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో మోటార్ల సహాయంతో నీటిని తోడి బయటకు పంపించారు.

జవహర్‌నగర్‌లో ముంపు ప్రాంతంలో పర్యటిస్తున్న కలెక్టర్ ఎంవీ రెడ్డి

ఫతేనగర్ డివిజన్ పరిధిలో నాలాను ఆనుకున్ని ఉన్న దీన్‌దయాల్‌నగర్, శోభనాకాలనీ, నాగార్జున కాలనీ లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి నాలా నీరు చేరడంతో బస్తీ వాసులు ఇబ్బందులు పడ్డారు. దీనదయాల్‌నగర్‌లో ఇటీవల తాత్కాలికంగా నాలా రిటర్నింగ్ వాల్ నిర్మించినప్పటికీ నాలా నీరు, మ్యాన్‌హోల్ పొంగి బస్తీలోకి చేరడంతో బురదమయంగా మారింది. రాజ్‌కమల్ ట్రాన్స్‌పోర్టు సమీపంలో ఉన్న నాలాలోకి థర్మాకోల్‌కు సంబంధించిన వ్యర్థాలు కొట్టుకొచ్చి నాలా ప్రవాహానికి ఆటంకం కలుగడంతో నాలా నీరు శివాలయం రోడ్డులోని తండాగుడిసెల్లోకి చేరింది. రెండు గంటల పాలు నాలా ఉధృతి తగ్గలేదు. వర్షం వల్ల వివిధ ప్రాంతాల వినాయక మంటపాల నిర్వాహకులు కాస్త ఇబ్బంది పడ్డారు.

ఓల్డుబోయిన్‌పల్లి డివిజన్ పరిధిలో..

భారీ వర్షం కారణంగా ఓల్డుబోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎంఎంఆర్ గార్డెన్ నుంచి ఆర్‌ఆర్‌నగర్‌కు వెళ్లే దారిలో వర్షం నీరు పూర్తిగా రోడ్డుపైకి వచ్చి చేరడంతో ప్రజల రాక పోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. బస్తీ వాసులు, చిన్న పిల్లలు, వృద్ధులు నీళ్లలో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు.

బాలాజీనగర్‌లో అధికారులతో కలిసి ముంపు ప్రాంతంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

'వ్యాధులు ప్రబల కుండా చర్యలు'

ఫతేనగర్: భారీ వర్షాల కారణంగా జలమయమైన బస్తీలలో వ్యాధులు ప్రబల కుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ సతీష్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం జలమయమైన దీన్‌దయాల్‌నగర్, షిఫ్‌మార్కెట్ రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈయన వెంట బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహేందర్, స్థానిక మహిళ మీన ఉన్నారు. మరో కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బూరుగు పల్లి రామ్మోహన్ దీనదయాల్ బస్తీలో పర్యటించి మురుగు నీటి సమస్యను ఐలా, సర్కిల్ అధికారులకు వివరించారు.

దీన్‌యాల్‌నగర్ బస్తీలో పరిస్థితిని సమీక్షిస్తున్న కార్పొరేటర్

ఖైతలాపూర్‌లో ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ కావ్యరెడ్డి

శక్తినగర్ ప్రాంతంలో పర్యటిస్తున్న జోనల్‌కమిషనర్, కార్పొరేటర్, అధికారులు

జాతీయరహదారిపై సహాయక చర్యలు చేపడుతున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

బురద మయంగా మారిన దీన్‌దయాల్‌నగర్ బస్తీ

ఆర్‌ఆర్‌నగర్‌లో రోడ్డుపై నిలిచిన వర్షపు నీటితో అవస్థలు పడుతున్న వాహనదారులు

చెరువును తలపిస్తున్న ఓల్డుబోయిన్‌పల్లి వెళ్లే రోడ్డు

లోకల్ గైడ్
localguide

కూకట్‌పల్లి రైతు బజార్ ధరలు

కేపీహెచ్‌బీకాలనీ : జేఎన్‌టీయూ రోడ్డులోని కూకట్‌పల్లి రైతుబజార్‌లోని కూరగాయలు ధరలు టమోట-39, వంకాయ-28, బెండ-15, పచ్చిమిర్చి-24, బజ్జిమిర్చి-28, కాకర-20, బీర-18, క్యాబేజి-13, ఫ్రెంచి బీన్స్-38, క్యారెట్-39, కాలీఫ్లవర్-18, దొండ-26, చిక్కుడు-41, గోరు చిక్కుడు-23, బీట్‌రూట్-25, క్యాప్సికమ్-25, ఆలుగడ్డ-14, కీర-13, దోస-13, సొర-13, కంద-19, ఉల్లి పొరక-33, ఉల్లిగడ్డ-24, చామగడ్డ-25, చిలగడ దుంపలు-15, గుమ్మడి కాయ-11, నిమ్మ కాయలు డజను రూ.16-20, పొట్ల కాయ ఒకటి రూ.13, పచ్చడి మామిడి కాయ ఒకటి రూ.08-10, పచ్చి అరటి కాయ ఒకటి రూ.07-08, ముల్లంగి ఒకటి రూ.03-04, మునగకాయ ఒకటి రూ. 04-05. పైన పేర్కొన్న కూరగాయల ధరలు ఈరోజు ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు ఉచిత వైద్య శిబిరం

మోతీనగర్: ఏషియన్ మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆస్పత్రిలో స్త్రీరోగ సంబంధ ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు అమెరికన్ బోర్డు సర్టిఫైడ్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ లోకేష్‌బి ఉయ్యూరు తెలిపారు. ఆస్పత్రిలో ఉదయం నుంచి సాయంత్రం 4 వరకు వైద్య శిబిరం ఉంటుందన్నారు. గైనకాలజీ విభాగం డాక్టర్ దమయంతి, డాక్టర్ శారద స్త్రీ రోగ సంబంధిత వ్యాధులకు సూచనలు, సలహాలతో పాటు మందులు అందజేయనున్నట్టు తెలిపారు.

రామ్‌దేవ్‌రావు ఆస్పత్రిలో..

బాలాజీనగర్: డివిజన్ పరిధిలోని రామ్‌దేవ్ రావు ఆస్పత్రి 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు ఆస్పత్రి సీఈవో డా.యోబు తెలిపారు. శిబిరంలో ఎముకల దృఢత్వం, నేత్ర, న్యూరోపతి పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్టు చెప్పారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు శిబిరం కొనసాగుతుందన్నారు.

రక్తదాన శిబిరం

హైదర్‌నగర్: నందమూరి బాలకృష్ణ నటించిన పైసా వసూల్ సినిమా సెప్టెంబరు ఒకటో తేదీన విడుదల కానున్న నేపథ్యంలో హైదర్‌నగర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున థియేటర్ ప్రాంగణంలో బాలయ్య యువసేన ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి నందమూరి తారకరత్న, దర్శకులు పూరిజగన్నాథ్, నిర్మాత ఆనంద్‌ప్రసాద్, కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, రంగారెడ్డి జిల్లా బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు ఎస్‌ఎస్ రాజు హాజరవుతున్నట్టు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9618184881, 9603032550ను సంప్రదించొచ్చన్నారు.

PUBLIC NOTICE

The general public hereby informed that **KUNA ANURADHA W/o. K.YADAIAH GOUD, VEERESH GOUD S/o. K.YADAIAH GOUD, AMRESH GOUD S/o. K.YADAIAH GOUD,** Sangeethnagar, Kukatpally., have approached for obtaining loan from the Shriram City Union Finance Ltd., Miyapur Branch, Hyd. by put their documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, Claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the House bearing No.32-556/17, admeasuring 527 Sq. Yds, Constructed on Plot bearing Nos. 21 & 22, in Survey No.106, Situated at Allwyn Colony, Kukatpally and bounded as follows:- **NORTH:** 40' Wide Road, **SOUTH:** Owner's Property, **EAST:** 66' Wide Road, **WEST:** Plot No.23.

Sd/- R. VENKATESHWAR RAO, ADVOCATE
Kukatpally, Hyderabad-500 072.
Cell: 8519985749

NOTICE TO DEFENDANT

IN THE COURT OF THE HON'BLE XIII ADDL. DISTRICT JUDGE, RANGAREDDY DISTRIC, AT: L.B. NAGAR.

O.S.NO. 627 OF 2015

BETWEEN:-

Mr. Palvai Praveen Reddy, S/o. P.Satya Narayana Reddy, aged about 28 years, Occ : Business, R/o. HNo: 4-33-90/1, Venkateswara Nagar, Allwyn Colony, Kukatpally, R.R.District., ...Plaintiff

AND

1. M/s. Sai Dutts Constructions, Rep: by its Proprietor Mr. K.Srinivas, S/o.Sri Krishna Murthy, Occ: Business, R/o. H No: 2-1-48/3, Sai Pearls Residency, Shamshiguda village, Kukatpally, Balanagar Mandal, R.R.District.
2. Mr. K.Srinivas , S/o.Sri Krishna Murthy, aged about 48 years, Occ : Business,R/o. HNo: 2-1-48/3, Sai Pearls Residency, Shamshiguda village, Kukatpally, R.R.District.
3. Smt. D. Yadamma, W/o. Sri D. Srinivas, Aged about 45 years, Occ: Housewife,R/o. H. No.2-1-23/86, Indhira Nagar,Shamshiguda village, Kukatpally, R.R. District. .....Defendants

Take notice that, the above suit i.e. O.S. No. 627 of 2015 is filed against you by the plaintiff, for redemption of mortgage and the said case stands posted to 30-10-2017, for your appearance, if you fails to appear at 10.30 a.m on the above date in the above court either in person or through advocate the said case will be decided expartie in your absence.

(BY ORDER OF THE COURT)

M/S K.V. RAMA RAJU
A.RAMACHANDRA RAJU,
P.KAVITHA. Advocates
201, II nd Floor, Krishna Apartments,
Road No: 1, KPHB Colony, Kukatpally, HYD

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
పవన్‌కుమార్ : 9985400015

ఉరేసుకుని ట్రాఫిక్ ఎస్ఐ భార్య ఆత్మహత్య

వనస్థలిపురం: అనారోగ్యం కారణంగా ట్రాఫిక్ ఎస్ఐ భార్య ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సూర్యాపేట జిల్లా నూతనకల్‌కు చెందిన నాగమల్లు, శ్రవంతి దంపతులు. వీరు జడ్జెస్ కాలనీలో నివాసం ఉంటున్నారు. నాగమల్లు ఎల్‌బీనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ(ఏఆర్)గా విధులు నిర్వహిస్తున్నారు. శ్రవంతి గత కొనేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో జీవితంపై విరక్తి చెంది 25వ తేదీ రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. శ్రవంతి తండ్రి బత్తుల గురువయ్య ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలతోపాటు మీరుఎదుర్కొంటున్న సమస్యలను ఇతరత్రా సమాచారం ఆంధ్రజ్యోతికి ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

ఎల్బీనగర్, ఆర్కేపురం	: 9985411064
హయత్‌నగర్	: 9440058480
అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట	: 9030090760
కొత్తపేట	: 9848632021
మన్సూరాబాద్, నాగోల్	: 9490747807
వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	: 9985410133
	9391912999

చింతల్‌కుంట చెక్‌పోస్టు వద్ద రహదారిపై నిలిచిన నీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ విఠల్‌రెడ్డి, డీఈ రవీందర్

మల్లికార్జుననగర్‌లో ఇళ్లలోకి చేరిన మురుగునీరు

భారీ వర్షంతో స్తంభించిన జనజీవనం

-లోతట్టు ప్రాంతాలు జలమయం

-ఇళ్లలోకి నీరు చేరిన వరదనీరు

మన్సూరాబాద్: భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి నాగోలు, మన్సూరాబాద్ డివిజన్‌లలోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నాగోలు డివిజన్ మల్లికార్జుననగర్‌లో ఇళ్లలోకి వరద, మురుగునీరు రావటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు 10 ఇళ్లలోకి నీరు చేరింది. ఆదర్శనగర్‌లోని రోడ్డు నం.1లో వరద నీరు ప్రవహించింది. బాబూజగ్జీవన్‌రాం డ్రైవింగ్ పరీక్ష కేంద్రంలోకి వరద నీరు చేరింది. బురద మేట వేయటంతో.. మలక్‌పేట ఆర్టీఏ ఉప కేంద్రం అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు పడ్డారు. బిగ్‌బజార్ సమీపంలో ఇన్నర్ రింగు రోడ్డుపై నీళ్లు నిలవటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. చింతల్‌కుంట చెక్‌పోస్టు వద్ద కూడా జాతీయ రహదారిపై నీళ్లు నిలిచాయి. పనామా గోదాముల సమీపంలోని గణేష్‌నగర్, చింతలకుంట ఆగయ్యనగర్ కాలనీలో వరద నీటితో ఇబ్బందులు పడ్డారు.

మరమ్మతులు చేపట్టిన అధికారులు...

నాగోలు డివిజన్ బండ్లగూడ జీఎస్ఐ సమీపంలోని మల్లికార్జుననగర్‌లో కార్పొరేటర్ చెర్కు సంగీతప్రశాంత్‌గౌడ్, డీసీ ముకుందరెడ్డి, ఈఈ రాజయ్యలు శనివారం ఉదయం వరదనీటిని పరిశీలించారు. బురదనీటిని మోటార్ సహాయంతో తొలగించారు. డ్రైనేజీ ట్రంకులైన్‌కు రంధ్రం పడి మట్టి పేరకుపోయి మురుగునీరు వెళ్లేందుకు అడ్డంకి ఏర్పడిన తీరును అధికారులు, కార్పొరేటర్ పరిశీలించారు. ఏఈ ప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, మహిళా సంఘం నాయకురాలు కె.గౌరమ్మ, కాలనీవాసులు మంగమ్మ, రజినీకాంత్, వార్డు సభ్యులు సోమేశ్వర్, మైల శ్రీనివాస్ పాల్గొన్నారు.

చింతల్‌కుంట చెక్‌పోస్టు వద్ద...

చింతల్‌కుంట చెక్‌పోస్టు వద్ద జాతీయ రహదారిపై నిలిచిన వర్షపు నీటిని కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డీఈ రవీందర్‌తో కలిసి శనివారం పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలిసి వర్షపు నీరు వెళ్లేలా తాత్కాలిక ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌ఏ ఉమాగౌరి, ఏఈ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్లికార్జుననగర్‌లో మరమ్మతులు చేయిస్తున్న కార్పొరేటర్ సంగీతప్రశాంత్, డీసీ ముకుంద్‌రెడ్డి

యువకుల్లో మార్పు తెచ్చేందుకే కౌన్సెలింగ్

షీ టీమ్స్‌కు చిక్కిన 26 మంది ఆకతాయిలు : ఏసీపీ

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న నిపుణులు

కొత్తపేట: అమ్మాయిలను, మహిళలను వేధిస్తే భవిష్యత్తులో జీవితం దుర్భరంగా ఉంటుందని, పట్టుబడిన యువకుల్లో మంచి మార్పు తెచ్చేందుకే వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఎల్‌బీనగర్ సీపీ క్యాంపు కార్యాలయంలో నిపుణులచే కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామని రాచకొండ షీ టీమ్స్ ఏసీపీ స్నేహిత తెలిపారు. రాచకొండ పరిధిలోని పలు ప్రాంతాల్లో రెండు వారాల్లో షీ టీంస్‌కు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా పట్టుబడిన 26 మంది ఆకతాయిలకు శనివారం సీపీ క్యాంపులో కౌన్సెలింగ్ నిర్వహించారు. వారిలో 23మంది మేజర్లు, ముగ్గురు మైనర్లు ఉన్నారు. ఎల్‌బీనగర్ పరిధిలో శ్రీశంకర్ కాలనీలో గల డాన్స్ అకాడమీలో పనిచేసే 32 యేళ్ల మహిళకు అప్పు తీసుకున్న పాపానికి, అప్పు తీర్చినా అక్కడే పనిచేసే పీఆర్‌వో ఇషాక్‌రూబెన్ నుంచి లైంగిక వేధింపులు తప్పలేదు. ఈనెల 8వ తేదీన బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. మల్కాజిగిరి పరిధిలో విద్యార్థిని(18)కి పరిచయమైన ఎండీ.సొహేల్(21) అనే విద్యార్థి నిత్యం వెంబడిస్తూ వేధించడంతో పాటు వాట్సప్, ఫేస్‌బుక్‌లలో అసభ్యకర మెసేజీలు పంపుతూ మానసిక వేదనకు గురిచేశాడు. బాధితురాలి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టి పోలీసులు అతడిని కటకటాల్లోకి పంపారు. బస్ స్టాపులు, జంక్షన్లు, పనిచేసే ప్రాంతాల్లో అమ్మాయిలను, విద్యార్థినులను, మహిళలను వేధించే వారి సమాచారం వాట్సప్ నెం. 9490617111 ద్వారా అందజేయాలని ఏసీపీ స్నేహిత సూచించారు.

బీసీల ఆరాధ్యదైవం బీపీ మండల్ అని పలువురు బీసీ నేతలు కొనియాడారు. బీపీ మండల్ జయంతి ఉత్సవాన్ని బీపీ మండల్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లో ఘనంగా నిర్వహించారు. మండల్ సిఫార్సులతోనే నేడు కేంద్ర ప్రభుత్వం విద్యా సంస్థల్లో, ఉద్యోగాల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని వారు చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు చామకూర రాజు, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సంఘం అధ్యక్షుడు బొంగు రఘుగౌడ్, సిలివేరు అశోక్, యువజన సంఘం అధ్యక్షుడు రెడ్డబోయిన అనీల్‌యాదవ్, బీసీ రాజకీయ వేదిక అధ్యక్షుడు బాలకృష్ణగౌడ్, భూపతి ఆదిత్యరాజ్, గోపి, ఆదర్శ్, సాయిగౌడ్, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు. -ఎల్‌బీనగర్

అదనపుకట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య

మృతదేహంతో భర్త ఇంటి ముందు ఆందోళన

ఆందోళన చేస్తున్న బంధువులు. ఇన్‌సెట్‌లో సంతోషి (ఫైల్)

మన్సూరాబాద్: అదనపుకట్నం కోసం భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడగా.. ఆమె మృతదేహంతో అత్తింటి వద్ద బంధువులు, తల్లిదండ్రులు ఆందోళన చేశారు. బంధువుల కథనం ప్రకారం.. మన్సూరాబాద్‌కు చెందిన బొల్లు భిక్షమయ్య, లక్ష్మమ్మ దంపతుల కుమార్తె సంతోషి(24)ని ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామానికి చెందిన మైలారం సురేశ్, అండాలు దంపతుల కుమారుడు మధు స్వరూప్‌కు ఇచ్చి ఐదేళ్ల కిందట వివాహం చేశారు. వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. సురేష్ అంబర్‌పేట పీఎస్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. బోయిన్‌పల్లిలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో మధుస్వరూప్ ప్రిన్సిపాల్‌గా పని చేస్తుండటంతో.. అక్కడే అద్దెకు ఇల్లు తీసుకొని ఉంటున్నారు. అతని తల్లిదండ్రులు నాగోలులోని వెంకటరమణ కాలనీలో సొంత ఇంట్లో ఉంటున్నారు. కొన్నాళ్ల నుంచి అదనపుకట్నం కోసం సంతోషిని భర్త మధుస్వరూప్ వేధించసాగాడు. ఇటీవల రాఖీ పండగకు పుట్టింటికి వెళ్లిన సంతోషి.. భర్త వేధింపుల వల్ల తాను తిరిగి వెళ్లనంటూ వారి వద్దే ఉంది. అయితే స్వరూప్ తండ్రి సురేశ్ వచ్చి వేధింపులు లేకుండా చూస్తానని చెప్పి తీసుకెళ్లినట్లు భిక్షమయ్య, లక్ష్మమ్మ తెలిపారు. అదనపుకట్నం కోసం భర్త వేధింపులు ఎక్కువ కావటంతో.. శుక్రవారం సాయంత్రం బోయినపల్లిలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. పోస్టుమార్టం అనంతరం సంతోషి మృతదేహాన్ని శనివారం నాగోలు వెంకటరమణ కాలనీలోని అత్తమామల ఇంటికి తీసుకువచ్చి ఆందోళన చేశారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవటంతో.. ఇంటి తాళాలు పగులకొట్టి మృతదేహాన్ని ఇంట్లో పెట్టి ఆందోళన చేశారు. శుక్రవారం సాయంత్రం తమ కూతురిని అల్లుడు మధుస్వరూప్ తీవ్రంగా కొట్టాడని భిక్షమయ్య, లక్ష్మమ్మ ఆరోపించారు. మధుస్వరూప్, అతని తల్లిదండ్రులను అరెస్టు చేసే వరకు తాము ఇంట్లో నుంచి శవాన్ని తీయమని భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న ఎల్‌బీనగర్ పోలీసులు తల్లిదండ్రులు, బంధువులతో మాట్లాడారు. మధుస్వరూప్, అతని తండ్రి సురేశ్‌లను బోయినపల్లి పోలీసులు అప్పటికే అరెస్టు చేశారని వివరించగా.. సంతోషి అంత్య క్రియలు నిర్వహించేందుకు బంధువులు ఒప్పుకున్నారు.

తెల్ల రేషన్ కార్డుదారులందకీ రూపాయికే నల్లా కనెక్షన్ ఇవ్వాలి

ఎమ్మెల్యే కృష్ణయ్య

వనస్థలిపురం: ఎల్‌బీనగర్‌లోని దారిద్ర్యరేఖకు దిగువ ఉండి తెల్లరేషన్ కార్డు కలిగిన పేదవారికి రూ. 1కి నల్లా కనెక్షన్లు అందజేయాలని ఎల్‌బీనగర్‌ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య జలమండలి అధికారులకు సూచించారు. శనివారం బీఎన్‌రెడ్డినగర్ చౌరస్తా సమీపంలోని సాహెబ్‌నగర్ కృష్ణా రిజర్వాయర్‌లో నిర్మింని రిజర్వాయర్లను జలయండలి పాజెక్టు జీఎం. రాజేందర్, సాహెబ్‌నగర్ రిజర్వాయర్ జీఎం విజయారావుతో కలిసి సందర్శించారు. కొత్తగా నిర్మిస్తోన్న రిజర్వాయర్ల నిర్మాణాలను పరిశీలించారు. ఎల్‌బీనగర్‌లో ఇక నుంచి లోప్రెషర్ సమస్య తీరనుందని ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. డీజీఎంలు శ్రీనివాస్‌రెడ్డి, పీవీఆర్ ప్రసాద్, సంతోష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నీళ్ల వెంకటేష్, నర్సింహగౌడ్, కొలిశెట్టి సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్లను సందర్శించిన ఎమ్మెల్యే కృష్ణయ్య

రైలు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి : యాదగిరి

వనస్థలిపురం: రైలు ప్రమాదాలు జరగకుండా కేంద్రం తగిన చర్యలు చేపట్టాలని ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జక్క యాదగిరి డిమాండ్ చేశారు. హస్తినాపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంత్రులు రాజీనామా చేస్తే సమస్య పరిష్కారం కాదని గుర్తు చేశారు. ప్రభుత్వ యంత్రాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. సంఘం నాయకులు వాసు కోట్ల, చెన్నోజు శ్రీనివాస్, నరేందర్, శ్రీకాంత్, శ్రీశైలం యాదవ్, కిట్టు, శివ పాల్గొన్నారు.

సాహెబ్‌నగర్‌లో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న, నిర్వాహకులు సతీష్‌గౌడ్, జగన్‌గౌడ్ తదితరులు

చిత్రాలేఅవుట్‌లోని మహాత్మాగాంధీ లా కళాశాలలో గణపతి పూజలో పాల్గొన్న దేప భాస్కర్‌రెడ్డి, కళాశాల కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు

వనస్థలిపురం లక్ష్మీగణపతి ఆలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ కుమార్ తదితరులు

కొలువుదీరిన గణనాథులు

ఘనంగా ప్రారంభమైన 'గణేశ్' నవరాత్రులు.. వాడవాడలా లంబోధరుడికి పూజలు

అబ్దుల్లాపూర్‌మెట్: గణేశ్ నవరాత్రులను పురస్కరించుకుని శుక్రవారం ఘణనాథులు మండపాలలో కొలువుదీరారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్దఅంబర్‌పేట్ నగర పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వివిధ యువజన సంఘాలు, కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాలను అందంగా అలంకరించారు. చిన్నారులు, యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని గణనాథులను ప్రతిష్ఠించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భజనలు చేశారు. పెద్దఅంబర్‌పేట్ నగర పంచాయతీ 8వ వార్డులో నవ భారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కవాడిపల్లి గ్రామంలోని సర్దార్ వల్లాభాయ్ పటేల్ యువజన సంఘం వద్ద ఎంపీటీసీ రంగ యశోధజంగమయ్యగౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు గోవర్ధన్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పాపయ్యగౌడ్ పూజలు నిర్వహించారు. అనాజ్‌పూర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడికి టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చిలుక మధుసూధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సచివాలయనగర్‌లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం పూజలో పాల్గొన్న రామకృష్ణారావు, ఎం.ఎస్.లక్ష్మి, మధు, లక్ష్మీగణేష్, భవానీ, విజయలక్ష్మి, ప్రశాంత్, అరుణ్

వనస్థలిపురంలో గణేశ్ విగ్రహాలను ఎంపిణీ చేస్తున్న జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు సంజయ్ కుమార్, సంఘం నాయకులు రంగనాథ్, విజయ భాస్కర్, రామలింగేశ్వర్‌రావు, చంద్రశేఖర్

పెద్దఅంబర్‌పేట్‌లో వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న టీపీసీసీ కార్యదర్శి రాంరెడ్డి

కవాడిపల్లిలో వల్లభాయ్ పటేల్ యువజన సంఘంలో ఏర్పాటు చేసిన మండలంలో వినాయకుడి వద్ద పూజలో పాల్గొన్న ఎంపీటీసీ యశోధజంగమయ్యగౌడ్

హస్తిపురం డివిజన్ భాగ్యనగర్ కాలనీలో నెలకొల్పిన వినాయకుడికి శుక్రవారం పూజలు నిర్వహిస్తున్న కాలనీ సంక్షేమ కమిటీ సభ్యులు భీష్మాచారి, కొండల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, సోమిరెడ్డి, రామయ్య, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్, వెంకటయ్య, నరేష్.

శ్రీకృష్ణానగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

లోకల్ గైడ్
localguide

సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట (లోకల్) 39-00, టమాట (618) 39-00, వంకాయ 28-00, బెండకాయ 15-00, పచ్చిమిర్చి 23-00, కాకరకాయ 18-00, బీరకాయ 18-00, క్యాలీఫ్లవర్ 18-00, క్యాబేజీ 13-00, క్యారెట్ 39-00, దొండకాయ 26-00, ఆలుగడ్డ 14-00, ఉల్లిగడ్డ 28-00, గోకరకాయ 23-00, దోసకాయ 13-00, సొరకాయ(1) 13-00, పొట్లకాయ(1)13-00, అరటికాయ(1) 9-00, చిక్కుడుకాయ 41-00, చామగడ్డ 25-00, ములగకాడ 33(కేజీ), కందగడ్డ 19-00, బీట్‌రూట్ 25-00, కీర 15-00, ఫ్రెంచ్‌బీన్స్ 38-00, క్యాప్సికమ్ 25-00.

గమనిక: ఈ రోజు ఉదయం 9గంటల వరకే ఈ ధరలు అమలులో ఉంటాయి. - ఎల్‌బీనగర్

ఇంటర్ స్కూల్ కరాటే చాంపియర్‌షిప్ బ్రోచర్ విడుదల

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణయ్య తదితరులు

వనస్థలిపురం: హస్తినాపురం డివిజన్‌లోని కేకే గార్డెన్‌లో ఆదివారం నిర్వహించనున్న తెలంగాణ ఇంటర్ స్కూల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య శనివారం విడుదల చేశారు. ఐఎస్‌ఎస్‌కెవో(ఇండియన్ సుటోటేకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్) వారి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో 2000 వేల మంది విద్యార్థులు పాల్గొంటారు. ఐఎస్‌ఎస్‌కెవో నరేందర్, సీహెచ్.శ్రీనివాస్, వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నర్సింహాగౌడ్, నీళ్ల వెంకటేష్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్లపై నిషేధాన్ని తొలగించండి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌కు టీడీపీ వినతి

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని సాహెబ్‌నగర్, నాగోల్, కర్మన్‌ఘాట్ గ్రామాల్లో ఇళ్ల రిజిస్ట్రేషన్‌పై ఉన్న నిషేధాన్ని తొలగించి ప్రజలకు మేలు జరిగేలా చూడాలని తెలుగుదేశం పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి కోరారు. ఇళ్ల రిజి స్ట్రేషన్‌పై ఉన్న నిషేధాన్ని తొలగించాలని కోరుతు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌కు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్‌నగర్ మండలంలోని సాహెబ్‌నగర్ సర్వేనంబర్ 201/1, 201/2, 201/3లలో వెలసిన 5 కాలనీలలో, అదే విధంగా ఉప్పల్ మండలంలోని నాగోల్ గ్రామ పరిధి లోని సర్వే నంబర్ 96, 101లలోని ఏడు కాలనీలలో, సరూర్‌నగర్ మండలంలోని కర్మన్ ఘాట్ గ్రామ సర్వేనంబర్ 73/2లోని పది ఎకరాలలో ఇళ్ల రిజిస్ట్రేషన్‌పై నిషేదం ఉన్నదన్నారు. దీంతో ఆయా కాలనీలకు చెందిన ప్రజలు మానసికంగా తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు.

పిల్లల పెళ్లిళ్లు చేయాలన్నా ఉన్న ఇంటిని అమ్ముకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇంటిని అమ్ముకోలేక పిల్లల పెళ్లిళ్లు చేయాలంటే బయట అప్పు పుట్టక సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని బాధితులు తొక్కని గడపలేదు.. .అడగని ప్రజాప్రతినిధి, అధికారి లేరన్నారు. కావున బాధితుల మనోవేదనను అర్థం చేసుకుని ఇళ్ల రిజిస్ట్రేషన్‌పై ఉన్న నిషేదాన్ని తక్షణమే ఎత్తివేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో టీడీపీ నాయ కులు చింతల సురేందర్‌యాదవ్, కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, రవిశంకర్, బూరం ప్రకాష్, మురళీధర్‌రెడ్డి, రాజు, మల్లేష్‌గౌడ్ తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

జగన్ : 9985435777

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఇరిగేషన్ డీఈ

అబ్దుల్లాపూర్‌మెట్: నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడ గ్రామ పరిధిలోని బైరాన్‌ఖాన్ చెరువు వద్ద కొనసాగుతున్న నిమజ్జన ఏర్పాట్లను ఇరిగేషన్ డీఈ పరమేశ్వర్ సర్పంచ్ సిద్దగోని సంధ్యారాణిసదానంద్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున నిమజ్జన ఘాట్ వద్ద కంకరను పోయిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తైనట్లు పేర్కొన్నారు. లైట్లు కూడా బిగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఈ సూర్యప్రకాష్, కారోబార్ రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు టీఎస్‌పీఎస్సీ ఏఈఈ పరీక్షలు

హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లో 7 సెంటర్లు

హయత్‌నగర్: టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ఆది, సోమవారం హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లోని 7 సెంటర్లలో ఏఈఈ పరీక్షలు నిర్వహించనున్నారు. హయత్‌నగర్‌లోని చైతన్య మెరిట్ జూనియర్ కళాశాలలో 600 మంది, ఆర్టీసీ సూపర్‌వైజర్ కాలనీలోని ఎడ్వాంట్ డిగ్రీ కళాశాలలో 500 మంది, తట్టిఅన్నారంలోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాలలో 1000 మంది అభ్యర్థులు, అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో 2000ల మంది, బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌లో 1000 మంది, కశిరెడ్డి నారాయణరెడ్డి కళాశాలలో 800 మంది, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో 500 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. రెండు మండలాలకు చెందిన తహసీల్దార్‌లు సుశీల, విజయలు లైజన్ ఆఫీసర్లుగా కొనసాగుతారు. పరీక్షలు ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, సాయంత్రం 2.30 నుంచి 5 గంటల వరకు జరుగుతాయని తహసీల్దార్ సుశీల తెలిపారు.

- **తీజ్ వేడుకలు...**

ఎల్లమ్మ తండాలో బంజారా సంక్షేమ సంఘం నాయకులు ఏర్పాటు చేసిన తీజ్ వేడుకల్లో పాల్గొన్న హస్తినాపురం కార్పొరేటర్ పద్మా నాయక్. **- వనస్థలిపురం**

- **సీసీ రోడ్డు పనుల ప్రారంభం...**

లింగోజిగూడ డివిజన్‌లోని బాలాజీనగర్‌లో 7 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు రీస్టోరేషన్ పనులను కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యుడు మల్కాజిగిరి కుమార్, మల్లికార్జున్‌రావు, రాజ్‌కుమార్, యాదగిరిరెడ్డి, బాపయ్య గౌడ్, ఆనంద్, శ్యాంసుందర్, శ్రీశైలం పాల్గొన్నారు. **-ఎల్‌బీనగర్**

అవేర్ ఫౌండేషన్ ఛైర్మన్ నర్సింగ్‌రావు బీజేపీలో చేరుతున్న సందర్భంగా బండ్లగూడ ఆనంద్‌నగర్ నుంచి శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జాతీయ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, బీజేపీ కన్వీనర్ మధుసూదనరెడ్డి, తెలంగాణ ఉద్యమ కమిటీ కన్వీనర్ స్వామిగౌడ్, బాలకృష్ణ, చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు. **-మన్సూరాబాద్**

మన్సూరాబాద్‌లోని నాగార్జున మాంటిస్సోరీ ఐఐటీ ఒలంపియాడ్ స్కూల్‌లో విద్యార్థులకు వైద్య సిబ్బంది శనివారం మీజిల్స్, రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ విఠల్ రెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్ జి.రజినీవిఠల్‌రెడ్డి, ఎండీ కార్తికేయరెడ్డి, డైరెక్టర్ ఆనంద్‌కుమార్, ప్రిన్సిపాల్ వెంకట్ పాల్గొన్నారు.**- మన్సూరాబాద్**

కీర్తన అనాథాశ్రమంలో బట్టలు, బియ్యాన్ని అందజేసిన త్రివేణి స్కూల్ విద్యార్థులు, చిత్రంలో ప్రిన్సిపాల్ మంగళగౌరి, సీఆర్‌వో కోటేశ్వర్‌రావు

మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా రావినారాణరెడ్డి కాలనీలోని థెరిస్సా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

హయత్‌నగర్: మానవతామూర్తి మదర్ థెరిస్సా జయంతి వేడుకలను శనివారం మండల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కుంట్లూర్ రావినారాయణరెడ్డి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి పబ్బతి లక్ష్మణ్ మదర్ థెరిస్సా విగ్రహానికి నివాళులర్పించారు. మానవతను మించిన మతం లేదని ఆమె దేశ సరిహద్దులు దాటి సేవలు అందించారని కొనియాడారు. థెరిస్సాను విద్యార్థులు, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, సీపీఐ నాయకులు నారాయణ, కాశీ, ప్రసాద్, శంకర్, రవి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కీర్తన అనాథాశ్రమంలో...

వనస్థలిపురం: హస్తినాపురంలోని త్రివేణి స్కూల్లో మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మంగళగౌరి, సీఆర్‌వో కోటేశ్వర్‌రావు శ్రీవెంకటేశ్వర కాలనీలోని కీర్తన అనాథాశ్రమంలో వృద్ధులు, అనాథ విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసి బియ్యం, బట్టలు, పండ్లను పంపిణీ చేశారు. మదర్ థెరిస్సా సేవల్ని స్మరించుకున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వివేకానంద విద్యా వికాస కేంద్రంలో...

బీఎన్‌రెడ్డినగర్‌లో కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న మదర్ థెరిస్సా జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. హరిహరపురం కాప్రాయి చెరువు సమీపంలో వివేకానంద విద్యా వికాస కేంద్రంలో కేక్ కట్ చేసి థెరిస్సా దేశానికి చేసినసేవల్ని గుర్తుచేశారు.

కాప్రాయి చెరువు సమీపంలోని వివేకానంద విద్యా వికాస కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న

గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

తహసీల్దార్ విజయ

అబ్దుల్లాపూర్‌మెట్: గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ విజయ పేర్కొన్నారు. శనివారం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని శివ గార్డెన్‌లో వివిధ విభాగాల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లపైసమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జన ఉత్సవాలపై సమీక్షించారు. మండల పరిధిలోని తుర్కయాంజాల్‌లో గల మాసబ్ చెరువు, ఇనాంగూడలోని బైరాంన్‌ఖాన్ చెరువులలో వినాయక నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే వివిధ విభాగాల అధికారులు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. గణేష్ మండపాల నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని పోలీసులు సూచించారు. నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు అధికారులకు ప్రత్యేక బాధ్యతలను అప్పగించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో హయత్‌నగర్ వైస్ ఎంపీపీ సానెం కృష్ణాగౌడ్, ఇరిగేషన్ ఏఈ సూర్యప్రకాష్, ఆర్ఐ నవీద్, నగర పంచాయతీ మేనేజర్ కిరణ్‌కుమార్, ఆర్ఐ జగన్‌మోహన్, అబ్దుల్లాపూర్‌మెట్ విద్యుత్ ఏఈ సతీష్‌కుమార్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో బాలునాయక్, ఎస్ఐ కిరణ్, ఏఎస్ఐ సుందర్‌రావు, సర్పంచులు, వీఆర్‌వో, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

- **కలెక్టర్‌కు వినతి...**

సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందక్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న. ఈ సందర్భంగా పాఠశాలో నెలకొన్న సమస్యలను వివరించారు. 15 రోజుల్లో నిధులు కేటాయిస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. **- వనస్థలిపురం**

నగరంలో మరో నాలుగు వెల్‌నెస్ సెంటర్లు : ఎమ్మెల్సీ

వనస్థలిపురం: ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వైద్య సేవల్ని అందించేందుకు నగరంలో మరో నాలుగు వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్సీ జనార్థన్‌రెడ్డి తెలిపారు. శనివారం వనస్థలిపురంలోని వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించారు. రోగుల సమస్యలను అడిగి తెలుసుకొని, వెల్‌నెస్ సెంటర్ పని తీరును ఇన్‌చార్జ్ సతీష్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి మరిన్ని వసతుల్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు, జర్నలిస్టులకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నట్టు తెలిపారు.

వెల్‌నెస్ సెంటర్ల ద్వారా 20 లక్షల మంది వైద్య సేవల్ని అందుకుంటున్నట్లు తెలిపారు. పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్న కేషవరెడ్డి, జగన్‌మోహన్, గోవర్ధన్ యాదవ్, నక్క శ్రీనివాస్ యదవ్, ఉపాధ్యాయులు రవిందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన బైక్ ... ఇద్దరు యువకులకు గాయాలు

వనస్థలిపురం: ముందు వెళుతున్న కారును వెనుక నుంచి వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. నాగోల్‌కు చెందిన పీఎల్ఆర్ఎన్ మూర్తి బంజారహిల్స్‌లో చార్టెడ్ ఎకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. తన మారుతీ ఆల్టో కారులో ఏసీలో గ్యాస్ అయిపోవటంతో గ్యాస్ నింపించేందుకు తుర్కయంజాల్‌కు బయలు దేరాడు. స్పోర్ట్స్ బైక్‌పై వనస్థలిపురం, వైదేహీనగర్ కాలనీకి చెందిన మనోజ్ కుమార్, సాయినాథ్‌లు తుర్కయంజాల్‌కు వైపు వెళుతున్నారు. మూర్తి సాగర్ రహదారిపై ఉన్న సాగర్ కాంప్లెక్స్ కాలనీ సమీపానికి చేరుకోగానే బీఎన్‌రెడ్డినగర్ మీదుగా వెనుక నుంచి వేగంగా దూసుకు వచ్చిన బైక్ కారును బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో కారు రోడ్డు కిందకు దూసుకు వెళ్లింది. బైక్ పల్టీలు కొట్టడంతో మనోజ్‌కుమార్‌కు కుడికాలు విరిగింది. సాయినాథ్‌కు గాయాలయ్యాయి. ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

- **గణేశ్ నిమజ్జనం...**

వనస్థలిపురంలో గణేశ్‌ను నిమజ్జనం చేస్తున్న సోమ సతీశ్ కుమార్, మహ్మద్ షబ్బీర్

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

రాజేంద్రనగర్, షేక్‌పేట్ డివిజన్- 9985411067,
మెహిదీపట్నం, లంగర్‌హౌజ్, టోలిచౌకి, నానల్‌నగర్,
మురాద్‌నగర్- 9848310521, 9989889979,
కార్వాన్, గుడి మల్కాపూర్, విజయనగర్ కాలనీ,
అహ్మద్‌నగర్, ఆసిఫ్‌నగర్ - 9985404743,
88011 41414

విద్యార్థులకు భారతీయ నృత్యాల పరిచయం

కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ రవీందర్‌గౌడ్

నార్సింగ్: భారతీయ జానపద, సాంస్కృతిక నృత్యాలను విద్యార్థులకు పరిచయం చేసేందుకు గాను నార్సింగ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు ప్రత్యేక కార్యాక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులోభాగంగా విద్యార్థిని విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యాక్రమం ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి.

శాస్త్రవేత్తల ఆవశ్యకత ఎంతో అవసరం

జాతీయ సదస్సులో ఐఐటీ ప్రొఫెసర్ సుందర్

సదస్సులో పాల్గొన్న సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ఆంథోనమ్మ, ఇతర ప్రముఖులు

మెహిదీపట్నం: నేటి సమాజంలో శాస్త్రవేత్తల ఆవశ్యకత ఎంతో అవసరమని మద్రాస్ ఎస్ఎస్ఎన్ కాలేజ్ ఐఐటీ ప్రొఫెసర్ సుందర్ అన్నారు. మెహిదీపట్నంలోని సెయింట్ ఆన్స్ కళాశాల్లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అప్లికేషన్ ఆఫ్ మ్యాథమెటిక్స్ టువర్డ్స్ డాటా సైన్స్ అనే అంశం పై ఏర్పాటు చేసిన ఒక్కరోజు జాతీయ సదస్సు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు అనేక రంగాలతో పాటు సైన్స్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ అంథోనమ్మతో పాటు హాజరైన ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రవేత్తల ఆవశ్యకత పెరిగిందన్నారు. డేటా విశ్లేషన గణిత శాస్త్రపరంగా నిరూపాత్మక వివరణ చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. డాటా శాస్త్రవేత్తల ఆవశ్యకత పెరిగిందని వారు తెలిపారు. డాటా సైన్స్ స్పష్టమైన, క్లిష్టమైన డాటాను సులభతరం చేసి దానికి సంబంధించిన విజ్ఞానాన్ని అందించడమే వారి కర్తవ్యం అన్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యూకేషన్ టెక్నాలజీ అధికారి ఎమ్. ఎస్. అమినాహ్ సిరాజొద్దీన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికేట్‌లను అందజేశారు.

కార్వాన్ నియోజకవర్గ

జాగృతి కన్వీనర్‌గా బంగారి పుష్పలత

కార్వాన్: కార్వాన్ నియోజకవర్గ జాగృతి కన్వీనర్‌గా బంగారి పుష్పలత నియమితులైయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బంగారి పుష్పలత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించినటువంటి జాగృతి కన్వీనర్ బాధ్యతను శిరసావహిస్తూ జాగృతి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతానన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో జాగృతికి ఓ ప్రత్యేకమైన గుర్తింపు తీసుకొస్తానన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కవితను కలసి బంగారి పుష్పలత కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బంగారి పుష్పలతను కార్వాన్ నియోజకవర్గ జాగృతి నాయకులు, పలువురు అభినందించారు.

భారీ వర్షం..

- మణికొండలో నీట మునిగిన గుడిసెలు
- హకీంపేట్, నదీంకాలనీ, కులీకుతుబ్‌షానగర్, బాగ్దాద్ కాలనీలు జలమయం
- ఇళ్లల్లోకి మూడు అడుగుల వరదనీరు
- పొంగుతున్న చెరువులు

నీట మునిగిన కార్మికుల గుడిసెలు

మెహిదీపట్నం జోన్ బృందం: శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా జనం అతలాకుతలం అయ్యారు. మణికొండ ఎల్లమ్మ చెరువు, ఖాజాగూడ పెద్దచెరువు పూర్తిగా నిండి వరద నీటి కాల్వలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. వరదనీరు బారీగా రావడంతో మణికొండలోని చిత్రపూరి కాలనీ అపార్ట్‌మెంట్‌ల నిర్మాణం కోసం పనిచేస్తున భవన నిర్మాణ కార్మికుల షెడ్లే, గుడిసెలు పూర్తిగా నీట మునిగాయి. దాదాపు వంద గుడిసెలు పూర్తిగా నీట మునిగిపోవడంతో కార్మికులంతా నిరాశ్రయులైనారు. రెండు రోజులుగా వర్షాలు పడుతుండడంతో కొంత మంది గుడిసెలు ఖాళీ చేసి నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లోకి వెళ్లిపోగా, రాత్రి వర్షానికి మిగతా జనం కూడ పరుగులు పెట్టారు. అందినంతవరకు సామాగ్రిని తీసుకుపోగా, మిగతా చాలా మంది తమ నిత్యావసర వస్తువులు, ఇతర సామాగ్రిని అలాగే వదిలి వేయడంతో అవన్ని నీటిలో మునిగిపోయాయి. ఆస్తి నష్టం మాత్రం కార్మికులకు మిగిలింది. కార్మికకులందరికి అపార్ట్‌మెంట్‌లో ఆశ్రయం బిల్డర్ కల్పించారు. చెరువుల నుంచి భారీ వరద వస్తుండడంతో దిగువన ఉన్న బుల్కాపూర్ నలా, పెందెన్ వాగులు కూడ ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. పంచవటి కాలనీలో పందెన్‌వాగు నుంచి నీరు పొంగుతూ రోడ్లను ముంచెత్తుతున్నాయి. కొన్ని ఇళ్లను ముంచెత్తాయి. అయితే ఈ పందెన్‌వాగు ఇటు మణికొండ గ్రామ పంచాయతీ, అటు పక్క గచ్చిబౌలి జిహెచ్‌ఎంసి లిమిట్స్ కావడంతో మణికొండ సర్పంచ్ నరేందర్‌రెడ్డితోపాటు గచ్చిబౌలి కార్పొరేటర్ సాయిబాబ, శేరిలింగంపల్లి డీఎంసీ మమతలు పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. పందెన్‌వాగు నిర్మాణంకు 95లక్షల నిధులు మంజూరు అయినాయని ఐదు అడుగుల వెడల్పుతో ఈ నాలాను నిర్మిస్తామని జిహెచ్‌ఎంసి బృందం తెలిపింది.

కార్వాన్ నియోజకవర్గంలోని నానాల్‌నగర్, టోలిచౌకి, గోల్కొండ డివిజన్‌లలోని దాదాపు పది కాలనీలు, బస్తీలు నీటమునిగాయి. మూడు అడుగుల మేరా వరదనీరు చేరడంతో ఆ ప్రాంతాల ప్రజలు నిరాశ్రయులైయ్యారు. శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ వరదనీటితో ముంచెత్తాయి. హకీంపేట్, నదీంకాలనీ, కులీకుతుబ్‌నగర్, బాగ్దాద్‌కాలనీ, విరాసత్‌నగర్, కాలా బంగ్లా, హకీంపేట్ కమ్యూనిటీహాల్ ఆయా ప్రాంతాల్లో పల్లపు ప్రాంతాలు నుంచి పెద్దఎత్తున వరద నీరు చేరడంతో బస్తీలన్నీ జలమయం అయ్యాయి. ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొంది. ఇంట్లో వస్తువులన్నీ తడిచి ముద్దవ్వడమే కాక కొట్టుకుపోయాయి. సాధారణ, మధ్యతరగతి ప్రజలు నివశించే ఈ బస్తీల్లో వరదముప్పు రావడంతో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. విషయం తెలుసుకున్న కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్, మజ్లీస్ పార్టీకి చెందిన కార్యకర్తలతో ముంపుకు గురైన ప్రాంతాలను శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారు జాము వరకు ఆయా ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజలకు సహాయం అందించారు. ప్రత్యేకంగా వారికి ఆహార పదార్థాలను మజ్లీస్‌పార్టీ తరుపున అందజేశారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలిపారు.

నీటమునిగిన ఇళ్లు...

కురుస్తున్న వర్షాలకు పది ప్రాంతాల్లో నాలుగువందల ఇళ్లను వరదనీరు ముంచెత్తింది. దీంతో వారంతా నిరాశ్రయులైయ్యారు. ప్రభుత్వం తక్షణమే వీరందరికి పునరావాసం కల్పించాలని ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతీ సారి వర్షాలు కురిసినప్పుడల్లా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం కావడానికి సరైన వరద నీరు వెళ్లేందుకు నాలాలు లేక ఇబ్బందులు ఎదురౌతున్నాయని, బస్తీలు, కాలనీల్లో వరదనీరు ముంచెత్తడంతో ప్రతీ ఏటా వర్షాకాలంలో ఆయా ప్రాంతాల ప్రజలు నరకం అనుభవిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి వెంటనే వరదముప్పు రాకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

కొట్టుకుపోయిన ఆటో, ద్విచక్ర వాహనం

శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి బంజారాహిల్స్, లోటస్‌పండా నుంచి పెద్దఎత్తున వస్తున్న వరదనీరు క్రింది ఉన్న హకీంపేట్ లోతట్టు ప్రాంతాన్ని పూర్తిగా ముంచెత్తింది. పలు ఇళ్లల్లోకి వరదనీరు చేరడమే కాక వరదనీటిలో ఓ ఆటో, ద్విచక్ర వాహనం కొట్టుకుపోయింది. హకీంపేట్ కమ్యూనిటీహాల్ వెనుక భాగంలో వచ్చిన వరద ఉదృతికి ఓ ఆటో, ద్విచక్ర వాహనం కొట్టుకుపోయింది.

పర్యటించిన జోనల్ కమిషనర్, ఎమ్మెల్యే

వరద నీటి ముంపుకుగురైన ప్రాంతాలను శనివారం ఉదయం జీహెచ్‌ఎంసీ సెంట్రల్‌జోన్ కమిషనర్ సీ.ఎన్.రఘు ప్రసాద్ క్రింది స్థాయి అధికారులతో కలసి లోతట్టు ప్రాంతాలైన హకీంపేట్, నదీంకాలనీ, కాలా బంగ్లా, కులీకుతుబ్‌షానగర్, విరాసత్‌నగర్, బాగ్దాద్ కాలనీతో పాటు ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. వరదనీరు వెళ్లలేకపోవడం వల్లనే బస్తీలు నీట మునిగాయని, ఇలాంటి పరిస్థితి లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ రఘు ప్రసాద్ క్రింది స్థాయి అధికారులను ఆదేశించారు. ప్రతీఏటా వర్షాకాలం వచ్చినప్పుడల్లా ఇలాంటి పరిస్థితి నెలకొంటుందని జోనల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే కౌసర్ మొయునుద్దీన్ తెలిపారు. లోటస్‌పాండ్ నుంచి హకీంపేట్ బకాసారోడ్డు వరకు బాక్సుటైప్ డ్రైన్‌ను నిర్మిస్తే వరదనీటి ముప్పు ఉండదని జోనల్ కమిషనర్ దృష్టికి తెచ్చారు.

నదీంకాలనీలో వరదనీటిలో మునిగిన కారు

కొట్టుకు పోయిన అల్లాపూర్ రోడ్డు

పందెన్‌వాగును పరిశీలిస్తున్న డీఎంసీ మమత, కార్పొరేటర్ సాయిబాబ, సర్పంచ్ నరేందర్‌రెడ్డి, వరదనీరు చేరిన ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌసర్ మొయునుద్దీన్, జోనల్ కమిషనర్ సీ.ఎన్.రఘుప్రసాద్

కార్వాన్ బాంజావాడీలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మణికొండ ఎల్లమ్మ చెరువులో మొదటి నిమజ్జనం కోసం తన వినాయకుడిని తీసుకువచ్చిన చిన్నారి

వాడవాడలా కొలువుదీరిన గణనాథులు

నార్సింగ్‌లోని శ్రీ లక్ష్మమ్మ ఆలయం వద్ద నెలకొల్పిన మట్టి వినాయకుడు, మంచిరేవులలో ఏకదంతుడి వద్ద ప్రత్యేక పూజలలో సర్పంచ్ మేకల ప్రవీణ్‌యాదవ్ ఇతర నాయకులు, పుప్పాల్‌గూడ దుర్గానగర్ కాలనీలో గణపతి పూజలో భక్తులు

మెహిదీపట్నం జోన్ బృందం: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో ఈ వేడుకలను నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా శనివారం కనులపండువగా పూజలు నిర్వహించారు. రాజేంద్రనగర్ మండలంలోని గండిపేట, నార్సింగ్, కోకాపేట, ఖానాపూర్, నెక్నాంపురా, మణికొండ, పుప్పాల్‌గూడ, హైదర్షాకోట్, బండ్లగూడ ప్రాంతాలలో నెలకొల్పిన మండపాలలలో ప్రత్యేక పూజలు జరుపుతున్నారు. బస్తీ, కాలనీ సంఘాలతో పాటు పలు కుల, యువజన, క్రీడా సంఘాల వారు కూడ ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి రకరకాల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఇక పలు గ్రామాలోని మండపాల వద్ద ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి పూజలు నిర్వహించారు. భక్తులతో, ఈ మండపాలు కళకళలాడాయి. ఇక ఈ సందర్భంగా మండపాల వద్ద ప్రత్యేక భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పలు మండపాల వద్ద ప్రజాప్రతినిదులు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక ఈ మండపాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. శనివారం నాడు మధ్యాహ్నం మణికొండ పోచమ్మ కాలనీలో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద వార్డు సభ్యురాలు సముద్రాల వాణిరమేష్ అన్నదాన కార్యక్రమం చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ తలారి మల్లేష్, సర్పంచ్ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కె.రామకృష్ణారెడ్డి, ఎం. రాఘవరెడ్డి, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుద్దొలు శ్రీరాములు తదితరులు హాజరైనారు.

లంగర్‌హౌజ్‌లో...

గణేష్ ఉత్సవాలు వాడవాడల ఘనంగా జరుగుతున్నాయి. మండపాల్లో నెలకొల్పిన గణనాధులు పూజలు అందుకుంటున్నాయి. శుక్రవారం వినాయక చవితి పండగను పురస్కరించుకొని లంగర్‌హౌజ్, మెహిదీపట్నం, నానాల్‌నగర్, రేతిభౌలి, మొఘల్‌కానాలా, బాపూఘాట్, డిఫెన్స్ కాలనీ, ఫెన్షన్‌పురా, లంగర్‌హౌజ్ మార్కెట్ ఆయా ప్రాంతాల్లోని మండపాల్లో నెలకొల్పిన గణనాథులకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. 11 రోజులు పాటు పూజలు జరిపేందుకు మండప నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. లంగర్‌హౌజ్ అంబేద్కర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం శుక్రవారం రాత్రి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. అర్ధరాత్రి వరకు ఆయా ప్రాంతాల్లో గణనాధులకు పూజలు జరిపారు. ఈ సందర్భంగా భక్తులు తమ తమ మండపాల వద్ద ప్రత్యేకంగా రంగు, రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఏవీధి చూసినా భక్తి పారవశ్యంతో నిండిపోయాయి. వినాయకుడి భక్తి పాటలతో ప్రాంతాలు అన్నీ దద్దరిల్లాయి. మండపాల వద్ద పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

మండపాల వద్ద పోలీస్ బందోబస్తు

ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని గోల్కొండ, లంగర్‌హౌజ్, హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిల్లో ఉన్న గణేష్ మండపాల వద్ద ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రతీ మండపం వద్ద పాయింట్ బుక్‌లను ఏర్పాటు చేసి పోలీస్ విధి నిర్వహణతో పాటు అక్కడ జరిగే కార్యక్రమాలపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. భక్తి కార్యక్రమాలు తప్ప ఇతర ఎలాంటి కార్యక్రమాలు మండపాల వద్ద జరపరాదని ఆసిఫ్‌నగర్ ఏసీపీ గౌస్ మొయినుద్దీన్ తెలిపారు.

రాంసింగ్‌పురా గణేష్‌ఘాట్ దేవాలయంలో

కార్వాన్ రాంసింగ్‌పురా గణేష్‌ఘాట్ దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ బంగారి ప్రకాష్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలను ప్రతీ ఒక్కరు వాడవాడల ఘనంగా నిర్వహించుకోవాలని కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సురేందర్‌సింగ్, రాజేందర్ సింగ్, విజయేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జాగృతి ఆధ్వర్యంలో...

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద నిజామాబాద్ ఎంపీ కవిత పండగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ జాగృతి కన్వీనర్ బంగారు పుష్పలత, వార్డు కమిటీ సభ్యులు తూముకుంట లహరి, పద్మ, మంజుల, జాగృతి నాయకులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



కార్వాన్ రాంసింగ్‌పురా గణేష్‌ఘాట్ దేవాలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ ప్రకాష్

మార్కాండేయ భవన్‌లో గణనాధునికి పూజలు నిర్వహిస్తున్న పద్మశాలి ప్రతినిధులు

మణికొండ పోచమ్మ కాలయంలో ప్రత్యేక పూజలలో వార్డు సభ్యురాలు సముద్రాల వాణి రమేష్

పూలమార్కెట్‌లో దుర్గంధం

తొలగించని చెత్తాచెదారం

పూలమార్కెట్‌లో కుళ్లిపోయిన చెత్తాచెదారం

మెహిదీపట్నం: గుడిమల్కాపూర్ ఇంద్రారెడ్డి పూలమార్కెట్‌లో దుర్గంధం నెలకొంది. వినాయకచవితి పండగను పురష్కరించుకొని మార్కెట్‌లో ఎక్కడ పడితే అక్కడే చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో దుర్గంధ భరితమైన వాసన వెదజల్లుతుంది. ఎక్కడికక్కడ కుళ్లిపోయిన పూలతోపాటు, ఆకులు, అలములతో నిండిపోవడంతో అవి కుళ్లిపోయి దుర్గంధ భరితమైన వాసన వస్తోంది. దీంతో మార్కెట్‌లో వ్యాపారులు, అక్కడికి వచ్చిన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ శాఖ అధికారులు చెత్తాచెదారాన్ని తొలగించేందుకు ప్రత్యేకంగా కాంట్రాక్టర్ల అప్పగించారు. అయినా చెత్తను తొలగించకపోవడంతో వాసన భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని చెత్తాచెదారాన్ని తొలగించాలని కోరుతున్నారు. కురుస్తున్న వర్షాలతో పరిస్థితి మరింత దుర్భరంగా మారిందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎల్ఈడీ దీపాలతో విద్యుత్ ఆదా

ఎల్ఈడీ విద్యుత్ దీపాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రకాష్

కార్వాన్: ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఎంతగానో ఆదాయం అవుతుందని కార్పొరేటర్ ప్రకాష్ అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ డివిజన్‌లోని ఆర్యసమాజ్ ప్రాంతంలో ఎల్ఈడీ వీధి దీపాల రిప్లేస్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురాతన వీధి దీపాలను తొలగించి, నూతన ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వార్డు కమిటీ సభ్యులు జూపల్లి భాస్కర్, అరుణ్‌కుమార్, సత్యనారాయణగౌడ్, అడికె మల్లిఖార్జున్, లహరి, పద్మ, మంజుల, మహేందర్, దీపక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలగాలి

హైదరాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రశాంతి

మెహిదీపట్నం: నేత్రదానంపై ప్రతీ ఒక్కరికి అవగాహన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని హైదరాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్. ప్రశాంతి అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆమె చేతులు మీదుగా శనివారం పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాక ఆమె నేత్రాలను దానం చేశారు. హైదరాబాద్ జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్, సరోజిని ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ నిమిషం ఒక శిశువు కంటి చూపు కోల్పోతున్నాడని ఆమె అన్నారు. అనేక మంది నేత్రదానం కోసం ఎదురుచూస్తున్నారని ప్రతి ఒక్కరు నేత్రదానంపై అవగాహన కల్పించుకొని వారి మరణాంతరం నేత్రాలను దానం చేయాలని ఆమె కోరారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
శ్రీనివాస రావు : 9985921368

శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టీ సభ్యుల నియామకం

ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టీ సభ్యులను నియమిస్తూ శనివారం దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ట్రస్టీ సభ్యులుగా కే.సత్యనారాయణ గుప్తా, పి.జ్ఞానేశ్వర్, గొల్ల పద్మ, నారా జనార్దన్, వుట్ల యాదగిరిలను నియమించారు. ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఆలయ పూజారి జి.సురేష్ శర్మను నియమిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. కాగా వీరిలో ఒకరిని సోమవారం ఆలయంలో నిర్వహించే సమావేశంలో చైర్మన్‌గా ఎన్నుకుంటారు.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
మల్కాజిగిరి 7801004123 అల్వాల్ 9391147510
నేరేడ్‌మెట్ 9989548837 మౌలాలి 9177377393
గౌతంనగర్ 8885550588 యాప్రాల్ 9391175116

భారీ వర్షం .. జనం అతలాకుతలం

● నీటమునిగిన ఎన్ఎండీసీ, షిర్డీనగర్ కాలనీలు ● సహాయక చర్యల్లో జీహెచ్ఎంసీ అధికారులు

● సత్తిరెడ్డినగర్, పీవీఎన్ కాలనీల్లో ఇళ్లలోకి చేరిన బురదనీరు

ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లోని ప్రధాన నాలా పొంగి రహదారిపైకి చేరడంతో ఆ రెండు కలిసిపోయిన దృశ్యం, ఎన్ఎండీసీ కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో బకెట్‌తో తోడుతున్న యువకుడు, పిల్లల్ని స్కూలుకు పంపేందుకు ప్రవాహ నీటి నుంచి వెళుతున్న తండ్రి

మల్కాజిగిరి: శుక్రవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి మల్కాజిగిరిలోని పలు లోతట్టుప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. పలు ఇళ్లలోకి వరదనీరు చేరడంతో రాత్రిళ్లు స్థానికులు జాగా రం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యమైన వస్తువులు, పప్పు దినుసులు వగైరాలను నీటిలో నానకుండా ఉండేందుకు వాటిని పైకి తరలించుకున్నారు. రాత్రంతా జాగరణ చేసిన ప్రజలు తమ ఇళ్లలోకి చేరుతున్న వరదనీటిని బకెట్లతో ఎత్తిపోశారు. జిహెచ్ఎంసీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శించారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఎన్ఎండీసీ కాలనీ, షిర్డీనగర్, ప్రేంవిజయనగర్ కాలనీ, సత్తిరెడ్డి కాలనీల్లో వరదనీరు చేరి స్థానికులకు కంటికి కునుకు లేకుండా చేసింది. రాత్రంతా వరదనీటిని తోడుకుంటే ఉన్నామని ప్రతిసారీ ఈ సమస్యను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. బండచెరువు నిండి ఎగువనీరు కాలనీలకు వరదలుగా వచ్చిపడ్డాయి. చెరువులోని నీటి ఉధృతికి రసాయనాలతో కూడిన నురుగు కాలనీలకు వ్యాపించింది. కాగా శనివారం తెల్లవారుజాము నుంచి కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు వారి సిబ్బందితోపాటు జీహెచ్ఎంసీ అధికారులుసిబ్బంది, బీజేపీ నాయకుడు బాబూసింగ్ తన అనుచరులతో కలిసి వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఎంటమాలజీ విభాగం ఆద్వర్యంలో మలేరియా మందులను చల్లించారు. ఈఈ అనిల్‌రాజ్ బృందం తెల్లవారుజామునుంచి ముంపు ప్రాంతాల్లో సహయక చర్యలను పర్యవేక్షించారు.

సత్తిరెడ్డి కాలనీలో వరదనీటితో నిండిపోయిన సెల్లార్

ఇది రహదారే షిర్డీనగర్‌లో ఓ గల్లీ, పీవీఎన్ కాలనీలో బురదమయమైన రోడ్డు, ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు తదితరులు

'లైట్ల కోసం చెట్లను కొట్టివేయడం దారుణం'

చెట్లను కొట్టేస్తున్న మండప నిర్వాహకులు

అల్వాల్: గణేశ్ మండపాలకు లైటింగ్ ఏర్పాటు చేయడానికి కొంత మంది నిర్వాహకులు పచ్చనిచెట్లను నరికి వేస్తున్నారని గ్రేటర్ లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ వర్మ అన్నారు. ఓల్డ్ అల్వాల్ పోచమ్మ గుడి తదితర ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు కోసం పెద్దపెద్ద వృక్షాలను నరికి వేస్తున్నారని, అలాంటి వారిపై జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణాన్ని కాపాడటానికి మట్టి వినాయకులను పూజించాలని ప్రచారం చేస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడే చెట్లను కొంత మంది నరికివేయడం సరైనపద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

అల్వాల్‌లో ముగిసిన ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్

విద్యార్థులకు బహుమతులను ఇస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్

అల్వాల్: స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) టోర్నమెంట్‌లో వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో అల్వాల్, మల్కాజిగిరి ప్రాంతాలకు చెందిన 32 పాఠశాల విద్యార్థులు ఖోఖో, వాలీ బాల్, కబడ్డీ వంటి క్రీడల్లో పాల్గొని విద్యార్థులు దాగి ఉన్న క్రీడాసక్తిని వెలికితీయడానికి ప్రతియేటా ఎస్‌జీఎఫ్ ఈ ఆటల పోటీలను నిర్వహిస్తుంది. విజేతలను జిల్లాస్థాయి ఆటల పోటీలకు ఎంపిక చేస్తారు.ఈ కార్యక్రమానికి అల్వాల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్‌జీఎఫ్ ఇన్‌చార్జి డి.ప్రభాకర్, సుప్రీయారెడ్డి, నాగరాజుగౌడ్, రమేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలి: బీజేపీ

నేరేడ్‌మెట్: రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సంగా అధికారికంగా నిర్వహించేలా ప్రకటించాలని మల్కాజిగిరి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎస్ శ్రీనివాస్ ముదిరాజ్ నాయకత్వంలో బీజేపీ నాయకులు తహసీల్దారు ఎండి అశ్ఫాక్ అహ్మద్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు సెప్టెంబరు 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవం కావాలని చెప్పినారన్నారు. అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడంలేదని ఆయన విమర్శించారు.

నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి సెప్టెంబరు 17న 1948లో లభించిందని శ్రీనివాస్ ముదిరాజ్ చెప్పారు. ఇదే తరహాలో విముక్తి పొందిన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని ప్రాంతాల్లో ఆ రాష్ట్ర ప్రభుత్వాలు విమోచన దినోత్సవాలను నిర్వహిస్తున్నందున తెలంగాణాలో నిర్వహించాలని ఆయన కోరారు. ఆనాటి తెలంగాణ అమర వీరుల చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎక్స్ సర్వీస్‌మెన్ సెల్ కోకన్వీనర్ గోపు రమణారెడ్డి, రాష్ట్ర, జిల్లా, స్థానిక బీజేపీ నాయకులు ఆర్‌కే శ్రీనివాస్, డివెన్ వెంకటేష్, ఆనంద్, భానుప్రకాష్, వెంకటేష్, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి, రవియాదవ్, జనార్దన్‌ఠాకూర్, ధనరాజ్, శివప్రకాష్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్వాల్‌లో స్వర్గధాంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న శివుని విగ్రహం

108 అడుగుల శివుడి విగ్రహం ప్రారంభం

అల్వాల్: అల్వాల్‌లోని స్వర్గధాం శ్మశాన వాటిక పరిసర ప్రాంతాల్లో 108 అడుగుల ఎత్తు గల శివుడి విగ్రహాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు స్వర్గధాం నిర్వాహకుడు రజ్వత్‌సింగ్ గులాటి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్మశాన వాటికలో ఇంత ఎత్తైన శివుని విగ్రహం భారతదేశంలోనే ఎక్కడ లేదని ఆయన పేర్కొన్నారు. శ్మశాన వాటికలో శివుడు ఉంటాడనే ఉద్దేశంతోనే దాతల సహకారంతో రూ.60 లక్షల వ్యయంతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. నిర్మాణానికి రెండున్నర సంవత్సరాలు పట్టిందని రజ్వత్‌సింగ్ గులాటి వివరించారు.

స్వచ్ఛ మల్లికార్జున్‌నగర్ కోసం కృషి చేద్దాం!

పోస్టర్ విడుదల చేస్తున్న మల్లికార్జున్‌నగర్ కాలనీ నాయకులు

గౌతంనగర్: డివిజన్ పరిధి మల్లికార్జున్‌నగర్ కాలనీలో తడి, పొడి చెత్త వేరు చేద్దామంటూ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమం శనివారం కాలనీ సంక్షేమ భవనం జరిగింది. తడి, పొడి చెత్త వేరు చేయాలని జీహెచ్ఎంసీ పోస్టర్లను ముద్రించింది. ఈ పోస్టర్లను కాలనీలో ప్రధానవీధుల్లో గోడలకు అంటించారు. ఈ సందర్భంగా కాలనీ నాయకులు మాట్లాడుతూ... కాలనీ వాసులందరు తడి పొడి వేరు చేయాలని రోడ్లపై వీదుల్లో చెత్త వేయకూడదని విజ్ఞప్తి చేశారు. అందరం కలిసి స్వచ్ఛ మల్లికార్జున్‌నగర్ సాధనకై కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, వాసంసెట్టి శ్రీనివాస్, అచ్చుతరావు, గోపాల్‌రెడ్డి పాండు వీరేశం, రామారావు, రాంచందర్ తదితరులు ఉన్నారు.

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-39, వంకాయ-28, బెండకాయ-15, పచ్చిమిర్చి-23, కాకరకాయ- 18, బీరకాయ-18, క్యాబేజి-13, బీన్స్-38, క్యారెట్-39, కాలీఫ్లవర్-18, దొండకాయ-26, చిక్కుడు-41, గోకరకాయ-23, బీట్‌రూట్-25, కాప్సికం-25, ఆలుగడ్డ-14, కీర-13, దోసకాయ-13, సొరకాయ-13, పొట్లకాయ-13, కందగడ్డ-21, అరటి-10, చామగడ్డ-25, ముల్లంగి-9.

వైభవంగా వినాయకచవితి వేడుకలు



మల్కాజిగిరి గాంధీపార్కులో అమ్మ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడు

మారుతీనగర్‌లోని ఆదిత్య సదన్ అపార్టుమెంట్‌లో వెంకటేశ్వర స్వామి రూపంలో..

దీన్‌దయాళ్‌నగర్‌లో పూజలో పాల్గొన్న డీసీపీ ఉమామహేశ్వర్‌శర్మ, కుషాయిగూడ ఏసీపీ

శివసాయినగర్‌లో ఆకులు, పండ్లతో అలంకరించి మట్టి గణపతి

రామంజనేయనగర్‌లో పూజలందుకుంటున్న గణనాథుడు

- వాడవాడలా వెలసిన వివిధ రకాల గణేశులు
- మట్టి గణనాథులకు అధిక ప్రాధాన్యం

మల్కాజిగిరి: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు కాలనీలు, వివిధ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలోనూ చవితి వేడుకలు అంగరంగ వైభవంగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. వినాయక చవితిని పురస్కరించుకుని వీధివీధిన గణేశులను నెలకొల్పి పూజలు నిర్వహించారు. అనేక ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

ఆకట్టుకుంటున్న భారీ గణేశుడు

మల్కాజిగిరిలోని గాంధీపార్కులో అమ్మ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వాహకుడు ముద్దాపురం చెన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాడు. ఈ సంవత్సరం తలపాగా (పగిడీ) వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 18 అడుగుల భారీ వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు.

మారుతీనగర్‌లోని ఆదిత్యసదన్ అపార్టుమెంట్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి రూపంలో ఉన్న వినాయకుడిని ప్రతిష్ఠించారు. పలు ప్రాంతాల్లోనూ అపార్టుమెంట్లలోనూ వినాయకులను ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు.

నేరేడ్‌మెట్‌లో..

నేరేడ్‌మెట్, వినాయకనగర్ డివిజన్‌లలో చవితి పర్వదిన్నాన్ని భక్తులు ఘనంగా జరుపుకొన్నారు. ఉదయాన్నే ఈ డివిజన్లలోని వినాయక దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఇళ్లల్లోకి తెచ్చుకొన్న వారు ఉదయాన్నే సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి వినాయకవ్రత కథను చదివి వినిపించారు. నేరేడ్‌మెట్, వినాయకనగర్ కార్పొరేటర్ కె శ్రీదేవి, బద్దం పుష్పలతారెడ్డి వినాయకుడి పూజలలో పాల్గొన్నారు. డివిజన్ ప్రజలకు చవితి శుభాకాంక్షలు తెలిపారు.

కొలువుదీరిన గణనాథులు

అల్వాల్: జై బోలో గణేష్ మహరాజ్ కీ జై అనే నినాదంతో అల్వాల్ ప్రాంతాలలోని వీధులన్నీ మార్మోగాయి. కాలనీలు, బస్తీలలో మండపాలలో కొలువుదీరిన గణనాథులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అల్వాల్, మచ్చబొల్లారం, టెంపుల్‌అల్వాల్, గోల్నాక అల్వాల్, ఓల్డ్ అల్వాల్, హెచ్ఎంటీకాలనీ, మంజీరా కాలనీ, భూపతిరావునగర్ తదితర ప్రాంతాలలో నెలకొల్పిన గణనాథులకు రాజకీయ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అల్వాల్‌లో కొలువుదీరిన గణనాథుడు

గౌతంనగర్‌లో..

చవతి ఉండ్రాల పండుగను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. నవరాత్రులు పూజలందుకునేందుకు గణనాథుడు సిద్ధమయ్యాడు. చిన్నా, పెద్ద అంతా గణపయ్యను ప్రతీ ఇంట నిలుపుకుని నిష్టతో పూజలు నిర్వహించారు. తమకు తమ కుటింబికులకు విఘ్నాలు తొలిగిపోయి అందరూ సుఖసంతోషాలతో ఉండే విధంగా దీవించాలని కోరుకున్నారు. వినాయకుడికి ఇష్టమైన పిండి వంటకాలు చేసి నైవేధ్యంగా సమర్పించారు. వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణపతి మండపాలను ఆకర్షణీయంగా అలంకరించారు. నవరాత్రుకు సంబంధించిన కార్యక్రమం సిద్ధం చేశారు. ప్రజల్లో ప్రకృతి పర్యావరణ బాధ్యత ఈ సంవత్సరం మరింత ఎక్కువగా కనిపిస్తున్నది. గత వారం రోజులుగా తెలంగాణ ప్రభుత్వం, సామాజిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశాయి. గణేశ్ ఉత్సవాలకు ఎటువంటి ఆటంకాలు ఏర్పడకుండా నిబంధనల మేరకు వేడుకల నిర్వహణకు పోలీసులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిమజ్జనం కోసం కౌకూర్‌లో చెరువులను అల్వాల్ డిప్యూటీ కమిషనర్ నళిని పద్మావతి శనివారం సందర్శించారు. రోడ్లపై గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ డీఈ ప్రసాద్, ఏఈ విజయేందర్‌రెడ్డి, బీజేపీ నాయకుడు మల్లికార్జున్, సన్ని, హరిబాబు, అజయ్, సునీత, పోచమ్మ పాల్గొన్నారు. - అల్వాల్

చెత్తలారీల్లో గణేశులను తరలించడం హేయమైన చర్య

అల్వాల్: చెత్త తరలించే లారీలో మట్టి వినాయకులను తరలించడం దారుణమని బీజేపీ ఆధ్వర్యంలో అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా శనివారం నిర్వహించారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా గణేశులను చెత్త లారీల్లో తీసుకువచ్చి ప్రజలకు పంపిణీ చేయడం ఎంత వరకు సబమని మేడ్చల్ జిల్లా బీజేపీ కోశాధికారి రావిపల్లి రాజసింహారెడ్డి ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ అధికారులు భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా

ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
నరేష్ : 9985908909

బతుకమ్మ ఆటతో డీఆర్‌డీఓ ఉద్యోగుల నిరసన

కీసరరూరల్: ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని కోరుతూ 11 రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(డీఆర్‌డీఏ) ఉద్యోగులు శనివారం కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ ఆట ఆడి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ డీపీఎం సురేఖ, సెర్ప్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షురాలు విజయ, జిల్లా ప్రధాన కార్యదర్శి సరిత, సంధ్య, జయలక్ష్మి, శ్రీలత, సాయిలక్ష్మి, సుధాకర్, ఝాన్సీ, పద్మ, అన్నపూర్ణ, హఫీజ్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు యువతుల ఆత్మహత్య

చదువుకున్నా ఉద్యోగం రాకపోవడంతో తల్లిదండ్రులకు భారమని భావించిన బృందావన్‌కాలనీకి చెందిన యువతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మరో ఘటనలో అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెందిన మరో యువతి ఆత్మహత్యకు పాల్పడింది.

నేరేడ్‌మెట్: బృందావనకాలనీలో నివాసముండే కొమరయ్య కుమార్తె అనూష(23) ఉద్యోగం రాకపోవడంతో ఇంటి దగ్గర ఉంటుంది. కూలి పనులు చేసుకుని బతుకుతున్న కొమరయ్య కుటుంబం అమ్మాయి పెళ్లి ఎలా చేయాలని బాధ పడుతుండేవాడు. విషయం గమనించిన అనూష జీవితం మీద విరక్తితో ఇంటో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని గురువారం చనిపోయింది. విషయం తెలుసుకొన్న తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇవ్వగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని తల్లిదండ్రులకు శుక్రవారం అప్పగించారు.

మరో ఘటనలో...

ప్రకాశం జిల్లా శింగరాయకొండకు చెందిన కృష్ణ మేస్త్రీ పని చేసుకొంటూ సమతానగర్‌లో నివాసముంటున్నాడు. కొంతకాలంగా కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురయ్యారు. కృష్ణ కూతురు స్రవంతి(23) తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుకొన్న తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనస్థలానికి చెరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నాగరాజు తెలిపారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

కీసరరూరల్: కాంట్రిబ్యూషన్ పింఛన్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్నే అమలు చేయాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా తెలంగాణ కాంట్రిబ్యూషన్ పింఛన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్ ఈఏ) అధ్యక్ష, కార్యదర్శులు మల్లిఖార్జున్, రవూఫ్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లోని బీ బ్లాక్‌లోని టీఎన్జీవోస్ కార్యాలయంలో ఖిలాఫత్ వివస్ గోడపత్రికను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబర్ ఒకటిన తలపెట్టిన సామూహిక సెలవుకు మద్దతుగా 30, 31 రోజుల్లో ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ ఒకటిన అన్ని జిల్లా కేంద్రాల్లో, డివిజన్ కేంద్రాల్లో, నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ ఒక్క రోజు సెలవు పెట్టి నిరసన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించనున్న ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విధానం వలన సెప్టెంబర్ 4, 2014 అనంతరం ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారి ఉద్యోగ మూలవేతనం, కరువు భత్యం నుంచి పది శాతం తీసి అందుకు సమానమైన డబ్బు ప్రభుత్వ వాటాగా ఉద్యోగి అకౌంట్లో జమ చేస్తారని తెలిపారు. ఈ మొత్తాన్ని ఉద్యోగి పదవీవిరమణ అనంతరం తిరిగి పొందవచ్చన్నారు. అనంతరం ఉద్యోగికి ఎటువంటి పింఛన్ ఉండదని, ఉద్యోగి విధినిర్వహణ కాలంలో మరణించినా వారి కుటుంబానికి ఎటువంటి పింఛన్ లభించదని తెలిపారు. ఉద్యోగి పదవీవిరమణ నాటికి కచ్చితమైన డబ్బు లభిస్తుందన్న నమ్మకం లేదన్నారు. నూతన పింఛన్ విధానాన్ని తొలగించి, పాత విధానాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

భారీ వర్షానికి కాలనీలు జలమయం

కీసరరూరల్: జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. భారీ వర్షాలతో జనజీవనం స్థంభించింది. జిల్లా వ్యాప్తంగా దాదాపు నాలుగు గంటల పాటు ఎడతెరిపిలేకుండా వర్షం రావడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది. జిల్లాలోని మేడ్చల్, ఘట్‌కేసర్, కుషాయిగూడ, కాప్రా పాం్రతాల్లో మోకాళ్లలోతు నీరు చేరడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. జిల్లాలో 6 సెంటీమీటర్లకు పైగా వర్షం పాతం నమోదైంది.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

రామంతాపూర్: పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హబ్సిగూడ యాక్సెస్‌బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. హబ్సిగూడ జై సంతోషినగర్‌కాలనీలో శుభ్ ఆరంభ్ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. సామాజిక బాధ్యతలో భాగంగా బ్యాంకు ద్వారా శుభ్ ఆరంభ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, కార్యక్రమంలో భాగంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

వాన తెచ్చిన హైరానా

- కాలనీలు, బస్తీలు జలమయం
- భారీ వర్షానికి ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు

శ్రీ బేకరి జంక్షన్ వద్ద వరద నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి

అల్వాల్/యాప్రాల్: శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అల్వాల్‌లోని కొత్తచెరువు, చినరాయుని చెరువు, మోత్కులకుంట చెరువు పూర్తిగా నిండాయి. హకీంపేట్ ఎయిర్‌బేస్, శామీర్‌పేట్ ఎగువ ప్రాంతాల్లో 10 సెం.మీ మేర వర్షం కురవడంతో దిగువ ప్రాంతాలైన తుర్కపల్లి, మచ్చబొల్లారం, అల్వాల్ ప్రాంతంలోని శ్రీబేకరి ప్రాంతాలు, శ్రీనివాస్ నగర్ కాలనీ, గీతా హై స్కూల్ ప్రాంతాలు, రెడ్డి ఎన్‌క్లేవ్, సత్తమ్మకాలనీ, రాజీవ్‌నగర్, జోషినగర్, సప్తగిరి కాలనీ, ఆనంద్‌రావునగర్, జానకీనగర్, శివానగర్ తదితర కాలనీలు వరదనీటితో నిండిపోయాయి. కాలనీలోని వాహనాలు నీటిలో మునిగిపోయాయి. సెల్లార్లలో వరదనీరు చేరడంతో అపార్ట్‌మెంట్‌వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు ఇళ్లలోనే ఉండి పోయారు. అల్వాల్‌లోని వరద ముంపు ప్రాంతాలలో సర్కిల్‌లో డీసీ నళిని పద్మావతి, ఈఈ అనీల్‌రాజ్, డీఈ మహేష్, ఏఎంవోహెచ్ హెలెన్ నిర్మల, శానిటేషన్ సూపర్‌వైజర్ జలందర్ రెడ్డి సిబ్బంది ఇతర అధికారులు పాల్గొని నాలాల వద్ద సహాయక చర్యలు చేపట్టారు. రోడ్లపై వరదనీరు చేరడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్రఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కనకారెడ్డి అధికారులతో వచ్చి రెడ్డి ఎన్‌క్లేవ్, శ్రీబేకరి జంక్షన్, శ్రీనివాస్‌నగర్‌కాలనీ తదితర ప్రాంతాలలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. కో ఆప్షన్ మెంబర్ జ్యోతి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు అల్వాల్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ శ్రీకాంత్‌గౌడ్ కూడా ఉన్నారు.

రోడ్లపైకి వచ్చిన వరద నీరు

యాప్రాల్‌లో..

రాత్రి కురిసిన వర్షానికి యాప్రాల్‌లోని జవహర్‌నగర్, కిందిబస్తీ, ఎరుకలబస్తీ తదితర ప్రాంతాలలో వరద నీరు ముంచెత్తింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. జవహర్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని కాలనీల్లో కూడా వరద నీరు చేరడంతో అధికారులు స్పందించి వెంటనే సహాయక చర్యలు చేపట్టారు.

వరద ప్రాంతంలో సహాయక చర్యలను చేపడుతున్న అధికారులు

ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు

నేరేడ్‌మెట్:

నేరేడ్‌మెట్, వినాయకనగర్ డివిజన్లలోని లోతట్టు ప్రాంతాలు వర్షానికి ముంపునకు గురయ్యాయి. ఈ డివిన్ల పరిధిలోని ఆర్‌కెపురం, బాలాజీకాలనీ, సైనిక్‌విహార్, దేవినగర్, న్యూవిద్యానగర్, కాకతీయనగర్, దీన్‌దయాళ్‌నగర్, జెకెకాలనీ తదితర ప్రాంతాలలోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. వరదనీటి కారణంగా ఓపెన్ నాలలు పొంగిపొర్లడంతో రోడ్లన్నీ జలమయంగా మారాయి. ఇళ్లల్లోకి మురుగునీరు చేరడంతో తీవ్ర అసౌకర్యానికి గురైయ్యారు. ఆర్‌కెపురంలోని వర ద ప్రాంతంలో మేడ్చల్‌మల్కాజిగిరి బీజేపీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ ప్రసన్న పర్యటించారు. స్థానికులతో మా ట్లాడి వారికి ధైర్యం చెప్పాడు. వరదనీటి స మస్య పరిష్కారానికి ప్రభుత్వం పాటుపడాల ని కోరారు. దీన్‌దయాళ్‌నగర్‌లోని వరదనీటి ప్ర భా వం ఉన్న ప్రాంతంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బ ద్దం పరుశురాంరెడ్డి, వార్డు సభ్యుడు నగేష్ పర్యటించారు.

ఒపెన్ నాలా పొంగి రోడ్డుపైకి చేరిన వరదనీరు

సెప్టెంబర్ 18 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ: ఎస్పీ సింగ్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎంవీ రెడ్డి, అధికారులు

కీసరరూరల్: బతుకమ్మ చీరలను సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. సచివాలయం నుంచి బతుకమ్మ చీరల పంపిణీపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీసింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న బతుకమ్మ చీరలను వచ్చే నెల 18, 19, 20 తేదీల్లో చేపట్టాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటికి పైగా చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండి తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క మహిళకూ చీరలు అందజేయునున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 15లోపు అన్ని జిల్లా కేంద్రాల్లో ఎంపిక చేసిన గోదాములకు చీరలను తరలిస్తామని, అక్కడి నుంచి గ్రామాలకు 17లోగా తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఓ కౌటిల్య, పౌర సరఫరాల శాఖ అధికారి నాగేశ్వరరావు, డీపీఓ సురేష్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ డివిజన్‌లోని మీరాబాయికి కల్యాణలక్ష్మీ పథకం కింద మంజూరైన రూ.51వేల చెక్కును శనివారం తన కార్యాలయంలో కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రేషం మల్లేష్, సిరిగిరి శ్యామ్, ముదిగొండ మురళి, జయకృష్ణ పాల్గొన్నారు. (రాంనగర్)

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా,
ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని
ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

రాంనగర్, అడిక్‌మెట్ డివిజన్లు	: 99854 11018
ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్లు	: 9393004039
కవాడిగూడ డివిజన్	: 93933 80080
గాంధీనగర్ డివిజన్	: 93911 01017

ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రత్యేకపూజల్లో పాల్గొన్న ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, ధర్మకర్తలు

నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతిస్వామి వారి ఆలయంలో స్వామివారి నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అగ్నిప్రతిష్ట, స్వామివారికి అభిషేకములు, సర్వాభరణములతో అలంకరించారు. సాయంత్రం శమంతకోపాఖ్యానము పురాణ ప్రవచనం జరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఉత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆలయ ఛైర్మన్ బీఎన్ శ్రీనివాస్‌రావుయాదవ్, ఈవో దేవనాథం, ఆలయ ప్రధాన అర్చకులు కాశీనాథశర్మ, ధర్మకర్తలు ఎం.శ్రీనివాసరావు, జి.మురళీధర్, ఎ.కిషోర్‌కుమార్, పి.అరుణశ్రీ, కె.ప్రభాకర్, వై.చంద్రశేఖర్, భక్తబృందం సభ్యులు, అర్చకులు, సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వాల్మీకినగర్‌లో ఇంటిపై కూలిన భారీ వృక్షం

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని వాల్మీకినగర్‌లోని పదిహేను సంవత్సరాలు భారీ వృక్షం కుప్పకూలింది. శుక్రవారం కురిసిన వర్షానికి అర్ధరాత్రి పన్నెండు గంటల సమయంలో 1-1-765/2ఇంటిపై చెట్టుకూలి అమాంతంగా పడిపోయింది. దీంతో విద్యుత్ వైర్లు తెగిపోయాయి. సమాచారం తెలుసుకున్న గాంధీనగర్ కార్పొరేటర్ ముఠా పద్మనరేశ్ సంఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ నాగిరెడ్డి, మేనేజర్ మౌసుద్దీన్, జవాన్లు చాణక్య, వెంకటేశ్ దారికడ్డంగా పడిన చెట్టును కొట్టేసి తరలించారు. శనివారం మధ్యాహ్నాం కల్లా కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు.

నేడు 'రీప్రోగ్రామింగ్ యువర్ మైండ్ ఫర్ సక్సెస్ విత్ ఎన్ఎల్‌పీ' పై ఉచిత శిక్షణ

చిక్కడపల్లి: రీ ప్రోగ్రామింగ్ యువర్ మైండ్ ఫర్ సక్సెస్ విత్ ఎన్ఎల్‌పీపై సంచలన స్టేజ్ హిప్నాటిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ డా.హిప్నో కమలాకర్‌చే ఉచిత శిక్షణ ఏర్పాటుచేస్తున్నట్లు భారత ప్రభుత్వ స్త్రీ శక్తి పురస్కార్ అవార్డుగ్రహీత డా.హిప్నో పద్మాకమలాకర్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు అశోక్‌నగర్‌లోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కాన్ఫరెన్స్ హాల్‌లో కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్- ఇండియా- మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ సౌజన్యంతో కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొనడాని ప్రవేశ రుసుము చెల్లించనవసరం లేదన్నారు. నేర్చుకునే నైపుణ్యాలతో పాటు వాటిని పరీక్షల్లో రాయడం, ఇంటర్వ్యూలో చెప్పడం వంటి నైపుణ్యాలలో శిక్షణ ఇస్తారన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం.9390044031, 040-27623310ను సంప్రదించాలన్నారు.

నేడు పద్మశాలీ మెగా మ్యాట్రిమోనియల్ మీట్

చిక్కడపల్లి: వరల్డ్ పద్మశాలీ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తపేట రైతుబజార్ పక్కనున్న బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో 96వ పద్మశాలీ ఉచిత వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు కడియాల లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. వివరాలకు ఫోన్ నెం.9985166884ను సంప్రదించాలని కోరారు.

గణనాథుడికి ఘనంగా పూజలు

జవహర్‌నగర్‌లో వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు కుటుంబసభ్యులు, మారిశెట్టి నర్సింగ్‌రావు

బాగ్‌లింగంపల్లి సాయిబాబా దేవాలయం వద్ద వినాయక మండపంలో పూజలో పాల్గొన్న హోంమంత్రి నాయిని, కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి

- వాడవాడలా వినాయక మండపాల ఏర్పాటు
- మంత్రి నాయిని, ఎమ్మెల్యే, కార్పొరేటర్ల పూజలు
- మట్టి గణపతులను పంపిణీచేసిన డా.కె.లక్ష్మణ్

జోన్‌బృందం: వినాయక చవితి ఉత్సవాలు ముషీరాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలో వాడవాడలా వెలిసిన వినాయక మండపాలలో కొలువుదీరిన గణనాథులు భక్తుల పూజలను అందుకున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో చూడముచ్చటగా మండపాలను అలంకరించారు. ఎక్కడ చూసినా విఘ్నేశ్వరుడి పాటలు మారుమోగుతుండడంతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. పలు చోట్ల సుందరంగా అలంకరించిన మండపాలను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకుని పూజలుచేశారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్లు వి.శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల భాగ్యలక్ష్మిహరిబాబుయాదవ్, ముఠా పద్మానరేష్, జి.లాస్యనందిత, బి.హేమలతజయరాంరెడ్డి, అఖిల్‌అహ్మద్, టీఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠా గోపాల్, టీడీపీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, టీపీసీసీ అధికార ప్రతినిధి ఎం.నాగేష్‌ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు ఆర్.కల్పనాయాదవ్, పలుస బాల్‌రాజ్‌గౌడ్, జి.సరితాగోవింద్, గోల్కొండ రాజ్‌కుమార్, వాజీద్ హుస్సేన్, సునీతాగౌడ్, టీఆర్ఎస్ నాయకులు కెబాబురావు వినాయక మండపాల్లో పూజలు నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు వారిని సన్మానించారు.

అజర్‌గల్లీలో మట్టి వినాయకుల పంపిణీ

ముషీరాబాద్ డివిజన్ అజర్‌గల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో మట్టి గణనాథుల విగ్రహాలను పంపిణీచేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ హాజరయ్యారు. గణనాథులను పంపిణీచేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దీన్‌దయాల్‌రెడ్డి, నాయకులు సదా, కల్యాణ్ పాల్గొన్నారు.

మట్టిగణనాథులను పంపిణీ చేస్తున్న కె.లక్ష్మణ్, దీన్‌దయాల్‌రెడ్డి

బాపూజీనగర్‌లో గణపతికి పూజలు చేస్తున్న కంచికుమార్ తదితరులు

పూజలు చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు కె.బాబురావు

కవాడిగూడ కొత్తబజార్‌లో భక్తులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ జి.లాస్యనందిత, మాధవి, రాంరెడ్డి, బల్‌రాంయాదవ్

'చిన్నపిల్లలకు రుబెల్లా వ్యాక్సిన్ ఇప్పించాలి'

ముషీరాబాద్: పిల్లల్లో వ్యాధినిరోధక శక్తిని పెంపొందించడానికి తప్పనిసరి రుబెల్లా వ్యాక్సిన్ ఇప్పించాలని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్ అన్నారు. శనివారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు అపోహలకు లోనుకాకుండా తప్పనిసరి పిల్లలకు టీకాలు ఇప్పించాలని సూచించారు. ముషీరాబాద్‌లోని మురికివాడల ప్రాంతాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేట్ పాఠశాలల్లో శిబిరాలను ఏర్పాటుచేసి అందరికీ టీకాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని యూపీహెచ్‌సీ అధికారులను కోరారు. కార్యక్రమంలో ముషీరాబాద్ విద్యామండలి డిప్యూటీ డీఈవో చిరంజీవి, ముషీరాబాద్ టీఆర్ఎస్ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భక్తియార్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

టీకాల కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎడ్ల హరిబాబుయాదవ్, చిరంజీవి

రాంనగర్ డివిజన్‌లోని మీరాబాయికి కల్యాణలక్ష్మీ పథకం కింద మంజూరైన రూ.51వేల చెక్కును శనివారం తన కార్యాలయంలో కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు రేషం మల్లేష్, సిరిగిరి శ్యామ్, ముదిగొండ మురళి, జయకృష్ణ పాల్గొన్నారు. **(రాంనగర్)**

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

రాంనగర్, అడిక్‌మెట్ డివిజన్లు	: 99854 11018
ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్లు	: 9393004039
కవాడిగూడ డివిజన్	: 93933 80080
గాంధీనగర్ డివిజన్	: 93911 01017

ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రత్యేకపూజల్లో పాల్గొన్న ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, ధర్మకర్తలు

నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతిస్వామి వారి ఆలయంలో స్వామివారి నవరాత్రి మహోత్సవాలు శుక్రవారం వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అగ్నిప్రతిష్ట, స్వామివారికి అభిషేకములు, సర్వాభరణములతో అలంకరించారు. సాయంత్రం శమంతకోపాఖ్యానము పురాణ ప్రవచనం జరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఉత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆలయ ఛైర్మన్ బీఏన్ శ్రీనివాస్‌రావుయాదవ్, ఈవో దేవనాథం, ఆలయ ప్రధాన అర్చకులు కాశీనాథశర్మ, ధర్మకర్తలు ఎం.శ్రీనివాసరావు, జి.మురళీధర్, ఎ.కిషోర్‌కుమార్, పి.అరుణశ్రీ, కె.ప్రభాకర్, వై.చంద్రశేఖర్, భక్తబృందం సభ్యులు, అర్చకులు, సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వాల్మీకినగర్‌లో ఇంటిపై కూలిన భారీ వృక్షం

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని వాల్మీకినగర్‌లోని పదిహేను సంవత్సరాలు భారీ వృక్షం కుప్పకూలింది. శుక్రవారం కురిసిన వర్షానికి అర్ధరాత్రి పన్నెండు గంటల సమయంలో 1-1-765/2ఇంటిపై చెట్టుకూలి అమాంతంగా పడిపోయింది. దీంతో విద్యుత్ వైర్లు తెగిపోయాయి. సమాచారం తెలుసుకున్న గాంధీనగర్ కార్పొరేటర్ ముఠా పద్మనరేశ్ సంఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ నాగిరెడ్డి, మేనేజర్ మౌసుద్దీన్, జవాన్లు చాణక్య, వెంకటేశ్ దారికడ్డంగా పడిన చెట్టును కొట్టేసి తరలించారు. శనివారం మధ్యాహ్నం కల్లా కరెంట్ సరఫరాను పునరుద్ధరించారు.

నేడు 'రీప్రోగ్రామింగ్ యువర్ మైండ్ ఫర్ సక్సెస్ విత్ ఎన్‌ఎల్‌పీ' పై ఉచిత శిక్షణ

చిక్కడపల్లి: రీ ప్రోగ్రామింగ్ యువర్ మైండ్ ఫర్ సక్సెస్ విత్ ఎన్‌ఎల్‌పీపై సంచలన స్టేజ్ హిప్నాటిస్ట్, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ డా.హిప్నో కమలాకర్‌చే ఉచిత శిక్షణ ఏర్పాటుచేస్తున్నట్లు భారత ప్రభుత్వ స్త్రీ శక్తి పురస్కార్ అవార్డుగ్రహీత డా.హిప్నో పద్మాకమలాకర్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు అశోక్‌నగర్‌లోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కాన్ఫరెన్స్ హాల్‌లో కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్- ఇండియా- మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ సౌజన్యంతో కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొనడాని ప్రవేశ రుసుము చెల్లించనవసరం లేదన్నారు. నేర్చుకునే నైపుణ్యాలతో పాటు వాటిని పరీక్షల్లో రాయడం, ఇంటర్వ్యూలో చెప్పడం వంటి నైపుణ్యాలలో శిక్షణ ఇస్తారన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం.9390044031, 040-27623310ను సంప్రదించాలన్నారు.

నేడు పద్మశాలీ మెగా మ్యాట్రిమోనియల్ మీట్

చిక్కడపల్లి: వరల్డ్ పద్మశాలీ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తపేట రైతుబజార్ పక్కనున్న బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో 96వ పద్మశాలీ ఉచిత వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు కడియాల లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. వివరాలకు ఫోన్ నెం.9985166884ను సంప్రదించాలని కోరారు.

గణనాథుడికి ఘనంగా పూజలు

జవహర్‌నగర్‌లో వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు కుటుంబసభ్యులు, మారిశెట్టి నర్సింగ్‌రావు

బాగ్‌లింగంపల్లి సాయిబాబా దేవాలయం వద్ద వినాయక మండపంలో పూజలో పాల్గొన్న హోంమంత్రి నాయిని, కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి

- వాడవాడలా వినాయక మండపాల ఏర్పాటు
- మంత్రి నాయిని, ఎమ్మెల్యే, కార్పొరేటర్ల పూజలు
- మట్టి గణపతులను పంపిణీచేసిన డా.కె.లక్ష్మణ్

జోన్‌బృందం: వినాయక చవితి ఉత్సవాలు ముషీరాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలో వాడవాడలా వెలిసిన వినాయక మండపాలలో కొలువుదీరిన గణనాథులు భక్తుల పూజలను అందుకున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో చూడ ముచ్చటగా మండపాలను అలంకరించారు. ఎక్కడ చూసినా విఘ్నేశ్వరుడి పాటలు మారుమోగుతుండడంతో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. పలు చోట్ల సుందరంగా అలంకరించిన మండపాలను తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకుని పూజలుచేశారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్లు వి.శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల భాగ్యలక్ష్మిహరిబాబుయాదవ్, ముఠా పద్మానరేష్, జి.లాస్యనందిత, బి.హేమలతజయరాంరెడ్డి, అఖిల్‌అహ్మద్, టీఆర్‌ఎస్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠా గోపాల్, టీడీపీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాస్ రావు, టీపీసీసీ అధికార ప్రతినిధి ఎం.నాగేష్‌ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు ఆర్.కల్పనాయాదవ్, పలుస బాల్‌రాజ్‌గౌడ్, జి.సరితాగోవింద్, గోల్కొండ రాజ్‌కుమార్, వాజీద్ హుస్సేన్, సునీతాగౌడ్, టీఆర్ఎస్ నాయకులు కెబాబురావు వినాయక మండపాల్లో పూజలు నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు వారిని సన్మానించారు.

అజర్‌గల్లీలో మట్టి వినాయకుల పంపిణీ

ముషీరాబాద్ డివిజన్ అజర్‌గల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో మట్టి గణనాథుల విగ్రహాలను పంపిణీచేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ హాజరయ్యారు. గణనాథులను పంపిణీచేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దీన్‌దయాల్‌రెడ్డి, నాయకులు సదా, కల్యాణ్ పాల్గొన్నారు.

మట్టిగణనాథులను పంపిణీ చేస్తున్న కె.లక్ష్మణ్, దీన్‌దయాల్‌రెడ్డి

బాపూజీనగర్‌లో గణపతికి పూజలు చేస్తున్న కంచికుమార్ తదితరులు

పూజలు చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు కె.బాబురావు

కవాడిగూడ కొత్తబజార్‌లో భక్తులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ జి.లాస్యనందిత, మాధవి, రాంరెడ్డి, బల్‌రాంయాదవ్

'చిన్నపిల్లలకు రుబెల్లా వ్యాక్సిన్ ఇప్పించాలి'

ముషీరాబాద్: పిల్లల్లో వ్యాధినిరోధక శక్తిని పెంపొందించడానికి తప్పనిసరి రుబెల్లా వ్యాక్సిన్ ఇప్పించాలని టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్ అన్నారు. శనివారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు అపోహలకు లోనుకాకుండా తప్పనిసరి పిల్లలకు టీకాలు ఇప్పించాలని సూచించారు. ముషీరాబాద్‌లోని మురికివాడల ప్రాంతాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేట్ పాఠశాలల్లో శిబిరాలను ఏర్పాటుచేసి అందరికీ టీకాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని యూపీహెచ్‌సీ అధికారులను కోరారు. కార్యక్రమంలో ముషీరాబాద్ విద్యామండలి డిప్యూటీ డీఈవో చిరంజీవి, ముషీరాబాద్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భక్తియార్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

టీకాల కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎడ్ల హరిబాబుయాదవ్, చిరంజీవి

రాంనగర్‌లో చైతన్యయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి ఎం.నాగేష్‌ముదిరాజ్, సెన్సార్ బోర్డుసభ్యులు విన్నుముదిరాజ్, రవి, కిరణ్, ధీరజ్, రాము, శ్రీనివాస్ **(రాంనగర్)**

జోరు వాన.. భారీ వరద..!

● లోతట్టు ప్రాంతలు జలమయం ● ఇళ్లలోకి చేరిన వరదనీరు ● 6.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

జోన్‌బృందం: బంగళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ధోరణి ప్రభావంతో ముషీరాబాద్ నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో ఇండ్లలోకి వచ్చిన వరదనీటిపై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వినాయక మండపాలు వర్షం తాకిడికి పాక్షికంగా దెబ్బతిన్నాయి. పలుచోట్ల చెట్లకొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడ్డాయి. చర్చ్, మసీదులతోపాటు రోడ్లపై వర్షం నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ ఎమర్జెన్సీ టీమ్‌లు నిలిచిన వర్షం నీటిని మోటార్ల సహాయంతో తొలగించారు. వరద తాకిడికి డ్రైనేజీ మ్యాన్‌హోల్ కవర్లు కొట్టుకుపోయాయి. మురుగునీరు ఇండ్ల ముందు నిలిచి ఏరులైపారాయి. నియోజకవర్గంలో 6.9 శాతం సెంటిమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

నియోజకవర్గంలోని ఆదర్శకాలనీలో మోకాలిలోతు వరదనీరు ఇండ్లలోకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వైఎస్సార్ పార్కు వీధి, ఆదర్శకాలనీలో డ్రైనేజీ మ్యాన్‌హోల్ వరదతాకిడికి కొట్టుకుపోయాయి. మురుగునీరు ఏరులైపారడంతో ముషీరాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు దీన్‌దయాల్‌రెడ్డి, కంచి కుమార్, జలమండలి డీజీఎం శ్రీధర్ రెడ్డి, సెక్షన్ మేనేజర్ హకీంలకు ఫిర్యాదుచేసి జెట్ ఎయిర్‌టెక్ మోటారుతో సమస్యను పరిష్కరించారు. వైఎస్సార్ పార్కు వీధిలో కొట్టుకుపోయిన కచ్చా నాలా, డ్రైనేజీ మ్యాన్‌హోల్‌ను ఏర్పాటుచేయాలని అధికారులకు టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్, సయ్యద్ అహ్మద్ భక్తియార్ సూచించారు. రాంనగర్ ప్రేయర్ పవర్ చర్చ్‌లో వర్షం నీరు నడుములోతు రావడంతో చర్చ్ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం నీటిని మోటారుతో తొలగించారు. భోలక్‌పూర్‌లోరి కరీమియా మసీదు, అంబేద్కర్‌నగర్‌లో వర్షం నీరు చేరడంతో అర్ధరాత్రి జీహెచ్‌ఎంసీ ఎమర్జెన్సీ టీమ్‌లు మోటార్ల సహాయంతో నీటిని తొలగించారు. వర్షం తాకిడికి బీర్‌బన్‌గల్లీ, ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల, గాంధీనగర్, వాల్మీకినగర్‌లో భారీ చెట్లు కూలాయి. చెట్లకొమ్మలు బీర్‌బన్ గల్లీలో విద్యుత్ స్తంభంపై పడడంతో విద్యుత్ తీగలు తెగిపోయి స్తంభం విరిగిపోయింది. స్థానికుల ఫిర్యాదుమేరకు బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర నాయకులు ఇమ్రాన్‌హుస్సేన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. జీహెచ్‌ఎంసీ డీఈ నామ్యానాయక్, సెక్షన్ మేనేజర్లు ఆశ్విని, తిరుపతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ శివ మోటార్ల సహాయంతో వీఎస్టీ, ముషీరాబాద్ ప్రాంతాలలో రోడ్లపై నిలిచిన వర్షం నీటిని తొలగించారు. ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిలిచిన వర్షం నీటివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఎం.డి.జావేద్, సాగర్, తిలక్, కార్తీక్, గిరీష్ నిలిచిపోయిన వర్షం నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.

ఆదర్శకాలనీలో మురుగు నీరును పరిశీలిస్తున్న జలమండలి డీజీఎం శ్రీధర్‌రెడ్డి, దీన్‌దయాల్‌రెడ్డి

పద్మాకాలనీలో ఇళ్లలోకి వరదనీరు

అడిక్‌మెట్ డివిజన్‌లోని పద్మాకాలనీ నాలా పొంగడంతో వరదనీరు పద్మాకాలనీ పక్కన ఇండ్లలోకి వచ్చిచేరింది. దీంతో వస్తువులు తడిసిముద్దయ్యాయి. వరదతో వచ్చిన బురద కాలనీలో పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. శనివారం ఉదయం డీఎంసీ కృష్ణశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం కాలనీలో సందర్శించి రోడ్లపై బురదను తొలగించి ప్రత్యేక వాహనంలో తరలించారు.

బురదను సిబ్బందితో తరలిస్తున్న డీఎంసీ కృష్ణశేఖర్

ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిలిచిన వర్షం నీటి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ స్కూల్ విద్యార్థులు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రోశయ్య

కల్పశ్రీ ఇంటర్నేషనల్ డ్యాన్స్ ఫెస్టివల్ ప్రారంభం

చిక్కడపల్లి: కల్పశ్రీ పర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో కల్పశ్రీ ఇంటర్నేషనల్ డ్యాన్స్ ఫెస్టివల్-2017 శనివారం ప్రారంభమైంది. మూడురోజులపాటు జరిగే ఉత్సవాన్ని మాజీ గవర్నర్ డా.కొణిజేటి రోశయ్య ప్రారంభించి మాట్లాడుతూ మన సంగీత, నృత్యాలు సంస్కృతికి పట్టుగొమ్మలన్నారు. నృత్యరంగంలో అంతర్జాతీయస్థాయిలో ఈ కళకు అంకితమైన సుజేంద్రబాబు నిర్వహిస్తున్న ఉత్సవం విజయవంతం కావాలని అభిలషించారు. దేశవిదేశాల నుంచి కళాకారులు కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త సారిపల్లి కొండలరావు, ఆధ్యాత్మిక ప్రసంగీకులు సత్యవాణి, సుస్వర సంగీత అకాడమి ప్రతినిధి నాగరాజప్రసాద్, నటుడు వైకె.నాగేశ్వరరావు, ఉత్సవాల సమన్వయకర్త రత్నాకరశర్మ పాల్గొన్నారు.

'పోరాడితేనే సామాజిక తెలంగాణ సాధ్యం'

చిక్కడపల్లి: రిజర్వేషన్ల చరిత్రలో సంచలనం సృష్టించిన బీపీ మండల్ 99వ జయంతి సందర్భంగా ప్రముఖ రచయిత డా.కదిరె కృష్ణ రచించిన బహుజన పుస్తకావిష్కరణ సభ శుక్రవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ప్రభుత్వ ప్రదానకార్యదర్శి కాకి మాధవరావు మాట్లాడుతూ వేదపాఠశాలలకు వ్యతిరేకంగా యాంటి వేద పాఠశాలలను స్థాపించే కార్యక్రమం చేపట్టబడుతోందని, దీనికి సంబంధించిన అన్ని పనులు జరుగుతున్నాయన్నారు. దళితులు, బహుజనులు ఒక్కటి కావాలని అప్పుడే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రొ.కంచ ఐలయ్య మాట్లాడుతూ సంస్కృత శ్లోకాలమీద గతంలో కత్తి పద్మారావు పోరాడారని, కదిరె కృష్ణ ఇప్పుడు అంతకంటె పెద్దపోరాటం చేస్తున్నారన్నారు. బీసీలు, దళితులు ఐక్యంగా ఉంటేనే అగ్రవర్ణాల దోపిడీని ఎదుర్కోగలమన్నారు. కవి భూపతి వెంకటేశ్వర్లు, ప్రొ.సింహాద్రి, డా.ప్రజ్ఞ, డా.నాగార్జున, డా.బాలబోయిన సుదర్శన్ పాల్గొన్నారు.

'ఎంబీసీ కులాల సమస్యలు పరిష్కరించాలి'

కవాడిగూడ: ఎంబీసీ కులాల జాబితా ప్రకటించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంబీసీ కులాల గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ నేతలు శనివారం ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించి తహసీల్దార్ బి.శైలజకు వినతిపత్రం అందజేశారు. ఎంబీసీ కులాల గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ నాయకులు గుమ్మడిరాజు నరేష్, సీ.హెచ్.రాకేష్, ఇ.లక్ష్మయ్య, ఎం.కృష్ణస్వామి, ఎం.శ్రీనివాస్, పి.వెంకటేష్ మాట్లాడుతూ ఎంబీసీ జాబితాను విడుదలచేయాలని, 119 గురుకులాల్లో ఎంబీసీలకు ప్రత్యేక కోటా ఏర్పాటుచేయాలని కోరారు. ఎంబీసీలకు డబుల్ బెడ్‌రూం పథకంలో ప్రథమ ప్రాధాన్యం కల్పించాలని, ఎంబీసీలకు అట్రాసిటీ యాక్ట్ రూపొందించాలని, 50 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు రూ.2,500 పెన్షన్ ఇవ్వాలని, సంచార జాతుల కులాల వారికి కుల సర్టిఫికెట్ జారీచేయాలని, ఆశ్రిత కులాలకు కుల గుర్తింపు కల్పించాలని కోరారు.

'అన్యాక్రాంత భూములను స్వాధీనం చేసుకోవాలి'

చిక్కడపల్లి: అన్యాక్రాంతమైన భూములన్నింటిని స్వాధీనం చేసుకోవాలని, ప్రతి పేద కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇవ్వాలని వ్యవసాయ, రైతు కూలీ సంఘాల నేతలు డిమాండ్‌చేశారు. ఈ అంశాలపై సెప్టెంబర్ 19న రాష్ట్ర సదస్సు జరుగుతుందన్నారు. శనివారం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహ, ఆలిండియా అగ్రికల్చరల్ వర్కర్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు బి.వెంకట్, జి నాగయ్య, వెంకట్రాములు, ప్రసాద్, టి.వెంకట్రాములు (బీకేఎంయు) మాట్లాడారు. తెలంగాణలో సాగుభూమి, ఇళ్ళస్థలాలు వస్తాయని ఆశించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇతర పేదలకు నిరాశే మిగిలిందన్నారు.

రామకృష్ణను సన్మానిస్తున్న శంఖు

ఆకట్టుకున్న హాస్య కార్యక్రమాలు

చిక్కడపల్లి: హాస్యం క్లబ్ ఆధ్వర్యంలో శనివారం త్యాగరాయగాన సభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వహించిన హాస్య కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. హాస్యగీతాలు, పేరడీ పాటలు, జోక్స్, మిమిక్రీ, హాస్య- సంగీత విశేషాలతో కార్యక్రమం కొనసాగింది. బహుముఖ ప్రజ్ఞాశాలి శంఖు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రముఖ కార్టూనిస్ట్ రామకృష్ణను సన్మానించారు. సంస్థ కన్వీనర్ ఎస్‌వి రామారావు కార్యక్రమాన్ని నిర్వహించారు.

'బీపీ మండల్ విగ్రహాన్ని పార్లమెంట్‌లో ఏర్పాటుచేయాలి'

కవాడిగూడ: బీసీ రిజర్వేషన్ల ఆద్యుడు బీపీ మండల్ విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటుచేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్‌చేశారు. ప్రస్తుతం ఓబీసీలకు దేశవ్యాప్తంగా రిజర్వేషన్లు అమలు జరగడానికి ప్రధానపాత్ర పోషించిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి, బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన బిందేశ్వరప్రసాద్ మండల్ (బీపీమండల్) కాంస్య విగ్రహాన్నిపార్లమెంటులో ప్రతిష్టాంచాలని ప్రధాని నరేంద్రమోదిని కోరారు. శనివారం కవాడిగూడ దోమలగూడలోని బీసీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీపీ మండల్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులుఅర్పించారు. తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, దుర్గయ్యగౌడ్, విక్రమ్‌గౌడ్, జాజుల లింగంగౌడ్, యుగేందర్, కనకాలశ్యాం, భాస్కర్, శ్రీనివాస్, సతీష్, నాగేష్‌గౌడ్ పాల్గొన్నారు.

బీపీ మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

గోవిందరావు : 97036 18721
అంజిరెడ్డి : 99859 21362

గానసభ అభివృద్ధికి ఆర్థిక సాయం

చిక్కడపల్లి: త్యాగరాయగానసభ ప్రాంగణంలోని కళాలలిత కళావేదిక ఆధునీకరణ కోసం రూ.50వేలు అందజేసినట్లు అవ్వ కేర్ ఫౌండేషన్, ఆత్మీయ సాంస్కృతిక సమితి తార్నాక నిర్వాహకురాలు లక్కరాజు నిర్మల తెలిపారు. గతంలో 50వేలు అందజేశామని, లక్ష హామీమేరకు మిగతా సొమ్ము అందజేసినట్లు శనివారం ఆమె వివరించారు. కమలమ్మ స్మారక పురస్కారాల ప్రదానసభను సెప్టెంబర్ 1న కళాదీక్షితులు కళావేదికలో నిర్వహిస్తున్నామని తెలంగాణ సాహిత్య అకాడమి ఛైర్మన్ నందిని సిధారెడ్డి, కవయిత్రి కొండపల్లి నీహారిణి, నటుడు నాగేశ్వరరావు పాల్గొంటారని అన్నారు.

లేబర్ అడ్డా వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

'రూ.5 భోజన కేంద్రం ఏర్పాటుచేయాలి'

ముషీరాబాద్: భోలక్‌పూర్ లేబర్ అడ్డా వద్ద రూ.5 భోజన కేంద్రం ఏర్పాటుచేయాలని బీసీడబ్ల్యూ, సీఐటీయూ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. బీసీడబ్ల్యూ నగర అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరికి రూ.5 భోజన కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. లేబర్ అడ్డాలో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్డు లేకపోవడం వల్ల మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సౌకర్యాలు కల్పించాలని అధికారులకు పలుమార్లు ఫిర్యాదుసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. లేబర్ అడ్డాలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఆర్.సి.బాబు, కృష్ణస్వామి, జాకీర్, మల్లేష్, శ్రీనివాస్, పరుశరాం పాల్గొన్నారు.

ఖాన్ అత్తర్, జనార్దనమూర్తిని సన్మానిస్తున్న దైవజ్ఞశర్మ, ఏవీ పుల్లారావు తదితర గాయనీగాయకులు

ఆకట్టుకున్న గాతా రహే మేరా దిల్

చిక్కడపల్లి: హిందుస్తాన్ లెజెండ్ సింగర్స్ ముఖేష్, కిషోర్‌కుమార్, రఫి అని అంతర్జాతీయ గాయకుడు ఖాన్ అత్తర్ అన్నారు. త్యాగరాయ గానసభలో రాగమాధురి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన గాతా రహే మేరాదిల్ హిందీ గీతాలాపన అందరినీ ఆకట్టుకుంది. అతిథులుగా పాల్గొన్న అత్తర్‌ను, గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తిని సన్మానించారు. అత్తర్ మాట్లాడుతూ చిరకాలం రఫి, ముఖేష్, కిషోర్‌కుమార్‌లు కీర్తించబడుతారన్నారు. గాయకులు, సంస్థ ప్రధాన నిర్వాహకులు ఏవీ పుల్లారావు మాట్లాడుతూ 40 ఏళ్లనాడు సిండికేట్ బ్యాంకులో పనిచేసే 36మంది కళాకారులు సంస్థను ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, గాయనీగాయకులు ఎన్ కృష్ణకుమార్, అరుణ్‌కిషోర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే జీవుల మనుగడ

● నిజామాబాద్ ఎంపీ కవిత

కవాడిగూడ: పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్‌తరాలకు మనుగడ ఉంటుందని నిజామాబాద్ ఎంపీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. వినాయకచవితి సందర్భంగా శుక్రవారం ఇందిరాపార్కు మెయిన్‌రోడ్‌లో తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకునికి కవిత, ఆమె భర్త అనిల్‌కుమార్, టీఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠాగోపాల్, కార్పొరేటర్లు వి.శ్రీనివాస్‌రెడ్డి, జి.లాస్యనందిత, ముఠాపద్మనరేష్ హాజరై పూజలు నిర్వహించారు. ఎంపీ కవిత మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషిచేయాలన్నారు. రసాయనాలతో కూడిన వినాయకులకు బదులుగా మట్టితో తయారుచేసిన వినాయకులను పూజించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఈ ఏడాది రెండు లక్షలకుపైగా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీచేశారని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శ్యామ్‌యాదవ్, బండజుగేందర్, కల్వగోపీ, దినేష్, బి.రమేష్, జి.రాజశేఖర్‌గౌడ్, తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్ బహూకరించిన కార్పొరేటర్

రాంనగర్: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకురావాలని అడిక్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ బి.హేమలతజయరాంరెడ్డి కోరారు. డివిజన్‌లోని అడిక్‌మెట్‌లో గల నల్లకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తరగతి గదిలో పెడెస్టల్ ఫ్యాన్‌ను ఆమె శనివారం బహూకరించారు. విద్యార్థులు, అధ్యాపకులు కోరిన మేరకు తన సొంత ఖర్చులతో విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు.

కార్యకర్తల కుటుంబాలను టీఆర్ఎస్ ఆదుకుంటుంది

హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

యువకుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న నాయినినర్సింహారెడ్డి

కవాడిగూడ: కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాన్ని టీఆర్ఎస్ పార్టీ ఆదుకుంటుందని హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. కవాడిగూడ డివిజన్ దోమలగూడ మైసమ్మబండకు చెందిన ఇంజనీరింగ్ పూర్తిచేసిన సాయికిరణ్ (24) ఇటీవల బస్సు ప్రమాదంలో మృతిచెందాడు. టీఆర్ఎస్ కార్యకర్త కావడంతో అతనికి శుక్రవారం ఇన్సూరెన్స్ కింద రూ.2లక్షలను తల్లి లక్ష్మి, కుటుంబసభ్యులు హోంమంత్రి, కార్పొరేటర్లు జి.లాస్యనందిత, వి.శ్రీనివాస్‌రెడ్డి, ముషీరాబాద్ టీఆర్ఎస్ ఇన్‌చార్జి ముఠా గోపాల్‌తో కలిసి చెక్కును అందజేశారు. నాయిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన నాయకులను, పార్టీ కోసం అహర్నిశలు కృషిచేస్తున్న వారిని విస్మరించదలచలేదన్నారు. ఇటీవల మైసమ్మబండకు చెందిన సాయికిరణ్ టీఆర్ఎస్‌లో చురుకైన కార్యకర్తగా ఉండేవాడని, అతను మృతిచెందడంతో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారందరికీ ఇన్సూరెన్స్ ఇస్తున్నామని, అందులో భాగంగానే సాయికిరణ్ కుటుంబానికి చెక్కు అందించామని తెలిపారు. శ్రీను, కల్వగోపి, దినేష్, జుగేందర్, కృష్ణ, రమేష్, రాములు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై పరిశీలించిన డీఎంసీ కృష్ణశేఖర్, ఏసీపీ జోగుల నర్సయ్య తదితరులు

'ట్యాంక్‌బండ్‌పై ప్రశాంతంగా వినాయక నిమజ్జనం'

కవాడిగూడ: ట్యాంక్‌బండ్‌పై వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ డీఎంసీ కృష్ణశేఖర్ తెలిపారు. శనివారం చిక్కడపల్లి ఏసీపీ జోగుల నర్సయ్య, గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్ ఆర్.శ్రీనివాస్, ఎస్ఐలు మల్లేశ్వర్, ప్రసాద్, హెచ్ఎండీఏ అధికారులతో కలిసి ట్యాంక్‌బండ్‌పై సందర్శించారు. ట్యాంక్‌బండ్‌పై ఏర్పడిన గోతులు, వివిధ మరమ్మతు పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగాలే అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్యాంక్‌బండ్‌పై మూడో రోజు నుంచి నిమజ్జనం ప్రారంభమవుతుందని, 11వ రోజు వరకు మున్సిపల్, జలమండలి, ఇరిగేషన్, ట్రాన్స్‌కో, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో డాక్టర్ భార్గవనారాయణ, మున్సిపల్ ఏఈ పర్వతాలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'బక్రీద్, వినాయక చవితి ఐక్యంగా జరుపుకోవాలి'

ముషీరాబాద్: బక్రీద్, వినాయక చవితి ఉత్సవాలను ఐక్యంగా జరుపుకుని మతసామరస్యాన్ని చాటాలని భోలక్‌పూర్ కార్పొరేటర్ అఖిల్ అహ్మద్ అన్నారు. పండగలను పురస్కరించుకుని శనివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని గుల్షన్‌నగర్, ఇందిరానగర్, మండీ గల్లీ, అంజుమన్ వీధి, మహమూద్‌నగర్, బడీమసీదు, రంగానగర్ ప్రాంతాల్లో డీఎంసీ కృష్ణశేఖర్, ఈఈ షణ్ముఖరెడ్డి, ఏఈ తిరుపతి, జలమండలి డీజీఎం చంద్రశేఖర్, సెక్షన్ మేనేజర్ ప్రసాద్‌బాబు, ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాంచంద్రరెడ్డి, సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐలు రామారావు, భాస్కర్‌రెడ్డి, విద్యుత్ శాఖ, సానిటరీ సిబ్బంది కార్పొరేటర్ అఖిల్ అహ్మద్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఇరువర్గాలతో వారు మాట్లాడారు. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారం చేసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో జంతువధ, వాటి వ్యర్థాలను వేయవద్దని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు గట్టి భద్రత ఏర్పాటుచేయాలన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ

రాంనగర్: డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ సభ్యురాలు డాక్టర్ విద్యాస్రవంతి సూచించారు. రాంనగర్ డివిజన్‌లోని బాకారం వెస్లీ చర్చ్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా శనివారం క్రైస్తవులు ప్రచార సభ, అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ క్రైస్తవుల డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఇతరులు డ్రగ్స్‌బారిన పడకుండా చూడాలని, బస్తీల్లో ప్రచారం చేయాలని సూచించారు. యువత డ్రగ్స్‌వల్ల పెడదారిపడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు సీఎం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. క్రైస్తవుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో వెస్లీ చర్చ్ పాస్టర్ బెన్నెట్‌రాజ్, కార్యదర్శి దీనదయాల్, ప్రతినిధులు థాంసన్, విద్యాసాగర్, అగస్టిన్, అనిల్ అబ్రహం, జయసన్ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీచేస్తున్న మునీశ్వరానంద, డా.లక్ష్మణ్

'దేశభక్తి కార్యక్రమాల్లో ముందుండాలి'

చిక్కడపల్లి: పిల్లలు దేశభక్తి కార్యక్రమాల్లో ముందుండాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే డా. కె.లక్ష్మణ్ కోరారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని భారత్ సేవాశ్రమసంఘ్ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన లాంగ్, షార్ట్ నోట్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని డా.లక్ష్మణ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకుని ప్రయోజకులుగా ఎదగాలన్నారు. ఆంధ్రవిద్యాలయ, జవహర్‌నగర్, సురభి ఎయిడెడ్, పీపుల్స్ ఎయిడెడ్, సెయింట్ జార్జియస్ ఆర్గనైజేషన్ స్కూల్, గీతాంజలి స్కూల్ విద్యార్థులకు వెయ్యిమందికి నోట్‌పుస్తకాలను భారత్ సేవాశ్రమ్ అధినేత మునీశ్వరానంద, డా.లక్ష్మణ్ పంపిణీచేశారు.

చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలోని సీతారామకల్యాణ మండపంలో గణపతి నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఆలయ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఈవో హేమంత్‌కుమార్, భక్తులు రోహిత్‌కుమార్, ధర్మకర్తలు, అర్చకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. (చిక్కడపల్లి)

త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో గానసభలోని కళాలలిత కళావేదికలో శుక్రవారం నిర్వహించిన కవి, రచయిత దేవులపల్లి రామానుజరావు జయంతి సందర్భంగా నిర్వహించిన సాహిత్యసభలో పొరెడ్డి రంగయ్య, తదితర కవులు, రచయితలను సన్మానిస్తున్న తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షుడు దేవులపల్లి ప్రభాకరరావు, కళా జనార్దనమూర్తి, జెన్నయ్య, చిక్కారామదాసు (చిక్కడపల్లి)

దుండిగల్:	9392480853
నిజాంపేట్:	8500820093
కుత్బుల్లాపూర్:	9440053793
జీడిమెట్ల:	9440053793
జగద్గిరిగుట్ట:	9652702514
షాపూర్‌నగర్:	9396508482
పేట్‌బషీరాబాద్:	9652702514
గాజుల రామారం:	9392480853

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సమస్యలను నెంబర్లకు ఫోన్ చేసి తెలప వచ్చు, ఫొటోలను ఈ వాట్సప్‌కు పంపొచ్చు

వాడవాడలా పూజలందుకున్న లంభోదరుడు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తొమ్మిది రోజుల పాటు నిత్యం పూజలందుకునే వినాయక విగ్రహాలు మండపాల్లో కొలువుదీరినాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గ్రామాలు, డివిజన్‌లోని పలు బస్తీలలోని ఉత్సవ కమిటీ, వెల్ఫేర్, యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద శుక్రవారం సాయంత్రం పూజలు నిర్వహిస్తుండగా భారీవర్షం కురుస్తున్న భక్తులు వర్షాన్ని లెక్క చేయకుండా లంబోధరుడిని దర్శించుకునేందుకు మండపాల వద్ద భక్తులు బారులు తీరారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుడిని దర్శించుకున్నారు.

- కుత్బుల్లాపూర్ జోన్ బృందం

జగద్గిరిగుట్టలో విఘ్నేశ్వరుడికి హారతి ఇస్తున్న ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ జగన్

సుభాష్‌నగర్‌లో వినాయకుని మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

గాంధీనగర్‌లో వినాయకుడి మండపంలో భక్తులు

వినాయకుడికి పూజలు నిర్వహించిన సీఐ శ్రీనివాస్‌ను సన్మానించిన కమిటీ సభ్యులు

అభివృద్ధికి, విద్యకు దూరమైన బాలయ్య బస్తీ

- పాఠశాల ఉన్నా ఉపాధ్యాయుల కొరత
- రోడ్లు, డ్రైనేజీ అస్తవ్యస్తం
- తాగునీరు లేక... బోరు నీరే దిక్కు
- వసతులు కల్పించడంలో విఫలం

ఉపాధ్యాయులు లేక వృథాగా ఉన్న పాఠశాల భవనం

బాలయ్య బస్తీకి వెళ్లే ప్రధాన రహదారి ఇదే

షాపూర్‌నగర్: బస్తీ ఏర్పడి ఏళ్ళుగడుస్తున్నా ఇప్పటికీ మౌలిక వసతులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. గాజులరామారం డివిజన్ బాలయ్యనగర్ ఏర్పడి సుమారుగా 30సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు బస్తీలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం సమస్యలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.బస్తీలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నా ఉపాధ్యాయులేక స్థానికంగా ఉన్నా చిన్న పిల్లలు విద్యకు దూరమవుతున్నారు. మరోపక్క విద్యుత్ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక బస్తీవాసులు ఆవేదన చెందుతున్నారు.

బస్తీ ఏర్పడి 30 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు అధికారులుకానీ, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు కానీ ఇక్కడ సమస్యలను పట్టించుకోకపోవడంతో జరిగిన అభివృద్ధి శూన్యమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంతమంది అధికారులు మారినా, ప్రజాప్రతినిధులు వచ్చినా తమగోడు పట్టించుకొనే నాధుడే కరువయ్యారని ప్రజలు మండిపడుతున్నారు. బస్తీలో డ్రైనేజీ సమస్యతో పడరాని పాట్లు పడుతున్నామని, అన్ని కాలనీలు, బస్తీల్లో డ్రైనేజీ నిర్మాణాలకు కోసం పైపులైన్లు వేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు బాలయ్యనగర్‌లో ఎందుకు వేయలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తాగునీటికి తిప్పలు తప్పడం లేదని, కొంతమంది మినరల్ వాటర్ క్యాన్ 25రూపాయలు వెచ్చించి కొనుక్కొని తాగుతుండగా, కొంతమంది బోరునీటినే తాగాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తీ 1985లో ఏర్పడిందని, సుమారుగా 600లు ఇళ్లు ఉన్నాయని, 6,500 మంది జనాభా 1500లకుపైగా ఓటర్లు ఉన్నట్లు పేర్కొంటున్నారు.

ఎన్నికల సమయంలో అమలు చేయలేని వాగ్దానాలు చేసే ప్రజాప్రతినిదులు ఎన్నికలు ముగిశాక బస్తీలో తొంగిచూడరని ఆరోపిస్తున్నారు. పేదవాళ్లు నివశించే బస్తీపై చులకన భావం వీడాలని, రెక్కాడితే కాని డొక్కాడని పేదవాళ్లు గుట్టల్లో, క్వారీల్లో నిత్యం కష్టపడి పని చేస్తేకాని ఆపూట గడవని పరిస్థితి వీరిది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బస్తీలో నెలకొన్న సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

విద్యకు దూరమవుతున్న చిన్నారులు

విద్యను అందించే లక్ష్యంతో పాఠశాల భవన్నాన్ని అందంగా నిర్మించిన అధికారులు ఆపాఠశాలలో ఉపాధ్యాయులను నియమించలేదు. ఎన్నిమార్లు డీఈవో, ఎంఈవోలను కలసి విన్నవించుకొన్నా ఫలింతంలేదు. బస్తీ శివారు ప్రాంతంలో ఉండడంతో ఇక్కడ ప్రైవేట్ స్కూళ్ళు కూడా లేకపోవడంతో దూరప్రాంతానికి వెళ్ళి చదువుకోవాలి. ఇక్కడ నివశించే వారు ఎక్కువ మంది పేదవాళ్లు, విద్యార్థులు చదువులకు దూరమై తల్లిదండ్రులతో కూలిపనికి వెళ్ళాల్సిన దుస్థితి నెలకొంది. అధికారులు ఉపాధ్యాయులను నియమించాలి.

- ఇ.నగేష్, స్థానికుడు

బస్తీపై చిన్న చూపు తగదు

బస్తీలలో నివసిస్తున్న పేదల ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులకు గుర్తుకొస్తున్నారు. గెలిచిన తర్వాత మురికివాడలు, పేదలు నివసిస్తున్న బస్తీల పట్టించుకోకపోవడంతోనే బస్తీలు అభివృద్ధి చెందడంలేదు. దీంతో ఇటు బస్తీల్లో మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మా పిల్లలు చదువుకోవాలని ఉన్నా ఉపాధ్యాయులు లేక విద్యకు దూరమవుతూ.. కూలీ పనులు చేసుకుంటున్నారు. బస్తీ ఏర్పడిన నాటి నుంచి ఎంతోమంది క్వారీలో పనులు చేస్తూ మృతి చెందగా, కొంత మంది దివ్యాంగులుగా మారి రోడ్డున పడ్డారు. బస్తీని ఖాళీ చేయించాలని పలు ప్రయత్నాలు చేశారు. శ్రమను నమ్ముకొని జీవించే పేదవారు బస్తీని వీడకుండా ఇక్కడే నివసిస్తున్నాం. అబివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న బాలయ్యనగర్‌ను అభివృద్ధి చేయాలి.

- ఎన్. శేఖర్‌గౌడ్, స్థానికుడు

డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

గాజులరామారం రోడ్డులో చేపడుతున్న డ్రైనేజీ మరమ్మతులు

షాపూర్‌నగర్: ప్రధాన రహదారిలో డ్రైనేజీలకు మరమ్మతులు చేపట్టడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం వాటిల్లుతుంది. గాజులరామారం ప్రధాన రహదారిలో 10 రోజులుగా చేస్తున్న మరమ్మతుల పనులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్ పనులను నత్తనడకన చేస్తుండడంతో వాహనదారులు, పాదచారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ వన్‌వే కావడంతో ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

బీసీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: చంది శ్రీనివాస్

షాపూర్‌నగర్: కేంద్ర ప్రభుత్వం బీసీల వర్గీకరణ కమిటీ ఏర్పాటు చేయడం హర్షణీయమని మేడ్చల్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చ కార్యదర్శి చంది శ్రీనివాస్ అన్నారు. శనివారం సూరారంలోని తన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వ తీసుకొన్న నిర్ణయాన్ని ఆయన శ్లాఘించారు. బీసీల వర్గీకరణ కోసం కమిటీని వేసి 12వారాల్లో నివేదిక ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అందరికీ సంక్షేమ ఫలాలు అందాలనే సదుద్దేశంతోనే ఆదాయ పరిమితిని రూ.6లక్షల నుంచి రూ.8లక్షలకు పెంచడం జరిగిందన్నారు. బీసీల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రధాని అభినవ జ్యోతిరావ్ పూలేగా ఆయన వర్ణించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో త్వరలో పెద్దఎత్తున బీసీ సంఘాల ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

మదర్ థెరిస్సా సేవలు మరువలేనివి

వార్డు కమిటీ సభ్యుడు అబ్దుల్ ఖాదర్

మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వార్డు కమిటీ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, సంఘ సభ్యులు

జగద్గిరిగుట్ట: మదర్ థెరిస్సా సేవలను మరువలేమని వార్డు కమిటీ సభ్యుడు అబ్దుల్ ఖాదర్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్‌లో మదర్‌థెరిస్సా జన్మదినం పురస్కరించుకొని దివ్యాంగులు, వితంతువులు, వయోవృద్ధుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మదర్‌థెరిస్సా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన కేక్‌ను కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, దివ్యాంగుల సంక్షేమసంఘం అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేశం, మంజుల, సువర్ణ , శంకర్, నవీన్, తేజ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఎమ్మార్ టీకా వేయించుకోవాలి

షాపూర్‌నగర్: ప్రభుత్వం చేపట్టిన మీజిల్స్, రెబెల్లా వాక్సిన్‌ను భయపడకుండా చేయించుకోవాలని తెలంగాణా పారామెడిక్స్ అసోషియేషన్ అధ్యక్షుడు డాక్టర్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. వైద్య సిబ్బంది కాలనీలు, స్లమ్ ఏరియాలలో తిరిగి వాక్సిన్‌లు ఇస్తున్నారని, ఈ వాక్సిన్‌లపై పలువురిలో అనుమానాలు, భయాలు ఉన్నాయని, వీటిని విడనాడి ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా టీకాలను వేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా బస్తీల్లో బస్తీల్లో తిరిగి ఎమ్మార్ ఇంజక్షన్‌లు ఇచ్చే సిబ్బందికి స్థానిక ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

కొంపల్లి, జగద్గిరిగుట్ట పరిధిలో

అభివృద్ధి పనులకు ఎంపీ, ఎమ్మెల్యే శంకుస్థాపన

జగద్గిరిగుట్ట: బస్తీ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి పేర్కొన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ సంజయ్‌పూరికాలనీలో దాత ఇచ్చిన విరాళాలతో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న బస్తీ ముఖ ద్వారానికి ఆయన, ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ జగన్ శనివారం భూమిపూజ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బస్తీలో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు కృషి చేయాలన్నారు. స్థానికులు కమ్యూనిటీహాల్ నిర్మాణానికి కృషి చేయాలని అసోసియేషన్ సభ్యులు, బస్తీవాసులు ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్ దృష్టికి కార్పొరేటర్ జగన్ ద్వారా తీసుకువచ్చారు. అందుకుగాను స్పందించిన ఎంపీ మల్లారెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యే నిధుల నుంచి చెరో రూ.40లక్షలు అంతే ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ద్వారా మరో రూ.20లక్షలు ఇప్పిస్తామని బస్తీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు ఎస్. మల్లేష్ గౌడ్, ఆర్. ప్రవీన్‌గుప్తా, ఉపాధ్యక్షుడు నర్సింహులు, కోశాధికారి రాములు, సలహాదారులు కమలాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, అప్పల శ్రీనివాస్, సుధాకర్‌గౌడ్, దామోదర్‌రావు. వార్డు కమిటీ సభ్యులు బీ.ఇందిరా గౌడ్, పాపుల్‌గౌడ్, మహేందర్ పాల్గొన్నారు.

ముఖ ద్వారానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద్

మరో కార్యక్రమంలో...

జగద్గిరిగుట్ట: ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పేదల కుటుంబాల్లో వెలుగును నింపుతున్నాయని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్‌లోని శనివారం 22 మంది లబ్ధి దారులకు ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే, కార్పొరేటర్ జగన్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.రూ.16,52552లక్షల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పేద కుటుంబానికి అందేలా చేస్తుందన్నారు. షాదీముబారక్, కల్యాణలక్ష్మికి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాని సూచిం చారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు కే.పున్నారెడ్డి, వార్డుకమిటీ సభ్యులు పాపుల్‌గౌడ్, ఇందిరా, మహేందర్‌లు బాలానగర్ రేషన్‌డీలర్ల సర్కిల్-1 అధ్యక్షుడు అంజన్‌గౌడ్, రుద్ర అశోక్, మారయ్య, వేణుయాదవ్, పాల్గొన్నారు.

'విశ్వనగరంగా తీర్చిదిద్దేకు సీఎం కృషి'

దుండిగల్: గ్రేటర్ హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎంపీ మల్లారెడ్డి అన్నారు. కొంపల్లి గ్రామ పంచాయతీలో రూ.1కోటి 55లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ, బీటీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే వివేకానంద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భాగ్యనగరాన్ని ప్రపంచపటంలో ఉన్నతంగా చూపించాలనే లక్ష్యంతో మంత్రి కేటీఆర్ జీహెచ్‌ఎంసీ పరిధిలోని నియోజకవర్గాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. పనులను గుడవులోపు పూర్తి చేయాలని సూచించారు. కొంపల్లిలో రూ.5లక్షలు, బ్యాంకు కాలనీలో రూ.35లక్షలతో బీటీరోడ్డు, బిగ్ బజార్ వెనుకాల రూ.10లక్షలతో సీసీ రోడ్డు, కొంపల్లిలోని ఓజా చెరువు వద్ద రూ.4లక్షలతో సీసీరోడ్డు, బీటీరోడ్డు పనులను చేపడుతున్నట్లు వారు తెలిపారు.అనంతరం గ్రామంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సన్నకవిత, సర్పంచ్ జెమ్మి నాగమణి దేవేందర్, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పొంగుతున్న డ్రైనేజీ... రాకపోకలకు ఇబ్బందులు

జగద్గిరిగుట్ట: రంగారెడ్డినగర్ డివిజన్‌లో రహదారిపై మురుగు పారుతుంది. బస్తీ ఏర్పడినప్పుడు వేసిన పైపులైన్ ఉండడంతో నిత్యం రహదారిలో మురుగు పరుగు పెడుతుంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మురుగునీటి పైపులైన్ లేకపోవడంతో సమస్య జఠిలంగా తయారైంది. పారిశుధ్య కార్మికులు కష్టపడుతున్నా ఫలితంలేదు.ప్రతినిత్యం రహదారిలో పారుతున్న మురుగులోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే బస్తీలోని రహదారి చెరువును తలపిస్తుంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు పైపులైన్ మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

రహదారిపై పారుతున్న మురుగునీరు

ఉరేసుకుని గృహిణి ఆత్మహత్య

జీడిమెట్ల: మానిసికంగా బాధపడుతున్న ఓగృహిణి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, గురిజాల గ్రామానికి చెందిన గోనుగుంట రామారావు కుమార్తె స్రవంతి (30)ని గత 12సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన వెంకట్రావు అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన వెంకట్రావు ఓప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. వీరు కుటుంబ సమేతంగా షాపూర్‌నగర్‌లో నివాసముంటున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, మానసికంగా బాధపడుతున్న స్రవంతిని ఆస్పత్రిలో చూపిస్తున్నారు. ఈనెల 25వతేదీ శుక్రవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో తీవ్ర మానసిక వేదనకు గురైన స్రవంతి ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈమేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన స్రవంతి

గుర్తు తెలియని వ్యక్తి మృతి

చందానగర్: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై వేణుకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చందానగర్ భారత్ పెట్రోల్ బంక్ వద్ద సుమారుగా 45 నుంచి 50 సంవత్సరాల వయస్సు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి శనివారం ఉదయం 2 గంటలకు మృతి చెందాడు. మృతుని ఒంటిపై బ్లూ వైట్ లైనింగ్ షర్ట్, నలుపు బుడిద రంగు ప్యాట్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

నీ పరేషానీ సల్లగుండా

[పట్నం- పటం]

వర్షం పడితే చాలు కొన్ని ప్రాంతాలలో ప్రజలకు సర్కస్ ఫీట్లు తప్పడం లేదు. భారీ వర్షం కారణంగా నాలాలు, చెరువులు పొంగి ఇళ్లలోకి నీరు చేరుతుండడంతో కుత్బుల్లాపూర్ చింతల్ డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లో ఇంటి ముందు నీరు నిలవడంతో ఓ బాలుడు గేటు ఎక్కి ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు.

ఫొటోలు: మాచర్ల నాగేశ్వర్‌రావు

చూసీ బాబూ... తెలిస్తే ముక్కున వేలేసుకుంటావ్ మరీ..?

ఈఫొటోలో కనపడుతున్నట్లు పిల్లలేంటి ఇలా ఐస్ దిబ్బలతో ఆడుకుంటున్నారేంటని అనుకుంటున్నారా? అయితే మీరు ఖచ్చితంగా పప్పులో కాలేసినట్లే! శుక్రవారం కురిసిన భారీ వర్షం కారణంగా కూకట్‌పల్లి సర్కిల్ పరిధి ధరణీనగర్ పరికి చెరువులోకి కొన్ని రసాయన కంపెనీలు వదిలిన రసాయనాల కారణంగా వెలువడిన నురుగు ఇళ్లలోకి చేరడంతో పిల్లలు ఇలా దూకుతే గెంతుతున్నారు. పిల్లలకు ఆహ్లాదమే కావచ్చు, కానీ ఈ రసాయనాల నురుగు ఆరోగ్యానికి ఎంత ముప్పుతెస్తుందో అధికారులు ఇప్పటికైనా గ్రహిస్తారో లేదో చూడాలి మరీ?

వ్యక్తి అదృశ్యం

ఐడీఏబొల్లారం: హోటల్‌కు వెళ్తున్నాని చెప్పి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన గడ్డపోతారంలోని కిష్టాయపల్లిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పంచాయతీ పరిధిలోని కిష్టాయపల్లికి చెందిన వేణుగోపాల్ రూపేరావు(42) శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో ఇంటి నుంచి హోటల్‌కు వెళ్లాడు. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో తెలిసిన వారిని అడిగిన ప్రయోజనం లేకపోవడంతో శనివారం ఐడీఏ బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకి తెలిసిన వారు ఫోన్ 9848859076, 9010643993 తెలియజేయాల్సిందిగా కుటుంబసభ్యులు కోరారు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT COURT, AT: L.B.NAGAR

O.S.No.704 of 2015

BETWEEN:

M/s Kunal Enterprises ...Plaintiff

AND

S.B.Industries and another ...Defendants

To

1.S.B. Industries, # 36-275, Devamma Basti, Jagathgirigutta, R.R.District, rep.by its Proprietor Sri Shaym Nandan Singh.

2. Sri Shaym Nandan Singh S/o Note known to the plaintiff, aged about 62 years, Occ: Business (proprietor of S.B. Industries), O/o 36-275, Devamma Basti, Jagathgirigutta, R.R.District.

Take notice that Plaintiff filed suit in O.S.No.704/2015 for recovery of money against you. As per the orders of the Hon'ble II Additional District Judge, R.R.District L.B.Nagar, you are hereby directed to appear before the Hon'ble II Additional District Judge, R.R.District, at L.B.Nagar on 22.09.2017 at 10.30 A.M. in respect of the above case as otherwise, the matter will be decided in your absence.

// By order of the court //

B.VIJAYSEN REDDY, Advocate

off: 3-6-305/8, Avantinagar Colony

Basheerbagh, Hyderabad-500 029

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

హరిబాబు : 9985411086

పున్నారావు : 9985921366

యువతి అదృశ్యం

దుండిగల్: ఇంట్లో నుంచి బయటకు వెళ్ళిన యువతి అదృశ్యమయ్యింది. మల్లంపేట్ గ్రామానికి చెందిన లక్ష్మి కూతురు నాగలక్ష్మి (26) ఈనెల 21వ తేదీ మధ్యాహ్నాం ఇంట్లో నుంచి బయటకు వెళ్ళి తిరిగి రాలేదు. చుట్టు పక్కల ఇళ్ళల్లో, బంధువుల ఇళ్ళల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు శనివారం దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నిజాంపేట్‌లో నీట మునిగిన సెల్లార్లు

నిజాంపేట్: భారీ వర్షంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో బస్తీలు, కాలనీలు నీటమునిగి ఇళ్లలోకి నీరు చేరడంతో రాత్రంతా ప్రజలు ప్రాణభయంతో జాగారం చేశారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, సుభాష్‌నగర్, వాణినగర్, చింతల్, పాపయ్యయాదవ్‌నగర్, గణేష్‌నగర్, సూరారంకాలనీ, అరవైగజాల ప్రజలు, గాజులరామారం సర్కిల్ పరిధిలోని లెనిన్‌నగర్, శ్రీనివాస్‌నగర్, భగత్‌సింగ్‌నగర్ ప్రాంతాలు నీటమునిగాయి. పలు అపార్టుమెంట్ సెల్లార్‌లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లన్ని పాడైపోయాయి. మురికినీరంతా ఇళ్లలోకి చేరడంతో దుర్వాసనతో ఇబ్బందులు పడ్డారు. జీహెచ్‌ఎంసి అధికారులు ఏర్పాటు చేసిన అత్యవసర టీంలు పత్తాలేకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. అదే విధంగా కుత్బుల్లాపూర్ మండల ప్రాంతంలోని నిజాంపేట్ లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వినాయకనగర్, బండారీ లే అవుట్‌లలోని ఆరు అపార్టుమెంట్లలోకి వర్షపు నీరు చేరడంతో అపార్టుమెంట్ ాసులు ఎటూ పోలేని పరిస్థితిలో అయోమయానికి గురయ్యారు. స్థానికులు, గ్రామపంచాయతీ సిబ్బంది మోటార్లతో నీటిని తోడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

నిజాంపేట్ బండారి లే అవుట్‌లో నీట మునిగిన సెల్లార్

నిజాంపేట్ వినాయకనగర్‌లో నీట మునిగిన సెల్లార్

కుత్బుల్లాపూర్ సర్కిల్ వెంకటేశ్వరనగర్‌లో రోడ్డుపై నిలిచిన నీరు

రహదారిపై నిలిచిపోయిన వర్షపు నీరు

వర్షంతో అతలాకుతలం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ఇళ్లల్లోకి నీరు చేరి రాత్రంతా జాగారం
- పత్తాలేని జీహెచ్‌ఎంసీ అత్యవసర టీంలు
- అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం

భారీవర్షంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అతలాకుతలమైంది. దాదాపు ఐదు గంటలపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలే బస్తీలు, కాలనీలు జలమయమయ్యాయి. నాలాలు పొంగిపొర్లి ఇళ్లల్లోకి నీరు చేరడంతో దుర్వాసన భరించలేక ప్రజలు ఇబ్బందులుపడ్డారు. మోకాళ్లలోతు నీరు ఇళ్లలోకి చేరడంతో పసి పిల్లలను చంకనేచుకుని రాత్రంతా జాగారం చేశారు. అర్ధరాత్రి వేళ ఎటూ పోదామన్నా దారిలేని పరిస్థితి, ఇళ్లముందు రోడ్డుపైన వరదల్లా నీరు పారుతుండటంతో స్థానిక ప్రజలు అయోమయానికి గురయ్యారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలోని సుభాష్‌నగర్, వెంకటేశ్వరనగర్, వాణీనగర్, శ్రీనివాస్‌నగర్, చింతల్, గణేష్‌నగర్, పాపయ్యయాదవ్‌నగర్, వినాయకనగర్, అయోధ్యనగర్, మీనాక్షీ ఎస్టేట్, సూరారంకాలనీ, అరవై గజాలు, గాజులరామారం, లెనిన్‌నగర్, రింగ్ బస్తీ, రంగారెడ్డినగర్, భగత్‌సింగ్‌నగర్, మారుతీనగర్, గాంధీనగర్, ఎల్లమ్మ టెంపుల్, ఆదర్శనగర్ , కుత్బుల్లాపూర్ మోదీ బిల్డర్స్ ప్రాంతాల్లో భారీఎత్తున వరద నీరు ఏరులై పారింది. బస్తీల్లో సెల్లార్‌లలోకి నీరు చేరడంతో అపార్టుమెంట్ వాసులు కిందకు దిగలేని పరిస్థితి దాపురించింది. శనివారం ఉదయం రోడ్లన్ని నీటితో నిండిపోయి ఉండటంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అటంకం ఏర్పడింది. భారీ వర్షాలు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడానికి జీహెచ్‌ఎంసీ అధికారులు ఏర్పాటు చేసిన అత్యవసర టీంలు పత్తాలేకపోవడంతో ప్రజలు తీవ్రఅవస్థలు పడ్డారు. సర్కిల్ ఉన్నతాధికారులకు బస్తీల్లో వర్షపు నీళ్లల్లో ఉన్నాం మమ్మల్ని కాపాడమని ఫోన్‌ల ద్వారా సమాచారం అందించినా అధికారులు స్పందించలేదని పలువురు మహిళలు ఆరోపిస్తున్నారు.రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నా స్పెషల్ టీంలు అందుబాటులో లేక పోవడంపై ప్రజ లు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

ధ్వంసమైన రోడ్లు, మ్యాన్‌హోల్స్

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్లు కోతకు గురయ్యాయి. పలు చోట్ల రోడ్లకు గుంతలు ఏర్పడి వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మ్యాన్‌హోల్స్ పాడైపోయి మురికినీరంతా రోడ్లపైనే ప్రవహించుంతుంది.

చవితి పూజలకు అంతరాయం

వినాయక చవితి సందర్భంగా సాయంత్రం వేళల్లో విగ్రహ ప్రతిష్ఠలకు వర్షం తీవ్ర ఆటంకం కలిపించింది. ఆరుగంటలకు ప్రారంభమైన వర్షం తెల్లవారు జాము వరకు కురవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షానికి వినాయక మండపాలు పూర్తిగా తడిసిపోయాయి. మండపాల వద్ద నీటిని బయటకు పంపించడానికి యువత తీవ్రంగా కష్టపడ్డారు.

లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

వర్షంతో జలమయమైన లోతట్టు ప్రాంతాలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్, డిప్యూటీ కమిషనర్ సుధాంష్ పర్యటించారు. ప్రజలు అధైర్యపడవద్దని, ఎంతటి విపత్తునైనా ఎదుర్కొవడానికి సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు. **- జోన్‌బృందం**

అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైయ్యా రు. భారీ వర్ష సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ వారు సూచించినా.. చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. దీంతో ఇళ్లల్లోకి చేరుతున్న వర్షపు నీటి నుంచి ఎటూ పోలేక తడుస్తూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానిక ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు.

అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అంజలి, చంద్రకళ, నర్సమ్మ

వెంకటేశ్వరనగర్‌లో రోడ్డుపై నిలిచిన నీరు, పేరుకుపోయిన చెత్తాచెదారం

వర్షపునీటితో తడిసి ముద్దైన సామాను

శ్రీనివాస్‌నగర్‌లో నిలిచిన నీరు

ఇంట్లో నుంచి గ్యాస్ బండను బయటకు తీసుకువస్తున్న యువతులు

నాలాలో చెత్తను తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు

పరిశ్రమలోకి చేరిన నీరు

వినాయకనగర్‌లో నీట మునిగిన సెల్లార్

లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

అధికారులతో కలిసి పర్యటిస్తున్న డీసీ సుధాంష్

ఆంధ్రజ్యోతి
6
సనత్‌నగర్ నియోజకవర్గం
హైదరాబాద్ ఆదివారం 27 ఆగస్టు 2017
అమీర్‌పేట్ । బల్కంపేట్ । సనత్‌నగర్ । బేగంపేట్ । రాంగోపాల్‌పేట్ । పద్మారావునగర్ । బన్సీలాల్‌పేట్

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhra Jyothi
మీ ప్రాంతంలోని సమస్యలను
ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలపొచ్చు

బేగంపేట -	9985411082
అమీర్‌పేట -	9393482469
పద్మారావునగర్-	9291347147
సనత్‌నగర్-	9866305718
రాంగోపాల్‌పేట-	9000532942

● గణపతి సన్నిధిలో పూజలు

బాపునగర్‌లో జరిగిన వినాయకుడి పూజలో భక్తులు

సుందర్‌నగర్ వినాయక మండపంలో భక్తి గీతాలు ఆలపిస్తున్న కచేరీ బృందం

● సేవా పురస్కారం అందజేత

రసాంజలి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నగరంలోని త్యాగరాయ గానసభలో జరిగిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా సామాజిక సేవా...సాంస్రృతిక కార్యక్రమాలు నిర్వహణలో కృషి చేసిన మోడల్ కాలనీ కార్యదర్శి జె.ఎస్.టి సాయికి హైకోర్టు న్యామమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వర్‌రావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త సారిపల్లి కొండలరావు శనివారం సేవా పురస్కారాన్ని అందజేశారు. -బేగంపేట

లోకల్ గైడ్

● శ్రీ కట్టమైసమ్మ మహాలక్ష్మి దేవాలయంలో పూజలు

ఉదయం 6 గంటలకు సుప్రభాతం,ఉదయం 7 నుంచి 7.30 వరకు అభిషేకం, ఉదయం 8 నుంచి 8.15 వరకు బాల భాగం..ఉదయం 8.15 నుంచి మధ్యాహ్నం 1 వరకు అర్చనలు.. సర్వదర్శనం..మధ్యాహ్నం 1.15 నుంచి 1.30 వరకు మహానివేధన.. సాయంత్రం 5 నుంచి 5.30 వరకు అర్జిత సేవలు...సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 వరకు

సర్వదర్శనం.. అర్చనలు..

రాత్రి 8.45 నుంచి 9 వరకు మంగళ హారతి.. పవళింపు సేవ...

సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో ఉదయం 6గంటలకు ఆంజ నేయస్వామి వారికి అభిషేకం, సింధూర, ఆకుపూజ, విశేషా ర్చనలు, దుర్గామాతకు ఉదయం 6గంటల నుంచి అభిషేకాలు, అలంకరణ, కుంకుమార్చణ, మధ్యాహ్నం 3గంటలకు రాహుకాల పూజలు.

జై బోలో గణేశ్ మహరాజ్‌కీ

- వాడవాడలా కొలువు దీరిన గణనాథులు
- భక్తులతో కిటకిటలాడిన మండపాలు
- వీధుల్లో మార్మోగిన గణపతి స్మరణ

అమీర్‌పేట: జై భోలో గణేష్ మహరాజ్‌కీ..... జై.... గణపతి బప్పా... మోరియా... ఆహా లడ్డూ చోరియా... అనే నినాదం మార్మోగింది. సనత్‌నగర్ నియోజకవర్గంలోని అమీర్‌పేట, బల్కంపేట, సనత్‌నగర్, బేగంపేట, రాంగోపాల్‌పేట, బన్సీలాల్‌పేట డివిజన్‌లలోని వాడవాడలా గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు ప్రాంతాల్లోని కాలనీలు, బస్తీల అసోసియేషన్ ప్రతినిధులు, యువకులు ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథులు కొలువు దీరారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా మండపాల్లో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠిచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు వినాయక మండపాల్లో స్థానికులతో కలిసి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున మండపాలకు తరలిరావడంతో కిటకిటలాడాయి.

బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో జరిగిన గణపతి పూజల్లో పాల్గొన్న ఈవో, పాలక మండలి సభ్యులు

సనత్‌నగర్‌లో

డివిజన్‌లోని జెక్ కాలనీ, ఎస్ఆర్‌టీ, శివాజీ నగర్, మోడల్ కాలనీ, రాజరాజేశ్వరి నగర్, ఉదయ్ నగర్, నెహ్రూ నగర్, ఆదిత్య నగర్, తులసీ నగర్, సౌభాగ్య నగర్, లింగయ్యనగర్, శ్రీరామ్ నగర్, సుభాష్‌నగర్, దాసారం బస్తీ, సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో జరిగిన గణపతి వేడుకల్లో కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి, ఈవో అన్నపూర్ణ పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు.

● అమీర్‌పేట డివిజన్‌లో గణపతి నవరాత్రి ఉత్సవ వేడుకలు డివిజన్‌లో ఘనంగా జరుపుకున్నారు. అమీర్‌పేటలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాల్లో కార్పోరేటర్ శేషుకుమారి టీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్ఆర్‌నగర్‌లోని బాపూనగర్‌లో భారీ సెట్టింగ్‌ల నడుమ ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో పలువురు పూజలు నిర్వహించారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో జరిగిన గణపతి ఉత్సవాల్లో ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్ , ధర్మకర్తలు , ఈవో శర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేఆర్‌నగర్ ఉత్సవ కమిటి అద్వర్యంలో వినాయక మండపంలో స్థానికులు పూజలు నిర్వహించారు. బల్కంపేట సాయి బాబా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆలయ చైర్మన్ సాంబయ్య దంపతులు పూజలు నిర్వహించారు.

● బేగంపేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఏర్పాటు చే సిన మండపాల్లో విబిన్న గణపతులను ఏర్పాటు చేశారు.

టీటీడీపీ రాష్ట్ర బి.సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు కూన వెంకటేష్‌గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు పలు గణపతి మండపాల్లో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. బిజేపి, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు వినాయక ఉత్సవాల్లో పాల్గొన్నారు.

ఎస్సార్‌నగర్ ఎస్సార్టీలో మట్టి గణపతికి పూజలు చేస్తున్న నిర్వాహకులు-

ఎస్సార్టీ మండపంలో వినాయకుడి సన్నిధిలో కార్పొరేటర్ శేషుకుమారి

శ్యామలకుంట బస్తీలోని కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి- హనుమాన్ దేవాలయంలో పాల్గొన్న ఈవో అన్నపూర్ణ

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు(కి. రూపాయలలో)

ఎర్రగడ్డ: టమాట 43, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 25, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 30, క్యాప్సికం 37, పచ్చ కాకరకాయ 18, తెల్ల కాకర 13, పందిరి బీర 21, బీర 15, క్యాబేజి 15, క్యారెట్ 40, దొండకాయ 13...26, బీన్స్ 33, గింజ చిక్కుడు 43, చిక్కుడు 23, గోకరకాయ 21, కీర 13, దోసకాయ 18, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 14, చామగడ్డ 25, కందగడ్డ 18, కాలీఫ్లవర్ 13, సొరకాయ 13, పొట్లకాయ 13, అల్లం కోహిర్ (పావు కిలో)15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

రహగోదారులు

అల్లంతోట బాయి ప్రాంతంలో చేరిన వరద..

బేగంపేట: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి నగరంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. దశల వారీగా గంటల తరబడి కురుస్తున్న భారీ వర్షానికి ప్రధాన రోడ్లన్నీ చెరువుల్లా తలపిస్తుండగా, లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీళ్లు చేరి జనజీవనాన్ని అతలాకుతలమైంది. శుక్రవారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన భారీ వర్షం 3 గంటలకు పైగా కురిసింది. సనత్‌నగర్ నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. అమీర్‌పేట మైత్రివనం చెరువును తలపించింది. లాల్ బంగ్లా నుంచి అమీర్‌పేట వెళ్లే ప్రాంతం, బేగంపేట నుంచి బల్కంపేట వెళ్లే లింక్ రోడ్డు లోని ఆర్వోబీ వద్ద భారీగా వరద నీరు చేసింది. బేగంపేటలోని అల్లం తోయి బాయి ప్రాంతంలో భారీగా వరద నీరు చేరడంతో వందల ఇళ్లలోకి కూకట్‌పల్లి నాలా వరద నీరు చేరింది. ఇక్కడ వందలాది ఇళ్లు నీట మునగడంతో పాటు ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. రాత్రి కావడంతో స్థానికులు ఇళ్లలోనే బిక్కు బిక్కుమంటూ గడిపారు.

జీహెచ్‌ఎంసీ కమిషనర్ పర్యటన

సనత్‌నగర్‌లోని నెహ్రూనగర్ చౌరస్తాలో రోడ్డు పనుల కోసం త్రవడంతో ఇక్కడ భారీగా వరద నీరు చేరడంతో ఇటు వైపు రాక పోకలు నిలిచిపోయాయి. బేగంపేటలోని అల్లంతోట బాయి ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి పర్యటించి నీట మునిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. నీరు త్వరగా వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సనత్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పర్యటించారు.

● అమీర్‌పేట డివిజన్‌లో కురిసిన భారీ వర్షం జనజీవనంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ప్రారంభమైన వర్షం రాత్రి 12వరకు కుండపోతగా కురిసింది. దీంతో అమీర్‌పేట మైత్రీవనం ముందు నీరు భారీగా చేరడంతో ట్రాఫిక్ స్తంబించిది. గంగూభాయి బస్తీలో భారీగా వరద నీరు చేరినప్పటికి ముందస్తు చర్యల వల్ల నీరు ఇళ్లలోకి రాకుండా వరద నీటి కాలువలకు మళ్లించారు.

మయూరిమార్గ్‌లో వరద నీరు - ఇంట్లో చేరిన నీటిని బకెట్‌తో బయటకు పోస్తున్న దృశ్యం

● వర్షానికి లోతట్టు జలమయం
● బ్రాహ్మణవాడీ, అల్లంతోట బావిలో ఇళ్లలో చేరిన వరదనీరు
● పొంగిపొర్లిన కూకట్‌పల్లి నాలా
● నీట మునిగిన వాహనాలు కొట్టుకుపోయిన నిత్యావసర సామగ్రి
● అర్ధరాత్రి నీటిలోనే గడిపిన బాధితులు

బల్కంపేట ఎల్లమ్మ ఆలయం నుంచి బేగంపేట బైపాస్ రహదారి వరకు మోకాళ్లోతు నీళ్లు నిలలిచి పోయాయి. ఇక్కడ కూడా వాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. బేగంపేట బైపాస్ రహదారి రైల్వే అండర్‌బ్రిడ్జీ నీటితో నిండి పోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఎస్సార్‌నగర్ ప్రధాన రహదారి, ఉమేష్‌చంద్ర విగ్రహం నుంచి ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ వరకు భారీగా వరద నీరు నిలిచిపోయింది. దీంతో మళ్లింపు వాహనాలు ఈ నీటిలో నుంచి వేళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

రోడ్లపై మట్టిని తొలగించాలి: తలసాని

సనత్‌నగర్‌లోని హిందూపబ్లిక్ స్కూల్, తులసి నగర్, రాజరాజేశ్వరినగర్, నెహ్రూనగర్‌లలో ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరాయి. నెహ్రూనగర్ చౌరస్తాలో రోడ్ల మరమ్మతు కారణంగా అన్ని వైపలా రోడ్లకు పెద్ద ఎత్తున మట్టిని పోయడంతో ఆ ప్రాంతంలో వరద నీరు చేరడంతో సమీపంలోని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో కలిసి పర్యటించి రోడ్లపై ఉన్న మట్టికుప్పలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.

శ్రీనగర్‌కాలనీలో కూలిన గోడ...

శ్రీనగర్‌కాలనీలోని హెచ్‌పి గోడౌన్ ప్రాంతంలో గోడ కూలింది. సిద్దార్దనగర్, కళ్యాణ్‌నగర్, రహ్మత్‌నగర్‌లో అపార్ట్‌మెంట్లలోని వర్షపు నీరు చేరింది. మదురానగర్‌లోని హెచ్ బ్లాక్‌లో , పంజాగుట్టలోని ప్రెస్‌క్లబ్‌లో భారీ వృక్షాలు కూలిపోయాయి. డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్, కార్పొరేటర్లు ఈ ప్రాంతాల్లో పర్యటించించారు.

చెరువులను తలపించిన మైత్రివనం

ప్రధాన రహాదారులు.... చౌరస్తాలు వరద నీటితో నిండిపోయాయి. దీంతో రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాజ్‌భవన్ రోడ్డు, పంజాగుట్టలోని మోడల్ హౌజ్ వద్ద భారిగా వర్షపు నీరు చేరింది.

రిజర్వ్ బ్యాంకు సమీపంలో ఉన్న ఓ ఇంటి ప్రహరి గోడ వర్షానికి కూలిపోయింది.

ఇళ్లలోకి చేరిన వరద నీరు- ఇంట్లోకి వరద నీరు చేరడంతో టేబుల్‌పైకి చేరిన గణపతి

వర్షం తెచ్చిన తంటాలు

బేగంపేటలోని ఓ వీధిలోకి చేరిన వరద నీరు

వీధులు జలమయం..ఇళ్లలో నుంచి బయటకు రాలేక..

వినాయకుడి మండపంలోకి చేరిన వరదనీరు

ఇంట్లోకి చేరిన నీరును బయట పోస్తున్న వ్యక్తి

వీధులు శుభ్రం చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
అశోక్ : 9985401223

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు(కి. రూపాయలలో)

ఎర్రగడ్డ: టమాట 43, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 25, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 30, క్యాప్సికం 37, పచ్చ కాకరకాయ 18, తెల్ల కాకర 13, పందిరి బీర 21, బీర 15, క్యాబేజి 15, క్యారెట్ 40, దొండకాయ 13...26, బీన్స్ 33, గింజ చిక్కుడు 43, చిక్కుడు 23, గోకరకాయ 21, కీర 13, దోసకాయ 18, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 14, చామగడ్డ 25, కందగడ్డ 18, కాలీఫ్లవర్ 13, సొరకాయ 13, పొట్లకాయ 13, అల్లం కోహిర్ (పావు కిలో)15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

రహాగోదారులు

అల్లంతోట బాయి ప్రాంతంలో చేరిన వరద..

- వర్షానికి లోతట్టు జలమయం
- బ్రాహ్మణవాడీ, అల్లంతోట బావిలో ఇళ్లలో చేరిన వరదనీరు
- పొంగిపొర్లిన కూకట్‌పల్లి నాలా
- నీట మునిగిన వాహనాలు కొట్టుకుపోయిన నిత్యావసర సామగ్రి
- అర్ధరాత్రి నీటిలోనే గడిపిన బాధితులు

బేగంపేట: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి నగరంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. దశల వారీగా గంటల తరబడి కురుస్తున్న భారీ వర్షానికి ప్రధాన రోడ్లన్నీ చెరువుల్లా తలపిస్తుండగా, లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీళ్లు చేరి జనజీవనాన్ని అతలాకుతలమైంది. శుక్రవారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభమైన భారీ వర్షం 3 గంటలకు పైగా కురిసింది. సనత్‌నగర్ నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. అమీర్‌పేట మైత్రివనం చెరువును తలపించింది. లాల్ బంగ్లా నుంచి అమీర్‌పేట వెళ్లే ప్రాంతం, బేగంపేట నుంచి బల్కంపేట వెళ్లే లింక్ రోడ్డు లోని ఆర్వోబీ వద్ద భారీగా వరద నీరు చేసింది. బేగంపేటలోని అల్లం తోయి బాయి ప్రాంతంలో భారీగా వరద నీరు చేరడంతో వందల ఇళ్లలోకి కూకట్‌పల్లి నాలా వరద నీరు చేరింది. ఇక్కడ వందలాది ఇళ్లు నీట మునగడంతో పాటు ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. రాత్రి కావడంతో స్థానికులు ఇళ్లలోనే బిక్కు బిక్కుమంటూ గడిపారు.

జీహెచ్‌ఎంసీ కమిషనర్ పర్యటన

సనత్‌నగర్‌లోని నెహ్రూనగర్ చౌరస్తాలో రోడ్డు పనుల కోసం త్రవడంతో ఇక్కడ భారీగా వరద నీరు చేరడంతో ఇటు వైపు రాక పోకలు నిలిచిపోయాయి. బేగంపేటలోని అల్లంతోట బాయి ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి పర్యటించి నీట మునిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. నీరు త్వరగా వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సనత్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పర్యటించారు.

● అమీర్‌పేట డివిజన్‌లో కురిసిన భారీ వర్షం జనజీవనంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ప్రారంభమైన వర్షం రాత్రి 12వరకు కుండపోతగా కురిసింది. దీంతో అమీర్‌పేట మైత్రీవనం ముందు నీరు భారీగా చేరడంతో ట్రాఫిక్ స్తంభించిది. గంగూభాయి బస్తీలో భారీగా వరద నీరు చేరినప్పటికి ముందస్తు చర్యల వల్ల నీరు ఇళ్లలోకి రాకుండా వరద నీటి కాలువలకు మళ్లించారు.

మయూరిమార్గ్‌లో వరద నీరు - ఇంట్లో చేరిన నీటిని బకెట్‌తో బయటకు పోస్తున్న దృశ్యం

బల్కంపేట ఎల్లమ్మ ఆలయం నుంచి బేగంపేట బైపాస్ రహదారి వరకు మోకాళ్లోతు నీళ్లు నిలిచిపోయాయి. ఇక్కడ కూడా వాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. బేగంపేట బైపాస్ రహదారి రైల్వే అండర్‌బ్రిడ్జీ నీటితో నిండి పోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఎస్సార్‌నగర్ ప్రధాన రహదారి, ఉమేష్‌చంద్ర విగ్రహం నుంచి ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ వరకు భారీగా వరద నీరు నిలిచిపోయింది. దీంతో మళ్లింపు వాహనాలు ఈ నీటిలో నుంచి వేళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

రోడ్లపై మట్టిని తొలగించాలి: తలసాని

సనత్‌నగర్‌లోని హిందూపబ్లిక్ స్కూల్, తులసి నగర్, రాజరాజేశ్వరినగర్, నెహ్రూనగర్‌లలో ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరాయి. నెహ్రూనగర్ చౌరస్తాలో రోడ్ల మరమ్మతు కారణంగా అన్ని వైపలా రోడ్లకు పెద్ద ఎత్తున మట్టిని పోయడంతో ఆ ప్రాంతంలో వరద నీరు చేరడంతో సమీపంలోని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో కలిసి పర్యటించి రోడ్లపై ఉన్న మట్టికుప్పలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.

శ్రీనగర్‌కాలనీలో కూలిన గోడ...

శ్రీనగర్‌కాలనీలోని హెచ్‌పి గోడౌన్ ప్రాంతంలో గోడ కూలింది. సిద్దార్ధనగర్, కళ్యాణ్‌నగర్, రహ్మత్‌నగర్‌లో అపార్ట్‌మెంట్లలోని వర్షపు నీరు చేరింది. మదురానగర్‌లోని హెచ్ బ్లాక్‌లో , పంజాగుట్టలోని ప్రెస్‌క్లబ్‌లో భారీ వృక్షాలు కూలిపోయాయి. డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దిన్, కార్పొరేటర్లు ఈ ప్రాంతాల్లో పర్యటించించారు.

చెరువులను తలపించిన మైత్రివనం

ప్రధాన రహదారులు.... చౌరస్తాలు వరద నీటితో నిండిపోయాయి. దీంతో రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాజ్‌భవన్ రోడ్డు, పంజాగుట్టలోని మోడల్ హౌజ్ వద్ద భారిగా వర్షపు నీరు చేరింది.

రిజర్వ్ బ్యాంకు సమీపంలో ఉన్న ఓ ఇంటి ప్రహరి గోడ వర్షానికి కూలిపోయింది.

ఇళ్లలోకి చేరిన వరద నీరు- ఇంట్లోకి వరద నీరు చేరడంతో టేబుల్‌పైకి చేరిన గణపతి

వర్షం తెచ్చిన తంటాలు

బేగంపేటలోని ఓ వీధిలోకి చేరిన వరద నీరు

వీధులు జలమయం..ఇళ్లలో నుంచి బయటకు రాలేక..

వినాయకుడి మండపంలోకి చేరిన వరదనీరు

ఇంట్లోకి చేరిన నీరును బయట పోస్తున్న వ్యక్తి

వీధులు శుభ్రం చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
అశోక్ : 9985401223

గుర్తుతెలియని వ్యక్తి మృతి

చందానగర్: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై వేణుకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చందానగర్ భారత్ పెట్రోల్ బంక్ వద్ద సుమారుగా 45 నుంచి 50 సంవత్సరాల వయసు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి శనివారం ఉదయం 2గంటలకు మృతిచెందాడు. మృతుని ఒంటిపై బ్లూ వైట్ లైనింగ్ షర్ట్, నలుపుబూడిదరంగు ఫ్యాంట్ ఉన్నాయి. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

భారీ వర్షానికి ఇంటిపై పడిన చెట్టు

పద్మారావునగర్ : బన్సీలాల్‌పేట్ డివిజన్ పద్మారావునగర్, హమాల్‌బస్తీలో శుక్రవారం సాయంత్రం నుంచి కురిసిన భారీ వర్షానికి ఒక వేపచెట్టు రాత్రి పదిన్నర సమయంలో ఓ పురాతన ఇంటిపై పడింది. ఆ ఇంటి గోడ పాక్షికంగా కూలింది. ఆ సమయంలో ఆ ఇంట్లో నివసిస్తున్న శకుంతల అనే మహిళ తన కూతురుతో సహా బయటికి పరుగులు తీసింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదు. శనివారం ఉదయం స్థానికంగా నివసించే యాదగిరి జీహెచ్ఎంసీ ఉద్యానవన అధికారిణి అరుణజ్యోతికి సమాచారం అందించడంతో వెంటనే స్పందించి భారీ క్రేన్‌ను సిబ్బంది సంఘటనా స్థలానికి పంపించారు. భారీ క్రేన్ సహాయంతో చెట్టును నరికివేసి తొలగించారు. ప్రమాద నివారణలో భాగంగా పద్మారావునగర్ విద్యుత్‌శాఖ ఏఈ ఉపేందర్‌కు సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సంతోష్, సురేష్ పాల్గొన్నారు.

భారీ క్రేన్ సహాయంతో చెట్టును తొలగిస్తున్న దృశ్యం

ఆధ్యాత్మికమే అన్ని రుగ్మతలకు పరిష్కారం : జాలీసామ్

రాంగోపాల్‌పేట్ : సమాజంలో అన్ని రుగ్మతలకు ఆధ్యాత్మికం ద్వారానే పరిష్కారం లభిస్తుందని ప్రముఖ ఈవంజలిస్టు జాలీసామ్ అన్నారు. సికింద్రాబాద్ సెంటినరీ బాప్టిస్టు చర్చిలో జరిగిన ఒకరోజు మహిళా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. 'మంటి ఘటాల్లో మహిమ ఐశ్వర్యం' అనే అంశంతో ఉమెన్స్ టిట్‌లో ఆధునిక సమాజంలో మహిళ పాత్ర ఎంతో ప్రముఖమైనది. ఈ పాత్ర వల్ల మహిళ ఎదుర్కొనే సమస్యలను చాకచక్యంగా అధిగమించాలన్నారు. దైవభక్తి కలిగిన ప్రతి వ్యక్తి సమాజహితం కోసం పాటుపడతారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలిపారు. నగరంలోని ప్రధాన బాప్టిస్టు చర్చిలనుంచి దాదాపు వెయ్యిమంది వరకు మహిళలు పాల్గొన్న ఈ సదస్సులో సీబీసీ సీనియర్ పాస్టర్ రెవరెండ్ ఎఫ్రాయిం, అధ్యక్షులు రాబర్ట్ సూర్యప్రకాష్, సీనియర్ జర్నలిస్టు విప్పర్తి, ప్రేమానంద్, పట్నాయక్, మేరీ మాబెల్, వయేలా, ఇమ్మానుయేల్, క్రిష్టఫర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్విజ్, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పేదలకు కొత్త బట్టలు పంచడంతో పాటు సహఫంక్తి భోజనం చేశారు.

పాటలు పాడుతున్న మహిళలు

'కళలను బతికించుకుందాం..'

విజేతలతో పాఠశాల స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ శ్యాంసుందర్‌గౌడ్

సనత్‌నగర్: జానపదాలను కళలను ప్రోత్సహిద్దామని, కళలను బతికించుకుందామని వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ బుర్గుల శ్యాంసుందర్‌గౌడ్ అన్నారు. శనివారం సనత్‌నగర్‌లోని హిందూపబ్లిక్ స్కూల్‌లో స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ ఫౌండర్ ట్రస్టీ మల్లేశ్ గుప్తా స్మారక అంతర్ పాఠశాలల, జానపద, నృత్య పోటీల కళాఉత్సవ్ 2017 పోటీలు వైభవంగా జరిగాయి. ఈ పోటీల్లో నగరంలో 14 సీబీఎస్ఈ పాఠశాలలకు చెందిన 28 జట్ల నుంచి 340 మంది విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. ఈ ప్రదర్శనలలో చరిత్ర, సంప్రదాయం ఉట్టిపడేలా జానపద నృత్య ప్రదర్శనలతో ఆయా రాష్ట్రాల సంస్కృతిని చాటిచెప్పారు. హుషారెత్తించే జానపద కళారూపాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి ఆకట్టుకున్న డీఏవీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సీనియర్ విభాగంలో గెలుపొందారు. జూనియర్స్ విభాగంలో కూడా డీఏవీ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. సీనియర్స్ విభాగంలో ద్వితీయ బహుమతి ఎంఎన్ఆర్ పబ్లిక్ స్కూల్, జూనియర్స్ విభాగంలో జూబ్లీహిల్స్ పబ్లిక్‌స్కూల్‌కు స్థానం సంపాదించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ పారిశ్రామికవేత్త జైరామ్ స్టీల్స్ ఇస్పాత్ లిమిటెడ్ సజ్జన్‌కుమార్ గోయంక మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాల విద్యార్థులకు అందించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కన్వీనర్ శ్యాంసుందర్‌గౌడ్, ప్రతినిధులు కంజర్ల చంద్రకళ, హెచ్ఎం త్రిపాఠి, చంద్రశేఖర్‌గుప్తా, సూర్యనారాయణరావు, ప్రిన్సిపల్ రాధికపాల్గొన్నారు.

సంపర్క్ శక్తి సభకు బయలుదేరిన బీజేపీ నాయకులు

అంబేద్కర్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

సనత్‌నగర్: భారతదేశాన్ని బలమైన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోది దేశవ్యాప్తంగా పలు విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకుంటున్నారని బీజేపీ సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మినారాయణ అన్నారు సనత్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ నాయకులతో కలిసి మౌనం పాటించారు. అనంతరం సికింద్రాబాద్‌లోని ఇంపీరియల్ గార్డెన్‌లో జరిగే సంపర్క్ శక్తి సభకు ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ దేశంలో అవినీతి నిర్మూలన కోసం, చెత్త రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ స్వచ్ఛభారత్ లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మూల రవీందర్, శాంతికుమార్, లక్ష్మినారాయణ, శ్రీనివాస్, ఆకుల మహేశ్‌కుమార్, నర్సింగరావు, క్రాంతి కుమార్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సనత్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్‌లో జరుగుతున్న సంకల్ప సిద్ది సమావేశానికి అమీర్‌పేట నుంచి భారీగా తరలిన బీజేపీ శ్రేణులు. - **అమీర్‌పేట**

పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలి..

- **మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇకో ఫెస్ట్‌లో పాల్గొన్న ప్రిన్సిపాల్ రజనీ**

బేగంపేట: పర్యావరణ పరిరక్షణకు యువత ముందుకు రావాలని బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రజనీ అన్నారు. హరితహారంలో భాగంగా శనివారం కళాశాలలో జరిగిన ఇకో ఫెస్ట్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్లకార్డులను విద్యార్థినులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని, ప్రజల్లో అవగాహన కోసం ప్రభుత్వం హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వృక్ష శాస్త్రం, మైక్రోబయాలజీ విభాగాల ఆధ్వర్యంలో ఈ ఫెస్ట్ ఏర్పాటు చేశారు.

కళాశాలలో జరిగిన ఇకో ఫెస్ట్‌లో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రజనీ

మహిళలకు ప్రత్యేక హక్కులు అవసరం

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సమానత్వ దినోత్సవం పురస్కరించుకుని మహిళా సాధికారత, మహిళా హక్కులపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు ప్రత్యేక హక్కులు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి..

పద్మారావునగర్ : బన్సీలాల్‌పేట్ డివిజన్ పద్మారావునగర్ జీహెచ్ఎంసీ పార్కు నుంచి గాంధీ ఆస్పత్రి వెనుకగేటు వైపు వెళ్లే దారిలో మూత్రవిసర్జన, మురుగునీటితో అత్యంత దుర్గంధ భరితంగా మారింది. ఆ దారిలో పాదచారులు వెళ్లలేనిస్థితి ఉండేది. స్థానిక నివాసి ఫిర్యాదుమేరకు వెంటనే స్పందించిన జీహెచ్ఎంసీ అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పారిశుధ్య సిబ్బంది మట్టి, చెత్తను తొలగించి 'బహిరంగ ప్రదేశంలో మూత్రవిసర్జన నిషేధం', ఉల్లంఘించిన వారికి 500 రూపాయల అపరాధ రుసుము విధించబడును అని జీహెచ్ఎంసీ రూపొందించిన బ్యానర్‌ను ఆ స్థలంలో ఏర్పాటుచేశారు. అక్కడ చుట్టుపక్కల ప్రాంతంలో ఎక్కడా పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయకపోవడం ప్రధాన కారణమని, ఈ సమస్యను అధిగమించడానికి త్వరలో ఈ ప్రాంతంలో పబ్లిక్ టాయిలెట్స్‌ను ఏర్పాటుచేసి పరిశుభ్రంగా ఉండేలా చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

లోకల్ గైడ్
localguide

ఉజ్జయిని మహంకాళి ఆలయంలో పూజలు

ప్రతినిత్యం (సోమ, బుధ, గురు, శని వారాల్లో)
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం,6 గంటల నుంచి 11.30 వరకు అర్చనలు, మధ్యాహ్నం 12 గంటల వరకు షోడషోపచార పూజ, హారతి, మహానివేదన, ద్వారబంధనం.
సాయంత్రం 4 నుంచి 5.30 గవ. వరకు అర్చనలు. సా. 5.30 నుంచి 6.30వరకు సంధ్యాహారతులు. సా. 6.30 నుండి రాత్రి 8.30 నిమిషాల వరకు అర్చనలు.
రాత్రి 8గం. అమ్మవారి పవళింపు సేవ (అద్దాల మండపంలో)

శుక్రవారం
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు నిజ అభిషేకం.
ఉదయం 6 గంటల నుంచి మ. 12.30 వరకు అర్చనలు.

మధ్యాహ్నం
12.30 నుంచి 1.30 వరకు షోడషోపచార పూజ, ద్వారబంధనం.
సాయంత్రం 5.30 నుంచి 6.30 వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 వరకు అర్చనలు.

రాత్రి
8 గంటలకు అమ్మవారి పవళింపు సేవ(అద్దాల మండపంలో)
రాత్రి 9.30 నుంచి రాత్రి 10 గంటలవరకు షోడషోపచార పూజ, హారతి,మంత్రపుష్పం,అవదారాయలు,పవళింపుసేవ,ద్వారబందనం.

మంగళ వారం, ఆదివారం
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం.
ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అర్చనలు.
మ.1నుంచి 1.30 వరకు షోడషోపచార పూజ, ద్వార బందనం.
సాయంత్రం 4 గంటల నుంచి 5.30 నిమిషాల వరకు అర్చనలు.
సాయత్రం 5.30 నిమిషాల నుంచి 6.30 వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30వరకు అర్చనలు
రాత్రి 8 గంటలకుఅమ్మవారి పవళింపుసేవ (అద్దాల మండపంలో)
రాత్రి 8 నుంచి 9 గంటల వరకు షోడషోపచారపూజలు, హారతి, మంత్రపుష్పం అవదారాయాలు, పవళింపు సేవ, ద్వారభందనం.

బొల్లారం రైతుబజారులో కూరగాయల ధరలు

తిరుమలగిరి: కిలో ఒక్కింటికి రూపాయల్లో... టమాట-39, వంకాయలు-28, బెండకాయలు-15, క్యారట్-39, దోసకాయలు-13, చిక్కుడుకాయలు-53, పొట్లకాయ-18, సొరకాయ-13, మునగ-35, గోకరకాయలు-23, బీన్స్-43, బీట్‌రూట్-25, దొండకాయలు-26, ఆలుగడ్డ-14, కాకరకాయలు-18, చామగడ్డ-23, బీరకాయలు-18, కీర-13, క్యాప్సికం-25, పచ్చిమిర్చి-23, క్యాబేజి-13, క్యాలిఫ్లవర్-18, ఉల్లిగడ్డ-26.

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi
మీ ప్రాంతంలోని సమస్యలను ఈ నెంబర్‌లకు ఫోన్ చేసి తెలపొచ్చు
సికింద్రాబాద్ 99854 11024, బోయిన్ పల్లి 8179335234
మారేడ్‌పల్లి 90145 32199, చిలకలగూడ9849821758
బౌద్ధనగర్ 90000 44454, అడ్డగుట్ట 99854 13813
తిరుమలగిరి 89784 41431

'పార్కులను సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి'

పార్కు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న బోర్డు సభ్యుడు పాండుయాదవ్

బోయిన్‌పల్లి: 6వ వార్డు పరిధిలోని అన్ని కాలనీల్లో ఉన్న పార్కు స్థలాల్లో పార్కులను సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు సభ్యుడు కె.పాండుయాదవ్ తెలిపారు. కంటోన్మెంట్ 6వ వార్డు పరిధిలోని తిరుమల ఎన్‌క్లేవ్ కాలనీలోని పార్కులో 4లక్షల బోర్డు నిధులతో చేయనున్న అభివృద్ధి పనులను శనివారం స్థానికులతో కలిసి వార్డు మెంబర్ పాండుయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వార్డు పరిధిలో పలు పార్కులను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇంకా వివిధ కాలనీల్లో నిరుపయోగంగా ఉన్న పార్కులను అభివృద్ధి చేసి స్థానికులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. త్వరలోనే కబ్జాలకు గురైన పార్కులను గుర్తించి వాటి చుట్టూ ప్రహరీ నిర్మిస్తామని, అవసరమైన ప్రాంతాల్లో చిన్నారులు ఆడుకునేందుకు ఆట పరికరాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సతీష్ గుప్తా, శ్రీనివాస్, వెంకటేష్, రాము పాల్గొన్నారు.

రైల్వేలో విజయవంతంగా... స్వచ్ఛ పఖ్వాడా

సికింద్రాబాద్: రైల్వే స్టేషన్లు, రైళ్లలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ పఖ్వాడా (పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్) దక్షిణమధ్యరైల్వే పరిధిలో విజయవంతంగా సాగుతోంది. సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లతోపాటు విజయవాడ, గుంటూరు, గుంతకల్, నాందేడ్ డివిజన్లలో ప్రయాణికుల నుంచి విశేష స్పందన వస్తోంది. ఈనెల 16న ప్రారంభమైన స్వచ్ఛ పఖ్వాడా ఈనెల 30 వరకు కొనసాగుతోంది. దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్‌యాదవ్ పర్యవేక్షణలో చేపడుతున్న ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా అన్ని రైల్వే స్టేషన్లు, రైళ్లు, రైల్వే రెసిడెన్షియల్ క్వార్టర్స్, తదితర ప్రాంతాల్లో అధికార యంత్రాంగం పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట వేస్తోంది. ఇప్పటి వరకు జోన్ వ్యాప్తంగా 351మంది అధికారులు, 5,507 మంది సిబ్బంది ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొన్నారు. రైల్వే స్టేషన్లు, రైల్వే స్థలాలను అపరిశుభ్రపరచినందుకు లక్షా 8వేల 600 రూపాయలను జరిమానా రూపంలో వసూలు చేశారు. 530 మందిపై కేసులు నమోదు చేశారు. ఎన్జీవోలు, ఎన్‌సీసీ వాలంటీర్లు, స్కౌట్స్, గైడ్స్, పాఠశాలల చిన్నారులు ఉత్సాహంగా హాజరవుతున్నారు. 3,309 మంది ప్రయాణికులతో ముఖాముఖి నిర్వహించి, పారిశుధ్య నిర్వహణ పట్ల అవగాహన కలిగించారు. 10 వీధి నాటకాలు ప్రదర్శించారు.

నకిలీ దస్తావేజ్‌లు సృష్టించిన మహిళకు రిమాండు

అడ్డగుట్ట: నకిలీ ఇంటి దస్తావేజీలు సృష్టించిన ఓ మహిళను తుకారాం గేట్ పోలీసులు అరెస్టు చేశారు. దస్తావేజ్‌ల తయారీలో చెల్లెకు సహకరించిన అన్నపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ వారాసిగూడలో ఉంటున్న నాగలక్ష్మికి అడ్డగుట్టలో 30 చదరపు గజాల ఇల్లు ఉంది. కొన్నేళ్ల క్రితం భర్త చనిపోవడంతో వారాసిగూడలో అద్దెకు ఉంటోంది. అడ్డగుట్టలో ఉన్న నాగలక్ష్మి ఇల్లును ఆమె యారాలు (భర్త తమ్ముడి భార్య) శ్రీరామెజు అనుషా(30) కబ్జా చేసి నకిలీ దస్తావేజీలు సృష్టించి మారేడుపల్లి రెవెన్యూ కార్యాలయంలో క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకుంది. తన ఇల్లును అనుషా కబ్జా చేసిందని బాధితురాలు సికింద్రాబాద్ ఆర్డీఓ, మారేడుపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన అనంతరం తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో అనుషాపై కేసు పెట్టింది. పూర్వపరాలు తెలుసుకున్న తుకారాంగేట్ పోలీసులు అనుషా నకిలీ దస్తావేజ్‌లు సృష్టించిందని పోలీసుల విచారణలో తేలింది. అనుషాపై కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. అనుషాకు నకిలీ దస్తావేజ్‌లు సృష్టించడంలో సహకరించిన ఆమె అన్న బ్రహ్మాచారీపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. మరో రెండు మూడు రోజుల్లో ఆయనను కూడా అరెస్టు చేస్తామని పోలీసులు చెప్పారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

వాడవాడలా పూజలందుకుంటున్న గణనాథుడు

సికింద్రాబాద్ జోన్ బృందం: వినాయక చవితి ఉత్సవాలు లష్కర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రులు కొలువుదీర నున్న గణనాథునికి వాడవాడలా భక్తులు పూజలు చేసి, మొక్కులు తీర్చుకుంటున్నారు. సికింద్రాబాద్, కంటోన్మెంట్‌లలోని కాలనీలు, బస్తీలు, మురికి వాడలు, ప్రధాన కూడళ్లు, అంతర్గత వీధుల్లో భిన్న పరిమాణాల్లో, విభిన్న ఆకృతులలో కొలువుదీరిన గణేషులను చూసి తరించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఎప్పటి మాదిరిగా ఈ సంవత్సరం కూడా లష్కర్‌లో ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నేతలు, యువజన సంఘాల సభ్యులు, భక్తజన మండళ్ల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మండపాల వద్ద నిర్వహి స్తున్న భక్తి, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రతి ఒక్కరినీ అలరిస్తున్నాయి. బోయిన పల్లిలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కొలువుదీరిన గణనాథునికి మల్కాజిగిరి లోక్‌సభ సభ్యుడు సీహెచ్.మల్లారెడ్డి, రాణా ప్రతాప్ యువసేన చైర్మన్, కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌లు పూజలు జరిపారు. గోవర్ధన్‌రెడ్డి, రాగీరు రాము గౌడ్, ఆనంద్ బాబు, అరుణ్ యాదవ్, టింకుగౌడ్, అనిల్, శ్రీనివాస్, అరవింద్‌లు పాల్గొ న్నారు.

గణనాథునికి పూజలు చేస్తున్న ఎంపీ మల్లారెడ్డి, జంపన, తదితరులు

కంటోన్మెంట్ 6వ వార్డు పరిధిలోని బీహెచ్‌ఈఎల్ ఎన్‌క్లేవ్ కాలనీలో గణపతికి పూజలు నిర్వహిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు బానుక నర్మద మల్లికార్జున్

గణపతి దేవస్థానంలో పూజలు చేసిన ఎమ్మెల్యే సాయన్న కార్పొరేటర్ ఆకులరూప,తదితరులు

బోయిన్‌పల్లి టీడీపీ కార్యాలయంలో విఘ్నేశునికి పూజలు చేస్తున్న ముప్పిడి మధుకర్

డౌటన్‌బజారులో గణేష్ మండపంలో పూజల్లో పాల్గొన్న ధర్మకర్త టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్

తార్నాకలోని వినాయక మండపంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సెక్రటరీ బండ చంద్రారెడ్డి

లండన్ సదస్సుకు ఓయూ గిరిజన అధ్యాపకుడు

అశోక్‌కుమార్

ఉప్పల్: భూగోళశాస్త్రంపై లండన్‌లో జరిగే అంతర్జాతీయ సదస్సుకు ఓయూకు చెందిన గిరిజన అధ్యాపకుడు డాక్టర్ అశోక్‌కుమార్ ఎంపికయ్యారు. ఈనెల 29 నుంచి నాలుగు రోజుల పాటు లండన్‌లో రాయల్ జాగ్రఫీకల్ సొసైటీ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రిటీష్ జాగ్రఫర్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సదస్సులో ఆయన పాల్గొననున్నారు. డాక్టర్ అశోక్ ఈ సదస్సులో 'క్రియాత్మక వర్గీకరణ ఆధారంగా తెలంగాణలోని కొన్ని నగరాల అభివృద్ధిపై ఒక అధ్యయనం' అనే అంశంపై ప్రసంగిస్తారు. భూగోళశాస్త్రపై నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సుకు ఓయూ నుంచి ఎంపికైన మొదటి అధ్యాపకుడు డాక్టర్ అశోక్ కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

ఎల్ఈడీ లైట్లను ప్రారంభిస్తున్న మెట్టుగూడ కార్పొరేటర్ సందీప్ భార్గవి తదితరులు - చిలకలగూడ

'నేడు విద్యుత్ బిల్లు కౌంటర్లు తెరిచి ఉంటాయి'

బోయిన్‌పల్లి: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని నేడు బోయిన్‌పల్లి ప్రాంతంలోని అన్ని విద్యుత్ బిల్లు కౌంటర్లు, విద్యుత్ అత్యవసర సేవలు తెరిచి ఉంటాయని బోయిన్‌పల్లి విద్యుత్ అధికారి డీఈ నర్సింహారెడ్డి తెలిపారు. సకాలంలో బిల్లు కట్టలేకపోయినవారు ఆదివారం బిల్లు కట్టవచ్చునని పేర్కొన్నారు.

పండుగ రోజు భారీ వర్షం

జన జీవనం అస్తవ్యస్తం

సికింద్రాబాద్‌లోని ప్యాట్నీ కంపౌండ్‌లో చేరిన వర్షపునీరు

సికింద్రాబాద్: వినాయక చవితి రోజు భారీ వర్షం కురవడంతో లష్కర్‌లో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా శుక్రవారం సాయంత్రం తర్వాత ప్రారంభమైన వాన.... అర్ధ రాత్రి వరకు కురవడంతో వినాయక మండపాల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గణనాథుడ్ని మండపాలకు చేర్చడానికి, మండపంలో ప్రతిష్ఠించడానికి తీవ్ర ఆటంకాలు కలిగాయి. పలు చోట్ల మండపాల్లోకి వర్షపునీరు చేరింది. వర్షపునీటిని బయటకు తరలించడానికి నిర్వాహకులు నానా అవస్థలు పడ్డారు. సికింద్రాబాద్‌లోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లలో చాలా సేపు వర్షపునీరు నిలిచిపోయింది. జీహెచ్ఎంసీ ఉత్తర మండల కమిషనర్ శంకరయ్య పర్యవేక్షణలో సికింద్రాబాద్ సర్కిల్ ఉపకమిషనర్ కె.రవికుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది సికింద్రాబాద్‌లోని లాలాపేట్, తార్నాక, బౌద్ధనగర్, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. నాలాల ఉధృతిని పరిశీలించారు. వర్షపునీరు నిలిచిన ప్రాంతాలను గమనించి, ప్రత్యేక వాహనాలను రప్పించి, వర్షపునీటిని తొలగించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని ప్యాట్నీ కంపౌండ్, అన్నానగర్, ఇందిరమ్మనగర్ తదితర ప్రాంతాల్లో వర్షపునీరు మోకాలి లోతు వరకు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

బౌద్ధనగర్‌లోని లోతట్టు ప్రాంతాలు జలమయం

బౌద్ధనగర్: బౌద్ధనగర్‌డివిజన్‌లోని అల్లాడిరాజ్‌కుమార్‌నగర్, ఎల్.నారాయణనగర్, అంబర్‌నగర్, న్యూఅశోక్‌నగర్, సంజీవపురం, పుల్లయ్యబావి, సీతాఫల్‌మండి డివిజన్‌లోని ఇందిరానగర్ కాలనీ, మహ్మద్‌గూడ, షాబాద్‌గూడ, మధురానగర్‌కాలనీ, శ్రీనివాస్‌నగర్ ఫ్రైడే మార్కెట్, అన్నానగర్ తదితర ప్రాంతాలలో ఇళ్లలోకి నీరు చేరింది. గుంతలు పడిన రోడ్లులలో వర్షపునీరు నిలిచిపోవటంతో పలువురు ద్విచక్ర వాహనదారులు ప్రమాదల బారిన పడ్డారు. సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, జీహెచ్ఎంసీ డీఈ పరమేశ్వర్ పలు ప్రాంతాల్లో పర్యటించారు.

లాలాపేట్‌లో కార్పొరేటర్ పర్యటన

లాలా పేట్: భారీ వర్షానికి తార్నాక డివిజన్‌లో లోతట్టు ప్రాంతాలన్ని జలమయమయ్యాయి. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మాణికేశ్వర్‌నగర్, లాలాపేట, వినోబానగర్, ఇందిరానగర్, లక్ష్మినగర్ కాలనీలు నీట మునగటంతో కార్పొరేటర్ ఆలకుంట సర్వసతి స్థానికులతో కలిసి జలమయమైన ప్రాంతాలన్ని పర్యటించారు. జీఎచ్ఎంసీ, జలమండలి అధికారులను పిలిపించి యుద్ధప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వర్షపునీరు నిలిచిన ప్రాంతాల్లో పర్యటించి, సహాయక చర్యలను పరిశీలిస్తున్న ఉపకమిషనర్ రవికుమార్

బేగంపేట్-ప్యారడైజ్ ప్రధాన రహదారిలో చేరిన వర్షపునీరు

మధురానగర్‌కాలనీలో అర్ధరాత్రి పర్యటిస్తున్న కార్పొరేటర్ హేమ

లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్

'మాదిగ అధ్యాపకులకే ఓయూ ఓఎస్‌డీ పదవి ఇవ్వాలి'

ఓయూ వీసీని ఘెరావ్ చేస్తున్న ఎంఎస్‌ఎఫ్ నాయకులు

ఉప్పల్: ఓయూ వైస్‌ఛాన్సలర్ ఓఎస్‌డీ(ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) పదవిని మాదిగలకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఓయూలో ఎంఎస్ఎఫ్ ఆందోళనకు దిగింది. ఈమేరకు శనివారం ఎంఎస్ఎఫ్ నాయకుడు అలెగ్జాండర్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఓయూ వీసీ లాడ్జిని ముట్టడించారు. వైస్‌ఛాన్సలర్ ప్రొ.రామచంద్రను ఘెరావ్ చేశారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ మాట్లాడుతూ యూనివర్సిటీలో మాదిగ ప్రొఫెసర్లకు సరైన ప్రాధాన్యమివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఓయూలో ఒక్కసారిగా కూడా వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రార్, ఓఎస్‌డీ పోస్టులు మాదిగలకు దక్కక పోవడం సోచనీయం అన్నారు. అర్హులైన మాదిగ అధ్యాపకులలో ఒకరికి ఓఎస్‌డీ పదవిని అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూనివర్సిటీని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు శంకర్, రమేష్, తిరుపతి, చందు, అశోక్, రాజేష్, తిరుమలేష్ జీవన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద క్లినిక్‌లో అగ్నిప్రమాదం

క్లినిక్‌లో కాలిపోయిన మందులు

బౌద్ధనగర్: పద్మారావునగర్‌లోని కేరళ ఆయూర్ జ్యోతి ఆయుర్వేద క్లినిక్‌లో శనివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఆయుర్వేద మందులు, పర్నిచర్ మంటలలో కాలి బూడిదయ్యాయి. యాప్రాల్ అమ్ముగూడకు చెందిన ఆయుర్వేద వైద్య నిపుణుడు కేపీ.గదీష్‌కుమార్ పద్మారావునగర్‌లో ఆయూర్ జ్యోతి ఆయుర్వేద క్లినిక్‌ను నిర్వహిస్తున్నాడు. శనివారం క్లినిక్‌లో మందులు వేడిచేస్తుండగా గ్యాస్ లీక్ అయి మంటలు వ్యాపించాయి. సికింద్రాబాద్ నుంచి వచ్చిన ఫైరింజన్‌తో పాటు స్థానికులు మంటలను ఆర్పివేశారు. ఈ మంటలలో ఆయుర్వేద మందులన్ని కాలిపోయాయి. క్లినిక్ లోపల భాగం మొత్తం కాలిపోయింది.

సీతాఫల్‌మండిలో బీజేపీ నాయకుల ర్యాలీ

బౌద్ధనగర్: సీతాఫల్‌మండిలో శనివారం బీజేపీ నాయకులు ర్యాలీ నిర్వహించి సిక్‌విలేజ్‌లో జరిగే నవభారత్ మంతన్ కార్యక్రమానికి తరలివెళ్లారు. సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కనకట్ల అరవింద్‌కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీలో నిర్వహించారు.

హనుమాన్ దేవాలయంలో ఓడిబియ్యం పండుగ

పహాడి హనుమాన్ దేవాలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు

అడ్డగుట్ట: తుకారాంగేట్ పహాడి హనుమాన్ దేవాలయంలో ఓడిబియ్యం పండుగ వైభవంగా జరుపుకున్నామని ఆలయ ట్రస్ట్ ప్రధాన ధర్మకర్త నక్కా మధు చెప్పారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల శ్రీరామనవమి పండుగ సందర్భంగా భక్తులు వేసిన 50కిలోల ఓడి బియ్యం పండుగను ఘనంగా జరుపుకున్నామన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలు, భక్తులు, వెంకటేష్ గౌడ్, అంజయ్య, అడ్డగుట్ట కార్పొరేటర్ విజయ కుమారి, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు భరించలేక గృహిణి ఆత్మహత్య

బోయిన్‌పల్లి: అత్తింటి వారి వేధింపులు భరించలేక గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధు, సంతు శ్రీయాన్షలతో కలిసి బోయిన్‌పల్లి మనోవికాస్‌నగర్ కాలనీలో నివాసముంటున్నారు. మధు సంతును గత కొంతకాలంగా అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 25న రాత్రి 7:40 గంటలకు మధు, సంతు తండ్రి చిలకయ్యకు ఫోన్‌చేసి సంతు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని చెప్పాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మధు, సురేష్, ఆండాళ్ళతో పాటు ఆమె మరిది అదనపు కట్నం కోసం వేధిస్తుండడం వల్లే తన కుమార్తె ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని, తన కుమార్తె చావుకు కారణమైన అత్తింటివారిపై చర్యలు తీసుకోవాలని చిలకయ్య ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న బోయిన్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సామాజిక భవన స్లాబ్ నిర్మాణ పనుల ప్రారంభం

శ్లాబ్ పనులను ప్రారంభిస్తున్న ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సాయన్న

తిరుమలగిరి: కంటోన్మెంట్ సమగ్రాభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నామని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు సీహెచ్ మల్లారెడ్డి అన్నారు. కంటోన్మెంట్ బోర్డు పరధిలోని బొల్లారం రిసాలాబజారులో సుమారు 2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సామాజిక భవనం స్లాబ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే సాయన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ, బోర్డు సభ్యుడు లోక్‌నాథ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు. ఎంపీ నిధులు వెచ్చించి కాలనీలు, మురికివాడల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయన్న మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని పేదవర్గాలకు ఉపయోగపడేవిధంగా స్థానికంగా సామాజిక భవనాలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు ఎండీ ఉపాధ్యాయ, సీఈవో చంద్రశేఖర్, బోర్డు సభ్యులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, పాండుయాదవ్, బోయిన్‌పల్లి మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్, మాజీ బోర్డు సభ్యులు వెంకట్రావు, మధుకర్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, అందె శ్రీనివాస్, మనోజ్, రవి, చందు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
అంజయ్య : 99859 21364
డి.వి.అశోక్ : 99859 21365

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, సంబంధిత చిత్రాలు, సమాచారాన్ని వాట్సప్ ద్వారా పంపాలన్నా ఆంధ్రజ్యోతి ప్రతినిధిని ఈ కింది సెల్ నెంబర్లలో సంప్రదించండి

మియాపూర్: 9885619096
మాదాపూర్: 9703663744
రాయదుర్గం: 9246394121
శేరిలింగంపల్లి: 9989299155
చందానగర్: 8498809082
భెల్‌కాలనీ: 9348999990
ఐడీఏబొల్లారం: 9550604756
హైదర్‌నగర్: 9985400078
గచ్చిబౌలి: 9949848421,
వివేకానందనగర్: 9390881116

జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన 42మంది విద్యార్థులు

ఐడీఏబొల్లారం: విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలని ఐడీఏబొల్లారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాణిక్‌రెడ్డి అన్నారు. జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ఐ(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) క్రీడలు ఆడేందుకు స్థానిక పాఠశాల నుంచి 42 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. ఈ నెల 28 నుంచి 30వరకు సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి క్రీడల పోటీల్లో గెలిస్తే రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికవుతారన్నారు. ఆటలు ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు డ్రిల్ మాస్టర్ రమేష్‌ను అభినందించారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

మాదాపూర్: నేటి యువత మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని సత్యసాయిసేవాసమితి రంగారెడ్డిజిల్లా కన్వీనర్ డాక్టర్ రామన్న అన్నారు. శనివారం మాదాపూర్ స్వాతి స్కూల్‌లో ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ విదేశాలలో జన్మించి, 18వ యేటనే సన్యాసినిగా మారారన్నారు. భారతదేశం వచ్చి కొల్‌కత్తా నగరంలో అధ్యాపకురాలిగా పనిచేసి, ఆనాటి సామజిక పరిస్థితులను అర్థం చేసుకొని మిషనరీస్ ఆఫ్ చారిటీస్ ఏర్పాటు చేసి ఎందరో అనాథలకు సేవలందించారని కొనియాడారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి సేవారత్న అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఫణికుమార్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ ఉద్యోగులకు

ఏడో వేతన సంఘం అమలుచేయాలి

● ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్

సెంట్రల్‌యూనివర్సిటీ : హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీలో పనిచేసే ఉద్యోగులందరికీ కేంద్ర ప్రభుత్వం ఏడో వేతన సంఘం సిఫార్సులు వెంటనే అమలుచేయాలని వర్సిటీ నాన్‌టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్(ఎన్‌టీఈఏ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సూర్యనారాయణరాజు, నిరంజన్‌రెడ్డి డిమాండ్‌చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆరు నెలల క్రితం ఏడో వేతన సంఘం సిఫార్సులు పలు సంస్థల్లో అమలవుతున్నా హెచ్‌సీయూలో మాత్రం అమలుకాకపోవడం శోచనీయమన్నారు. అదేవిధంగా వర్సిటీ పెన్షనర్లకు కూడా యుద్ధ ప్రాతిపదికన అమలుచేసి బకాయిలు చెల్లించాలని వారు కోరారు. సోమవారం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌ను కలిసి చర్చిస్తామని వివరించారు.

'విద్యార్థి దశనుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'

మియాపూర్: విద్యార్థులు విద్యార్థి దశనుంచే చట్టాలపై, న్యాయవ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని కూకట్‌పల్లి 9వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌కోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం మదీనగూడలోని చైతన్యకళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. చిన్ననాటి నుండే చట్టాలు, న్యాయవ్యవస్థపట్ల అవగాహన కలిగివుండటం వల్ల భవిష్యత్‌లో రాబోయే సమస్యలను అదిగమించవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీహర్ష, మంజరీ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హేమదుర్గాదేవి ఆలయ వార్షికోత్సవాలు

మియాపూర్: మియాపూర్‌లోని హేమదుర్గాదేవి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బండి రమేష్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన, హోమాలు నిర్వహించారు. ఈసందర్భంగా హాజరైన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం చేశారు.

భ్రమరాంబ మల్లికార్జున థియేటర్ ప్రాంగణంలో రక్తదాన శిబిరం నేడు

హైదర్‌నగర్ : నందమూరి బాలకృష్ణ నటించిన పైసా వసూల్ సినిమా సెప్టెంబరు ఒకటో తేదీన విడుదల కానున్న నేపథ్యంలో హైదర్‌నగర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున థియేటర్ ప్రాంగణంలో బాలయ్య యువసేన ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి నందమూరి తారకరత్న, దర్శకులు పూరి జగన్నాథ్, నిర్మాత ఆనంద్‌ప్రసాద్, కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, రంగారెడ్డిజిల్లా బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు ఎస్ఎస్ రాజు హాజరవుతున్నట్లు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9618184881, 9603032550లలో సంప్రదించవచ్చన్నారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి

● జలమండలి మేనేజర్ ప్రభాకర్

మాదాపూర్: డివిజన్‌లో మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాలకు చెందిన అనేకమంది తమ ప్రాంతంలో సక్రమంగా నీరు అందడం లేదని, హైటెక్‌లోను గుక్కెడు నీటికోసం అష్టకష్టాలు పడాల్సివస్తుందని పలువురు ఫిర్యాదు చేశారు.

మంచినీటి సమస్యపై మాదాపూర్ పరిసర ప్రాంత ప్రజలు జ్యోతి వారధి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను ఆంధ్రజ్యోతి మాదాపూర్ జలమండలి అధికారి ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించారు.

ప్రభాకర్

సమస్య: ఇజ్జత్‌నగర్‌లో సరిపడనంతగా పైపులైన్ల ద్వారా నీరు రాకపోవడంతో దాహంతో అల్లాడుతున్నాం. పూర్తిస్థాయిలో నీటిని అందించండి?

- స్వామి, ఇజ్జత్‌నగర్

సమాధానం: మెరక ప్రాంతం కావడంతో నీరు పైకి ఎక్కేటప్పుడు లోప్రెజర్‌తో తక్కువ నీరు వస్తుంది. దీనికితోడు పైపులైన్లకు అనేకచోట్ల అక్రమ కనెక్షన్‌లు ఏర్పాటు చేసుకుని బోర్లద్వారా నీటిని తోడేస్తున్నారు. వీటిని అరికట్టి సక్రమంగా నీరందించేలా కృషి చేస్తాం.

[జ్యోతి వారధి]

సమస్య: సర్వే ఆఫ్ ఇండియా సొసైటీలో నీటి పైపులైను నిర్మాణం లేదు? దీంతో తాగునీటి సరఫరా లేకపోవడంతో నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం. పైపులైన్ల నిర్మాణం ఎప్పుడు చేపడతారు.

- షేక్ ఖదీర్, సర్వేఆఫ్ ఇండియా సొసైటీ

సమాధానం: సర్వే ఆఫ్ ఇండియా సొసైటీ భూమి న్యాయపరమైన వివాదంలో ఉండటంతో పైపులైన్లు వేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటాం.

సమస్య: గుట్టలబేగంపేట ఆంధ్రబస్తీలో మూడురోజులకోసారి నీరు వస్తుంది. తాగునీరు సరిపోవడం లేదు.

- శ్రీను, ఆంధ్రబస్తీ

సమాధానం: ఈ ప్రాంతంలో ఐటీ కంపెనీలతో పాటు కాలనీలు అధికంగా ఉండటంతో నీటిని మూడురోజులకోసారి సరఫరా చేస్తున్నాం. రహేజ మైండ్‌స్పేస్‌వద్ద పైపులైను మరమ్మతులు పూర్తయితే రోజువిడిచి రోజు మంచినీటిని అందిస్తాం.

సమస్య : ఇష్టానుసారంగా నీటి బిల్లులు వేస్తున్నారు.

- మల్లేశ్, కావూరిహిల్స్

సమాధానం: బిల్లులు ఇష్టానుసారంగా వేయడం లేదు. ప్రతి ఇంటికీ వెళ్లి మంచినీటి మీటర్లు రీడింగ్ ఆధారంగానే బిల్లులు వేస్తున్నాం. అయితే త్వరలోనే డిజిటల్ మానిటరింగ్ ద్వారా గుర్తించి బిల్లులు వేస్తాం.

సమస్య: బోరబొండ, గుట్టలబేగంపేట సరిహద్దులో ఉన్న నవభారత్ నగర్ బస్తీకి తాగునీరు రావడం లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. మంచినీటిని ఎప్పుడు సరఫరా చేస్తారు.

- మహ్మద్ నురుద్దీన్, నవభారత్‌నగర్

సమాధానం: నవభారత్‌నగర్‌కు హడ్కో స్కీం ద్వారా పైపులైను ఏర్పాటు చేశాం. చాలామంది నిరుపేదలు ఉండటంతో రూపాయి నీటి కనెక్షన్ పథకం ద్వారా 132 కనెక్షన్లు అందించాం. అయితే కాలనీలో నీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

ఘనంగా ఫ్రెషర్స్ డే

రాయదుర్గం: ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్‌స్థాయి వసతులు కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయని వాటిని సద్వినియోగపరుచుకొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. శనివారం రాయదుర్గం మధురానగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనంతరం పదోన్నతితో బదిలీపై వెళ్లిన లెక్చరర్ యాదగిరిని ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనజ, మాజీ కార్పొరేటర్ సత్యనారాయణ, విద్యాకమిటీ సభ్యులు మల్లయ్య, లక్ష్మయ్య, స్థానిక నాయకులు రమేష్‌గౌడ్, అంజమ్మ, ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కోనేరు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్

రాయదుర్గం మల్కం చెరువులోని కోనేరులో పది అడుగుల ఎత్తు కలిగిన విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేశామని కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. కోనేరులో వినాయక నిమజ్జనం కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చి నింపారు. ఈ సందర్భంగా కోనేరు ప్రాంతంలో వినాయక నిమజ్జనాలకోసం చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కోనేరు వద్ద చెత్త పేరుకుపోకుండా జీహెచ్‌ఎంసీ సిబ్బందిని నియమించారు.

యువత సన్మార్గంలో నడిస్తే మంచి సమాజం ఏర్పడుతుంది

● కసిరెడ్డి భాస్కరరెడ్డి

చందానగర్: యువత దేశభక్తిని అలవర్చుకున్నపుడే దేశం బలోపేతంఅవుతుందని జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో యూత్ సెమినార్ చందానగర్ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కసిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రపంచంలో ఏ దేశానికి లేని యువశక్తి భారత్‌కు ఉందని, యువత సన్మార్గంలో నడిస్తే మంచి సమాజం ఏర్పడుతుందని అన్నారు. యువత వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం రంగారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ కృష్ణారావు, కో-ఆర్డినేటర్ కుమార్‌యాదవ్, ప్రకృతి మిత్ర అధ్యక్షుడు రవీంద్రప్రసాద్ దూబే, పతంజలి శేరిలింగంపల్లి అధ్యక్షురాలు స్వాతి, అక్కినేని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఉమ, నాయకులు పాల్గొన్నారు.

శిల్పారామంలో

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

భరతన్యాటం చేస్తున్న కళాకారులు

మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు కళాభిమానులను ఆకట్టుకున్నాయి. శనివారం సాయంత్రం నిర్వహించిన కూచిపూడి, భరతనాట్యం నృత్య రూపకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సంగీత కళాకారిణి చేసిన భరతనాట్య నృత్యరూపకంలో భాగంగా అలరింపు గణపతి కౌతం, ఆనందనటన, శివహోం, తిలాన అంశాలపై కళాకారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శన అలరించాయి. అనంతరం దివ్య ప్రసాద్, తన ప్రదర్శనలో భాగంగా శబ్ధం, శివస్తుతి అంశాలపై కళాకారులు తమదైన ప్రదర్శనతో ఎంతగానో ఆకట్టుకున్నారు. అదేవిధంగా రేణుకా ప్రభాకర్ శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య శైలిలో చేసిన గణపతి కౌతం పుష్పాంజలి దరువు, ముదిగర యశోద, థిలాన అంశాలపై కళాకారులు చేసిన కూచిపూడి నృత్యరూపకం ఆకట్టుకుంది.

● రాత్రంతా కంటిమీద కునుకులేని జనం ● రాత్రిపూట ఫోన్లకు స్పందించని జీహెచ్‌ఎంసీ సిబ్బంది
● రహదారులు జలమయం ● అపార్ట్‌మెంట్ సెల్లార్లల్లో వరద నీరు
● నీటమునిగిన కార్లు ● జనజీవనం అస్తవ్యస్తం ● అతలాకుతలమైన లోతట్టు ప్రాంత జనం
● పలుచోట్ల ట్రాఫిక్‌జాంతో స్తంభించిన రాకపోకలు ● సహాయక చర్యలు చేపట్టిన జీహెచ్‌ఎంసీ సిబ్బంది, ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, నవతారెడ్డి, మేకా రమేష్

భారీ వర్షం.. వణికిన శివారు..

శేరిలింగంపల్లి జోన్‌బృందం: భారీ వర్షంతో శివారు వణికింది. శుక్రవారం సాయంత్రం నుంచి కురిసిన వర్షం లోతట్టు ప్రాంతాలను వరదతో ముంచెత్తింది. రహదారులు, అపార్ట్‌మెంట్ సెల్లార్లు, బస్తీలు జలదిగ్బంధంతో నీటమునిగాయి. దీంతో రాకపోకలు స్తంభించిపోయాయి. అర్ధరాత్రి నుంచి శనివారం రోజంతా కాలనీ వాసులు కాలుతీసి బయట పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హాఫీజ్‌పేట, మాదాపూర్, మియాపూర్, చందానగర్ డివిజన్‌ల్లో ఉన్న లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి.

● **మియాపూర్‌లో....** కాయదమ్మకుంట, ఈర్లచెరువు పూర్తిగా నిండటంతో వరదనీరు జనప్రియనగర్, అపార్ట్‌మెంట్స్, మదీనగూడ ప్రాంతాలను ముంచెత్తింది. రామసముద్రం కుంట నుంచి బొల్లారం రోడ్డుమీదుగా వచ్చిన వరద నీరు గుర్నాథంచెరువు, పటేల్‌చెరువు మీదుగా ఉన్న నాలా 40అడుగుల నుంచి నాలుగు అడుగులకే పరిమితం అవడంతో ఈ ప్రాంతాల్లో ఉన్న లక్ష్మీనగర్, న్యూకాలనీ, ఆదర్శనగర్, శాంతినగర్, దీప్తిశ్రీనగర్, హేమదుర్గా ఎస్టేట్, కృష్ణదేవరాయ కాలనీ అపార్ట్‌మెంట్స్, సీబీఆర్ ఎస్టేట్స్, దుర్గాఎస్టేట్ ప్రాంతాల్లో వరద ముంపుతో నీటమునిగి రాకపోకలు స్తంభించిపోయాయి. ఎక్కడ చూసినా వరదనీరు రోడ్లపై నిలిచిపోవడంతో పాఠశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులు ఇళ్లకే పరిమితమయ్యారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సెలవు ప్రకటించాయి. ఉద్యోగులు రాకపోకలు స్తంభించడంతో ఇళ్లకే పరిమితమయ్యారు. పాలు, నిత్యావసరాలు తెచ్చుకోవాల్సిన జనం బయటకురాలేని పరిస్థితి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఇబ్బందులు పడ్డారు. దీప్తిశ్రీనగర్ ప్రధాన రహదారిపై వరదనీరు పోటెత్తడంతో చందానగర్ నుంచి మియాపూర్ వరకు ట్రాఫిక్‌జాంతో వాహనాలు బారులుతీరి మియాపూర్ ట్రాఫిక్ సిబ్బంది అంతా ఏకమై దీప్తిశ్రీనగర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్‌ను క్లియర్ చేయడానికి చెమటోడ్చాలని పరిస్థితి ఏర్పడింది.

రాత్రంతా పత్తాలేని జీహెచ్‌ఎంసీ సిబ్బంది...

శుక్రవారం అర్ధరాత్రికే వరద లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. దీంతో అపార్ట్‌మెంట్‌వాసులు రాత్రంతా కంటిమీద కునుకు లేకుండా బిక్కుబిక్కుమంటూ గడిపారు. జీహెచ్‌ఎంసీ సిబ్బందికి ఫోన్‌చేసినప్పటికీ ఫోన్లు ఎత్తకపోగా, ఫోన్లు ఎత్తినవారు సంఘటన స్థలానికి వచ్చి సహాయక చర్యలు చేపట్టకుండానే చేతులెత్తేశారు.

సహాయక చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు నవతారెడ్డి, జగదీశ్వర్‌గౌడ్, మేకా రమేష్ లోతట్టు ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే గాంధీ రోజంతా వరదనీటిలోనే సిబ్బందికి, సూచనలు, సలహాలు అందిసూ వరదనీరు సాఫీగా సాగేలా అడ్డుగా ఉన్న గోడలను, నాలాల్లో అడ్డుగా ఉన్న బండరాళ్లు, మట్టిని తొలగించే విధంగా చర్యలు తీసుకున్నారు. కార్పొరేటర్ నవతారెడ్డి లోతట్టు ప్రాంతాలను పరిశీలించి సహాయక చర్యల్లో సిబ్బందికి సూచనలు ఇస్తూ వరదనీరు వెళ్లే విధంగా సహాయక చర్యలు చేపట్టారు. జగదీశ్వర్‌గౌడ్, పూజిత హఫీజ్‌పేట డివిజన్‌లోని మదీనగూడ, జనప్రియనగర్, జనప్రియ అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో వరదనీటి ప్రాంతాలను పరిశీలించి సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. కార్పొరేటర్ మేకా రమేష్ మియాపూర్‌లో లోతట్టు ప్రాంతాలను పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, బీజేపీ నాయకులు జ్ఞానేంద్రప్రసాద్, నాగులుగౌడ్, నాయకులు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్, సత్యనారాయణ, నూతక్కి పూర్ణచంద్రరావు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. జోనల్ కమిషనర్ హరిచందన, ఉపకమిషనర్ వెంకన్న సిబ్బందితో సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

కూలిన గోడ... అపార్ట్‌మెంట్‌కు పొంచివున్న ప్రమాదం...

● అపార్ట్‌మెంట్ ఖాళీ చేయాల్సిందిగా ఆదేశాలు

మదీనగూడలోని ఓ సెల్లార్ నిర్మాణంతో సత్యనారాయణ ఎన్‌క్లేవ్‌కు ఆనుకుని ఉన్న గోడ కూలి ప్రమాదకరంగా మారింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అపార్ట్‌మెంట్‌వాసులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, పోలీసు సిబ్బంది అపార్ట్‌మెంట్ ఖాళీ చేయాల్సిందిగా హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఇప్పటికే అపార్ట్‌మెంట్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. నీళ్లు కూడా బంద్‌అయినట్లు అపార్ట్‌మెంట్ వాసులు తెలిపారు.

● **మాదాపూర్‌లో...** మాదాపూర్‌లోని పత్రికానగర్, నెక్టర్ గార్డెన్, కల్యాణ్‌నగర్, విఠల్‌రావు నగర్‌లో అపార్ట్‌మెంట్ సెల్లార్‌లోకి వరదనీరు ఉధృతంగా ప్రవహించడంతో సెల్లార్ నీటమునిగింది. దీంతో అపార్ట్‌మెంట్ వాసులు బాధలు వర్ణనాతీతం. అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి ఒకసారిగా క్షణాల్లో వరద నీరు రావడంతో ఏమి జరుగుతుందోనని అపార్ట్‌మెంట్ వాసులు ఇళ్లలోకి పరుగులు తీశారు. ఈ విషయం మాన్‌సూన్ సిబ్బందికి ఫోన్ చేసినా ఫలితం లేకపోవడంతో రాత్రంతా కంటిమీద కునుకు లేకుండా గడిపారు. అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో 30కార్లు, ద్విచక్రవాహనాలు, సెల్లార్‌లో ఉన్న వాచ్‌మెన్, వంట సిబ్బంది గదులు నీటమునిగాయి. ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకురావడంతో వెంటనే జీహెచ్‌ఎంసీ, శానిటేషన్ సిబ్బందిని అప్రమత్తం చేయడంతో పాటు డీసీ మమతకు విషయాన్ని తెలపడంతో నీటిని తోడేందుకు ఆమె రెండు మోటార్లు ఏర్పాటు చేశారు.

● **చందానగర్‌లో...** చందానగర్‌లో కొన్ని కాలనీల్లో, అపార్ట్‌మెంట్‌లలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు వినాయక మండపాలు తడిసిముద్దయ్యాయి. లోతట్టు ప్రాంతాలైన అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, గౌతమినగర్, వేముకుంట, ఇందిరానగర్,జవహర్‌నగర్, కైలాష్‌నగర్ ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. అన్నపూర్ణ ఎన్‌క్లేవ్‌లో వర్షం నీరుకు ఔట్‌లెట్ లేకపోవడంతో కాలనీ రోడ్లపై 11గంటల వరకు నిలిచి ఉండడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురి అయ్యారు. చందానగర్ మున్సిపల్ కార్యాలయం మంజీర రోడ్డులో ఓ కారు ఇటీవల డ్రైనేజీ నిర్మాణం కోసం తీసిన గుంతలో కురుకుపోయింది.

● **రాయదుర్గంలో...** శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి గచ్చిబౌలి డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ ప్రాంతాలలను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, డీసీ మమతలు శనివారం ఉదయం పరిశీలించి నీళ్లు నిలిచిన పంచవటి కాలనీలో జేసీబీతో మట్టిని తొలగించి రోడ్లపై నీళ్లు నిలవకుండా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఎఎంహెచ్‌వో బిందు భార్గవి, ఈఈ సుదర్శన్, డీఈ కిష్టప్ప, వార్డు కమిటీ సభ్యుడు నరేష్, స్థానిక నాయకులు శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

● **గచ్చిబౌలిలో...** కొండాపూర్, ప్రశాంత్‌నగర్‌కాలనీ, ఆనంద్‌నగర్, రాఘవేంద్రనగర్, పాతగచ్చిబౌలి, ఇందిరానగర్, మసీద్‌బండ్ తదితర ప్రాంతాల్లో వర్షం, డ్రైనేజీనీరు రోడ్లపై ప్రవహించాయి. దీంతో పలుకాలనీలు, బస్తీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందుకు గురయ్యారు. డ్రైనేజీ, వర్షపునీరు కొండాపూర్ ప్రధాన రహదారిపై ప్రవహిస్తుండటంతో పాదచారుల నుంచి వాహనచోదకుల వరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇందిరానగర్‌లో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుండటంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

● **శేరిలింగంపల్లిలో...** లింగంపల్లి, గోపీనగర్, తారానగర్, సందయ్యనగర్, నెహ్రూనగర్, నల్లగండ్ల, హుడాకాలనీ, తదితర ప్రాంతాలు జలమయం కావడంతో అధికారులు చర్యలు చేపట్టారు. బస్తీలు, కాలనీలల్లో నిలిచిపోయిన వర్షపునీటిని తరలించారు. ఉపకమిషనర్ మమత, ఇంజనీర్లు, పారిశుధ్య అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద నీరు నిలువకుండా చర్యలు తీసుకున్నారు. శనివారం ఉదయం కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పలు ప్రాంతాల్లో సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని, అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని, 24గంటలు కార్మికులు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

దీప్తిశ్రీనగర్‌లో నీటమునిగిన అపార్ట్‌మెంట్ సెల్లార్‌లు, రహదారి

సహాయక చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, జీహెచ్‌ఎంసీ సిబ్బంది

మదీనగూడలో కూలిన గోడ

చందానగర్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్‌లో నిలిచిన వరద నీరు

పాతగచ్చిబౌలి ఇందిరానగర్‌లో రోడ్డుపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు

లింగంపల్లి బ్రిడ్జివద్ద నాలాలోని మట్టిని జేసీబీ తొలగిస్తున్న దృశ్యం

సహాయక చర్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సాయిబాబా, డీసీ మమత

విఠల్‌రావునగర్‌లో సెల్లార్‌లో చేరిన వరదనీరు

లోతట్టు ప్రాంతంలో సహాయక చర్యలు చేపడుతున్న కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్

సహాయక చర్యలు చేపడుతున్న కార్పొరేటర్ నవతారెడ్డి

సహాయక చర్యలు చేపడుతున్న కార్పొరేటర్ పూజిత

సహాయక చర్యలు చేపడుతున్న కార్పొరేటర్ మేకా రమేష్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
బాలరాజు : 9985410659
సతీష్‌బాబు : 9985921392

లక్ష్మీగణపతి ఆలయంలో ఘనంగా పూజలు

చందానగర్: చందానగర్ డివిజన్ శిల్పాఎన్‌క్లేవ్ విశాఖ శారదా పీఠ పరిపాలిత లక్ష్మీగణపతి ఆలయంలో వినాయక నవరాత్రుల పర్వదిన వేడుకలను పురస్కరించుకొని విశేష పూజలు శనివారం నిర్వహించారు. వరసిద్ధి వినాయక హోమం తదితర కార్యక్రమాలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ యు.వి. రమణమూర్తి, సభ్యులు చంద్రశేఖర్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి హైట్స్‌లో గణేష్ పూజలు

గృహలక్ష్మి హైట్స్‌లో గణేష్ పూజలో పాల్గొన్న చిన్నారులు

మియాపూర్: మియాపూర్ ప్రగతి ఎన్‌క్లేవ్‌లోని గృహలక్ష్మి హైట్స్ అపార్ట్‌మెంట్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో అపార్ట్‌మెంట్‌కు చెందిన చిన్నారులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

ఘనంగా బొలంపల్లి విజయ్‌భాస్కరరెడ్డి జన్మదిన వేడుకలు

విజయ్‌భాస్కరరెడ్డికి శుభాకాంక్షలు తెలిపి
కేక్ తినిపిస్తున్న రవీందర్‌రావు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి పరిధిలోని నల్లగండ్ల అపర్ణ సైబర్ జోన్ సంక్షేమయ సంఘం అధ్యక్షుడు, టీఆర్ఎస్ నాయకులు బొలంపల్లి విజయ్‌భాస్కరరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘం సభ్యుల మధ్య జరుపుకున్నారు. టీఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్‌యాదవ్, యువ నాయకులు అనీఫ్, ధీరజ్, అపర్ణసైబర్ జోన్ మేనేజ్‌మెంట్ కమిటీ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని ఆత్మహత్య

మాదాపూర్: మాదాపూర్‌లోని ఓ ప్రైవేటు కోచింగ్ సెంటర్‌లో నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ పొందుతున్న యువతి తన గదిలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గద్వాల్ జిల్లా, దారూర్ మండల్, రేవులపల్లి గ్రామానికి చెందిన రాజన్న కుమార్తె వై. అరుణ(18) వర్మా క్యాంపస్ హాస్టల్ రూమ్‌లో ఉంటు నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటుంది. కాగా శనివారం సాయంత్రం గదిలో ఎవరు లేని సమయంలో చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం గమనించిన తోటి విద్యార్థులు హాస్టల్ నిర్వాహకులకు సమాచారం ఇవ్వడంతో వారు మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

చందానగర్: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై వేణుకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చందానగర్ భారత్ పెట్రోల్ బంక్ వద్ద సుమారుగా 45 నుంచి 50 సంవత్సరాల వయసు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి శనివారం ఉదయం 2గంటలకు మృతిచెందాడు. మృతుని ఒంటిపై బ్లూ వైట్ లైనింగ్ షర్ట్, నలుపుబూడిదరంగు ఫ్యాంట్ ఉన్నాయి. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

వ్యక్తి అదృశ్యం

ఐడీఏబొల్లారం: హోటల్‌కు వెళ్తానని చెప్పి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన గడ్డపోతారంలోని కిష్టాయపల్లిలో జరిగింది. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పంచాయతీ పరిధిలోని కిష్టాయపల్లికి చెందిన వేణుగోపాల్ రూపేరావు(42) శుక్రవారం ఉదయం 6గంటల సమయంలో ఇంటి నుంచి హోటల్‌కు వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో శనివారం ఐడీఏబొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసినవారు 9848859076, 9010643993 నెంబర్లకు తెలపవలసిందిగా కుటుంబసభ్యులు కోరుతున్నారు.

హెటిరో పరిశ్రమ గోదాంలో
హెచ్‌సీఎల్ ద్రావణం లీకై స్వల్ప ప్రమాదం

ఐడీఏబొల్లారం: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం హెటిరో పరిశ్రమ సమీపంలో ఉన్న గోదాంలో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. గోదాంలోని ఓ డ్రమ్ము నుంచి హెచ్‌సీఎల్(హైడ్రోక్లోరిక్ యాసిడ్) ద్రావణం లీకైంది. వర్షం కారణంగా వచ్చిన నీటిలో కలవడంతో అక్కడ మంటలు వ్యాపించి దట్టమైన పొగలు ఏర్పడ్డాయి. దీన్ని గమనించిన యాజమాన్యం మంటలను అదుపు చేశారు.

ఘనంగా వినాయకచవితి ఉత్సవాలు

అయ్యప్ప సొసైటీలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న
ఎమ్మెల్యే గాంధీ తదితరులు

మాదాపూర్‌లో గణనాథుడి పూజల్లో పాల్గొన్న
మంచు మనోజ్, మంచు లక్ష్మి

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా ప్రజలు విఘ్నేశ్వరుడి ప్రతిమలను భక్తిశ్రద్ధలతో కొలిచారు. కాలనీ సంక్షేమ సంఘాలు, నాయకులు, యువత, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపయ్యలను భక్తి శ్రద్ధలతో కొలిచారు. శేరిలింగంపల్లి, పాపిరెడ్డికాలనీ, నల్లగండ్ల, తారానగర్, ఆదిత్యానగర్, లింగంపల్లి, గుల్‌మొహర్‌పార్కు, గోపీనగర్, నెహ్రూనగర్, మసీదుబండ, హుడాట్రేడ్ సెంటర్ కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

చందానగర్‌లో...

చందానగర్: చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షంలో కూడ పలు మండపాల్లో మహిళలు పూజలుచేశారు. చందానగర్, గంగారం, శాంతినగర్, హుడాకాలనీ, ఇందిరానగర్, అన్నపూర్ణఎన్‌క్లేవ్, గౌతమినగర్ వేముకుంట, రాజీవ్‌నగర్, జవహర్‌నగర్, కైలాష్‌నగర్, విద్యానగర్, సురక్షాఎన్‌క్లేవ్, సత్యఎన్‌క్లేవ్, శంకర్‌నగర్‌కాలనీల్లో ఏర్పాటుచేసిన మండపాల్లో పూజలు చేశారు.

గచ్చిబౌలిలో..

గచ్చిబౌలి: కొండాపూర్, పాతగచ్చిబౌలి, గౌతమిఎన్‌క్లేవ్, మసీద్‌బండ్, శ్రీరాంనగర్‌కాలనీ, రాఘవేంద్రకాలనీ, రాజరాజేశ్వరికాలనీ, ప్రశాంత్‌నగర్, ఏపీ హౌసింగ్‌బోర్డు, జేవీ కాలనీ తదితర ప్రాంతాలు, బస్తీల్లో శుక్రవారం వినాయక వేడుకలు జరిగాయి. స్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు. ఊరేగింపుగా కాలనీలకు వినాయకుల విగ్రహాలు తీసుకువచ్చి పూజలుచేశారు.

మాదాపూర్‌లో..

మాదాపూర్: నవరాత్రులను ఘనంగా జరుపుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్‌లోని అయ్యప్పసొసైటీలో ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్ ఏర్పాటు చేసిన గణనాథుడికి ఎమ్మెల్యే శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, రాజేందర్, ఉప్పలపాటి శ్రీకాంత్, చంద్రిక, పురుషోత్తమ్‌యాదవ్, జంగయ్యయాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో కొలువైన భారీ గణపయ్యను సినీ హీరో మంచు మనోజ్, మంచు లక్ష్మితో పాటు పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌యాదవ్, జంగయ్య, సాయిరాం, లాలునాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎవరిది ఈ పాపం...?

● ఎందుకీ లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఈ శాపం... ● దశాబ్దాలు గడిచినా వర్షం వస్తే వణుకుడేనా..? ● అపార్ట్‌మెంట్లు ఖాళీచేసి వేరే ప్రాంతాలకు తరలివెళ్లాల్సిందేనా? ● శాశ్వత పరిష్కారం అందని ద్రాక్షేనా?

మియాపూర్: నాలాల భూబకాసురుల ధనదాహం లోతట్టు ప్రాంత ప్రజలకు శాపంగా మారింది. పైసా... పైసా కూడబెట్టిన మధ్యతరగతి, సామాన్య జనం తమ రెక్కల కష్టార్జితంతో కొన్న అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లు ఉన్న ప్రాంతాలు ప్రతియేటా వర్షాకాలంలో నీటమునుగుతుంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ దశాబ్దాల తరబడి గడుపుతున్నా పరిష్కారం చూపే నాథుడే కరువయ్యాడు. ప్రతియేటా పాలకులు, అధికారులు వరద ముంచెత్తిన ప్రతిసారీ హామీలు ఇవ్వడమే తప్ప నాలాల ఆక్రమణలు తొలగించడం మాత్రం ఆచరణసాధ్యం కావడం లేదు. నాలాలపై కట్టిన అపార్ట్‌మెంట్ల బిల్డర్లు ఏ ప్రభుత్వం అధికారంలోకివస్తే ఆ పార్టీలోకి జంప్‌అవుతూ అధికారులకు సలాం కొడుతూ నాలాలపై ఆక్రమణలు తొలగించకుండా అడ్డుపడుతున్నారు. దీంతో చెరువు శిఖం భూముల్లో, నాలాల్లో వెలసిన భవంతుల జోలికిమాత్రం అధికారులు వెళ్లకుండా ఉండటంతో లోతట్టు ప్రాంత ప్రజలు వరదముంపుతో సావాసం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

బకాసుర్ల ధనదాహమే లోతట్టు ప్రజల శాపం

మియాపూర్ ప్రాంతంలో మీదికుంట, రామసముద్రంకుంట, అమ్మమ్మకుంట, నాయన్నమ్మ కుంట, గుర్నాథం చెరువు, పటేల్‌చెరువు, రేగులకుంట, కాయదమ్మకుంట, ఈర్లచెరువు నుంచి నాలా దాదాపు 10కిలోమీటర్ల మేర ప్రవహిస్తూ చందానగర్‌లోని గంగారం పెద్ద చెరువులో కలుస్తుంది. 10కిలోమీటర్లు ఉన్న ఈ నాలా దారిపొడవున ఒకప్పుడు 40అడుగుల వెడల్పు ఉండేది. ఈ నాలా ప్రవహించే న్యూకాలనీ, లక్ష్మినగర్, బాలాజీనగర్, చిరంజీవినగర్, ప్రగతిఎన్‌క్లేవ్, టేకునర్సింహనగర్, జనప్రియనగర్, జనప్రియ అపార్ట్‌మెంట్స్, మదీనగూడ, ఆదర్శనగర్, శాంతినగర్, హేమదుర్గాఎస్టేట్స్, సీబీఆర్ఎస్టేట్స్, దీప్తిశ్రీనగర్ ప్రాంతాల మీదుగా ఈ నాలా ప్రవహిస్తుంది. అయితే 40అడుగుల ఉన్న ఈ నాలాపై అక్రమ భవంతులు నాలాను ఆక్రమించి కట్టడంతోనే ఈ ప్రాంతాలన్నీ నీటమునిగాయని అనేకసార్లు అధికారులు ప్రభుత్వాలకు నివేదికలు అందజేశారు. ఈ ఆక్రమణలతో నాలా నాలుగు, మూడు అడుగులకు పరిమితమైంది. దీంతో వరదనీరు నాలా నుంచి కాకుండా ఈ ప్రాంతాల్లో కట్టిన అపార్ట్‌మెంట్లు, రహదారులపై ప్రవహించడంతో ఈ ప్రాంతాలన్నీ వరదముంపుతో మునిగిపోతున్నాయి.

జలదిగ్బంధంలో దీప్తిశ్రీనగర్ ప్రధాన రహదారి

నాలా ఆక్రమణలకు గురైంది ఈ ప్రాంతాల్లోనే

న్యూకాలనీ, లక్ష్మినగర్, జనప్రియనగర్, జనప్రియ అపార్ట్‌మెంట్స్, మదీనగూడ, ఆదర్శనగర్, ప్రశాంత్‌నగర్, మియాపూర్, ప్రగతి ఎన్‌క్లేవ్, హేమదుర్గా ఎస్టేట్స్, తులసీరాం చాంబర్స్, సీబీఆర్, దుర్గాఎస్టేట్స్, దీప్తిశ్రీనగర్ ప్రాంతాల్లో నాలా ఆక్రమణలకు గురైంది.

వరదొస్తే వణుకే.. అపార్ట్‌మెంట్లు ఖాళీచేయాల్సిందే

ఇక్కడ లోతట్టు ప్రాంతంలో ప్రజలు వర్షం, వరద వస్తే సెల్లార్లలోకి నీరు రావడంతో కాలు బయటకు పెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంది. పిల్లలు పాఠశాలలకు వెళ్లలేక, ఉద్యోగులు కార్యాలయాలకు వెళ్లలేక అవస్థలు పడుతున్నారు. దీంతో వర్షాకాలంలో కొంతమంది అపార్ట్‌మెంట్లను ఖాళీచేసి వేరే ప్రాంతాల్లో అద్దెకు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని దీప్తిశ్రీనగర్‌లోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

బిల్డర్లల ధనదాహంతోనే దీప్తిశ్రీనగర్ మునక

40అడుగులు ఉన్న నాలా నాలుగు అడుగులకే పరిమితం కావడంతోనే లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. కొందరు బిల్డర్ల ధనదాహంతో నాలాలు ఆక్రమణలకు గురికావడంతో ఈ పరిస్థితి ఏర్పడుతుంది. **- శోభన్, సీపీఎం నాయకులు**

నాలాల ఆక్రమణలు తొలగిస్తేనే పరిష్కారం

దాదాపు 15సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో వరద నీటితో ఇబ్బందులు పడుతున్నాం. నాలాలు ఆక్రమించారని గుర్తించిన అధికారులు వాటిని మాత్రం తొలగించడం లేదు. ఈ సారైన ఆక్రమణలు తొలగిస్తేనే సమస్యకు పరిష్కారం ఏర్పడుతుంది. **- నూతక్కి పూర్ణచంద్రరావు, దీప్తిశ్రీనగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి**

శాశ్వత పరిష్కారానికి భారీ బడ్జెట్

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపైన ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించడం జరిగింది. గ్రేటర్ హైదరాబాద్‌లో సమస్యాత్మక వరద ముంపు ప్రాంతాలకు రూ.230కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగింది. అందులో రూ.25కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యాత్మక వరదముంపు ప్రాంతాలను గుర్తించి ఇప్పటికే టెండర్లుపిలిచి పనులు మొదలు పెట్టడం జరిగింది. నాలాల ఆక్రమణలు ఉన్నచోట వరదముంపు సాఫిగా వెళ్లేలా కల్వర్టు బాక్సుల నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి.

- ఆరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే

కుషాయిగూడ మార్కెట్‌లో కూరగాయల ధరలు

ఏఎస్‌రావునగర్: కుషాయిగూడ మార్కెట్‌లోని హోల్‌సెల్, రిటైల్‌లలో కూరగాయల ధరలు శనివారం కేజీ చొప్పున ధర రూపాయల్లో ఈ విధంగా ఉన్నాయి. బీన్స్-40, బీరకాయ-30, పచ్చిమిర్చి-30, టమోట-40, బెండకాయ-35, వంకాయ-30, కాకరకాయ30, గోకరకాయ-40, క్యాప్సికమ్-30, ఆలుగడ్డ-15, కీర-20, దోసకాయ-35, సోరకాయ ఒక్కటి-25, చామగడ్డ 30, బీట్‌రూట్-40, క్యాబేజి-20, క్యారెట్-50, ఉల్లిపొర-40, ఉల్లిగడ్డ-30, గుమ్మడికాయ-25, నిమ్మకాయలు డజను-24, మునక్కాయ ఒక్కటి-2, చొప్పున అమ్మకాలు జరుగుతున్నాయి.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
ఉప్పల్ - 93910 50676, కాప్రా - 9347516565
నాచారం - 9703261459, ఏఎస్‌రావునగర్ -9848266193
రామంతాపూర్ - 9849046476, బోడుప్పల్ - 9394969799, మేడిపల్లి - 9703026910

భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖులు
- వర్షం కారణంగా మండప నిర్వాహకుల ఇబ్బందులు

రామంతాపూర్ : గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్‌ల పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదే విధంగా రామంతాపూర్ ప్రధాన రహదారిలోని డిమార్ట్ వద్ద శ్రీ లక్ష్మిగణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18 అడుగుల భారీ వినాయక విగ్రహంతోపాటు నెహ్రూనగర్ చౌరస్తాలో స్థానిక సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన విగ్రహం చూపరులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. దీనికితోడు హబ్సిగూడ రవీంద్రనగర్‌లో యూత్, ఫ్రెండ్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో, గోఖలేనగర్‌లో స్థానిక సంక్షేమ సంఘం నెలకొల్పిన వినాయక మండపాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

ఆకట్టుకుంటున్న 18 అడుగుల వినాయక విగ్రహం , శ్రీనివాసపురం వీధి నెం.4లో చిల్డ్రన్స్, ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు

మట్టి వినాయక విగ్రహాన్ని పూజించిన కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు

అంతేగాక ఆయా కాలనీలు, బస్తీల కూడళ్ల వద్ద స్థానిక సంక్షేమ, యువజన సంఘాలు, మిత్ర బృందాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల వద్ద గణనాథులు విశేష పూజలను అందుకున్నారు. కాగా ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీవీస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు బేతి స్వప్నారెడ్డి, గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు, టీఆర్ఎస్ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి, మధురా ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పసుల ప్రభాకర్ రెడ్డి,నెహ్రూనగర్, శ్రీనివాసపురం, శారదానగర్, ఇందిరానగర్, నేతాజీనగర్, సంక్షేమ సంఘాల అధ్యక్షులు జి.జలంధర్, ఆగిరెడ్డి, బాల్‌రాజ్ యాదవ్, అనంతరామన్‌గౌడ్,చాంద్‌పాషాలతోపాటు వివిధ పార్టీలనాయకులుప్రముఖులు తదితరులుపాల్గొన్నారు.

పూజారులకు పెరిగిన డిమాండ్

గణేశ్ ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ప్రత్యేక పూజలను నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పూజారుల కోసం తిప్పలు పడ్డారు. పూజారులకు డిమాండ్ పెరగడంతో కొన్ని మండపాల్లో తామే స్వయంగా పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. తొలిరోజు పూజకు పూజారులు రూ.500 నుంచి వెయ్యి వరకు అడిగినట్లు పలువురు నిర్వాహకులు వాపోయారు. కాగా వర్షం కారణంగా కొన్ని మండపాల వద్ద వరదనీరు చేరుకోవడంతో నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనికితోడు వినాయక విగ్రహాలు, పూలు, పండ్ల ధరలు కొండెక్కడంతో కొనుగోలుదారులు అవస్థలు పడ్డారు.

కాప్రా, హెచ్‌బీకాలనీల్లో వేడుకగా వినాయక చవితి

కాప్రా వలువర్‌నగర్‌లో గణనాథున్ని పూజిస్తున్న భక్తులు

కాప్రా : కాప్రా, హెచ్‌బీకాలనీ డివిజన్లలో శుక్రవారం వినాయక చవితిని ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లల్లో కుటుంబసభ్యులంతా కలిసి వినాయకుడికి సంప్రదాయబద్ధంగా పూజలను నిర్వహించారు. అలాగే వివిధ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి. సాయంత్రం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించగా భక్తులు హాజరై గణనాథులకు పూజలు చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వినాయకవిగ్రహాలను ప్రతిష్ఠించి నిర్వాహకులు భక్తిని చాటుకున్నారు. కాగా కాప్రా వలువర్‌నగర్‌లోని గణనాథునికి కార్పొరేటర్ స్వర్ణరాజ్, హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలోని గణనాథునికి కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు.

హెచ్‌బీకాలనీలో కొలువైన గణనాథుడు

పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మొక్కలను పంపిణీ చేస్తున రాజేంద్రప్రసాద్ యాక్సిస్ బ్యాంకు రాజేంద్రప్రసాద్

రామంతాపూర్: పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని హబ్సిగూడ యాక్సెస్ బ్యాంకు మేనేజర్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. హబ్సిగూడ జై సంతోషినగర్‌కాలనీలో శుభ్ ఆరంభ్ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. సామాజిక బాధ్యతలో భాగంగా బ్యాంకు ద్వారా శుభ్ ఆరంభ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, కార్యక్రమంలో భాగంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మస్కిటో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి: స్వప్నారెడ్డి

మస్కిటో యాప్‌ను డౌన్‌లోడ్ చేస్తున్న స్వప్నారెడ్డి

రామంతాపూర్: దోమల నిర్మూలనలో భాగంగా ప్రతి ఒక్కరూ జీహెచ్‌ఎంసీ రూపొందించిన మస్కిటో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని హబ్సిగూడ కార్పొరేటర్ బేతి స్వప్నారెడ్డి పేర్కొన్నారు. హబ్సిగూడలోని నివాసగృహంలో జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో మస్కిటో యాప్‌ను డౌన్‌లోడ్ చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. దోమల నిర్మూలనతోపాటు డెంగీ, మలేరియా తదితర వ్యాధుల నివారణ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఎంటమాలజీ విభాగం సిబ్బందికి సహకరించేందుకు ఈ యాప్‌ను రూపొందించారని ఆమె వెల్లడించారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా రూపొందించిన యాప్‌లోని ప్రశ్నలకు సరైన సమాధానాలను ఇచ్చిన వంద మందిని ప్రతినెల డ్రా ద్వారా ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున జీహెచ్‌ఎంసీ బహుమతి అందిస్తుందని ఆమె తెలిపారు. గూగుల్ ప్లేస్టోర్‌లో idcgg.gov.in.masquito&hlen అనే వెబ్‌సైట్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతోపాటు దోమల నిర్మూలనపై అవగాహనను పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి, ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సబ్‌ప్లాన్ సాధన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్కయ్య

టి.మల్కయ్య

ఏఎస్‌రావునగర్: బీసీ సబ్‌ప్లాన్ సాధన సమాఖ్య మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి.మల్కయ్య నియమితులయ్యారు. శనివారం కమలానగర్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర బీసీ సబ్‌ప్లాన్ సాధన సమాఖ్య సమావేశంలో మల్కయ్యను మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. పాండురంగాచారి ప్రకటించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ఎన్.బాలమల్లేష్, వి.ఎస్ బోస్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు టీకాలను వేయించుకోవాలి

నాచారం : తట్టు రుబెల్లా టీకాలను విద్యార్థులు వేయించుకోవాలని కమలా మెమోరియల్ హైస్కూల్ కరస్పాండెంట్ అన్సారి పేర్కొన్నారు. శనివారం నాచారం డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలోని కమల మోమోరియల్ హైస్కూల్‌లో తట్టు రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వయసు గల వారికి టీకాలను వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న తట్టు, రుబెల్లా టీకాలను విద్యార్థులు ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాహేదా అన్సారి, వైద్య సిబ్బంది, బాల్‌రెడ్డి, స్కూల్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాచారంలోని రాఘవేంద్రనగర్ ఫేస్-3లోని వినాయక మండపం వద్ద శనివారం సీఎస్ బ్రదర్స్ అధినేత సీఎస్ మల్లేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పోతగాని గోపాల్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వేముల అశోక్, బాల్‌రాజ్, కిరణ్‌గౌడ్, మణికంఠరెడ్డి, మహేష్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. - నాచారం

నేడు టీ-మాస్ సన్నాహక సమావేశం

రామంతాపూర్ : సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి కోసం సామాజిక సంఘాల ఐక్య వేదిక సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు సీపీఎం రామంతాపూర్ కార్యదర్శి ఎర్రం శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నాచారం చౌరస్తాలోని ఎస్‌బీఐ బ్యాంకు భవనంలో నిర్వహించే సమావేశంలో పలువురు మేధావులు, సామాజిక వేత్తలు, ప్రముఖులు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన వెల్లడించారు.

జోరు వానతో స్తంభించిన జనజీవనం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ప్రధాన రహదారులు కూడా...
- దెబ్బతిన్న రోడ్లతో ప్రయాణికుల ఇక్కట్లు
- జీహెచ్‌ఎంసీ సహాయక చర్యలు
- అలుగు పారిన కాప్రా చెరువు

జోన్ బృందం : ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం కురిసిన భారీవర్షంతో జనజీవనం స్తంభించిపోయింది. మధ్యాహ్నం ప్రారంభమైన వర్షం రాత్రివరకు కురవడంతో ప్రధాననాలాలతో పాటు కాలనీలోని కాలువలు పొంగిపొర్లాయి. రహదారులన్నీ వరదనీటిలో మునిగిపోయాయి. ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లోని రోడ్లు సైతం పూర్తిగా జలమయమయ్యాయి. అనేక ప్రాంతాల్లో వరదనీటి మ్యాన్‌హోళ్లు మూసుకుపోవడంతో రోడ్లపై నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. నియోజకవర్గంలోని ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలోని ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమై ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. నాచారం పెద్దచెరువు నుంచి నల్లచెరువుకు వెళ్లే నాలా పొంగి పొర్లడంతో ఉప్పల్‌లోని స్వరూప్‌నగర్, చిలుకానగర్ రోడ్లు నీటమునిగాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

ఉప్పల్‌లో డివైడర్ నిర్మాణంతో నీట మునిగిన దుకాణాలు

శుక్రవారం కురిసిన వర్షానికి ఉప్పల్‌వాసులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఉప్పల్ మెయిన్‌రోడ్డులో గతంలో ఎన్నడూ లేనివిధంగా వరద ముంచెత్తింది. ఇటీవల వరంగల్ ప్రధాన రహదారిలో రోడ్డు డివైడర్‌ను నిర్మించడంతో వరద ఉధృతికి అడ్డుకట్ట వేసినట్లయింది. సహజంగా ఉప్పల్ బీరప్పగడ్డ, శ్రీరామకాలనీ, కుమ్మరి బస్తీ తదితర ప్రాంతాల నుంచి వచ్చే వరదనీరు శేఖర్ హౌజరీ సమీపంలోని వరంగల్ జాతీయ రహదారి కింద నుంచి ఉన్న పురాతన కల్వర్టు జామ్‌కావడంతో వరదనీరు రోడ్డుపైనే స్తంభించిపోయింది. ఇలాంటి సమయంలో వరదనీరు రోడ్డుపై నుంచి ప్రవహించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దారిలోని నాలాలో కలిసి మూసీలో చేరేది.

కాని ఈ రోడ్డుపై డివైడర్ నిర్మించడంతో వరదకు అడ్డుకట్ట వేసినట్లయి ఒక్కసారిగా దుకాణాల్లోకి ప్రవహించింది. రాత్రి 10 గంటల ప్రాంతంలో వరద దుకాణాల్లోకి వెళ్లిన విషయాన్ని తెలుసుకున్న యజమానులు జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదుచేయడంతో వెంటనే అప్రమత్తమైన ఉప్పల్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు అక్కడున్న మ్యాన్‌హోళ్లను, నాలాను శుద్ధిచేయడంతో వరదనీరు వెళ్లిపోయింది.

నాచారంలోని పటేల్‌కుంట చెరువు నుంచి రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీరు

రోడ్డుపై పొంగుతున్న నాలాలో చెత్తను తొలగిస్తున్న స్థానికులు

జలమయమైన ఉప్పల్-నాగోల్ రోడ్డు స్తంభించిన ట్రాఫిక్

నాగోల్ నుంచి ఉప్పల్‌కు వెళ్లే రహదారిలో మూసీ దాటగానే రోడ్డుపై వరదనీరు భారీగా చేరి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పోటెత్తిన వరదనీరు పోవడానికి అక్కడ ఉన్న చిన్న నాలా సరిపోకపోవడంతో పాటు నాలాలో చెత్తాచెదారం చేరడంతో రోడ్డు చెరువును తలపించింది. దీంతో శనివారం ఉదయం నుంచి ట్రాఫిక్ స్తంభించి నాగోల్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. దీంతో జీహెచ్‌ఎంసీ ఉప్పల్ సర్కిల్ అధికారులు డిప్యూటీ కమిషనర్ యాదగిరి ఆధ్వర్యంలో చెత్తాచెదారాన్ని తొలగించారు. అయితే ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

జలమయమైన నాగోల్-ఉప్పల్ రోడ్డు

జోనల్ కమిషనర్ పర్యటన

వర్షంతో తలెత్తిన సమస్యలను పరిశీలించేందుకు జీహెచ్‌ఎంసీ ఈస్ట్ జోనల్ కమిషనర్ ఉప్పల్, కాప్రా సర్కిళ్లలో పర్యటించారు. శనివారం ఉదయం ఉప్పల్ సర్కిల్ డీసీ యాదగిరిరావుతో కలిసి ఉప్పల్-నాగోల్ రోడ్డులో జలమయమైన రోడ్డును సందర్శించారు. నాగోల్ రోడ్డులో హెచ్‌ఎండీఏ లే అవుట్ పక్కన రోడ్డుపై వరద నీరు నిలిచిపోవడానికి గల కారణాలను సంబంధిత ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో చర్చించి శాశ్వత చర్యలకు ఆదేశాలు జారీచేశారు. ఉప్పల్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి మున్సిపల్ అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ గంగాధర్‌రెడ్డి, ఉప్పల్ డీసీ యాదగిరిరావులు మాట్లాడుతూ వర్షాలు జోరుగా కురుస్తున్నందున 24 గంటల పాటు తాము తమ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నామన్నారు.

కాప్రాలో..

శుక్రవారం రాత్రి కుండపోతగా కురిసిన వర్షానికి జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. కాప్రా చెరువు నిండి అలుగు పారడంతో కింది నాలాలు ఉధృతంగా ప్రవహించాయి. రహదారులన్నీ వర్షపునీటితో నిండిపోయాయి. వర్షపునీటి ధాటికి పలు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మరికొన్నిచోట్ల చెట్లు నేలకొరిగాయి. దీంతో అప్ర మత్తమైన అధికారులు సహాయకచర్యలు చేపట్టారు. కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, హెచ్‌బీకాలనీ, మల్లాపూర్, నాచారం డివిజ్‌లలో మాన్‌సూన్ టీమ్‌లు రంగంలోకి దిగాయి. జోనల్ కమిషనర్ గంగాధర్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ పంకజ, కార్పొరేటర్ స్వర్ణరాజ్, ఈఈ కోటేశ్వరరావు, డీఈ బాలకృష్ణ పలు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. కాగా కాప్రా చెరువు అలుగు పారడంతో ఆ ప్రాంతం సందర్శకులతో సందడిగా మారింది. పరిసర ప్రాంతాల వారు ఇక్కడికి తరలివచ్చి సెల్ఫీలు దిగుతున్నారు. ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యగా అలుగువద్ద అధికారులు బారికేడ్లను నిర్మించారు.

సాయిరాంనగర్‌లో కూలిన చెట్టు

దుకాణంలోకి చేరిన వరదనీరు

ఉప్పల్ స్వరూప్‌నగర్ రోడ్డు జలమయం

నీటమునిగిన ప్రధాన రహదారి

బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలి: మేయర్

నాచారం/ఏఎస్‌రావునగర్: బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేయర్ బొంతు రామ్మోహన్ పేర్కొన్నారు. శనివారం మల్లాపూర్‌లోని జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి, దుర్గానగర్‌లోని సీసీ రోడ్డును ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత దేహదారుఢ్యంపై దృష్టి సారించి శారీరకంగా ధృఢత్వంగా ఉండాలని ఆయన సూచించారు. సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే మిగతా రాష్ట్రాల కంటే తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. మౌలికవసతుల కల్పనకు తగిన ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సింగంచెరువు తాండాలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ శ్రీనివాస్, కార్పొరేటర్లు అంజయ్య, పన్నాల దేవేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి సుభాష్‌రెడ్డి, కాప్రా సర్కిల్ డీసీ పంకజ, ఈఈ కోటేశ్వరరావు, డీఈ డీసీ నాయక్, ఏఈ వేణు, నాయకులు సతీష్, కుంటి కృష్ణ, శ్యామ్‌సుందర్‌రెడ్డి, మహేందర్, శైలేష్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ పనులను పరిశీలిస్తున్న మేయర్ రామ్మోహన్

చర్లపల్లిలో ఎనీటైం వాటర్ కేంద్రం ప్రారంభం

చర్లపల్లి డివిజన్‌లోని పెద్దచర్లపల్లి, చక్రీపురం చౌరస్తాల్లో ఎనీటైం వాటర్ కేంద్రాలను శనివారం సాయంత్రం మేయర్ రామ్మోహన్ ప్రారంభించారు. అతితక్కువ ధరకే నాణ్యమైన మంచి నీటిని అందించడానికి స్వీడన్‌కు చెందిన సుప్రసిద్ధ జోసబ్ ఇంటర్నేషనల్ సంస్థ సహకారంతో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు.మేయర్ రామ్మోహన్ మాట్లాడుతూ.. కేవలం రూ.2 లీటరునీరు, రూ.20లకు 20లీటర్ల నీటిని అందజేస్తామన్నారు.

చెత్తాచెదారాన్ని తొలగించాలి: డీసీ

పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న డీసీ యాదగిరిరావు

రామంతాపూర్: వర్షాల కారణంగా రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, మట్టిని ఎప్పటికప్పుడు తొలగించాలని ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ఎన్.యాదగిరిరావు పారిశుధ్య కార్మికులకు సూచించారు. హబ్సిగూడ ప్రధాన రహదారిలో శనివారం పారిశుధ్య పనులను పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో చెత్త పేరుకుపోయిన పక్షంలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు తగురీతిలో స్పందించాలని ఆయన పేర్కొన్నారు. పారిశుధ్య పనుల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటున్నట్లు, ఈ విషయంలో అలసత్వం వహిస్తే సిబ్బంది పట్ల చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరీ జవాన్ మారయ్య, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
నరేష్ : 99859 08909
ఎం. అరుణ్ : 99854 02127

ఏఎస్‌రావునగర్ డివిజన్ భవానీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కాలనీ మహిళలు, ఈ పూజలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. - ఏఎస్‌రావునగర్

చర్లపల్లి జైలులో లోక్ అదాలత్

● 124 కేసుల పరిష్కారం... 72 మంది ఖైదీలకు విముక్తి

లోక్ అదాలత్‌లో ఖైదీలను విచారిస్తున్న లీగల్ అధికారులు

ఏఎస్‌రావునగర్:చర్లపల్లి కేంద్ర కారాగారంలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో 124 కేసులు పరిష్కరించి 72మంది ఖైదీలకు విముక్తి కలిగించారు. రంగారెడ్డి జిల్లా లీగల్ సెక్రటరీ షేక్ మదార్, 2వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జి.కవితాదేవిల ఆధ్వర్యంలో ఈ అదాలత్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విచారణ ఖైదీలకు సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకుని వారికి న్యాయసలహాలు అందించారు. అనంతరం జైలులో ఖైదీల ఆహారం, ఇతర వసతుల గురించి ఆరా తీశారు. శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు పలు సూచనలు చేశారు. తెలిసీతెలియక చేసిన తప్పులకు జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలు సత్ప్రవర్తనతో మెలిగితే పెరోల్‌పై విడుదల చేస్తారని, జైలులో ప్రతిఒక్కరూ నియమ, నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎన్.సత్యనారాయణరెడ్డి, పి.ఎస్.శర్మ, విజయలక్ష్మి, జైలు సూపరింటెండెంట్ ఎంఆర్ భాస్కర్, డిప్యూటీ సూపరింటెండెంట్ చింతల దశరథం, జైలర్లు రత్నం, డిప్యూటీ జైలర్లు శ్రీనివాసరెడ్డి, జనార్దన్‌రెడ్డి, కుటుంబరాజు, మహిపాల్‌రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ప్రజాప్రతినిధులు

బురద రోడ్డును పరిశీలిస్తున్న డీసీ పంకజ, కార్పొరేటర్ పావనీరెడ్డి తదితరులు

ఏఎస్‌రావునగర్: ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు ఏఎస్ రావునగర్, చర్లపల్లి ప్రాంతాలలోని పలు ప్రాంతాలలో అంతర్గత, ప్రధాన రోడ్లు అధ్వాన్నంగా మారాయి. కొన్ని చోట్ల రోడ్లపై నీరు నిలిచి శనివారం ఉదయం వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణంతో రోడ్ల పునరుద్ధరణ పనులు నత్తనడకగా నడుస్తుండడంతో తరచుగా కురుస్తున్న వర్షాలకు ఆయా ప్రాంతాలలో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంటుంది. రాధికా చౌరస్తా, ఏఎస్‌రావునగర్, అణుపురం, జమ్మిగడ్డ, కుషాయిగూడ, సోనియాగాంధీ నగర్, చర్లపల్లి, భరత్‌నగర్, అంబేద్కర్‌నగర్ తదితర ప్రాంతాలలో వర్షాలకు రోడ్లు గుంతలమయంగా మారాయి. ఇంకా భూగర్భ డ్రైనేజీలు పొంగిపొర్లి వర్షపు నీటితో పాటు రోడ్లపై ఏరులై పారాయి. ఏఎస్‌రావునగర్ డివిజన్‌ల వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎస్.పంకజ, కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, డీఈ బాలకృష్ణ, ఏఈ సంతోష్‌రెడ్డిలు పరిశీలించారు. సదరు రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

ఏఎస్‌రావునగర్ డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎస్.పంకజ తదితరులు, చిత్రంలో టీఆర్ఎస్ నాయకులు పి.మణిపాల్‌రెడ్డి, దేశాయి బండేగౌడ, సందీప్ సుభాష్ ఉన్నారు. - ఏఎస్‌రావునగర్

ఆకట్టుకుంటున్న వినాయక మండపాలు

● ఆలయాలను తలపించేలా భారీగా సెట్టింగ్‌లు

ఉప్పల్ మహంకాళి ఆలయ ప్రాంగణంలో ఆకట్టుకుంటున్న వినాయక మండపం

హెచ్‌బీ కాలనీలో ఆకట్టుకుంటున్న వినాయక మండపం

ఉప్పల్ గాంధీబొమ్మ వద్ద ఉప్పల్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోని వినాయక మండపం

ఉప్పల్: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన గణేష్ మండపాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల కాలంలో గణనాథున్ని ప్రతిష్ఠించి కొలిచేందుకు మండపాలను ప్రత్యేక తరహాలో ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఎంతో ఆకర్షణీయంగా భారీ సెట్టింగ్‌లతో ఆలయాలను తలపించేలా వినాయక మండపాలు వెలుస్తున్నా యి. మండప నిర్వాహకులు లక్షలాది రూపాయలు వెచ్చించి తమిళనాడు నుంచి ప్రత్యేక కళాకారులను రప్పించి పురాతన ఆలయాల నమూనాలో సెట్టింగులువేసి మండపాలను ఏర్పాటు చేశారు. ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద ఉప్పల్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత కొన్నేళ్ల గా వినాయక మండపాన్ని ఆకట్టుకునేలా ప్రత్యేక తరహాలో రూపొందిస్తున్నారు. ఈ ఏడాది కూడా భారీ సెట్టింగ్‌తో నిర్మించిన మండపం ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఉప్పల్ గ్రామానికి చెందిన యువకులంతా కలిసి సంయుక్తంగా ఈ మండపాన్ని ఏర్పాటు చేయడం సంప్రదాయంగా వస్తోంది. వినాయక నిమజ్జనం పూర్తి అయిన తరువాత మండపాన్ని అలాగే ఉంచి అందులోనే దుర్గామాత ఉత్సవాలను కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అదేవిధంగా ఉప్పల్ మహంకాళి ఆలయ ప్రాంగణంలో ఈ ఏడాది వినాయక మండపాన్ని ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రతియేడు ఇక్కడే వినాయక మండపాన్ని ఏర్పాటుచేసి సాంస్కృతిక కార్యక్రమాలు మహంకాళి బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషం. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు చోట్ల మండపాలను ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ మదార్

ఏఎస్‌రావునగర్:సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి షేక్ మదార్ పేర్కొన్నారు. మహిళల సమానత్వ దినోత్సవం సందర్భంగా రాచకొండ పోలీస్, అంకురం కౌన్సెలింగ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మహిళల సమానత్వంపై సదస్సు నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన షేక్ మదార్ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో కుటుంబ వ్యవస్థ పూర్తిగా మారి పోయిందని, ఉమ్మడి కుటుంబం నుంచి చిన్న కుటుంబాలు ఏర్పడుతున్నాయని దీంతో కుటుంబ కలహాలు పెరిగి పోతున్నాయని తెలిపారు. ఉమ్మడి వ్యవస్థలో కుటుంబపెద్దలు బాధ్యతగా వ్యవహరించి భార్యాభర్తల మధ్య నెలకొన్న విభేదాలను అప్పటి కప్పుడు పరిష్కరించేవారని, నేడు అలాంటి వ్యవస్థ లేకపోవడంతో వైవాహిక జీవితంలో గొడవలు సాధారణమై పోయాయని పేర్కొన్నారు. భార్యాభర్తలు ప్రతి చిన్న విషయాన్ని వ్యతిరేక దృష్టితో చూడడంతో గొడవలు మొదలవుతున్నాయని, పాజిటివ్ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కుటుంబ సమస్యల పరిష్కారా నికి అంకురం సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే వారు అన్ని రంగాల్లో రాణిస్తారని హైదరాబాద్ జిల్లా శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ శ్యామలాదేవి పేర్కొన్నారు.

అంకురం సంస్థ డైరెక్టర్ సుమిత్ర మాట్లాడుతూ కుషాయిగూడలో ఏర్పాటు చేసిన అంకురం కౌన్సెలింగ్ సెంటర్ ద్వారా ఇప్పటి వరకు 476 కేసులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ నిర్వహించగా ఇందులో 70శాతం సమస్యలు పరిష్కారమయ్యాయి. కార్యక్రమంలో కుషాయిగూడ ఎస్సై అశోక్‌కుమార్, కౌన్సెలర్లు ప్రభాకర్, శ్యామల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి షేక్ మదార్

జీహెచ్ఎంసీ, జల మండలి సహకారంతో హెచ్‌బీకాలనీ ఇందిరానగర్ చౌరస్తా పార్కు ఆవరణలో ఏర్పాటుచేసిన వాటర్ ఏటీఎంను శనివారం సాయంత్రం మేయర్ బొంతు రామ్మోహన్ ప్రారంభించారు. ఈ ఏటీఎంలో రూపాయి కాయిన్ వేస్తే ఆర లీటర్ స్వచ్ఛమైన తాగునీరు వస్తుందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మేయర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, డీసీ పంకజ, కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, టీఆర్ఎస్ నాయకులు బేతి సుభాష్‌రెడ్డి, వంజరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. - కాప్రా

చెంగిచర్ల డిపో ఎదుట ఈయూ దీక్షలు

సమావేశంలో మాట్లాడుతున్న ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

బోడుప్పల్ : ఆర్టీసీ కార్మికులపై యాజమాన్యం కక్ష సాధింపు చర్యలను మానుకోకుంటే ఆందోళన తీవ్రతరం చేయాల్సి ఉంటుందని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శనివారం చెంగిచర్ల డిపో ఎదుట కార్మికులు నిరాహారదీక్షలను చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సమస్యలపై ఉద్యమిస్తున్న కార్మికులపై యాజమాన్యం కక్ష సాధింపు చర్యలు శోచనీయమన్నారు. కార్యక్రమంలో ఇయూ రీజనల్ కార్యదర్శి యాకూబ్‌రాజ్, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్, చెంగిచర్ల డిపో కార్యదర్శి కడారి శ్రీనివాస్ యాదవ్, నాయకులు ప్రభాకర్, శ్రీనివాసులు, భిక్షపతి పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.
●హిమాయత్‌నగర్- 9985406882
●అఫ్జల్‌గంజ్ -9985499090
●బర్కత్‌పుర- 9391109283
నాంపల్లి - 9885034776

మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐకి మహర్దశ

- ఐటీఐని ఆదర్శ సంస్థగా కేంద్రం గుర్తింపు
- అభివృద్ధికి 15 కోట్లు మంజూరు
- తొలి దశ మూడు కోట్లు విడుదల
- కొత్తగా ఏడు సాంకేతిక కోర్సుల ప్రవేశాలకు ప్రభుత్వం అనుమతి
- రెండు కోర్సులకు తరగతులు ప్రారంభం
- త్వరలో మరో ఐదు కోర్సులు

నాంపల్లి: రాష్ట్రంలో సాంకేతిక పరమైన అంశాల్లో శిక్షణతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడంలో తలమానికంగా నిలస్తున్న ప్రభుత్వ మల్లేపల్లి ఐటీఐకు మహర్దశ పట్టనుంది. ఈమేరకు ఐటీఐ విస్తరణ, అదనపు సాంకేతిక అంశాలకు సంబంధించిన ఏడు కొత్త కోర్సులకు ప్రభుత్వం అనుమితి ఇచ్చింది. ఇందులో ఆటో బాడీ పెయింటింగ్, ఆటో రిపేర్ వంటి కోర్సులకు సంబంధించిన ఆడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మిగతా ఐదు కోర్సులు ఆస్పత్రి హౌస్‌కీపింగ్, ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్, ఆటో ఎలక్ట్రిషీయన్, లిథో ఆపరేటివ్ మిషిన్, ప్లంబర్ కోర్సుల నిర్వహణకు పాలకుల నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. దీనికి సంబంధించిన అడ్మిషన్లను నిర్వహణకు అధికార వర్గాలు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలో మారిన పరిస్థితుల నేపధ్యంలో ఐటీఐ కోర్సులకు మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. ప్రభుత్వ పారిశ్రామిక విధానం అమలు దృష్ట్యా విదేశీ, స్వదేశీ పెట్టుబడుల ప్రవాహంతో నైపుణ్యత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. ఈ ఐటీఐలో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు 80 శాతం ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. అంతేకాకుండా తరుచూ జాబ్ మేళాలు నిర్వహించడంతో ఐటీఐకు ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం కూడా ఐటీఐను మోడల్ శిక్షణ సంస్థగా గుర్తించింది. సంస్థను అన్ని స్థాయిలో ఉత్తమంగా అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు సుమారు 15 కోట్లు కేటాయించింది. ఈ మేరకు అభివృద్ధి పనుల నిమిత్తం తొలి దఫా కింద దాదాపు మూడు కోట్ల రూపాయలు విడుదల చేసిందని ఐటీఐ వర్గాలు వివరించాయి. ఈ నిధులతో ఐటీఐలో కొత్త కోర్సుల ప్రవేశాలు, ఐటీఐ అభివృద్ధి, విద్యార్థుల మౌలిక వసతుల మెరుగుదల, అదనపు ఫ్యాకల్టీ, విస్తరణ పనులు తదితర వాటికి ఖర్చు చేస్తారు. ఈ సంస్థలో విశాలమైన ఖాళీ స్థలాలు, అందుబాటులో పాత భవనాలు ఉన్నందున స్థల సేకరణ వంటి సమస్యలు తలెత్తవు

మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐ భవనం

శిక్షణ పూర్తిచేసుకున్న వారికి 80 శాతం

ఇక్కడ వివిధ అంశాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో సుమారు 80 శాతం జాబ్ గ్యారెంటీగా లభిస్తుందని ప్లేస్‌మెంట్ విభాగం వర్గాలు చెబుతున్నాయి. మార్కెట్‌లో పెట్టుబడుల ప్రవాహం పెరగడంతో కొత్త కంపెనీలు నగర శివారులో వెలుస్తున్నాయి. ఈ నేపధ్యంలో ఆయా కంపెనీ ప్రతినిధులు ఐటీఐ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న వారికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులు ఐటీఐకి వచ్చి అభ్యర్థుల వివరాలు తెలుసుకుంటున్నారు. వారి అవసరాల మేరకు ఇక్కడే వచ్చి యువతను తీసుకెళుతున్నారు. అంతేకాకుండా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థుల వివరాలను ఐటీఐ వర్గాలు ఆయా కంపెనీలకు పంపిస్తున్నారు. కొందరు ప్రైవేట్ సంస్థల నిర్వాహకులు తరుచూ ఇక్కడే జాబ్ మేళాలు నిర్వహించి తమకు కావాల్సిన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్లు కల్పిస్తున్నారు. గతంలో కన్నా ఐటీఐ విద్యార్థుల పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. వివిధ కోర్సులకు సంబంధించిన ఉత్తీర్ణులైన వారి వివరాలను వెంటనే ఐటీఐ ప్లేస్‌మెంట్ వర్గాలు ఆయా కంపెనీలకు పంపుతున్నాయి..

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని మెరుగుపరుస్తాం

ఐటీఐలో విద్యార్థులకు సాంకేతిక పరంగా నైపుణ్యత సాధించేందుకు నిరంతరం కృషి జరుగుతోంది. ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. దీంతో ఐటీఐకి ఎన్నాడు లేనివిధంగా ప్రాధాన్యం పెరగడంతోపాటు ఆయా కోర్సులకు డిమాండ్ అధికమైంది.. ఈ నేపధ్యంలో ప్రభుత్వం కొత్తగా ఏడు కోర్సులకు అనుమతి ఇచ్చింది. దీంతో విద్యార్థులు, ఐటీఐ వర్గాల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. కొత్త కోర్సులకు ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్‌తోపాటు అభివృద్ధికి సుమారు మూడు కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం..

- గోవింద, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, ఐటీఐ, మల్లేపల్లి

'పర్యావరణ రక్షణ సామాజిక బాధ్యత'

మట్టి గణపతి ప్రతిమల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్

నాంపల్లి: పర్యావరణ పరిరక్షణ ద్వారానే సమాజానికి మనుగడ ఆధారపడి ఉందని, ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ సామాజిక స్పృహతో ఆలోచించాలని పాలమూర్ ఎమ్మెల్యే, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఛైర్మన్ వి.శ్రీనివాస్ గౌడ్ కోరారు. నాంపల్లిలోని తెలంగాణ గెజిటెడ్ భవన్‌లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని, దీంతో భవిష్యత్తు తరాలవారికి మేలు చేసినవారమవుతామన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు వి. మమత, సంఘం ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ, నాయకులు ఎంబీ కృష్ణాయాదవ్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, ఓంప్రకాశ్ యాదవ్ పాల్గొన్నారు.

'మట్టి విగ్రహాలనే పూజించాలి'

టీఆర్‌ఎస్ జాంబాగ్ నేత నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో..

అఫ్జల్‌గంజ్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని గోషామహల్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆల పురుషోత్తంరావు, జాంబాగ్ డివిజన్ టీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు బి. నాగరాజు యాదవ్, నగర గ్రంథాలయ మాజీ చైర్మన్, టీఆర్‌ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం గోషామహల్ నియోజకవర్గం ప్రజలకు మట్టి విగ్రహాల పంపిణీ చేశారు.

టీఆర్‌ఎస్ గోషామహల్ ఇన్‌చార్జి పురుషోత్తంరావు

నగర గ్రంథాలయ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

' మహిళలకు ప్రత్యేక పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేయాలి'

ప్రశంసాపత్రాలు పొందిన డి.డి,వి., శ్రీలక్ష్మీవాణి

నాంపల్లి: ఔత్సాహికులైన మహిళలను ప్రోత్సాహించేందుకు ప్రత్యేక మహిళా పారిశ్రామికవాడలను ఏర్పాటుచేయాలని జాతీయ చిన్న, మధ్యతరహా పారిశ్రామిక మహిళా ఔత్సాహిక సంఘం అధ్యక్షురాలు డాక్టర్ డీవీవీ శ్రీలక్ష్మీవాణి అన్నారు. శనివారం సాయంత్రం నాంపల్లిలో చేనేత భవన్ ఆవరణలో ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషీయన్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసాపత్రాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ మహిళా స్వయం కృషి పట్టుదలతో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆమె పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలు, మహిళలు, ఇతరుల కోసం అనేక పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు బ్యాంకులు ఆయా పథకాలకు రుణాలు, ఆర్థిక సహాయం చేసేందుకు సహకరించడం లేదన్నారు.

సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి: మమత

నాంపల్లి: సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పద్ధతిని పునరుద్ధరించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షురాలు వి. మమత డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం తెలంగాణ గెజిటెడ్ భవన్‌లో జరిగిన హైదరాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని ఉద్యోగుల నష్ట నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. సంఘం నగర అధ్యక్షుడు బి.కృష్ణాయాదవ్, కేంద్ర సంఘం నేతలు మధుసూదన్ గౌడ్, ఓంప్రకాశ్, వెంకటయ్య, హరికృష్ణ, బేగ్, నీల్ విక్టర్, మల్లేశ్ కుమార్, ఖాదీర్, విష్ణుసాగర్, సునీతా జోషి, హుసేన్ అలి, శారద, బి.స్వరూపరాణి పాల్గొన్నారు.

● నివాళి

హయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో శనివారం ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి డీఎల్ సచ్చదేవ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

బీజేపీ నగర ఎన్నికల విభాగం కన్వీనర్‌గా హరికిషోర్

బీజేపీ నగర ఎన్నికల విభాగం కన్వీనర్‌గా పోతరాజు హరికిషోర్ నియమితులయ్యారు. బీజేపీ నగర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు శనివారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానానికి హరికిషోర్ కృతజ్ఞతలు తెలిపారు. -నాంపల్లి